22-10Pg1exHNWMJQE:Layout 1 10/22/23 12:16 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-10-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 263, పేజీలు : 10+6 వెల : 8.00

గగన్‌యాన్ సాకారం దిశగా మరింత చేరువకు: ప్రధాని 5లో

హామాస్ చెరలో ఇంకా 210 మంది బందీలు



## 'గగన్‌యాన్' టెస్ట్ సక్సెస్

### షార్‌లో రెండు గంటలు ఉత్కంఠ
### తర్వాత నింగికి ఎగిరిన రాకెట్
### విడిపోయిన క్రూ మాడ్యూల్
### నిదానంగా సముద్రంలోకి రక్షణ పరికరం
### ఇది అతిపెద్ద శిక్షణ: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి / శ్రీహరికోట**

అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు గగన్‌యాన్ ప్రయోగానికి ఘనంగా అడుగులు వేశారు. శ్రీహరికోట నుంచి శనివారం ఉదయం ప్రయోగించిన మొట్టమొదటి గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగం విజయవంతం అయ్యింది. రెండు గంటలు ఉత్కంఠ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు హుషారుగా ఒకరినొకరు అభినందించుకున్నారు. గత కొన్నేళ్ల నుంచి భారత్ గగన్‌యాన్‌పై విస్తృత పరిశోధనలు చేస్తోంది. పలు రకాలుగా, పలుచోట్ల పరీక్షలు, పరిశోధనలు, శిక్షణలు, ప్రచారం వంటివి చురుగ్గా జరుగుతున్నాయి. అయితే మొట్టమొదటి మానవ సహిత అంతరిక్ష యాత్రకు కనీసం ఇంకా రెండేళ్ల సమయం ఉంది. ఈలోగా ముందస్తు ప్రయోగాలు అనివార్యమయ్యాయి. ఇందులోభాగంగా ఇస్రో మొట్టమొదటి గగన్ యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగంచేపట్టింది. వ్యోమగాములు అంతరిక్షంలోకి వెళ్లేటప్పుడు ఏదైనా ప్రమాదం చుట్టుముడితే క్షేమంగా తప్పించుకునే క్రూ ఎస్కేప్ సిస్టం ద్వారా తప్పించుకోవడానికి ఇది ఒక ప్రయోగం. ఒక విధంగా బస్సుల వంటి వాటిలో ప్రయాణించేటప్పుడు ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్‌లాగా ఈ క్రూ ఎస్కేప్ సిస్టం వ్యోమగాములకు ఉపయోగపడుతుంది. క్రూ ఎస్కేప్ సిస్టంలో కీలకమైన క్రూ మాడ్యూల్ పరికరం అమర్చారు. ఈ మాడ్యూల్‌లోనే వ్యోమగాములు అంతరిక్షంలోకి వెళ్లాల్సి ఉంది. క్రూ మాడ్యూల్ ఆకాశం నుంచి క్షేమంగా క్రిందికి రావడానికి శనివారం జరిగిన ప్రయోగంలో సకల ≫6



పోలీసుల అమరవీరులపై ప్రచురించిన చిరుపుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

## పోలీసుల పనితీరు భేష్

### ● వారి కుటుంబాలకు ప్రభుత్వం అండ ● అవినీతి, రౌడీయిజంపై ఉక్కుపాదం ● పోలీసుల పట్ల గౌరవం లేని విపక్షాలు ● పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** సమాజం కోసం తన ప్రాణాన్ని బలిపెట్టడానికి సిద్ధపడిన యోధుడు పోలీసు, ఖాకీ డ్రెస్ అంటే త్యాగనీరతికి చిహ్నం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.పోలీసు ఉద్యోగం ఒక సవాల్,బాధ్యత, అలాంటి పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది.విధి నిర్వహణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో ఎప్పటికప్పుడు అప్డేట్ కావాల్సి వుందన్నారు.అసాంఘిక శక్తులన్ని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవాలని చూస్తున్నాయన్నారు. అలాంటి వాటిని ఎప్పటికప్పుడు అణచివేయాలన్నారు. దుష్టశక్తులకు గుణపాఠం చెప్పకుంటే సమా జంలో రక్షణఉండదన్నారు. అంగుళ్ళ, పుంగనూరుల్లో ప్రతిపక్ష పార్టీ పోలీసులపై దాడులు చేయించింది.పుంగనూరు ఘటనలో 40మంది పోలీస్ సిబ్బందికి గాయాలు అయ్యాయి.ఓ పోలీసు కన్ను కోల్పోయారు.న్యాయమూర్తులపైనా ట్రోలింగ్ చేస్తున్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నట్లు స్పష్టం చేసారు. రాష్ట్రంలో తీవ్రవాదం తగ్గుముఖం పట్టిందన్నారు. చట్టం,న్యాయంపట్ల ఏ మాత్రం గౌరవంలేని చుల కన భావంతో విపక్షాలు వ్యవహరిస్తున్నారు.నేరాలు అతి దుర్మార్గం చేసి వాటిని అంగీకరంచలేని దౌర్భాగ్యపు స్థితిలో ఉన్నాయన్నారు.

నిస్సిగ్గుగా సామాజికంగా అనేకఇబ్బందికర సమస్యలను సృష్టిస్తున్నారన్నారు.వాటిని ఈ ప్రభుత్వం స్థిరచిత్తంతో తిప్పికొడుతుందన్నారు.మన పోలీసు వ్యవస్థ వినూత్న సాంకేతిక పరిజ్ఞానంతో దేశానికి ఆదర్శంగా ఉందనే విషయాన్ని ఈ క్షణంలో గుర్తుంచుకోవాలన్నారు. నేరనియంత్రణంలో నీతిగా నిజాయితీగా ముందుకు సాగుతుందన్నారు. అవి నీతిలేని పారదర్శకత్తో పనిచేస్తుందన్నారు. మహిళలపై నేరాలు జరిగితే తక్షణ విచారణ చేసి నేరస్తులను శిక్షించే కార్యక్రమం చాలా వేగవంతంగా జరుగుందన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ నగర పాలక సంస్థ క్రీడాప్రాంగణంలో శనివారం ఉదయం పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఉదయం 8గంటలకు క్రీడా మైదానానికి చేరుకున్న సీఎం జగన్‌కు హోంమంత్రి తానేటి వనిత, ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి, డిజిపి కసిరెడ్డి వెంకట రాజేంద్రనాథ్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, సిపి కాంత్రిటాటా ఇతర పోలీసు అధికారులకు పోలీసు సంద్రాయక విధానంలో ఘనస్వాగతం లభించిందన్నారు. వేదికకు సమీపంలో ఏర్పాటుచేసిన పోలీసు అమరవీరుల స్థూపానికి సిఎం జగన్ హోంమంత్రి,పోలీసు ఉన్నతాధికారులతో కలిసి నివాళిని అర్పించారు.పోలీసు శాఖ అమరులైన పోలీసుల త్యాగాల ప్రచురితం చేసిన ప్రత్యేక చిరుపుస్తకాన్ని సిఎం జగన్ ఆవిష్కరించారు. అనంతరం సిఎం జగన్ మాట్లాడుతూ విధి నిర్వాహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పోలీసుల పనిభారం తగ్గించేందుకు ఈ ఏడాది కొత్తగా 6,511 ఖాళీల భర్తీకి అనుమతినిచ్చినట్లు తెలిపారు.ఇందుకు న్యాయచిక్కులు కొందరు సృష్టించారన్నారు.ఈ సమస్యను డిజిపి న్యాయ వ్యవస్థతో సమన్వయం చేసుకోవాలన్నారు.తమ ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థలో మార్పులు వచ్చాయన్నారు. దిశా యాప్,పోలీసు స్టేషన్లు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఇప్పటి దాకా 1.33 కోట్లు అక్కచెల్లెమ్మలు దిశాయాప్ ≫2

## రాష్ట్రంలో జిపిఎస్ విధానం అమలులోకి

### బిల్లును ఆమోదించిన గవర్నర్

**విజయవాడ,అక్టోబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** గ్యారంటెడ్ పెన్షన్ పథకం బిల్లుకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం లభించింది.దాంతో ఈ చట్టం అమలులోకి వచ్చినట్లు ఎపి ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. మూల వేతనంలో 50శాతం మేర పెన్షన్‌ను చెల్లించేలా టాఫ్ ఆప్ మొత్తాన్ని కలుపుతామని ఈ గెజిట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. యాన్యూటి మొత్తం తగ్గితే కనీస ఫించను రూ.10వేలు చెల్లించేలా టాఫ్ అప్ కలిపి చెల్లించనుంది. డీఆర్ ఉంటుంది. 60శాతం ఇచ్చే స్పౌజ్ ఫించనులోను తగ్గిన మొత్తాన్ని భర్తీ చేస్తామని ప్రభుత్వం పేర్కొంది.జీపీఎస్ ప్రయోజనాలు పొందేందుకు పదవి విరమణ చేస్తే కనీసం పదేళ్లసర్వీసుఉండాల్సి వుంటుంది. స్వచ్ఛంధ పదవి విరమణ చేస్తే కనీసం 20 ఏళ్ల సర్వీసు ఉండాలి. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం పదవి విరమణ చేస్తే కనీసం 33 ఏళ్ల సర్వీసు ఉండాలి.

సీపీఎస్ ఉద్యోగులు నిర్దేశించిన వ్యవధిలో ఎపిజిపిఎస్‌ను ఎంపిక చేసుకోవాలి. ప్రాన్‌ఖాతా నుంచి ఉద్యోగి చేసిన పాక్షిక ఉపసంహారణలు, తుది ఉపసంహారణ ఆధారంగా జిపిఎస్‌లో దామాషా తగ్గింపు ఉంటుంది.నిబంధనలకు అనుగుణంగా టాప్ ఆఫ్ కాంపొనెంట్ లేదా కొంత భాగాన్ని నిలుపుదల చేయడానికి,ఉపస ంహరించడానికి ప్రభుత్వానికి అధికారం ఉంటుంది.



నలుగురు కొత్త న్యాయమూర్తులు శనివారం ప్రమాణం స్వీకరించిన దృశ్యం. చిత్రంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సిఎం జగన్,సిజె జస్టిస్ దీరజ్‌సింగ్ తదితరులు

## నలుగురు అదనపు జడ్జిల ప్రమాణం

### వారితో ప్రమాణం స్వీకరింపచేసిన గవర్నర్ నజీర్
### సిఎం జగన్, సిజె జస్టిస్ ధీరజ్‌సింగ్ ప్రభృతులు హాజరు

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా ఇటీవల నియమితులైన హరినాధ్ నూనెపల్లి, కిరణ్మయి మండవ, సుమతి జగడం, విజయ్ న్యాపతి శనివారం విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ప్రమాణ స్వీకారం చేసారు. గవర్నర్,జస్టిస్ అబ్దుల్ నజీర్ వారితో విడివిడిగా భారతీయ రాజ్యాంగం, న్యాయచట్ట వ్యవస్థకు అనుగుణంగా ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. నలుగురు న్యాయమూర్తులు రాజ్యాంగం నిర్దేశించి న్యాయప్రమాణాలకు అనుగుణంగా బాధ్యతలను నిర్వహిస్తామని ప్రమాణం చేసారు.

ఈ కార్యక్రమా నికి సిఎం జగన్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్, హైకోర్టు న్యాయ మూర్తులు తదితరులు హాజరయ్యారు. నూతన అదనపు న్యాయమూర్తులను ఇటీవల సుప్రీంకోర్టు కోలిజియం సిఫార్సు మేరకు రాష్ట్రపతి ద్రౌపదిమూర్మ నియమించారు. ≫2

## టిడిపి-జనసేనకు '160' ఖాయం

### చంద్రబాబు తలవంచరు.. తల దించరు
### శాంతియుతంగా పోరాడాలని చెప్పారు
### త్వరలో భువనమ్మ 'నిజం గెలవాలి' కార్యక్రమం
### నవంబర్ 1నుంచి 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ' పునఃప్రారంభం
### తర్వాత 'యువగళం' పాదయాత్ర మొదలు
### టిడిపి రాష్ట్ర విస్తృత సమావేశంలో లోకేష్



శనివారం టిడిపి కార్యాలయంలో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ప్రసంగిస్తున్న లోకేష్

**అమరావతి, అక్టోబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** నా కలలో కూడ ఇలాంటి పరిస్థితి వస్తుందని ఊహించలేదని, టిడిపికి సంక్షోభాలు కొత్తకాదని, గతంలో ఏ కష్టం వచ్చినా మన అధినేతలు ఎన్టీఆర్, చంద్రబాబు ముందుండి పోరాడేవారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్ అన్నారు. శనివారం టిడిపి జాతీయ కార్యాలయంలో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలోఆయన ప్రసంగించారు.. లోకేష్ మాట్లాడుతూ, ఇందిరాగాంధీ కక్షకట్టి ఎన్టీఆర్‌ను గద్దె దింపేస్తే, తెలుగుజాతి ఏకమై తెలుగుదేశం సైన్యమై పోరాడి నెలరోజుల్లో ఆయన్ని మళ్లీ సిఎంనుచేశారన్నారు.. నాటి పోరాటం వేరు, నేడు మనంచేసే పోరాటంవేరని అన్నారు. ఇపుడు సైకో జగన్ అనేరాక్షసుడితో పోరా ≫2

## శరన్నవరాత్రులు ఇంటింటి పండగ

### -మంత్రి సత్యనారాయణ



**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 21, ప్రభాతవార్త:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మన ఇంటి పండుగ అని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన మీడియా పాయింట్లో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు భక్తులందరికి సంతోషకరంగా దుర్గమ్మ దర్శనం కలిగించేలా చర్యలు తీసుకున్నామన్నారు. దుర్గమ్మను దర్శించుకోడానికి ఇప్పటివరకు వచ్చిన 5లక్షల 50 వేలమంది భక్తులనుండి వచ్చిన ప్రశంసలే తమ ఏర్పాట్లు సఫలీకృతమైనట్లుగా సంతృప్తి చెందుతున్నామన్నారు.

రాబోయే మూడు రోజులు కూడా అధికారులు ఇదేరీతిలో సమన్వయంతో పనిచేసి సామాన్య భక్తులకు ప్రశాంతంగా దుర్గమ్మ దర్శనమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక సోమవారం రోజున సుమారు రెండు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశముందని ఆ మేరకు తాము ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## పేదల ఆరోగ్య భద్రతే లక్ష్యం



కార్డియాలజీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో మంత్రి రజని

### విమ్స్‌కు 250 కోట్లు కేటాయించాం
### వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని

**విశాఖపట్నం, అక్టోబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** పేద ప్రజల ఆరోగ్య భద్రత, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా వైద్య రంగంలో సంస్కరణలు చేపట్టామని, వైద్య సేవలను విస్తరించామని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని చెప్పారు. దీనిలో భాగంగానే ఆధునిక వసతులతో కూడిన ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఫ్యామిలీ డాక్టర్ విధానం, జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అందుబాటులోకి వచ్చాయని ఆమె గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ పథకంలో 1000 వరకు ఉన్న సేవలను మూడు వేల వరకు పెంచామన్నారు.

ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పేదప్రజలకు మరింత నాణ్యమైన వైద్యసేవలందించేందుకు విశాఖలో కెజిహెచ్‌లోని సుమారు 21.92 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆమె శనివారం ప్రారంభించారు. ఈ నాలుగేళ్లలో 16వేల కోట్ల రూపాయలు వైద్యరంగానికి కేటాయించామన్నారు. 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్మించామన్నారు. వీటిలో అయిదింటిని అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. మిగిలినవి దశలవారీగా తీసుకువస్తామన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో 1059 ఉన్న సేవలను 3,257 కి పెంచామని, ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ప్రజల వద్దకు వెళ్లి సేవలందించామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల వైద్యపరమైన వివరాలను సేకరించటంతోపాటు క్షేత్ర స్థాయిలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు. దీని ద్వారా 37వేల వరకు ఓపీలు నమోదయ్యాయని, 71వేల వరకు ఆరోగ్యశ్రీ రిఫరల్‌కేసులు గుర్తించా మన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 90 శాతం మందికి సేవలందిస్తున్నామని ఆమె తెలి పారు. విమ్స్ అభివృద్ధికి అనేకచర్యలు తీసుకున్నామని, 250 కోట్ల రూపాయలు కేటాయించామని, భవిష్యత్తులో మరిన్ని చర్యలు చేపడతామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్డియాలజీ విభాగంలో 24 ≫2



శనివారం శ్రీకాకుళంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జివిఎల్ నరసింహారావు

## ఉత్తరాంధ్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

### గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే ఇక్కడి ప్రజలు వెనుకబాటు
### బిజెపి రాజ్యసభ సభ్యుడు జివిఎల్

**శ్రీకాకుళం, అక్టోబరు 21 ప్రభాతవార్త:** ఉత్తరాంధ్రలో బిజెపి యాక్షన్ ప్లాన్ రెడీ అయ్యింది. ఉత్తరాంధ్ర అభివృద్ధి ఒక్క బిజెపితోనే సాధ్యం అయ్యేలా చేసి చూపిస్తామని బిజెపి రాజ్య సభ సభ్యులు జవిఎల్ నరసింహారావు వ్యాఖ్యలు చేశారు. శనివారం ఉదయం శ్రీకాకుళం పర్యటనకు విచ్చేసిన బిజెపి ఎంపి జి.వి.ఎల్.నరసింహారావు స్థానిక ప్రైవేటు హోటల్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు భిర్లంగి ఉమామహేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అనేక ఆసక్తికర అంశాలు వెల్లడించారు. ఇక్కడి ప్రాంతంలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నప్పటికి ≫2

ఉప ఎన్నికల్లో సునాక్ పార్టీకి గట్టి దెబ్బ 5లో

22-10Pg2exHMNWJQE:Layout 1 10/22/23 12:17 AM Page 1





శనివారం గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో సిఎం జగన్ భేటీ అయిన దృశ్యం

# గవర్నర్‌తో సిఎం జగన్ భేటీ

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య రాష్ట్రంలో సమకాలీన రాజకీయంశాలు, ప్రభుత్వం త్వరలో అమలులోకి తీసుకుని రానున్న అనేక పథకాల గురించి చర్చజరిగిందంటున్నారు. చంద్ర బాబు అరెస్ట్, అనంతర పరిణామాలు ఇతరంశాల పైన ఇద్దరిమధ్య కీలకంగా ప్రస్తావనకు వచ్చాయంటున్నారు.

ఎపి అవతరణోత్సవం నవంబరు 1న జరుగుతుంది. ఆ రోజున ప్రతిష్టాత్మక వైఎస్సార్ జీవన సాఫల్య, సాఫల్య పురస్కారాల ప్రధానానికి గవర్నర్‌ను హాజరు కావాలని సిఎం జగన్ ఆహ్వానించారు. రాష్ట్ర అవతరణ నేపథ్యం, వైఎస్సార్ అవార్డుల ప్రాధాన్యతను సిఎం జగన్ గవర్నర్‌కు వివరించారు. తాడేపల్లి నుంచి రాజ భవన్‌కు చేరుకున్న సిఎం జగన్‌కు గవర్నర్ కార్యాలయ సిబ్బంది ఘనస్వాగతం పలికారు. భేటీ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సిఎం జగన్ చిరుసత్కారం చేసారు. భేటీ అనంతరం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సిఎం జగన్‌లు హైకోర్టు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. చంద్రబాబు అరెస్ట్‌కు సంబంధించి న్యాయస్థానాల్లో వాదనలు 17(ఏ) సెక్షన్ వర్తింపు పరిధిలో జరుగుతుండగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సీఎం జగన్ తాజా బేటీకి రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.



దౌసా జిల్లాలోని బాలాజీ ఆలయంలో శనివారం రాజస్థాన్ సిఎం గెహ్లోట్, కాంగ్రెస్ నేతలు ప్రియాంక, సచిన్ పైలట్ ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

# పోలీసుల పనితీరు భేష్

డౌన్‌లోడ్ చేసు కున్నారన్నారు. పోలీసు శాఖలో 16వేల మంది మహిళా పోలీసులను నియమించా మన్నారు. మహిళలకు మంత్రివర్గంలో అత్యంత ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. హోం మంత్రిగా దళిత మహిళలను నియమించామన్నారు. మహిళా ప్రాధాన్యత విషయంలో మన ప్రభుత్వం ఎలాంటి వెనకడుగువేసేది లేదని చిత్తశుద్ధితో ఉంటుందని స్పష్టం చేసామన్నారు. గత 64 ఏళ్లుగా పోలీసు అమరవీరుల వారోత్సవాలను, సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గత ఏడాది కాలంగా దేశ వ్యాప్తంగా 377 మంది పోలీసులు విధి నిర్వాహణలో అమరులైతే... మన రాష్ట్రానికి చెందిన వారు 11 మంది ఉన్నారు. ఈ అమరవీరులందరికి నేడు రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నానన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను" అన్నారు.

'పోలీసులు బాగోగుల గురించి ఆలోచించి దేశంలోనే మొట్టమొదటిసారిగా వారికి వీక్లీఆఫ్ ప్రకటించిన ప్రభుత్వం మనదే అని తెలుపుతు న్నాను. వారికి వీక్లీ ఆఫ్ ప్రకటించడం అన్నది తన కోరిక అన్నారు. అయితే కోవిడ్ కారణంగా కొంత, సిబ్బంది కారణంగా కొంత దీనినిఅమలు చేయలేక పోయాం. త్వరలోనే ఈవిధానం అమలులోకి వస్తోందన్నారు.. శాంతిభద్రతల విషయంలో పోలీసులు రాజీ పడాల్సిన అవసరంలేదన్నారు. ఈ విషయంలో ఎవ్వరికి మినహాయింపులేదన్నారు. పౌరుల రక్షణ, భద్రత విషయంలో పోలీసులు వెనుకంజ వేయకూడదన్నారు.

బడుగు, బలహీన వర్గాల వారి మీద కులపరమైన దాడులు, హింస జరుగుతుంటే కారకులను ఏ మాత్రం ఉపేక్షించకుండా చట్టం ముందు నిలబెట్టం దన్నారు. సామాజిక వ్యతిరేక శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు.

ఈ విషయంలో చిన్న, పెద్ద అంటూ చూడొద్దని మరోసారి స్పష్టం చేస్తున్నానన్నారు. పోలీసు క్యాప్‌పై నాలుగు సింహాలు ఉంటాయన్నారు, నాలుగు వైపుల నుంచి ఏ ఆపద వచ్చినా కాపాడతా రన్న నమ్మకానికి అవి నిదర్శనమని చెప్పారు. మహిళా మిత్ర, దిశ ఎస్ఓఎస్, ఎపి పోలీసు సేవా యాప్ లాంటి అనేక కొత్త సేవలను ప్రవేశపెట్టా మన్నారు. సైబర్ నేరగాళ్ల నుంచి తప్పించుకోవడానికి బాలికలను ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపట్టామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా పోలీసులకు వీక్లీ ఆఫ్‌ను ప్రకటించారన్నారు.

మహిళా సిబ్బందిని ప్రోత్సహించి మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యతను ఇచ్చామనా న్నరు. కొంత మంది నాయకులు నోరు ఉంది కదా అని నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమన్నారు. ముఖ్యమంత్రి జగన్ హోంగార్డుల ప్రత్యేక వేతనాన్ని కూడా పెంచారన్నారు.

గత ప్రభుత్వం పోలీసుశాఖకు బకాయిపెట్టిన నిధులను విడుదల చేసామన్నారు. అధికారం కోసం కులాల, మతాలు మధ్య చిచ్చు పెట్టేదుస్థితికి విపక్షం దిగజారిం దన్నారు.

పోలీసు శాఖలో మహిళా రక్షణ కోసం దిశ చట్టం. మహిళా మిత్ర, జీరో ఎఫ్ఆర్‌ను సీఎం జగన్ తీసుకుని వచ్చారన్నారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

స్థానిక నేతలు ఆయా ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగా వెనుకబాటుకు గురి కాబడ్డాయని దుయ్యబట్టారు. ఇక్కడ రాజకీయాలు ఏమి చేయకపోయినా గడిఇచిపోయాయి అంటే ఏమి చేయకెఉండానే ఎన్నికల్లో గెలిచిపోవడం ఏమి చేయకుండానే మళ్లీ పోటీ చేసి మళ్లీ గెలవడం ఇక్కడ పరిపాటి అయిపోయింది. ఇది ఇకపై జరగదు, పని చేస్తేనే ప్రజల్లో మనకు గుర్తింపు ఉంటుందన్న ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని తెచ్చే ప్రయత్నం బిజెపి చేస్తుందని దీనికి యాక్షన్ ఉత్తరాంధ్రకు అందరూ సిద్ధంగా ఉండాలని రెండు ప్రాంతీయ పార్టీల నేతలకు ఆయన గుర్తు చేశారు. త్వరలో జిల్లాలో కేంద్ర మత్స్యశాఖమంత్రి పురుషోత్తం రూపాల పర్యటన ఉండనుందని ఎంపి జివిఎల్ నరసింహారావు వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లాలో వేల సంఖ్యలో మత్స్యకారులు వలసలు వెళ్తున్నారని, వారికి ఉపాధి అవకాశాలు పెంచాలని కేంద్రం అనేక అభివృద్ధి పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగానే మత్స్య సంపద యోజన కింద కేంద్ర ప్రభుత్వం 20 వేల కోట్లను కేటాయిస్తే మనకు 2వేల కోట్లు కేటాయించారని అన్నారు. దీంతో శ్రీకాకుళం జిల్లాలో హార్బర్‌లు, జట్టీలు నిర్మాణానికి దోహదపడిందని తెలిపారు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగానే మత్స్యకారులు విశ్వకర్మవారు, తోపుడు బండ్లు, వ్యవసాయం చేసు కునే వారు ఇలా ప్రతి ఒక్కరినీ గుర్తించి నరేంద్ర మోడీ వారి అభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగు తుందని ఆయన పేర్కొన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి అంతా కూడా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతుందని గుర్తు చేశారు. ఈ అభివృద్ధిని రానున్న రోజుల్లో ప్రజల వద్దకు ఎలా తీసుకు వెళ్లాలి అన్నది మా పార్టీ కార్యవర్గంతో చర్చించి ప్రణాళిక చేసుకోవడం జరుగుతుందని వెల్లడిం చారు. వైఎస్సార్సీ, టిడిపి ప్రభుత్వాలు ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి అనుగుణంగా సహజవనరులు ఉన్నప్పటికి నీటి అవకాశాలు ఉన్నప్పటికి, ప్రాజె క్టులు నిర్మాణంగాని, ఫిషరీష్ రంగంలో ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ లేకపోవడం ఈ ప్రాంతం వెనుకబాటుకు గురయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఉత్తరాంధ్ర అభివృద్ధి కేవలం భాజాపాతోనే సాధ్యమైందని, సాధ్యమవు తుందని నమ్మకాన్ని ప్రజల్లో నిర్మించడానికి మా యొక్క కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు.

**ఉత్తరాంధ్రలోని ప్రధాన బిసి కులాలకు అన్యాయం జరిగింది:**

ఉత్తరాంధ్రకు చెందిన తూర్పుకాపు, కళింగకోమటి, శిష్టకరణ, సొండి, అరవల కులస్తులు బిసిలుగా రాష్ట్రంలో ఉన్నప్పటికి కేంద్రంలో ఓబిసిలుగా గుర్తింపు లేకపోవడం రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం అన్నారు. వీరంతా తమ వద్దకు వచ్చిన తర్వాత రాజ్యాంగబద్ధ కేంద్ర సంస్థ ఎన్‌సిబిసి వద్ద సబ్జెక్టు తీసుకు వెళ్లానని ఇప్పుడు అందరికీ మంచి జరిగే రోజులు వస్తున్నాయని వారం రోజుల్లో ఎన్‌సిబిసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయనుందని ఆయా కుల సంఘాలు శుభవార్త అని తెలియజేశారు. అలాగే తెలంగాణలో 27 బిసి కులాలను అక్కడి రాష్ట్ర ప్రభుత్వం బిసి జాబితా నుంచి తొలగించింది. ఉత్తరాంధ్రకు చెందిన తూర్పు కాపు, కాళింగ, కొప్పుల వెలమ ఇలా చాలా మందికి ఉద్యోగ, విద్యా అవకాశాలు కోల్పోయారు. దీనిపై కూడా ఎన్‌సిబిసికు తెలియజేశాను. వారు సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి నివేదిక తెప్పించుకుని న్యాయం చేస్తామన్నారని ఎంపి జివిఎల్ తెలియజేశారు.

# రాష్ట్ర ప్రజలకు సిఎం జగన్ దసరా శుభాకాంక్షలు

**విజయవాడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ప్రజలందరికీ సిఎం వైఎస్. జగన్మోహన రెడ్డి రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దుర్గాష్టమి, శ్రీదేవి శరన్నవరాత్ర పర్వదినాలు ప్రజలందరి అభీష్టాలను నేరవేర్చాలని కోరారు. విజయదశమి చెడుపై మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తులు సాధించిన విజయానికి గుర్తు అన్నారు. సంప్రదాయక సంస్కృతులకు వన్నె తీసుకుని వచ్చే విధంగా దసరా పండుగ జరుపుకుంటున్నామ న్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తివంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరి స్తుందని మహిషాసురుడిపై జగన్మాత సాధించిన విజయం ప్రపంచానికి చాటిందన్నారు. జగన్మాత ఆశీసు ్సలతో రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో, సిరిసంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని కోరుకుంటూ తెలుగు ప్రజలందరికీ సీఎం వై. యస్. జగన్మోహనరెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయదశమి సకలజన సంఘటితంగా ఆదర్శంగా, సహస్ర వృత్తి శ్రామికులకు విజయాన్ని అందించే దిశలో సాగాలన్నారు. వ్యవసాయం, పశుసంవర్ధకంగా, అన్ని వ్యాపారాలు, విద్యా. వైద్యరంగాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# జడ్జిల ప్రమాణం

హైకోర్టులో 37మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉంది. 25 మంది మాత్రమే ఉన్నారు. వాస్తవానికి 27మంది ఉండగా ఇద్దరు బదిలీ అయ్యారు. తాజాగా నియమితులైన వారితో కలిపి ఈ సంఖ్య 29కి చేరినట్లు సమాచారం. కర్ణాటక నుంచి జస్టిస్ నరేంద్ర బదిలీపై ఇక్కడి రానున్నట్లు సమాచారం.

ఇక ప్రమాణ స్వీకారం అనంతరం నూతన న్యాయమూర్తులను గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం జగన్ అభినందించి. సత్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు అంబటి రాంబాబు, హోంమంత్రి తానేటి వనిత, ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు పలువురు న్యాయ మూర్తులు తదితరులు హాజరయ్యారు.

# ప్రవళిక ఆత్మహత్య కేసులో నిందితుడికి బెయిల్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** ప్రవళిక ఆత్మహత్య కేసులో నిందితుడు శివరాం రాథోడ్ కు నాంపల్లి కోర్టు బెయిలు మంజూరు చేసింది. రూ. 5 వేలు వ్యక్తిగత పూచికత్తు బెయిల్ మంజూరు చేసింది. నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసిన పోలీసులు శనివారం నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. కేసులో సరైన ఆధారాలు లేవంటూ న్యాయమూర్తి బెయిలు మంజూరు చేశారు. బెయిలు మంజూరు అయిన తరువాత శివరాం సోదరుడు మునిరాం మీడియాతో మాట్లాడారు. ప్రవళిక ఆత్మహత్యతో తన సోదరుడికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. అ కారణంగా తన సోదరుడిని కేసులో ఇరికించారని ఆందోళన వ్యక్తం చేశారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:21/10/23

DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 883976
2nd Prize Rs.7000/- 59781
3rd Prize Rs.3500/-
12469 35318 41486 50957 69206
78477 86778 94559 94600 97167
4th Prize Rs.200/-
0992 1429 1825 2428 3037 3178 5834
8209 9004 9567
5th Prize Rs.100/-
1311 2529 2637 3589 3823 4390 7654
7972 9919 9929
6th Prize Rs.50/-
0193 2298 3228 5011 6372 7980 9290
0481 2328 3268 5216 6586 8340 9325
0919 2387 3273 5361 6644 8352 9337
1219 2394 3348 5373 6853 8389 9353
1402 2410 3355 5402 6892 8410 9399
1409 2476 4042 5408 6929 8527 9447
1442 2531 4060 5521 7052 8663 9496
1494 2563 4094 5634 7418 8742 9854
1716 2576 4355 5885 7466 8773 9939
1717 2626 4468 5931 7483 8779 9989
1749 2886 4684 6079 7494 8909
1755 2937 4795 6275 7829 8985
1871 2967 4807 6304 7836 9031
1958 2995 4808 6309 7893 9095
2159 3171 4956 6313 7943 9134

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 596314
2nd Prize Rs.7000/- 97987
3rd Prize Rs.3500/-
05363 34065 40223 44633 45503
61312 61979 71494 86917 99135
4th Prize Rs.200/-
0015 0224 0473 1360 1614 3879 4046
5802 7837 9689
5th Prize Rs.100/-
0927 2215 4102 4104 5764 6501 6769
7159 7659 9368
6th Prize Rs.50/-
0016 1173 3526 4527 6321 8287 9080
0041 1295 3624 4593 6613 8332 9527
0136 1474 3756 4771 6683 8382 9586
0254 1586 3776 4854 6915 8467 9608
0336 1639 3794 5023 6959 8530 9709
0435 1659 3832 5060 7205 8570 9721
0541 1761 3963 5133 7236 8668 9824
0639 1774 4002 5504 7320 8677 9833
0672 2406 4068 5650 7411 8696 9869
0687 2647 4088 5736 7512 8759 9952
0741 2819 4129 5745 7542 8788
0820 3217 4163 5894 7607 8810
0928 3225 4235 6040 7642 8875
1011 3381 4305 6126 7938 8931
1100 3481 4448 6168 8038 8959

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:21/10/23

DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 132809
2nd Prize Rs.7000/- 60561
3rd Prize Rs.3500/-
01131 06841 19971 29677 32343
33417 42587 53507 86441 94820
4th Prize Rs.200/-
0009 0616 1149 1645 3614 6555 7642
8279 9146 9332
5th Prize Rs.100/-
0570 2812 4567 5681 5768 6305 7234
7494 7547 7829
6th Prize Rs.50/-
0028 2558 3721 5142 6843 8310 9163
0158 2995 3877 5325 6874 8418 9187
0406 3034 3963 5362 6898 8450 9340
0558 3084 4054 5876 6967 8508 9381
0567 3110 4096 5967 7010 8572 9475
0705 3214 4289 6003 7036 8596 9575
0721 3306 4431 6128 7262 8664 9590
1361 3307 4480 6140 7433 8788 9774
1393 3344 4534 6160 7546 8852 9833
1431 3384 4893 6163 7645 8873 9857
1465 3482 4939 6208 7842 8937
1502 3520 4942 6294 8084 8939
1749 3599 4958 6416 8087 8965
2432 3640 4970 6497 8139 9078
2464 3701 5080 6520 8264 9085

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 216568
2nd Prize Rs.7000/- 43860
3rd Prize Rs.3500/-
04316 12325 16238 43217 43250
67623 70607 79091 80454 80468
4th Prize Rs.200/-
1289 3077 3312 3430 3466 4472 4674
5670 6651 8456
5th Prize Rs.100/-
1488 1653 1983 2574 3015 3398 3453
6134 9568 9979
6th Prize Rs.50/-
0118 1569 3187 4052 5761 7598 9145
0151 1998 3207 4226 5768 7866 9167
0334 2066 3221 4247 5836 7892 9211
0741 2068 3326 4272 5901 7995 9232
0758 2203 3363 4494 5917 8034 9315
0780 2474 3492 5044 6078 8169 9518
0838 2576 3504 5117 6387 8269 9681
1127 2632 3511 5139 6410 8453 9703
1135 2634 3547 5166 6503 8493 9941
1215 2709 3566 5493 6637 8671 9961
1220 2760 3708 5619 6639 8721
1256 2862 3896 5621 6795 8907
1309 2986 3961 5682 6821 9071
1312 3083 4032 5724 7152 9104
1354 3142 4048 5733 7477 9106

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:21/10/23

DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 898235
2nd Prize Rs.7000/- 30684
3rd Prize Rs.3500/-
05763 06225 10038 39913 41603
68874 91351 94039 95647 96193
4th Prize Rs.200/-
0641 0898 4333 4926 5695 5840 7323
8541 9045 9648
5th Prize Rs.100/-
0213 3531 5601 5826 6239 6313 7352
7555 8449 8650
6th Prize Rs.50/-
0211 1671 3162 4969 6804 8066 9041
0214 1825 3190 5060 6901 8078 9110
0217 1843 3512 5222 7188 8082 9229
0653 1872 3611 5399 7257 8094 9337
0697 2027 3664 5411 7316 8101 9366
0776 2175 3840 5438 7337 8149 9735
0823 2485 3866 5497 7362 8163 9770
1049 2488 4104 5859 7484 8378 9843
1231 2577 4127 5892 7544 8443 9860
1330 2831 4290 5973 7659 8461 9970
1355 3020 4385 6309 7674 8643
1483 3024 4579 6395 7751 8675
1530 3087 4603 6411 7757 8715
1543 3119 4918 6434 8000 8748
1653 3161 4957 6754 8025 9038

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 768923
2nd Prize Rs.7000/- 63449
3rd Prize Rs.3500/-
03740 07108 15814 38982 52097
56277 60351 62381 73623 76066
4th Prize Rs.200/-
1789 3004 4214 5350 5676 5682 7450
7844 9641 9972
5th Prize Rs.100/-
0126 0879 2086 2122 3575 4973 4994
5895 7983 8945
6th Prize Rs.50/-
0069 1258 2523 3872 6342 7427 9076
0100 1273 2647 3873 6512 7469 9370
0140 1524 2755 4141 6569 7474 9390
0229 1699 3032 4585 6572 7816 9443
0264 1730 3151 4788 6720 7947 9490
0401 1856 3170 5234 6784 7992 9835
0657 1860 3202 5338 6819 8031 9926
0710 1873 3277 5438 6867 8056 9949
0743 1907 3519 5656 7037 8285 9960
0780 2019 3542 5940 7111 8512 9989
0802 2166 3589 6023 7164 8539
0806 2258 3692 6041 7265 8756
0850 2270 3711 6049 7308 8858
0867 2334 3713 6176 7341 8862
1036 2371 3797 6214 7411 8919

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:21/10/23

DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 457210
2nd Prize Rs.7000/- 10278
3rd Prize Rs.3500/-
06544 19296 21301 29310 31565
34041 47813 62230 79042 99998
4th Prize Rs.200/-
0153 0438 0517 2312 6327 6371 7309
8316 8714 9182
5th Prize Rs.100/-
1003 1115 1196 2414 3400 5323 5981
6216 7973 9995
6th Prize Rs.50/-
0068 1959 3335 5030 6824 7976 9188
0156 1987 3430 5181 7105 8172 9217
0205 2076 3535 5225 7221 8211 9256
0397 2105 3540 5255 7276 8215 9279
0522 2167 3624 5294 7306 8271 9333
0681 2342 3733 5302 7328 8295 9633
0831 2479 3767 5389 7429 8377 9730
0919 2736 3817 5412 7463 8427 9735
1089 2794 3937 5753 7511 8467 9796
1188 2865 4230 6207 7562 8470 9864
1359 2905 4630 6221 7589 8589
1510 2992 4646 6291 7752 8770
1518 3014 4734 6589 7854 8841
1567 3028 4853 6702 7872 9016
1833 3052 5026 6750 7919 9122

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 843441
2nd Prize Rs.7000/- 07584
3rd Prize Rs.3500/-
05513 07626 08618 10679 14561
28049 45763 54306 57289 76379
4th Prize Rs.200/-
0859 0909 1346 1783 3465 7408 9018
9191 9216 9562
5th Prize Rs.100/-
0625 1033 1688 2531 3261 5389 5512
7017 9115 9369
6th Prize Rs.50/-
0090 1342 2842 4487 5377 6995 9215
0228 1390 3127 4501 5490 7027 9230
0261 1590 3278 4502 5532 7049 9304
0297 1599 3414 4628 5571 7089 9319
0341 1653 3485 4790 5577 7253 9545
0401 1844 3543 4822 5635 7478 9609
0472 1873 3727 4983 5835 8003 9690
0480 2421 3737 5023 5839 8094 9753
0644 2556 3838 5045 6019 8262 9953
0722 2604 4035 5058 6086 8340 9984
0880 2616 4150 5072 6221 8650
0916 2618 4164 5117 6275 8652
1251 2705 4173 5136 6499 8918
1309 2754 4251 5248 6940 9038
1326 2819 4386 5317 6987 9054

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:21/10/23

DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 448799
2nd Prize Rs.7000/- 73173
3rd Prize Rs.3500/-
17519 17789 25691 45559 56276
59973 70436 83104 83939 89683
4th Prize Rs.200/-
0128 1199 2914 4170 4686 5037 5617
8400 9534 9949
5th Prize Rs.100/-
0693 2521 2736 2912 3082 4488 5268
6077 8283 8878
6th Prize Rs.50/-
0388 2069 3429 4511 6364 7797 9170
0431 2263 3523 4578 6383 7817 9221
0478 2293 3533 4761 6411 7832 9340
0697 2340 3542 4770 6418 7846 9554
0730 2345 3555 4841 6458 8127 9638
0765 2394 3570 4905 6578 8134 9664
0819 2453 3574 5126 6638 8165 9665
0842 2470 3646 5194 6992 8249 9696
1136 2543 3688 5521 7005 8356 9785
1143 2678 3759 5831 7322 8515 9922
1257 2819 3788 5866 7363 8534
1278 2849 3832 5961 7434 8710
1405 2901 3865 6182 7590 8778
1641 3264 4064 6188 7639 8921
1744 3414 4186 6302 7730 8965

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 638384
2nd Prize Rs.7000/- 54300
3rd Prize Rs.3500/-
05279 22392 23009 31563 33705
45829 53756 81468 97298 99991
4th Prize Rs.200/-
0088 0952 1966 2169 5725 5734 6549
8882 8992 9162
5th Prize Rs.100/-
0647 1393 3656 4691 6080 6536 6938
7976 8326 9985
6th Prize Rs.50/-
0111 2342 3857 5147 7038 8042 9018
0223 2500 3861 5221 7143 8175 9079
0247 2870 3984 5243 7297 8356 9179
0370 2879 4117 5530 7395 8431 9205
0394 2980 4120 5704 7501 8449 9371
0444 3137 4266 6029 7548 8467 9465
0540 3198 4272 6154 7610 8504 9597
0729 3212 4296 6193 7705 8555 9669
1472 3329 4359 6362 7715 8708 9681
1704 3330 4427 6472 7746 8725 9730
1852 3461 4607 6475 7751 8896
1883 3467 4669 6604 7840 8906
2036 3541 4886 6890 7882 8957
2127 3551 5014 6905 7895 8979
2308 3799 5086 6931 7899 9011

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:21/10/23

SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 436405
2nd Prize Rs.7000/- 58435
3rd Prize Rs.3500/-
14219 25495 25663 47290 47423
69520 71938 82727 82877 93154
4th Prize Rs.200/-
1115 2231 2982 6058 6523 6706 7357
8506 8535 8599
5th Prize Rs.100/-
0412 2261 3421 3475 4424 4535 5406
5457 6695 8179
6th Prize Rs.50/-
0012 1057 3463 5317 7124 8342 9352
0119 1100 3567 5335 7135 8488 9470
0151 1427 3651 5372 7150 8565 9521
0219 1468 3658 5554 7154 8601 9689
0223 1472 3749 5713 7268 8615 9706
0265 1580 3762 5783 7331 8672 9711
0288 1778 3825 5851 7443 8768 9833
0407 1882 3870 5860 7458 8791 9881
0550 1925 4010 6203 7485 8818 9894
0639 2138 4159 6205 7500 8866 9897
0809 2629 4546 6311 7571 8924
0848 2701 4671 6576 7801 8984
0972 2930 4934 6764 7943 9064
1022 3096 5133 6778 7961 9077
1037 3369 5255 7004 8275 9270

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 946128
2nd Prize Rs.7000/- 35904
3rd Prize Rs.3500/-
13511 24745 35689 46347 57287
68151 68735 79586 81633 92267
4th Prize Rs.200/-
0386 1219 1874 1999 4003 4248 5740
6036 6489 9066
5th Prize Rs.100/-
0863 3002 3611 4566 5906 6403 7029
8163 9524 9940
6th Prize Rs.50/-
0057 1336 2865 5027 6800 8024 9495
0060 1404 2991 5103 6827 8123 9590
0151 1411 3019 5151 6973 8196 9634
0165 1541 3364 5553 6998 8224 9646
0199 1556 3591 5588 7064 8282 9687
0236 1698 3693 5656 7120 8301 9697
0310 1847 3754 5797 7159 8430 9729
0313 1899 3845 5943 7190 8541 9799
0353 2105 3869 6106 7220 8625 9821
0921 2147 3923 6336 7233 8642 9865
0956 2451 4402 6453 7393 8807
0957 2579 4521 6560 7667 8883
1065 2601 4705 6763 7688 8914
1107 2617 4715 6768 7852 8981
1188 2799 4751 6780 7984 9077

# ఇటు ప్రసవం.. అటు పతీ వియోగం

## స్థానిక పిహెచ్‌సిల్లో సదుపాయాల్లేక 70 కి.మీ. ప్రయాణం.. తర్వాత ఆస్పత్రిలో ప్రసవం

## అదే సమయానికి వైద్యశాలకు వచ్చిన భర్త మృతదేహం

## పల్నాడు జిల్లాలో తీవ్ర విషాదం

**అమరావతి, అక్టోబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రసవానికి ఓ నిండుగర్భిణీ నరకయాతన, ఆపై బిడ్డను ప్రసవించిన సమయానికి అదే ఆసుపత్రికి ఆ బాలింత భర్త మృతదేహం చేరుకోవటం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈదుర్ఘటన పల్నాడు జిల్లాలో చోటుచేసుకుంది.. వివరాలిలా ఉన్నాయి. పల్నాడుజిల్లా కారంపూడికి చెందిన రామాంజినికి పురటినొప్పులు రావటంతో శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో సమీపంలోని ప్రాథమిక వైద్యశాలకు తీసుకొచ్చారు.. అక్కడ సదుపాయాలు లేక గురజాల నియోజకవర్గ కేంద్రంలోని ఆసుపత్రికి వెళ్లారు.. ఇక్కడ కూడ వైద్యసదుపాయాలు లేవని 70 కి.మీ. దూరంలోని నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి వెళ్లండని అక్కడి వైద్యాధికారులు సూచించారు. దీంతో దీంతో రామాంజినిని నరసరావుపేటకు తీసుకొచ్చారు. అక్కడ ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చింది.. ఇదిలా ఉండగా, కారంపూడి నుంచి గురజాల వరకు భార్యకు తోడుగా వచ్చిన భర్త ఆనంద్ (40) తిరిగి డబ్బుల కోసం ఇంటికి బైక్‌పై బయలుదేరాడు.. ఇంటి నుంచి ఆ రాత్రివేళ తిరిగివస్తుండగా, జూలకల్లు వద్ద రహదారిపై ఉన్న పెద్దగుంతలోపడి తీవ్రంగా గాయాలపాలయ్యాడు.. స్థానికులు అతన్ని నరసరావు పేటకు తరలించారు.. అంతే ఆసుపత్రికి వద్దకు చేరిన ఆనంద్ తనబిడ్డను చూడాకుండానే కన్ను మూశాడు.. ఒక్కసారిగా ఆ కుటుంబంలోవిషాదం చోటుచేసుకుంది.

# 160' ఖాయం

దుతున్నామన్నారు.. తన కుటుంబాన్ని వదిలి ప్రజల కసమే 45ఏళ్లు పనిచేసిన నిస్వార్థ సేవకుడు చంద్రబాబుని వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ 43 రోజులు జైల్లో నిర్బంధించారన్నారు. ఆయన్ని ములాఖాత్‌ల్లో కలిసినపుడు ఆయన నీతి, నిజాయితీతో కూడిన ధైర్యం కన్పించిందన్నారు. శాంతియుతంగా పోరాడండి.. అరాచక పాలనని అంతమొందించేందుకు ప్రజల్ని చైతన్యం చేయండి అని పిలుపునిచ్చారన్నారు. సైకో జగన్ విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడాలని చంద్రబాబు- పవన్ కల్యాణ్ కలిసి పోరాడాలని నిశ్చయించుకున్నారని అన్నారు. టిడిపి జనసేన కూటమి 150 సీట్లు గెలవబోతోందన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలకి భరోనసా ఇచ్చేందుకు చంద్రబాబు ప్రారంభించిన బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ నవంబర్ 1నుంచి రాష్ట్రమంతా ప్రారంభం కానుందని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ఆవేదనతో ఆశువులు బాసిన అభిమానుల కుటుంబాలను పరామర్శించి అండగా నిలిచేందుకు అమ్మ భువనమ్మ త్వరలోనే 'నిజం గెలవాలి' అనే కార్యక్రమం ద్వారా మృతుల కుటుంబీకులనుపరామర్శిస్తారని అన్నారు. యువగళం పాదయాత్ర కూడ త్వరలోనే ఆరంభం అవుతుందన్నారు..

రాష్ట్రాన్ని నాశనంచేసిన జగన్‌కి వ్యతిరేకంగా టిడిపి-జనసేన కలిశాయన్నారు.. రైతులను వేధిస్తున్న వైఎస్సార్సీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చంద్రబాబు, పవన్ వంటి నేతలు కలిశారన్నారు. జగన్ పాలనలోబిసిలు, మైనార్టీలు, దళితులపై జరుగుతుననన దాడులకు వ్యతిరేకంగా ఈ పొత్తు ఏర్పడిందన్నారు. సైకో జగన్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, ప్రజల్లోకి వెళదామని, ప్రజాచైతన్యం తీసుకొద్దామని అన్నారు. టిడిపి-జనసేన కలిసి 175 సీట్లకు 160 సీట్లు గెలుస్తామన్నారు. ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, సంబంధం లేని కేసులో తమ అధినేత చంద్రబాబును జగన్ అరెస్టు చేయించారన్నారు. జగన్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా రేపు అధికారంలోకి రాబోయేది టిడిపి అని అన్నారు. నరసరావుపేట పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు జివి ఆంజనేయులు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, పార్లమెంట్ అధ్యక్షులు, అసెంబ్లీ ఇన్‌చార్జిలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్రపార్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య భద్రతే లక్ష్యం

లక్షల సిఎస్ఆర్‌నిధులతో ఆధునికీకరించిన ఐసియు, ఎంపీయు యూనిట్లను ప్రారంభించారు. అనంతరం కార్డియాలజీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో ఆమె ఆప్యాయంగా మాట్లాడారు. అందుతున్న సేవలను వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఎంఆర్ఐ, సీటీ స్కానింగ్ సెంటర్ వరకు కాలినడక చేరుకున్న మంత్రి 11.25 కోట్లతో ఏర్పాటుచేసిన ఎంఆర్ఐ ను 3.82 కోట్లతో ఏర్పాటు చేసిన సీటీ స్కానింగ్ యూనిట్లను ప్రారంభించారు. అనంతరం 2.38 కోట్లతో సమకూర్చిన ఆధునిక వసతులతో కూడిన తొమ్మిది అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించారు. స్కిల్ ల్యాబ్‌కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన పరికరాలను మంత్రి పరిశీలించారు. 1.50 కోట్లతో సమకూర్చిన పరికరాలను, స్కిల్ ల్యాబ్‌ను మంత్రి ప్రారంభించారు. 2.65 కోట్లతో సర్జికల్, వైద్య పరికరాలను మంత్రి చేతులు మీదుగా అందుబాటులోకి తీసుకు వచ్చారు. చివరిగా ఆంధ్ర వైద్య కళాశాల వద్ద వందేళ్ల వేడుకను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పైలాన్‌ను మంత్రి రజని ఆవిష్కరించారు. అనంతరం అధికార్లు, వైద్యులతో కలిసి పైలాన్ వద్ద బృందం ఫోటో దిగారు.

## వారం - వర్జ్యం

తేది : 22-10-2023, ఆదివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
అష్టమి రా. 7.59, ఉత్తరాషాఢ సా. 6.44,
వ.రా. 10.29-11.59,
దు.సా. 4.08-4.54
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం సా. 4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** చాకచక్యంతో పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**వృషభం :** గృహనిర్మాణ ఆలోచనలు సఫలీకృతమవుతాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మిథునం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. పనులు నెమ్మదిగా సాగుతాయి.

**కర్కాటకం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. విలువైన వస్తు కొనుగోలు చేస్తారు.

**సింహం :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**కన్య :** ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల :** వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. నూతన ప్రయత్నాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటుపోట్లు కొంతవరకు తొలుగుతాయి.

**ధనుస్సు :** ముఖ్యమైన పనులలో సన్నిహితులు సాయం అందిస్తారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు.

**మకరం :** మానసిక ప్రశాంతత పొందుతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం :** ఆర్థిక ఇబ్బందుల నుండి కొంత వరకు బయటపడతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**మీనం :** పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయాలు పెరుగుతాయి. నూతన విద్యా ఉద్యోగవకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో., హైదరాబాద్

# గగన్‌యాన్‌కు ముందు ఇస్రోకు మరో మైలురాయి

## - షార్‌లో అంతరిక్ష శాస్త్రవేత్తలు



పారాచూట్ల సాయంతో సముద్రంలో పడిన క్రూ మాడ్యూల్ పరికరాన్ని తరలిస్తున్న దృశ్యం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 21 ప్రభాతవార్త:** అత్యంత ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ ప్రయోగానికి ముందు శనివారం విజయవంతంగా చేపట్టిన టెస్ట్ వెహికల్ ప్రయోగం ఇస్రోకు మరో మైలురాయి వంటిదని అంతరిక్ష శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి శనివారం ఉదయం ప్రయోగించిన గగన్‌యాన్ ముందస్తు ప్రయోగాలలో మొట్టమొదటి టెస్ట్ వెహికల్ ప్రయోగం విజయవంతమైంది. ఈ సందర్భంగా షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ ప్రయోగంలో భాగం పంచుకున్న ఇస్రో శాస్త్రవేత్తలు మాట్లాడారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మొదట ప్రయోగం వాయిదా పడినప్పుడు కొంత నిరాశతో కనిపించినప్పటికీ అనంతరం 10 గంటలకు జరిగిన ప్రయోగం 10 నిమిషాలలో సక్సెస్ సాధించడంతో ఇనుమడించిన ఉత్సాహంతో కనిపించారు. మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన తన స్థానంనుంచి పోడియం వద్దకు వడివడిగా వెళ్లే సమయాన అక్కడఉన్న శాస్త్రవేత్తలు కరతాళ ధ్వనులతో ఆనందం ప్రకటించడంతో పాటు ఛైర్మన్‌ను, మిషన్ డైరెక్టర్‌ను ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సోమనాథ్ మాట్లాడుతూ ఈ రోజు నేను చాలా హ్యాపీగా ఉన్నాను అంటూ తన ఉత్సాహాన్ని తెలియజేశారు. టెస్ట్ వెహికల్ ప్రయోగంతో ఒక పెద్ద పరీక్షను ఎదుర్కొన్నామన్నారు. టెస్ట్ వెహికల్ అంతరిక్షంలోకి దూసుకెళ్లడం, క్రూ మాడ్యూల్ పరికరం విడిపోవడం, పారాచూట్లు అనుకున్న రీతిలో విచ్చుకోవడం వంటి ఘటనల ద్వారా క్రూ ఎస్కేప్ సిస్టం పూర్తిగా విజయవంతమైందని చెప్పారు. ఖచ్చితమైన వేగంతో సముద్రంలో పడిన క్రూమాడ్యూల్ ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రయోగం ఉదయం 8 గంటలకు జరగాల్సి ఉండగా, వాతావరణం కారణంగా 8.45కు రీషెడ్యూల్ జరిగిందని, అయితే 8.45కు ముందు 5 సెకన్ల వ్యవధిలో ఆటోమేటిక్ లాంచ్ సీక్వెన్స్ సిస్టం అందులోని చిన్న సాంకేతిక లోపం గుర్తించిందన్నారు. ప్రయోగానికి సిద్ధంగా లేదని సమాచారం అందిన తర్వాత తమ సిబ్బంది దాన్ని సకాలంలోసరిచేసి మళ్లీ 10గంటలకు ప్రయోగించామని వివరణ ఇచ్చారు. ఈ ప్రయోగ విజయంలో పాలుపంచుకున్న ఇస్రోలోని శాస్త్రవేత్తలకు, అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు.

**పక్షి పిల్లలను కాపాడినట్లు...**

ప్రమాదంలో పక్షి పిల్లలు చిక్కుకుంటే వాటిని తల్లి పక్షి కాపాడే విధంగా గగన్‌యాన్ ప్రయోగంలో క్రూ ఎస్కేప్ సిస్టంను అభివృద్ధిచేసినట్లు క్రూ మాడ్యూల్ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన గగన్‌యాన్‌కు మిషన్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న ఆర్.హటన్ చెప్పారు. మైకులో అత్యంత ఉత్సాహంతో ఆయన పెద్దగా మాట్లాడటం శాస్త్రవేత్తలు పడిన కష్టానికి నిదర్శనంగా నిలిచింది. గగన్‌యాన్ ప్రయోగంలో ఒక కీలకమైన పరిశోధన విజయవంతంగా చేపట్టామని, ఇటువంటివి మరిన్ని జరుపుతామన్నారు. మిషన్ డైరెక్టర్ ఎస్.శివకుమార్ తన ప్రసంగంలో తనకు ఈ ప్రయోగ విజయం తర్వాత మాటలు రావడం లేదని ఉద్వేగంగా అన్నారు. టెస్ట్ వెహికల్, క్రూమాడ్యూల్, క్రూ ఎస్కేప్ సిస్టం వంటివి తమకు సరికొత్త అనుభవాన్ని ఇచ్చాయన్నారు. క్రూ ఎస్కేప్ సిస్టం డిజైనర్ పి.సునీల్ గత రెండు మూలు నెలలుగా తాము పడిన కష్టానికి మంచి ఫలితం ఇచ్చిందని చెప్పారు. హెచ్ఎస్ఎఫ్‌సి డైరెక్టర్ మోహన్ మాట్లాడుతూ సముద్రంలో పారాచూట్ల సాయంతో పడిన క్రూ మాడ్యూల్ పరికరాన్ని చెన్నై నావికా దళంవారు భద్రంగా తీసుకెళుతున్నట్లు వివరించారు. ఆ విభాగంలోనూ ఈ ప్రయోగంలో సక్సెస్ సాధించినట్లు చెప్పారు. విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ డైరెక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్ నాయర్ తన ప్రసంగంలో ఏడు మోటార్లు, పది పారాచూట్లు సక్రమంగా పనిచేసి టెస్ట్ వెహికల్ ప్రయోగాన్ని విజయవంతం చేసినట్లు పేర్కొన్నారు. ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ వి.నారాయణన్ మాట్లాడుతూ ద్రవ ఇంధన బూస్టర్ ద్వారా టెస్ట్ వెహికల్‌ను రూపొందించి ప్రయోగించామని చెప్పారు. ఇందుకు సహకరించిన తమ పార్టనర్లు, పరిశ్రమల వారికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఐఐఎస్‌యు డైరెక్టర్ పద్మకుమార్ తన ప్రసంగంలో కేవలం ఒక దశ కలిగిన ఈ ప్రయోగం ఇంత విజయవంతంగా పనిచేయడం శాస్త్రవేత్తలకు ఎంతో ఆనందం కలిగించిందన్నారు. చివరిగా షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ మాట్లాడుతూ శ్రీహరికోటలోనే ఈ రాకెట్‌కు సంబంధించిన అనుసంధానం వంటి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. గగన్‌యాన్‌కు ముందు ఇది ఒక గొప్ప ప్రారంభంగా ఆయన అన్నారు. ఈ ప్రయోగ విజయంతో తమలో విశ్వాసం మరింత పెరిగిందని, శ్రీహరికోటలోని నూతన సౌకర్యాలతో వినూత్న ప్రయోగాలు చేపట్టడానికి సిద్ధంగాఉన్నట్లు చెప్పారు.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలు



## సూర్యప్రభపై సప్తగిరీశుడు

**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం విశేషాభరణాలంకృతుడై మలయప్పస్వామిగా భక్తులను కటాక్షించాడు. సూర్యనారాయణుడు సూర్యప్రభామధ్యస్తుడై దివ్యకిరణకాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులను ఆరోగ్యవంతుల్నిచేస్తూ దర్శనమిచ్చాడు. సప్తఅశ్వవాహనంతో రూపొందించినసూర్యప్రభవాహనంపై శ్రీమలయప్పస్వామి కన్నులవిందుగా భక్తులకు అభయమిచ్చాడు. ఆలయ అర్చకులు స్వామివారికి కర్పూరహారతులిచ్చి ఉదయం 8గంటలకు వాహనం ఆలయమాడవీధుల్లో ప్రదక్షిణగా బయలుదేరింది. ఈ ఉత్సవంలో శ్రీవారి చుట్టూ వున్న సూర్యప్రభ సకల జీవుల చైతన్యప్రభ.సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు, ఢిల్లీ స్థానిక సలహామండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్‌ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## టెస్ట్ వెహికల్ ఫ్లైట్ టీవీ-డీ1 సక్సెస్‌పై సిఎం హర్షం

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** టెస్ట్ వెహికల్ ఫ్లైట్ టీవీ-డీ1 సక్సెస్‌పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హర్షం వ్యక్తం చేసారు. ఇస్రో బృందానికి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అభినందనలు తెలిపారు.అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానంతో మరింత ఎత్తయిన కక్షలోకి ఇస్రో దూసుకెళ్తోందంటూ సిఎం జగన్ కొనియాడారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న గగన్‌య్యాన్ మిషన్‌లో తొలి అడుగు పడింది. ఇస్రో తొలి పరీక్ష టెస్ట్ వెహికల్ అబార్డ్ మిషన్(టీవీ-డీ) ప్రయోగం విజయవంతమైంది.శనివారం ఉదయం శ్రీహరికోట నుంచి నింగిలోకి రాకెట్ దూసుకెళ్లగా, క్రూ మాధ్యుల్ ఫారా చూట్‌ల సాయంతో కిందకు సురక్షితంగా ల్యాండ్ (సముద్రంలోకి) అయింది.గగన్‌యాన్‌లో వ్యోమగాముల భద్రతకు సంబంధించి కీలకమైన ఈ సన్నాహక ప్రయోగం సక్సెస్ కావడం పట్ల, ఇస్రోశాస్త్ర వేత్తలు సంతోషం వ్యక్తం చేసారు.

## సంచార జాతుల కులాలకు మంత్రి రోజా క్షమాపణలు చెప్పాలి

### రాష్ట్ర బిసి సాధికార ఎంబిసి కన్వీనర్ రమేష్ డిమాండ్



**అంబాజీపేట,అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాజ్యాంగబద్ధంగా లభించిన పదవులతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రతిపక్ష పార్టీ నాయకులను విమర్శించడంలో భాగంగా కులాలను కించపర్చేలా దూషణలు చేసిన రాష్ట్ర టూరిజం మంత్రి ఆర్కేరోజా సంచారజాతుల కులాలకు తక్షణమే క్షమాపణలు చెప్పాలని రాష్ట్ర బిసి సాధికార ఎంబిసి కన్వీనర్ పెంద్ర రమేష్ డిమాండ్ చేసారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో పెంద్ర రమేష్ శనివారం ప్రెస్‌నోట్ విడుదల చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి రోజా ఇటీవల జరిగిన సమావేశంలో జనసేనాని పవన్‌కల్యాణ్,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లను బుడబుక్కలోళ్లు అని విమర్శించా రని, రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న మంత్రి రోజా సామాజిక స్పృహ లేకుండా సంచార జాతుల కులాలైన బుడబుక్కల కులాన్ని కించపర్చేలా విమర్శించడం మంత్రిస్థాయికి తగదన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో సంచార జాతులకు వేసిన పెద్దపీట ఇదేనాఅని ప్రశ్నించారు.సంచార జాతులను పూర్తిగా మోసం చేయడమే కాకుండా ఆ జాతులను కులం పేరుతో దూషించడం చాలా దురదృష్టకరమ న్నారు. గలతంలోనూ రోజా మాట్లాడుతూ మేము మాల,మాదిగలం కాదు.. మమ్మల్ని ముట్టుకోవచ్చంటూ అవహేళనగా మాట్లాడారన్నారు.ఆమె రాజకీయా ల్లోకి రాకముందు బ్రతుకుదెరువుకోసం ఎన్నెన్ని వేషాలు వేసారో అందరికీ తెలుసని,రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్ని అక్రమ ఆస్తులు సంపాదించారో ఆమెకు తెలుసని,బ్రతుకుదెరువుకోసం గౌరవంగా బ్రతికే సంచార జాతుల కులాలపై అవమానవీయకరంగా మాట్లాడడం అభ్యంతరకరమన్నారు. గత నాలుగైదు రోజులుగా ఆయా జిల్లాలలో మంత్రి రోజా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా వైఎస్సార్సీ నాయకులుగాని,ఆ పార్టీలో ఉన్న సంచార జాతుల కులాల నాయకులు కూడా స్పందించకపోవడం దారుణమన్నారు.సంచార జాతుల కులాలకు మంత్రి రోజా తక్షణమే క్షమాపణలు చెప్పకపోతే మంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంబీసీ సాధికార సమితిరాష్ట్ర సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పెంద్ర ప్రభు, ఎంబిసి సాధికార సమితి జిల్లా సభ్యులు పెంద్ర ప్రసాద్,పెంద్ర రాజులు పాల్గొన్నారు.

## రైల్వే ఎస్పీ కార్యాలయంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం



**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 21 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. స్థానిక రైల్వే ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ చౌడేశ్వరి, పోలీసు అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి రెండు నిమిషాలపాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆమెమాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా, సమాజ శ్రేయస్సు కొరకు విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం కోల్పోయిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఆర్‌పి షేక్ అబ్దుల్ అజీజ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఆర్ఐ రామాంజినేయులు, ఐఆర్‌పిలు నగేష్‌బాబు, సాయినాథ్, ఎస్పీ కార్యాలయం సిబ్బంది చిన్న రాయుడు, రంగస్వామి, అధిక సంఖ్యలో జిఆర్‌పి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి సేవలో తరించడం అదృష్టం

### మృదంగం విద్వాంసుడు ఎల్లా వేంకటేశ్వరరావు



**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సేవలో పాల్గొని, ఆయన ఆశీస్సులందుకోవడం ఎంతో అదృష్టమని మృదంగం విద్వాంసుడు ఎల్లా వేంకటేశ్వరరావు తెలిపారు. తిరుమలేశుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం ఎల్లా వేంకటేశ్వరరావు కుటుంబంతో స్వామివారిని దర్శించుకున్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయండి

### - కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్



**తిరుపతి, అక్టోబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో వారికి చేరేలా చూడాలని, వాటి గురించి ప్రచారం చేయాలని కేంద్రపంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖామంత్రి గిరిరాజ్‌సింగ్ తెలిపారు. శనివారం ఉదయం తిరుపతికి వచ్చిన కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు బిజెపి జిల్లా నాయకులు భానుప్రకాష్ రెడ్డి, గుండాల గోపీనాథరెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు.

## సూర్యప్రభవాహన నృత్యంతో అలరించిన కళాబృందాలు



**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలవాసుడు శ్రీవేంకటేశ్వరునికి జరుగుతున్న నవరాత్రి బ్రహ్మోత్స వాల్లో ఏడవరోజు శనివారం ఉద యం సూర్యప్రభ వాహనంలో వివిధ రాష్ట్రాలకు చెందిన కళాబృం దాలు సూర్యప్రభ నృత్యంతో భక్తులను అలరించారు. టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 15 కళాబృందాలలో 408మంది కళాకారులు పాల్గొని సంగీత, నృత్య ప్రదర్శనలతో భక్తులను పరవశింపజేశారు. మహారాష్ట్ర ముంబైకి చెందిన డాక్టర్ అనురాధ బృందం లవని జానపద కళారూపాన్ని,సేలంకు చెందిన కలైవాణి బృందం కొట్టారవాయ్ జానపద కళారూపాన్ని ప్రదర్శించి కను విందు చేశారు. బెంగుళూరుకు చెందిన ఇందు బృందం శ్రీకృష్ణావతార వైభవలీలావిశేషాలను నృత్య రూపంలో ప్రదర్శించి భక్తులను తన్మయుల్ని చేశారు. తిరుపతి ఎస్వీసంగీత,నృత్యకళాశాల విద్యార్థులు, తిరుపతికి చెందిన సుకన్య బృందం సూర్యప్రభవాహనం నృత్యంతో అలరించారు. బెంగుళూరుకు చెందిన శివాణి బృందం కంసాలి నృత్యం, శ్రీకాకుళంజిల్లాకు చెందిన శోభాకుమారి బుట్టనృత్యంతో పరవశింపజేశారు. అనంతపురంకు చెందిన నాగవర్షిణి బృందం శ్రీనివాసా సంకీర్త నృత్యరూపకాన్ని నయనానందకరంగా ప్రదర్శించి కనువిందు చేశారు. భీమవరంకు చెందిన కేశవకుమార్, తిరుమలకు చెందిన ఉద్యోగుల బృందం కోలాటం ప్రదర్శించారు. పశ్చిమగోదావరి జిల్లాకు ఎందిన వాసు బృందం మునికన్యల నృత్యం, కడపకు చెందిన కూచిపూడి నృత్యంతో కనువిందుచేశారు.

## అన్నమయ్య సంకీర్తనల రికార్డింగ్‌లో యువ కళాకారులకు ప్రోత్సాహం

**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమయ్యసంకీర్తనల్లోని భక్తిభావనను జనబాహుళ్యంలో విస్తృత ప్రచారం కల్పించడంతో బాటు, సంకీర్తనల రికార్డింగ్‌లో స్థానిక యువ కళాకారులకు టిటిడి ప్రాధాన్యత కల్పిస్తోందని సంగీత దర్శకుడు సాలూరి వాసూరావు తెలిపారు. టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి శాస్త్రీయ సంగీతంలోని మాధుర్యాన్ని, శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని భక్తులకు చేరువచే యడంతో బాటు స్థానిక కళాకరులను ప్రోత్సహిస్తు న్నట్లు చెప్పారు. గత నాలుగు సంవత్సరాలుగా తాను 380 అన్నమయ్య సంకీర్తనలను కొత్తగా స్వరపరిచిన భక్తకోటికి అందించినట్లు తెలిపారు. టిటిడి 10 సంకీర్తనలు ఒక సిడిగా రూపొందిస్తోం దన్నారు. వీటిని రాగతాళ యుక్తంగా స్వరపరిచి పంపితే, టిటిడిలోని ప్రముఖ సంగీత విద్వాంసులు పరిశీలించి తరువాత రికార్డింగ్ చేస్తున్నట్లు వెల్లడిం చారు. గాయకుడు శ్రీనివాసశర్మ మాట్లాడుతూ శ్రీవారి అనుగ్రహంతో అన్నమయ్య సంకీర్తనలు ఆల పించే అవకాశం లభించినట్లు చెప్పారు. 2014వ సంవత్సరం నుండి తాను తిరుమల నాదనీరాజనం వేదికపై ప్రదర్శనలిస్తున్నట్లు చెప్పారు. జనబాహుళ్యంలో ప్రసిద్ధిచెందిన రాగాలతో ఆలపిస్తేనే తొందరగా భక్తులకు చేరుతుందన్నారు.ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్టు రూపొందించే సిడిలలో తాను ఒక సిడిలోని 10 సంకీర్తనలు ఆలపించే అవకాశం లభిం చడం ఎన్నో జన్మల పుణ్యఫలమన్నారు. ఈ గాన యజ్ఞంలో యువతను ప్రోత్సహిస్తున్న ఇఒ ధర్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## భారతీయ సమాజానికి మూలం వేదం

### -ఆచార్యకృష్ణమూర్తి



**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** వేదవిజ్ఞానం వేలాది సంవత్సరాలుగా భారతీయ సమాజానికి దశ-దిశ నిర్దేశం చేస్తుందని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కృష్ణమూర్తి తెలిపారు. భారతదేశంలో వేల సంవత్సరాల నుండి వేద విజ్ఞానం పరిఢవిల్లుతోందని, వేదం లేని భారతీయ సమాజాన్ని ఊహించలేమన్నారు. వేదప్రామాణికంగా నడచుకుంటే నైతిక విలువలతో కూడిన జీవనం అలవడుతుందని చెప్పారు. వేదం అజ్ఞానంలో ఉండే మానవుడిని విజ్ఞానం వైపు నడిపించడంతో పాటు సంస్కారం అందించి, సర్వోన్నతుడైన మహోన్నత వ్యక్తిగా తీర్చిదిద్దుతుందన్నారు. సమాజ ధర్మాలు,గృహస్థ ధర్మాలు,విజ్ఞానం, ఆధునిక సమాజానికి వేదాలు ఉపయోగపడటాన్ని వివరించారు. శనివారం ఉదయం తిరుమల నాదనీరాజనం వేదికపైజరుగుతున్న శ్రీనివాస వేదవిద్వత్ సదస్సులో ఆచార్య కృష్ణమూర్తి వివరించారు.


సత్యమేవ జయతే
సామాజిక న్యాయం మరియు
సాధికారత మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

**సామాజిక న్యాయం మరియు సాధికారతా విభాగం వారు 69 లక్షల షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు '2023-24 సంవత్సరానికి ఎస్.సి విద్యార్థుల, పోస్ట్-మెట్రిక్ విద్యార్థి ఉపకార వేతనముల పథకం' క్రింద ఉన్నత విద్య అభ్యసించడానికి విద్యార్థి ఉపకార వేతనాలు ప్రకటిస్తున్నారు**

**అర్హత**
- 'తల్లిదండ్రులు'/ 'సంరక్షకుల' వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలు మించకూడదు.
- గుర్తింపు పొందిన కాలేజీలు/ స్కూల్స్‌లో కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు

**పరిధి**
- 11వ తరగతి నుండి ఆపై అన్ని గుర్తింపు పొందిన కోర్సులకు
- దరఖాస్తులు రాష్ట్రప్రభుత్వం / కేంద్రపాలిత ప్రాంతాలచే నిజమని నిరూపించబడి మరియు అంగీకరించ బడవలెను
- అతి నిరుపేద కుటుంబాల యొక్క కవరేజ్

**పొందే హక్కులు**
- తిరిగి ఇవ్వవలసిన అవసరం లేని కంపల్సరీగా ఫీజుల సౌకర్యం (ట్యూషన్ ఫీజుతో సహా)
- వార్షికంగా రూ.2500 నుండి రూ.13,500 రేంజ్‌లో విద్యాసంబంధిత ఎలవన్స్ సొమ్ము
- దివ్యాంగ (ప్రత్యేక సమర్థులు) విద్యార్థులకు 10% అదనపు ఎలవన్స్

- విద్యార్థులు, వారికి సంబంధిత రాష్ట్ర స్కాలర్‌షిప్ పోర్టల్స్ పై దరఖాస్తు చేసుకొనవచ్చును.
- విద్యార్థి, చెల్లుబాటులోవున్న మొబైల్ నంబర్, ఆధార్ నంబర్ (UID) ఆధార్ సంధానం కలిగిన బ్యాంక్ ఖాతా, ఆదాయధృవీకరణ పత్రం, మరియు కులధృవీకరణ పత్రం తప్పక కలిగి వుండవలెను

- పథకం యొక్క మార్గదర్శకాలు మరియు సవివర అర్హతా ప్రమాణాలు http://socialjustice.gov.in/schemes/25 పై అందుబాటులో ఉన్నాయి

cbc 38101/11/0039/2324

22-10Pg4 :Layout 1 10/22/23 12:03 AM Page 1



ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తదుపరి రాజకీయపార్టీలు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై దృష్టిసారించాయి. రాష్ట్రంలో అధికార పార్టీ బిఆర్ఎస్‌తో సహా,బిజెపి, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, టిఎస్‌వైఎస్సార్ కాంగ్రెస్ తదితర పార్టీలు ప్రజలపై పడుతున్న భారాలను గూర్చి మేనిఫేస్టోలో కాని, హామీలు ఇవ్వడంలోకాని ఎక్కడా ప్రస్తావించడం లేదు.తాము అధికారంలోకి వస్తే ధరలనియంత్రణ చర్యలు తీసుకుని, ప్రజలపై భారాలు పడకుండా చేస్తామని ఏఒక్క పార్టీ కూడా చెప్పడం లేదు. కేవలం జనాకర్షణ పథకాలు,సంక్షేమ,అభివృద్ధి పథకాలధ్యాసేతప్ప ప్రజలు ముఖ్యంగా సామాన్యునిపై పడుతున్న భారాలను తగ్గించేవిషయమై ఎక్కడా మాట్లాడకపోవడం శోచనీయం.ధరల పెరుగుదలప్రస్తుతం పేద, మధ్యతరగతి వర్గాల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి.సామాన్యునికి నిత్యం అవసరమయ్యే బియ్యం, పప్పులు మొదలు, కూరగాయలు,గ్యాస్,కరెంటు బిల్లులు, మున్సిపల్, పంచాయితీ పన్నులు,బస్‌ఛార్జీలు, వాహనాల పన్నులు వంటి వాటివరకూ ప్రతీ దానిపైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచుకుంటూ పోతున్నాయి.కరెంటు బిల్లులమోత మోగిస్తున్నాయి. చిన్నపాటి గుడిసెకు సైతం కనీసం 300 రూపాయల బిల్లువస్తోంది. అలాగే పాల ధరలు పెరిగాయి.పప్పుల రేట్లుఅందకుండాపోయాయి. భారీగా పెరిగిన చార్జీలతో బస్సుల్లో ప్రయాణించడం ప్రయాణీకులకు పెద్దభారంగా పరిణమించింది.పెట్రోలు,డీజిల్ ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. కష్టాలు,బాధలను మరచిపోయేందుకు సినిమా థియోటర్‌కు వెళదామనుకుంటే అక్కడ కూడా భారీగాపెంచిన టికెట్స్,స్నాక్స్,పార్కింగ్ ధరలు సగటు మనిషిని భయపెడుతున్నాయి. ఆస్తి పన్ను దగ్గర నుండి రవాణా వాహనాల పన్ను,వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్ల చార్జీలు ఇలా ఏది టచ్‌చేసినా సామాన్యుడు విలవిల్లాడాల్సి న పరిస్థితి. ఇప్పటికే కరోనా వైరస్‌ఆర్థికంగా చితికిపోయిన పలు కుటుంబాలు అర్థాకలితో నెట్టుకొస్తున్నాయి.ఈ పరిస్థితుల్లో అన్ని రకాలుగాను ప్రజలపై భారాలు వేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయి.

# పార్టీలకు పట్టని ప్రజాభారం

**సిహెచ్ వి వి రఘుబాబు**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు రాజకీయ పార్టీలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే ఉచితంగా కరెంటు ఇస్తామని, పెన్షన్లు పెంచుతామని, మహిళలు, రైతులకు అది చేస్తామని, ఇది చేస్తామని ఎన్నికల సమయంలో రాజకీయపార్టీలు ప్రజలకు ఎన్నోహామీలు, మరెన్నో తాయిలాలు ప్రకటిస్తున్నాయి.ఓటర్లను ఆకర్షించేందుకే ప్రాధాన్యతనిస్తున్నాయి.అయితే ప్రజలపై పడే భారాలను తగ్గిస్తామని, ధరలు, ఛార్జీలు, పన్నులు పెంచబోమని, వేయబోమని ఏపార్టీ కూడా మాట్లాడకపోవడం విశేషం. మేనిఫెస్టోల్లో ఇటువంటి వాటిని పెట్టకపోగా,కనీసం హామీలుకూడా ఇచ్చే దిశగా ప్రకటనలు చేయడం లేదు. కేంద్ర పరిధిలోనివి కొన్ని అయితే, రాష్ట్ర పరిధిలోని మరికొన్నింటికి ధరలు, రేట్లు పెరుగుదలకు సంబంధించి వేటిపైనా ఏ రాజకీ పార్టీ కూడా వాటిని నియంత్రించే విషయమై తాము తీసుకునే చర్యలను గూర్చి అసలు పట్టించుకోవడంలేదు.కేంద్ర పరిధిలో పెట్రోలు, డీజిల్, గ్యాస్, పప్పులు వంటివాటి ధరల పెరుగుదల విషయమై రాష్ట్రాలకు సంబంధం లేకపోయినా, వాటిపై రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసే పన్నులకు మినహాయింపునిచ్చి, కొంత వరకూ ప్రజలపై భారం పడగకుండా నియంత్రించే అవకాశం ఉంది.అలాగే రాష్ట్రాల పరిధిలోని విద్యుత్ ఛార్జీలు, కూరగాయలు, ఆస్తి పన్ను, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, మున్సిపల్ టాక్స్‌లు, వాహనాల పన్నులు, ఎక్సైజ్ డ్యూటీ, ఆర్టీసీ బస్ ఛార్జీలు వంటివాటిని పెంచి సామాన్యులపై భారం వేయబోమని ఎటువంటి హామీలు ఇవ్వడం లేదు. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో ఇంట్లో నుండి వాహనాలను బయటకు తీసే పరిస్థితి లేదు. వాటి ప్రభావం నిత్యావసర సరుకులపైనా పడుతోంది. ఇతర రాష్ట్రాల కన్నా తెలంగాణలో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయి.ఫలితంగా రవాణా ఛార్జీలు అధికమై తెలంగాణలో దాదాపు అన్ని వస్తువుల ధరలు అధికంగా మారాయి.దేశంలో అత్యధిక రాష్ట్రాలు ప్రజల భారాన్ని తగ్గించడం కోసం, తమ రాష్ట్ర పన్నుల్లో తగ్గించుకోవడం జరిగింది.తద్వారా పెట్రోభారం ప్రజలపై కొంత మేర తగ్గి, వస్తుసేవల ధరలు కూడా ఆయా రాష్ట్రాల్లో కొంత మేర తక్కువగానే ఉన్నాయి. అంతర్జాతీయంగా పెరుగుదలతో ప్రజలపై భారం తగ్గించేందుకు కేంద్రం పెట్రోలియం ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాలను తగ్గించింది. దేశంలో అత్యధిక రాష్ట్రాలు ప్రజల భారాన్ని తగ్గించడం కోసం తమ రాష్ట్ర పన్నుల్లో తగ్గించుకోవడం జరిగింది. తద్వారా పెట్రో భారం ప్రజలపై తగ్గి,దానిపై ఆధారపడిన వస్తుసేవల ధరలు కూడా ఆయా రాష్ట్రాల్లో కొంత మేరకు తక్కువగానే ఉన్నాయి. తెలంగాణతో పాటు,పశ్చిమబెంగాల్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్,కేరళ, జార్ఖండ్ రాష్ట్రాలు పెట్రోల్‌పై వ్యాట్‌ను తగ్గించకపోవడంతో



వాహనదారులతో పాటు, దాని ప్రభావం నిత్యావసర వస్తువులపై తీవ్రంగా చూపుతోంది.ఈ విషయంలో రాజకీయ పార్టీలు వ్యాట్ తగ్గిస్తామనే హామీలు ఇవ్వకపోవడం దారుణం.అదే విధంగా స్థిరీకరణ నిధిని ఏర్పాట్లు చేయడం ద్వారా కూరగాయలు,పప్పులు,ఇతర నిత్యావసర వస్తువుల ధరను నియంత్రించవచ్చు. ధరలు భారీగా పెరిగినప్పుడు స్థిరీకరణ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీని భరించి ప్రజలకు తక్కువ ధరలకు నిత్యావసరాలను సరఫరా చేసేవీలుంది. అయితే ఈ విధమైన స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి భారాల నుండి ప్రజలను ఆదుకునే విషయమై రాజకీయ పార్టీలు ఎన్నికల సమయాల్లో తమ మేనిఫెస్టోలో ఎక్కడా పేర్కొనడం లేదు.మరోపక్క 2022-23లో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలవగా,దాని తర్వాత స్థానాన్ని ఆంధ్రప్రదేశ్ ఆక్రమించింది.ఇటువంటి పెరుగుదల ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ పట్టణాలకంటే గ్రామాల్లోనే అత్యధికంగా ఉంటోంది. ధరల పెరుగదల స్థాయిని తెలియచెప్పేది ద్రవ్యోల్బణం.ఈ ద్రవ్యోల్బణం రేటు 2022 జూన్ నెలలో తెలంగాణలో 10.05 శాతం ఉండగా, ఇదే నెలలో ఆంధ్రప్రదేశ్‌లో 8.63 శాతంగా నమోదయింది. అంటే 2011 మే నెలలో 100 రూపాయలకు లభించిన ఒక వస్తువును సంవత్సర కాలంలోనే తెలంగాణలో110.05,ఆంధ్రప్రదేశ్‌లో 108.63 రూపాయలు పెట్టికొనాల్సి వస్తోంది. దేశవ్యాప్తంగా వస్తువుల సగటు పెరుగుదల ఇదే కాలంలో 7.01 శాతంగా మాత్రమే నమోదయింది. సాధారణంగా వస్తువుల ధరలు పట్టణాల్లోనే ఎక్కువగా ఉంటాయని భావిస్తుంటారు. అయితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రం పట్టణాల కంటే గ్రామాల్లోనే ధరలు అధికంగా ఉంటున్నాయి. ద్రవ్యోల్బణం రేటు 2022 జూన్ నెలలో చూస్తే తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో ఏకంగా 10.93శాతం, ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామాల్లో 8.65 శాతంగా నమోదైంది.కరోనా తదితర కారణాల వల్ల ఉపాధి అవకాశాలు సన్నగిల్లి తెలంగాణలో సామాన్యుడు విలవిల్లా డి పోతుండగా, మరో వైపు వస్తువుల ధరలు వారి నడ్డి విరుస్తున్నాయి.ఈ నేపథ్యంలో ద్రవ్యోల్బణం తగ్గించి, పెరు గుతున్న ధరలకు ముక్కుతాడు వేసి ప్రజలను ఆర్థికభారాల నుండి రక్షిస్తామనే మాటలు ప్రస్తుత ఎన్నికల్లో ప్రచారాల్లో, మేనిఫెస్టోల్లో ఏ రాజకీయ పార్టీ కూడా పేర్కొనడం లేదు. ఇక తెలంగాణలో ఆర్టీసీ బస్‌ఛార్జీలు సైతం భారీగా పెరిగాయి. టికెట్ రౌంటప్,టోల్ ప్లాజాలు, ప్యాసింజర్స్ సెస్, డీజిల్ సెస్, ఇలా రకరకాల పేర్లతో బస్‌ఛార్జీలను పెంచి సామాన్య ప్రయాణీలకు ప్రయాణం చేయడం అంటే భయం కలిగించే పరిస్థితికి చేరుకుంది. డీజిల్ ధరలు పెరగడంతో ఛార్జీలు పెంచాల్సి వస్తోందని ఆర్టీసీ చెబుతోంది. అయితే ప్రజా రవాణాగా గుర్తింపు ఉన్న ఆర్టీసీ వినియోగించే డీజిల్‌పై పన్నును రాష్ట్ర ప్రభుత్వం తగ్గించడం లేదు. పన్ను తగ్గించినట్లయితే బస్ ఛార్జీలు పెంచాల్సి న అవసరం ఉండదు. ఇదే విషయంలో ధనవంతులు ప్రయాణించే విమానాలకు వినియోగించే ఇంధనానికి మాత్రం రాయితీ కల్పిస్తూ, సామాన్యులు ప్రయాణించే బస్సులకు వాడే ఇంధనానికి తగ్గించడం లేదు. అంతేకాకుండా నష్టాల్లో ఉన్నఆర్టీసీని ఆదుకునేందుకు ఆర్థికసహాయం అందించాల్సి న ప్రభుత్వం వాటిని విస్మరిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంచేసినా దాన్ని ఆదుకోవడం ద్వారా బస్‌ఛార్జీలను తగ్గించేందుకు ప్యాసింజర్ సెస్, డీజిల్‌సెస్ లాంటివాటిని ఎత్తివేయడం తదితర చర్యలు తీసుకుంటామని ప్రయాణీకులకు రాజకీయ పార్టీలు ఎటువంటి భరోసా కల్పిస్తామని చెప్పేందుకు సాహసించడం లేదు. ఇదేవిధంగా కరెంట్ పట్టుకుంటే కొట్టే షాక్ కంటే వాటి బిల్లుల ద్వారా ఇచ్చేషాక్ హై వోల్టేజ్ (హెచ్‌టి) రేంజ్‌లో ఉంటున్నాయి. అదే కరెంట్, అదే వాడకం కానీ బిల్లులు మాత్రం గుండెలు బాదుకునేలా చేస్తోంది. వందల మీద ఉండే బిల్లులు ఇప్పుడు వేల మీదకు పెరిగాయి. ఈ విధంగా ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ ఛార్జీలను నియంత్రించేందుకు తాము ఏం చేస్తామనేది కూడా చెప్పడం లేదు. కాగా భారీగా పెంచిన రిజిస్ట్రేషన్ ఛార్జీలు, మున్సిపాలిటీ పన్నులు, వాహనాలకు సంబంధించిన పన్నులు, చివరకు సినిమా టికెట్ల ధరలు తదితర వాటిపై ఏ పార్టీ నోరు మెదపడం లేదు. వీటితో పాటు, పెంచిన భూముల విలువతో సామాన్యులు సెంటు స్థలాన్ని కూడా కొనలేని పరిస్థితి నెలకొంది. ఇలా పెరిగిన ధరలు సామాన్య, మధ్యతరగతి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నా తమ మేనిఫెస్టోలో ఎక్కడా వెల్లడించకపోవడంతో దాని పర్యావసానం ఎన్నికల్లో తప్పక కనిపిస్తుందనే విషయాన్ని రాజకీయ పార్టీలు గ్రహించాల్సి ఉంది. ●

# దోషి.. నిర్దోషి!

ఉత్తరప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

ఎవరు దోషి! ఎవరు నిర్దోషి? ఈ ప్రశ్నకు సమాధానం దొరుకుతుందా? ఒకసారి దోషిగా నిర్ధారించిన వ్యక్తి మరో సందర్భంలో నిర్దోషిగా మారినప్పుడు కలిగే మొదటి సందేహం అది. తాజాగా నిఠారి వరుస హత్యల కేసులో అలహాబాద్ హైకోర్టు ఇచ్చినతీర్పు తర్వాత అందరిలో ఆ 'క్వశ్చన్ మార్క్' నిలువెత్తున నిలబడింది. ఎంతో విచారణ జరిగిన తర్వాత, మరెంతో దర్యాప్తు జరిగిన తర్వాత ఒక కోర్టు ఒక వ్యక్తి దోషి అని నిర్ధారించి శిక్షవేస్తే, మళ్లీ మరో కోర్టు అంత విచారణను జరిపి, మరింత దర్యాప్తు జరిపించి సదరు వ్యక్తిని నిర్దోషిగా తేల్చుతుంది. అప్పుడు అతడిని దోషి అనాలా? నిర్దోషిగా పరిగణించాలా? నిఠారీ అనేది ఓ చిన్నగ్రామం. అక్కడ భూస్వాములు పదుల సంఖ్యలోనే ఉన్నారు. వారిలో ఓ పెద్ద భూస్వామి మోనిందర్‌సింగ్ పంథేర్. ఉత్తరప్రదేశ్ నోయిడా జిల్లాలోని ఆ గ్రామంలో బడా వ్యాపారిగా పేరు మోసిన పంథేర్ బంగళా సమీపంలోని మురుగు కాల్వలో హఠాత్తుగా కొన్ని ఎముకలు కొట్టుకురావడం స్థానికులకు కనిపించింది. తర్వాత మనుషుల అవయవాలు కొన్ని కొట్టుకువచ్చాయి.దాంతో స్థానికులు భయభ్రాంతులై పోలీసులకు ఆ సమాచారం తెలిపారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఖండఖండాలుగా వస్తున్న ఆ అవయవాలు ఎవరివో,ఎక్కడ నుంచి కొట్టుకువస్తున్నాయో ఆరా తీయడం ఆరంభించారు. ఇదంతా 2005-06 మధ్య నడిచిన ఓ ఉదంతం. పోలీసులు విచారణ జరుపగా,ఆ అవయవాలు, ఎముకలుపంథేర్ బంగళా నుంచి వస్తున్న మురుగుకాల్వలో నుంచి అని తేలింది. దానితో పోలీసులు కాస్త పైస్థాయిలోదర్యాప్తు ప్రారంభించారు.అప్పటికే ఆ ప్రాంతంలో ఆ యువతుల కిడ్నాప్‌లు, చిన్నపిల్లల అదృశ్యాలు ఎక్కువయ్యాయి. ఆ ఘటనలకు కారణం తెలియక స్థానికులు తలలుపట్టుకొంటున్న దశలో మురుగు కాల్వలో అవయవాలు కనిపించిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఆ రెండు ఉదంతాలకు సంబంధం ఉన్నదా? అని పోలీసులు ఆరాతీసేసరికి ఒళ్లు గగొర్పొడిచే విషయాలు గుప్పుమన్నాయి. పంథేర్ బంగళా ప్రాంగణంలో పోలీసులు కొన్నిచోట్ల తవ్వేసరికి కొన్ని అస్థిపంజరాలు కూడా బయటపడ్డాయి. దానితో మీడియాలో అప్పట్లో చాలా సంచలన వార్త అయింది.కిడ్నాపైన యువతులు, ఆ బంగళాలో అత్యాచారాలకు గురయ్యారనీ, తర్వాత వారిని ఖండఖండాలుగా నరికి వేసి మురుగు కాల్వలో పడేశారనీ, మరికొందరిని పూడ్చిపెట్టారనీ పోలీసు దర్యాప్తులో వెల్లడయింది.ఈ విషయం మీడియాలో పెద్ద సంచలనం సృష్టించింది. పార్లమెంటులో కూడా దానిపై చాలా గొడవ జరిగింది. చివరికి కేసు సిబిఐకి అప్పగించారు. ఆ దర్యాప్తు సంస్థ సుదీర్ఘంగా విచారణ జరిపి, చివరికి కొందరిని దోషులుగా నిర్ధారించింది. వారిలో ముఖ్యులు మోనిందర్ సింగ్ పంథేర్. సురేందర్ కోలీ. కోలీ ఆ బంగళాలో పనిమనిషి, పంథేర్‌కు చాలా నమ్మకస్తుడుకూడా.



మోనిందర్‌సింగ్ పంథేర్


సిబిఐకోర్టు సుదీర్ఘ విచారణతర్వాత వారిద్దరికి మరణశిక్ష విధించింది.సిబిఐ విచారణ ప్రారంభమై,ఘజియాబాద్‌లోని కోర్టు మరణశిక్ష విధించే మధ్యలో విచారణను నీరుగార్చే ప్రయత్నాలు ఉన్నతస్థాయిలోనే చాలా జరిగాయని అప్పట్లో వార్తలు వచ్చాయి.పంథేర్ చాలా పలుకుబడి ఉన్నవాడు కావడంతో కేసు నుంచిబయట పడడానికి అతడు ప్రయత్నించకుండా ఎలా ఉంటాడు! తాను అప్పటి నిర్దోషినని అప్పటి నుంచి వాదిస్తూనే ఉన్నాడు.అతడి బంగళాలోపల ఎటువంటి సాక్ష్యాధారాలు దొరకకపోవడం వల్ల సిబిఐ కొన్ని కేసులు నమోదు చేసిన తర్వాత కూడా కేసు క్లోజ్ చేయడానికి ప్రయత్నించింది. రాజకీయ ఒత్తిడులు కూడా ఎక్కువే పనిచేసి ఉండవచ్చు. కానీ సిబిఐ కోర్టు చివరికి శిక్ష విధించడంతో ఆ గ్రామంలోని బాధితులేగాక, కేసును ఫాలో అవుతున్న దేశంలోని పరిశీలకులందరు కూడా సంతోషించారు.అయితే అదే 'ఫైనల్' కాదు.'న్యాయం' పొందడానికి ఇంకా చాలా మార్గాలుంటాయి. పంథేర్, కోలీపై మొత్తం 19కేసులు నమోదుకాగా, సాక్ష్యాధారాలు లేవంటూ వాటిలో మూడు మూసివేశారు. దానిపై విచారణ జరిపిన ఘజియాబాద్‌లోని సిబిఐ ట్రయల్ కోర్టు కొన్ని కేసుల్లో కోలీని దోషిగా తేల్చి మరణశిక్ష విధించింది. పంథేర్ కొన్ని కేసుల్లో నిర్దోషిగా బయటపడగా,రెండు కేసుల్లో దోషిగా తేలడంతో కోర్టుఅతడికి కూడా ఉరిశిక్షని విధించింది.ఆ తర్వాత కోలీ, పంథేర్ తమకు విధించిన ఉరిశిక్షలను సవాల్ చేస్తూ అలహాబాద్ హైకోర్టుకు అప్పీలు చేశారు. దాదాపు పదిహేడు సంవత్సరాలు సుదీర్ఘ విచారణ జరిపిన హైకోర్టు గత సోమవారం (16 అక్టోబరు) తీర్పు చెబుతూ కోలీ, పంథేర్‌ను నిర్దోషులుగా ప్రకటించింది. దానితో కథ కంచికి వెళ్లవలసిందేకానీ,కొత్త మలుపు తిరిగింది.వారిద్దరూ నిర్దోషులెలా అవుతారంటూ నిఠారీ గ్రామస్థులతోపాటు, ప్రజాసంఘాలు కూడా ప్రశ్నిస్తున్నాయి. ఒకసారి సిబిఐ కోర్టు ఒక వ్యక్తిని దోషిగా నిర్ధారించి శిక్షవేసిన తర్వాత,అతడు నిర్దోషిగా ఎలా పరిగణింపబడతాడనే వారంతా ప్రశ్నిస్తున్నారు. ట్రయల్ కోర్టులో తగిన సాక్ష్యాధారాలు చూపిన సిబిఐ,తర్వాత హైకోర్టులో జరిగిన విచారణల్లో 'తగిన సాక్ష్యాధారాలు' చూపలేకపోయిందట.అక్కడ కేసు వీగిపోవడానికి అదే కారణం.వారిద్దరు నిర్దోషులన్నారు సరే మరి మాపిల్లలను చంపిందెవరు? అని ఆగ్రామస్థులంతా ప్రశ్నిస్తున్నారు. కోలీ,పంథేర్ నిజంగా నిర్దోషులైతే పర్వాలేదు. అన్యాయంగా ఎవరికీ శిక్షపడకూడదు. కానీ ఆ గ్రామంలో 20మందిపైగా యువతులు, పిల్లలు అదృశ్యమయ్యారన్నది వాస్తవం.బయటపడిన అస్థిపంజరాలు వాస్తవం. అది సామాన్యమైన విషయమేమీకాదు. మీడియాలో టన్నుల కొద్దీ వచ్చిన రిపోర్టులు, సిబిఐ జరిపిన దర్యాప్తు నివేదికలు ఉన్నాయి కదా! చాలా పెద్ద కేసు గనుక హైకోర్టు స్వయంగా ఆదేశించి దానిపై మళ్లీ దర్యాప్తు జరిపిస్తేనే బాధితులకు న్యాయం జరుగుతుంది. 'న్యాయ' పెద్దలు ఏం ఆలోచిస్తారో మరి!●

# ఘోరకలిని ఆపలేరా!

ఇజ్రాయెల్

**గన్ని మోహన్**

రోజులు గడుస్తున్నాయి. రెండువారాలు దాటిపోయాయి. కానీహమాస్-ఇజ్రాయెల్ మధ్య చెలరేగిన చిచ్చు ఆరే జాడలే కనిపించడంలేదు. ఇది ఎటువంటి కొత్త ప్రమాదాలకుదారితీస్తుంది? అనే విషయంపైనే ప్రపంచ దేశాలన్నీ ఇప్పుడు దృష్టిని కేంద్రీకరిస్తున్నాయి. అక్టోబర్ 7వ తేదీన తాను జరిపిన దాడికి పర్యవసానం ఎలా ఉంటుందో హమాస్ మిలిటెంట్లకు తెలియనిది కాదు. ఎందుకంటే గతంలోనూ మిలిటెంట్లు ఇలాగే దాడులు జరపడం, తీవ్రంగా నష్టపోయి కొంత కాలం మళ్లీ నిశ్శబ్దంగా ఉండడం, కోలుకున్న తర్వాత తిరిగి దాడులకు యత్నించడం పాతచరిత్రే. అయితే ఈసారి హమాస్-ఇజ్రాయెల్ పరస్పర దాడులకే ఈ యుద్ధం పరిమితం కాకుండా, రెండువైపుల నుంచి మరికొన్ని దేశాలు కూడా కాలుదువ్వుతుండడంతో రకరకాలుగా మారి ఇదొక మహాసమరంగా పరిణమిస్తుందా? అనే అనుమానం ప్రపంచ విశ్లేషకులకు కలుగుతోంది. ఒక పక్క రష్యా- ఉక్రెయిన్ మధ్యసమరం ఇంకా కొనసాగుతూనే ఉంది. భారీ నష్టం జరిగినప్పుడు మాత్రమే ఆ వార్తలు ప్రపంచానికి తెలుస్తున్నాయి. రెండువైపుల కొన్ని మిత్ర దేశాలు మద్దతు పలికినా, ఆ సమరంలో వాటి ప్రభావం తక్కువగానే ఉందని చెప్పాలి. కానీ హమాస్-ఇజ్రాయెల్ వార్‌లో రెండువైపుల ఉన్న మిత్ర దేశాలు స్వయంగా దాడులు చేస్తుండడంతో చర్యల కంటె ప్రతీకార చర్యలు ఎక్కువై వాతావరణాన్ని మరింత సంక్షుభితం చేస్తున్నాయి.గతవారం అమెరికా అధ్యక్షుడు బైడెన్, యుకె ప్రధాని రిషిసునాక్ ఒకరి తర్వాత ఒకరు ఇజ్రాయెల్‌కు వచ్చి, నెతన్యాహుతో కరచాలనం చేసి 'మా మద్దతు మీకే' అని ప్రకటించి వెళ్లారు.అది మొదలు ఇజ్రాయెల్ మరింత రెచ్చిపోతున్నట్లుగా కనిపిస్తోంది. రెండు అగ్రరాజ్యాల అధిపతులు స్వయంగా వచ్చి ఇజ్రాయెల్‌లో పర్యటించి వెళ్లేసరికి 'సీన్' మారిపోయింది.మరో రెండు అగ్రరాజ్యాలు రష్యా, చైనా పాలస్తీనాకు మద్దతు ప్రకటిస్తున్నాయి. స్వతంత్ర పాలస్తీనాను రష్యా ఎప్పటి నుంచో కోరుతోంది. అయితే ఆ రెండు దేశాల అధిపతులు పాలస్తీనాను సందర్శించే ప్రయత్నం ఇంకా చేయలేదు. గతవారం వారిద్దరు కూడా కలిసారుగానీ,పాలస్తీనా వెళ్లాలని అనుకొన్నట్లుగా కనిపించలేదు. బైడెన్, సునాక్ ఇజ్రాయెల్‌లో పర్యటించి తాజా పరిస్థితిని సమీక్షించడం, తదుపరి చర్యలపై నెతన్యాహుతో చర్చించిన తర్వాత పుతిన్, జిన్‌పింగ్ కూడా ఒక వ్యూహం రూపొందించుకొన్నట్లుగానే కనిపిస్తోంది. చైనా, రష్యాలు పాలస్తీనాకు మద్దతు ఇస్తున్నా అది బేషరతుగా మాత్రంకాదు. ఆ కారణంగా కూడా ఇజ్రాయెల్ దూకుడు అధికమైంది.గాజాలోని ఒక ఆసుపత్రిపైజరిగిన దాడి, ఆ దాడిలో మృతుల 500 మందిపైగా ఉన్నా కూడా దానికి తగిన ప్రాధాన్యం లభించకుండా తాజాగా జరపవలసినదాడులపైనే ఉభయ పక్షాలు దృష్టిని కేంద్రీకరించినట్లుగా కనిపిస్తోంది. బైడెన్, సునాక్‌లు తర్వాతచేసిన ప్రకటనలు కూడా దానికి తగినట్లే కనిపిస్తున్నాయి.ఉభయ పక్షాలు జరిపే దాడులవల్ల కొన్నివేల సంఖ్యలో సాధారణ ప్రజలు మరణిస్తున్నా, ఆ ఘోరకలిని పట్టించుకోకుండా దాడులు ఉధృతం చేస్తున్నారంటే పాలకులలో వివేచన ఎంతగా లోపిస్తున్నదో స్పష్టమవుతోంది.తొలుత ఆత్మరక్షణకుఉద్దేశించిన ఇజ్రాయెల్ దాడులు పాలస్తీనా పూర్తి ఆక్రమణ దిశగా సాగుతున్నట్లు కూడా కనిపిస్తోంది.హమాస్‌మిలిటెంట్లు ఉన్నగాజా ప్రాంతాన్ని ఆక్రమించడంతోపాటు మిగిలిన పాలస్తీనా భూభాగాన్ని కూడా ఇదే అదనుగా ఆక్రమించాలని ఇజ్రాయెల్ భావిస్తున్నట్లుగా ఆ నాయకులు చేస్తున్న ప్రకటనలు చూస్తే స్పష్టమవుతుంది. ఈ పరిస్థితిలో యుద్ధం ఆగుతుందా? అంటే సందేహమే. గాజాలోని అల్-అహ్లి అరబ్ హాస్పిటల్‌పై జరిగిన దాడికి ఇజ్రాయెల్‌దే బాధ్యత అని ఒకవర్గం, కాదు -హమాస్ ప్రయోగించిన రాకెట్లవల్లే ఆ విధ్వంసం జరిగిందని మరోవర్గం అంటున్నా తీవ్రంగానష్టపోయిందిమాత్రం సాధారణ ప్రజలు. క్షతగాత్రులను ఆదుకొనే వారే కనిపించడం లేదు. ఇజ్రాయెల్‌లోని బాధితులకు సాయం అందించే దేశాలుచాలానే ఉన్నాయి. వాటి నుంచి సాయం అందుతోంది కూడా. కానీ గాజాలో, పాలస్తీనాలో బాధితులకే ఎలాంటి సాయం అందక అల్లాడిపోతున్నారు.గాజా బాధితులకు సాయం అందించడానికి ఐక్యరాజ్యసమితి చేస్తున్న ప్రయత్నాలు కూడా విఫలమవుతున్నాయి.మానవతా దృక్పథంతో గాజా బాధితులకు మిత్రదేశాలు సాయంఅందించాలని ఐక్యరాజ్యసమితిభద్రతామండలి ఒక తీర్మానం ప్రవేశపెడితే అమెరికాసహా మూడు శాశ్వతసభ్యదేశాలు దానిని తిరస్కరించాయి.హమాస్‌చర్యలను సమితి సమర్థించకపోయినా,అక్కడి బాధితులకు సాయం అందించవలసిన అవసరాన్ని మాత్రం నొక్కిచెబుతోంది. చివరకు గత శుక్రవారం సాయంత్రం నుంచి చాలాస్వల్పంగా ఆహార పదార్థాలు,ఔషధాల సరఫరా మొదలైనా,అవి నిజంగా ఆయా బాధితులకు అందుతున్నదో లేదో తెలియని పరిస్థితి.వచ్చినసాయాన్ని పంపిణీచేసేవారు కరవయ్యారు.కార్యకర్తలు వెళ్లేందుకు ఇజ్రాయెల్‌సైనికులు అడ్డుపడడంతో నిత్యావసరపదార్థాలు కూడా దారిమళ్లుతున్నాయనే వినిపిస్తోంది.మరోవంక బాంబులమోతలు సాగుతూనే ఉన్నాయి.కానీ ఇజ్రాయెల్‌లో పరిస్థితివేరుఅక్కడి బాధితులకు ప్రభు త్వం ఆధ్వర్యంలో పూర్తి సాయం అందుతోంది. కానీగాజాలో, ఇజ్రాయెల్ అనుమతించిన మేరకే సాయం అందుతోంది.ఈ విషమపరిస్థితిని ఎన్నాళ్లు అనుభవించాలనే బాధితుల ప్రశ్నకు కనుచూపు మేరలో సమాధానం కనిపించడంలేదు. హమాస్‌ను పూర్తిగా నిర్మూ లించడమే తమ లక్ష్యమనీ, గాజాను నిర్మూలించడంకాదనీ ఇజ్రాయెల్ అంటున్నా జరుగుతున్నది మాత్రంగాజా,పాలస్తీనా నిర్మూలనే.అంతర్జాతీయ సమాజం ఇదిగమనించాలి.గాజాపై ఇజ్రాయెల్ భూతల దాడులుకూడా ప్రారంభిస్తేపరిస్థితి పూర్తిగా చేయిదాటిపోతుంది.ఇజ్రాయెల్‌కు మద్దతునిస్తున్న అమెరికా,బ్రిటన్‌లు విచక్షణతో వ్యవహరించడం చాలా అవసరం.●



బైడెన్

# నిర్బంధ ఓటింగ్‌తోనే ప్రజాస్వామ్యానికి భవిష్యత్తు

**నేదునూరి కనకయ్య**

భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. ప్రజాస్వామ్యానికి మూలస్తంభం ఎన్నికల వ్యవస్థ. భారత రాజ్యాంగం 326 ఆర్టికల్ ద్వారా కుల,మత, ప్రాంత, లింగ జాతి భాషా అనే భేదం లేకుండా అక్షరాస్యులకు, నిరక్షరాస్యులకు 17 సంవత్సరాల వయసు నిండిన భారత జాతీయ పౌరులకు వయోజన ఓటు హక్కును కల్పించింది. ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పు ఓటు హక్కు. అభివృద్ధి చెందిన దేశాల కంటే ముందే మనదేశంలో వయోజన ఓటు హక్కును భారత రాజ్యాంగం కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది. ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసే అవకాశం పౌరులందరికీ కల్పించింది. ఐదేళ్లకు ఒకసారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు తాము కోరుకున్న పాలనను ప్రజలే తెచ్చుకోవచ్చు. మన భవిష్యత్తు మన చేతిలోనే ఉంది అన్న విషయాన్ని ఓటు చాటుతుంది. ఓటు రూపంలో భవిష్యత్తుకు మనమే బాట వేసుకునే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది. ఓటు అనే రెండు అక్షరాలు దేశ చరిత్రను మార్చివేస్తుంది. ప్రభుత్వాలను కూలదోస్తుంది. ఓటు తూటా కంటే గొప్పది ఓటు హక్కు వజ్రాయుధం. ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజల ప్రధాన కర్తవ్యం. ఓటు హక్కుపై విస్తృత ప్రచారం చేయాలి. కుల, మతాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి. భారతదేశంలో 2023 జనవరి 1 నాటికి నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 95,50,25,694 చేరింది. దేశంలో జనాభాతోపాటు ఓటర్ల సంఖ్య పెరుగుతుంది. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచడానికి ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యలు పోలింగ్ శాతం పెంచడంలో విఫలమైనాయి. ఓటర్లలో 3వ వంతు పోలింగ్‌కు దూరంగా ఉంటున్న స్థితి కొన సాగుతుంది. దేశంలో 1951 నాటికి నమోదైన ఓటర్ల సంఖ్య 68 కోట్లు, 2023 నాటికి 94.50 కోట్లకు పెరిగింది. యువకులు పట్టణ నగర ప్రాతాల్లో ఓటర్లు పోలింగులో పాల్గొనడం లేదు. గత లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో 3వ వంతు ఓటర్లు పోలింగుకు దూరంగా ఉన్నారని ఎన్నికల కమిషన్ పేర్కొనడం గమనార్హం. దేశంలో 1951లో నమోదైన ఓటర్లు 17.32 కోట్లు ఉండగా 45.57 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. దశాబ్దాలుగా దేశంలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగినా ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల సంఖ్య పెరగకపోవడం శోచనీయం. 1957లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య 19.37కోట్లు ఉండగా అందులో 47.74 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్ల పోలింగ్ శాతాన్ని 75 శాతానికి పెంచడానికి ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తుంది.2014లో దేశంలో నమోదైన ఓటర్లసంఖ్య 83.4 కోట్లు పోలింగ్ శాతం 66.44 ఉంది. 2019లో లోక్‌సభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 91.2 కోట్లు పోలింగ్ శాతం 67.4 శాతం మించలేదు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 30 కోట్ల మంది పోలింగ్ బూతుకు వెళ్లలేదని ఓటు హక్కు వినియోగించుకోలేదని ఎన్నికల కమిషన్ నిర్ధారించింది. పట్టణ, నగర ప్రజలు యువకులు విద్యావంతులు వలస కార్మికులు ఓటువేయని వారిలో ఉన్నారని తేలింది. ఇటీవల హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్ అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో పట్టణ ప్రజలు పోలింగ్‌లో పాల్గొనకుండా ఉన్న ఉదాసీన వైఖరిని ఎన్నికల కమిషన్ గుర్తించింది. స్వరాష్ట్రంలో ఓటరుగా నమోదైన వారు వివిధ కారణాల వల్ల వేర్వేరు చోట్లకు వలస వెళ్లిన క్రమంలో ఓటు హక్కు



వినియోగించుకునే స్థితిలో లేరు. వారి కొరకు రిమోట్ ఓటింగ్ విధానం నూతన సాంకేతికతను ఎన్నికల కమిషన్ ప్రతిపాదించింది. వినూత్నమైన కమ్యూనికేషన్ వ్యూహాల మీద ఎన్నికల కమిషన్ దృష్టిపెట్టింది. రిమోట్ ఓటింగ్ విధానం మీద దేశంలో ఉన్న జాతీయ, ప్రాంతీయ పార్టీలు, ఉప ప్రాంతీయ పార్టీల ఏకాభిప్రాయం కావాలి. ఎన్నికల కమిషన్ ప్రతిపాదించిన సంస్కరణలకు ఇచ్చిన సూచనలకు రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసిన సంఘటనలు చాలా తక్కువగా ఉన్నాయి. 1962లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 55.42 శాతం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2009లో జరిగిన ఎన్నికల్లో 71.70 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 91.20 కోట్లు ఉండగా 67.40 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. పురుషులు 15048250, స్త్రీలు 14924718, థర్డ్ జెండర్ 1951 ఎన్ఆర్ఐ 2740 రక్షణ రంగంలో పనిచేసేవారంగం 15282 మొత్తం2,99,92941 ఉన్నారు. ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగం మీద పోలింగ్ బూతుల వారీగా అవగాహన చైతన్యం కలిగించాలి. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో 2.2 కోట్ల మందికిపైగా ఎన్ఆర్ఐ ఓటర్లు ఉన్నట్లు అంచనా. వీరికి త్వరలో ఒక చట్టం తేవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆన్‌లైన్ ఓటింగ్ విధానం, రిమోట్ ఓటింగ్ విధానం అమల్లోకి వస్తే ఎన్ఆర్ఐ తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగుతుంది. ఎన్నికల కమిషన్ నిరంతరం ఓటర్ల నమోదు కొత్త ఓటర్ల చేరికలు డూప్లికేట్ ఓటర్లను దొంగ ఓటర్లను ఓటర్ల జాబితానుండి తొలగించే కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలి. కళాశాల స్థాయిలో ఓటర్ల నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఎలక్షన్ లిట్రిసీ క్లబ్‌లను నిర్వహించాలి. బలమైన ప్రజాస్వామ్యం కోసం ఎన్నికల అక్షరాస్యత పరివ్యాప్తిలో యువజన మహిళా స్వశక్తి సంఘాలు, పౌర సమాజం స్వచ్ఛంద, సామాజిక సేవా సంస్థలు క్రియాశీలక పాత్ర పోషించాలి. ప్రభుత్వం నిర్బంధ ఓటింగ్ విధానం అమల్లోకి తేవాలి. అందుకు అవసరమగు బిల్లు లోక్‌సభలో ప్రవేశపెట్టి సమగ్ర ఎన్నికల చట్టాలను రూపొందించాలి. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం పేర్కొన్నట్లు మొత్తం ఓటర్లలో 90 శాతం ఓటింగ్ జరిగితే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది అన్న వాక్య యువతకు పట్టణ ఓటర్లకు కనువిప్పుకావాలి. యువత ఓటువేయడం మీద ఆసక్తి చూపడం లేదు. ఓటువిలువ మీద విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలి. ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం. గ్రామసభ, పురపాలక, నగరపాలక సంస్థలు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటు హక్కు వినియోగం, ఓటు నమోదు, దొంగ ఓటర్ల గుర్తింపు తొలగింపు మీద సమావేశాలు నిర్వహించి ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వినియోగంపై అవగాహన చైతన్యం కలిగించాలి. మీడియా, టీవీ సినిమా ప్రచార ప్రసార సాధనాలు, మాధ్యమాలు ఓటుహక్కు వినియోగం, ఓటు విలువ ఓటింగ్ విధానం పట్ల ప్రచారం చేయాలి. ఓటరుగా ఉన్నందుకు గర్వపడుతున్నాను ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్న అనేది నినాదం కాకుండా ఓటర్ల విధానం కావాలి. లోక్‌సభ, శాసనసభ స్థానిక సంస్థల ఎన్నికల్లో విధిగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలి. ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా సమర్థులైన అభ్యర్థులకు ఓటువేసి ఉత్తమ అభ్యర్థులను ఎన్నుకుంటామని ప్రతిజ్ఞ చేయాలి. అప్పుడే ప్రజలచేత ప్రజల కొరకు, ప్రజలు ఏర్పర్చుకున్న ప్రభుత్వం ఏర్పడుతుంది. బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రగతి పురోగతి, సంక్షేమం సిద్ధించి దేశ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుంది. ●

# గగన్‌యాన్ సాకారం దిశగా మరింత చేరువకు! టివీ-డి1విజయవంతంపై ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,అక్టోబరు 21:** ఇస్రో టీవీ-డీ1 పరీక్ష విజయవంతంపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు.‘ గగన్ యాన్ సాకారం దిశగా ఈ ప్రయోగం మనల్ని మరింత చేరువ చేసిందని పేర్కొన్నారు.



‘ గగన్‌యాన్ ప్రయోగం దిశగా కీలకుటెస్ట్ వెహికల్ అబార్ట్ మిషన్(టీవీ-డీ1) పరీక్షను ఇస్రో శనివారం విజయవంతంగా నిర్వహించిన విషయం తెలిసిందే. నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్ నుంచి విడిపోయిన క్రూ మాడ్యూల్ పారాచూట్ల సాయంతో బంగాళా ఖాతంలో సురక్షితంగా దిగింది. ఇదే విషయాన్ని వెల్లడిస్తూ భారత్ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఓ ట్వీట్ చేసింది. దీనిపై దీనిపై ప్రధాన మంత్రి నరేంనరద మోడీ స్పందించారు. ‘ గగన్‌యాన్ సాకారం దిశగా ఈ ప్రయోగం మనల్ని మరింత చేరువ చేసిందని పేర్కొన్నారు. ‘ భారత్ మొట్టమొదటి మానవసహిత అంతరిక్ష మిషన్‌గగన్ యాన్ సాకారం దిశగా ఈ ప్రయోగం మనల్ని మరింత చేరువ చేసిందని పేర్కొన్నారు.భారత్ మొట్టమొదటి మానవసహిత అంతరిక్ష మిషన్ గగన్‌యాన్ సాకారాం దిశగా ఈ ప్రయోగం మనల్ని మరింత చేరువ చేసింది. ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షల్లు అంటూ టీవీ-డీ1 పరీక్ష విజయవంతపై ప్రధాని మోడీ స్పందించారు.తొలుత టీవీ-డీ1 ప్రయోగాన్ని ఉదయం 8గంటలకే చేపట్టేందుకు ఇస్రో యత్నించింది. అయితే, సాంకేతిక లోపం తలెత్తడంతో చివరి నిమిషంలో ప్రయోగాన్ని నిలిపివేసింది. అనంతరం శాస్త్రవేత్తలు ఆ లోపాన్ని గుర్తించి సరిచేశారు. ఉదయం 10 గంటలకు రెండోసారి యత్నించి.. ఈ పరీక్షను విజయవంతంగా నిర్వహించినట్లు ఇస్రోవెల్లడించింది.



# హమాస్ చెరలో ఇంకా 210 మంది బందీలు

**జెరూసలెం, అక్టోబరు 21:** హమాస్ చెరలో ఇంకా 210 మంది బందీలుగా ఉన్నట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఇటీవల ఇద్దరు అమెరికా ఇజ్రాయెల్ మహిళలను హమాస్ విడుదల చేసింది. గాజీలోని హమాస్ చెరలో బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ ఇతర దేశాల పౌరుల సంఖ్య పెరుగుతూనే ఉంది. ప్రస్తుతం మిలిటెంట్ల వద్ద 210 మంది బంధీలుగా ఉన్నట్లు(ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సు స్) అధికార ప్రతినిధి వెల్లడించారు. అయితే ఇది తుదిసంఖ్య కాదని అన్నారు. కన్పించకుండా పోయిన వారి కోసం మిలిటరీ దర్యాప్తు కొనసాగుతోందని, ఆ తర్వాత బందీల సంఖ్య మరింత పెరగొచ్చని పేర్కొన్నారు. హమాస్ నిన్న ఇద్దరు అమెరికన్-ఇజ్రాయెల్ మహిళలను విడుదల చేసింది.ఇంకా 210 మంది ఉన్నట్లు ఐడీవ్ తెలిపింది. వీరిలో చిన్నారులు, వృద్ధులు కూడా ఉన్నారు. ఇదిలా ఉండగా.. ఈయుద్ధంలో చేరాలని లెబనాన్‌లోని సాయుధ సంస్థ హెజ్‌బొల్లా నిరణయించుకున్నట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గాలెంట్ ఆరోపించారు. అదే నిజమైతే.. తమపై దాడులకు వారు భారీ మూలయం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. గత కొద్ది రోజులుగాదక్షిణ లెబనాన్ నుంచి హెజ్‌బొల్లా ఇజ్రాయెల్ సైన్యంపై దాడులు చేస్తున్న విషం తెలిసిందే. వీటిని ఐడీఎఫ్ ఎదు ర్కొంటోంది. ప్రతిదాడుల్లో 13 మంది హెజ్‌బొల్లా సభ్యులు హతమైనట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. గాజా స్ట్రిప్‌నుంచి హమాస్, పీఐజే మిలిటెంట్లు ప్రయోగించిన రాకెట్లలో 550కి పైగా విఫలమయ్యాయని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి వెల్లడించారు. అవి వారి భూభాగంలోనే పడిపోయాయని పేర్కొన్నారు. ‘ఎవారు తమ సొంత పౌరులనే చంపేస్తున్నారు అని ఆరోపించారు.

## ఎట్టకేలకు తెరచుకున్న సరిహద్దు.. గాజాకు మానవతా సాయం షురూ!



ఆహారం, ఔషధాలు ఇతరత్రా సామాగ్రితో కూడిన ట్రక్కులు ఎట్టకేలకు ఈజిప్టు నుంచి గాజాలోకి ప్రవేశించాయి. హమాస్ మిలిటెంట్లే లక్ష్యంగా ఇజ్రాయెల్ జరుపు తోన్న భీకర దాడులతో గాజా అతులాకుతులమైంది. యుద్ధ పరిస్థితులతో అక్కడి లక్షలాది మంది ప్రజల జీవన దుర్భరంగా మారింది. అన్నపానీయాలు, ఔషధాలు ఇతరత్రా మానవతా సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఎట్టకేలకు శని వారం ఈజిప్టు-గాజా సరిహద్దులోని రఫా సరిహద్దు పాయింట్ తెరిచారు. దీంతో ఐరాస సంస్థలు సేకరించిన సామాగ్రితో కూడిన వాహ నాలు ఈజిప్టువైపు నుంచి గాజాలోకి ప్రవేశించాయి. ఆ సామాగ్రి చిన్నచిన్నవాహనాల్లోకి ఎక్కించి గాజాలోని ఆయా ప్రాంతాలకు చేరవేయనున్నట్లు సమాచారం.శుక్రవారమే 200 ట్రక్కుల్లో 3 వేల టన్నులకుపైగా సామాగ్రి సరిహద్దుకు చేరుకుంది. అయితే. ఇజ్రాయెల్ దాడులతో గాజాలోని రహదారులు దెబ్బతినడంతో మరమ్మతులు చేపట్టారు. ఈ ట్రక్కులు శనివారం లేదా ఆ తర్వాత గాజాలోకి ప్రవేశించే అవకాశం ఉందని ఐరాస తెలిపింది.

# జాతీయ రహదారులపై ఐదు రాష్ట్రాల గుత్తాధిపత్యం



**చెన్నై, అక్టోబరు 21:** జాతీయ రహదారులపై టోల్ ఛార్జీ వసూలు రూపంలో కేంద్రానికి భారీ ఆదాయం సమకూరుతోంది. 2022-23లో రూ.48,028 కోట్ల ఆదాయం కేంద్రానికి లభించింది. ఈ గణాంకాలను మరింత లోతుగా పరిశీలించి చూస్తే, దేశవ్యాప్తంగా ఈ టోల్ వసులు మధ్య సారూప్యత కనిపించడం లేదు. కేవలం ఐదు రాష్ట్రాల పరిధిలోని జాతీయ రహదారుల నుంచే భారీ ఆదాయం సమకూరినట్లు అర్థమవుతుంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని జాతీయ రహదారుల నుంచి గడచిన ఆర్థిక సంవత్సరంలో రూ.5,583 కోట్ల ఆదాయం సమకూరింది. రాజస్థాన్‌లోని రహదారుల నుంచి రూ.5,084 కోట్ల ఆదాయం వచ్చింది. మహారాష్ట్రలోని జాతీయ రహదారుల నుంచి టోల్ రూపంలో రూ.4,660 కోట్లు, గుజరాత్ నుంచి రూ.4,519 కోట్లు, తమిళనాడు నుంచి రూ.3,817 కోట్ల చొప్పున ఆదాయం సమకూరింది. గత ఆర్థిక సంవత్సరం అనే కాదు, గడచిన ఐదు ఆర్థిక సంవత్సరాల్లోనూ జాతీయ రహదారుల టోల్ ఛార్జీల ఆదాయంలో ఈ ఐదు రాష్ట్రాల వాటానే గణనీయంగా ఉంటోంది. గుజరాత్‌లో 6,635 కిలోమీటర్లు, తమిళనాడులో 6,742 కిలోమీటర్ల పొడవునా జాతీయ రహదారులు ఉన్నాయి. జాతీయ రహదారిపై సగటున ఒక కిలోమీటర్ నుంచి వస్తున్న టోల్ ఛార్జీపరంగా చూస్తే హర్యానాలో అత్యధికంగా 79 రూపాయలు, పశ్చిమ బెంగాల్‌లో రూ.71.41, గుజరాత్‌లో రూ.68, తమిళనాడులో రూ.56.62, రాజస్థాన్‌లో రూ.49 చొప్పున ఉంది. తెలంగాణలో సగటున ఒక కిలోమీటర్ జాతీయ రహదారి నుంచి రూ.48.12 టోల్ ఛార్జీ వసూలు అవుతుంటే, ఎపిలో ఇది రూ.47.35గా ఉంది.

# నాలుగేళ్ల తర్వాత పాక్ గడ్డపై కాలుమోపిన నవాజ్ షరీఫ్

**ఇస్లామాబాద్,అక్టోబరు 21:** పాకిస్తాన్ ముస్లింలీగ్ (ఎన్) అధ్యక్షుడు, పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నాలుగేళ్ల తర్వాత తొలిసారిగా స్వదేశీ గడ్డపై అడుగు పెట్టారు. వివిధ కేసుల్లో కోర్టు విచారణలు ఎదుర్కొంటున్న షరీఫ్ గత నాలుగేళ్లుగా లండన్‌లో



ఉంటున్నారు. తాజాగా కుటుంబ సభ్యులు, పార్టీ సీని యర్ నేతలతో లండన్ నుంచి సౌదీ అరేబియా మీదుగా చేరుకున్న షరీఫ్ అక్కడి నుంచి ప్రత్యేక చార్టెడ్ విమా నంలో పాకిస్తాన్‌కు బయల్దేరారు. ఇస్లామాబాద్ చేరు కున్న ఆయనకు పార్టీ నాయకులు, కార్యాకర్తలు స్వాగతం పలికారు. పాకిస్తాన్ ప్రస్తుతం తీవ్ర ఆర్థిక,రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. షరీఫ్ ప్రధాన ప్రత్యర్థి, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ జైల్లో ఉన్నారు. మరోవైపు 2024 జనవరిలో ఎన్నికలు నిర్వహించాలని అక్కడి ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో నవాజ్ షరీఫ్ తిరిగి పాకిస్థాన్‌లో అడుగు పెట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శిక్ష అనుభవిస్తూ మెరుగైన చికిత్స కోసం నవాజ్ షరీఫ్ లండన్‌లో ఉంటూ్నా సంగతి తెలిసిందే. మరోవైపు పాక్ సైన్యంతో లోపాయికారీ రాజీ పడటం వల్లనే నవాజ్ స్వదేశానికి వచ్చినట్లు వినిపిస్తున్నాయి. కోర్టుకేసులు ఎదుర్కొంటున్న నవాజ్ కోసం న్యాయపరంగా, రాజకీయపరంగా పలు సవాళ్లు ఇక్కడ కాచుకు కూర్చున్నాయి. ఏవెన్‌ఫీల్డ్, అల్ అజీజియా అవినీతి కేసుల్లోఆయనకు ఈ నెల 24వరకు ఇస్లామాబాద్ హైకోర్టు ముందస్తు బెయిలు ఇచ్చింది. తోషాఖానీ, వాహనాల కేసులో ఆయనపై అరెస్టు వారెంటును అవినీతి నిరోధన కోర్టు అదే తేదీ వరకు రద్దుచేసింది. ఈ భరోసాలతోనే నవాజ్ అరెస్టు భయం లేకుండా పాక్‌లో తిరిగి కాలుమోపగలిగినట్లు సమాచారం.

# ఉప ఎన్నికల్లో సునాక్ పార్టీకి గట్టి దెబ్బ



**లండన్, అక్టోబరు 21:** ఇజ్రాయెల్-హమాస్ పోరు పురస్కరించుకొని బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ పశ్చిమాసియా పర్యటిస్తున్న వేళ స్వదేశంలో ఆయన పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.పాలక కన్జర్వేటివ్ పార్టీ శుక్రవారం రెండు ఉప ఉన్నికల్లో ప్రతిపక్ష లేబర్ పార్టీ చేతిలో చిత్తయింది. నిజానికి ఉపఎన్నిక జరిగిన రెండు స్థానాలూ పాలకపార్టీకి కంచుకోటలు, వాటిలో మిడ్ బెడ్‌ఫోర్డ్‌షైర్ నియోజకవర్గం మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ విధేయురాలు, మాజీ మంత్రి నాడైన్ డోరిస్ 24,664 ఓట్ల మెజార్టీతో గెలిచిన సీటు. ఈ నియోజకవర్గంలో లేబర్ పార్టీ గెలవడం ఇదే మొదటిసారి. టామ్‌వర్త్ నియోజకవర్గంలో కన్జర్వేటివ్‌ల నుంచి 23.9 శాతం మంది ఓటరులను లేబర్ పార్టీ వైపు మొగ్గారు. 2024 పార్లమెంటు ఎన్నికలకు ముందు వెలువడిన ఉపఎన్నిల ఫలితాలు ఓటరు నాడిని ముందే పసిగడుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు. పైగా వివిధ ప్రజాభిప్రాయ సేకరణలు ఇప్పటికే ప్రతిపక్షం లేబర్‌పార్టీ పై చేయిగా ఉన్నట్లు తెలుపుతున్నాయి.

# ఆ తల్లీకూతుళ్లు భయంకర పరిస్థితులు ఎదుర్కొన్నారు: బైడెన్



**వాషింగ్టన్, అక్టోబరు 21:** హమాస్ చెరలో బందీలుగా ఉన్న తల్లీకూతుళ్ల విడుదలపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హర్షం వ్యక్తం చేశారు. మానవతా కోణంలో భాగంగా తల్లీకూతుళ్లను విడుదల చేసినట్లు హమాస్ ప్రకటించిన విషయం విదితమే. తమ దేశంలో ఉన్న హమాస్ రాజకీయ కార్యాలయంలో అమెరికన్ల విడుదలపై సంప్రదింపులు జరిపిన కతార్‌కు బైడెన్ కృతజ్ఞలు తెలిపారు. ‘ ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాలపై హమాస్ గ్రూప్ మెరుపుదాడి చేసిన సమయంలో వారి చేతిలో బందీలుగా మారిన ఇద్దరు అమెరికన్లను రక్షించాం. వారిద్దరితో నేను మాట్లాడాను. ప్రస్తుతం వారు సురక్షితంగా ఉన్నారు. దాదాపు 14 రోజుల పాటు తల్లీకూతుళ్ల భయంకర పరిస్థితులను ఎదుర్కొన్నారు. వారి విడుదలపై నాకెంతో సంతోషంగా ఉంది. వారు మరింత కోలుకునేందుకు అమెరికా ప్రభుత్వం సహకారం అందిస్తుంది’ అని బైడెన్ ఓ ప్రకటనలో తెలియచేశారు. హమాస్ చేతిలో బందీలుగా ఉన్న తన పౌరులతో సహా మిగిలిన బందీలను కూడా విడిపించేందుకు కతార్‌తో కలిసి పని చేస్తున్నట్లు బైడెన్ వెల్లడించారు. ప్రపంచంలో ఎక్కడైనా అమెరికన్లు బందీలుగా ఉంటే వారి భద్రత కంటే మరేది ముఖ్యం కాదన్నారు. అమెరికా పౌరులను వారి ఇంటికి చేర్చేంత వరకూ తమ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూనే ఉంటుందని అన్నారు. షికాగోలోని ఇల్లినాయిస్‌కు చెందిన నటాలీ (17) తన అమ్మమ్మ బర్త్‌డే పార్టీని చేసుకునేందుకు గాజా సరిహద్దుకు సమీపంలోని కిబ్బుట్జ్‌కు తల్లి జుడిత్ తై రానన్ (59)తో కలిసి వెళ్లింది. అక్కడ హమాస్ జరిపిన మెరుపుదాడిలో వీరిద్దరు ఉగ్రవాదుల చేతికి చిక్కారు. 14 రోజుల పాటు బందీలుగా ఉన్న వీరిని అక్టోబరు 20న సరిహద్దు వద్ద ఇజ్రాయెల్ సైన్యానికి హమాస్ గ్రూప్ అప్పగించింది. తన భార్య, కూతురిని కలుసుకోవడంపై నటాలీ తండ్రి ఉరి రానన్ సంతోషం వ్యక్తం చేశారు.

# ‘ఆకలి సూచీ’పై ఇరానీ వ్యాఖ్యలు దురదృష్టకరం : కాంగ్రెస్ నిశిత విమర్శ

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** 140 కోట్ల మంది దేశ ప్రజల్లో 3వేల మందిని పిలిచి, ఆకలేస్తుందా అని వారిని ప్రశ్నించి ఆకలి సూచీని లెక్కిస్తారంటూ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆమె మాటల్లో దయ లేదని, అజ్ఞానం కనిపిస్తోందని కాంగ్రెస్ దుయ్యబట్టింది. ఈ యేడాది విడుదలైన హంగర్ ఇండెక్స్ నివేదిక ప్రకారం భారత్ 111వ స్థానంలో ఉందఇ. ఆకలి సూచీలో పాకిస్థాన్ కంటే వెనకబడి ఉండడాన్ని ప్రశ్నిస్తూ, స్మృతి స్పందించారు. ‘ భారతదేశ స్టోరీని ఇలాంటి సూచికలు అంచనావేయవు. ఉద్దేశపూర్వకంగా అలా జరగొచ్చు. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ లెక్కలను చాలామంది తోసిపుచ్చుతుంటారు. ఇండెక్స్ రూపకర్తలు, భారత్‌లోని 140 కోట్ల మంది ప్రజల్లో 3000 మందిని పిలిచి, ఆకలి వేస్తుందా? అని ప్రశ్నించి ఈ సూచీని రూపొందిస్తారు. ఆ ఇండెక్స్ ప్రకారం, భారత్ కంటే పాకిస్థాన్ మెరుగ్గా ఉంది. అని సాధ్యమా’? అని మంత్రి వ్యాఖ్యలు చేశారు.‘ ఇంతకంటే సిగ్గుచేటు ఏమీ ఉండదు. మీ మాటల్లో మీ అజ్ఞానం కనిపిస్తోంది. కొంతమందిని పిలిచి, ఆకలిగా ఉందా అని అడిగి, ఈ సూచీని సిద్ధం చేస్తారని మీరు నిజంగా భావిస్తున్నారా?’ అని కాంగ్రెస్ నేత సుప్రియా ష్రినేట్ ట్వీట్ చేశారు. ‘ మీరు భారత ప్రభుత్వంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారు. మీ నుంచి ఇలాంటి మాటలు వినడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. పిల్లల్లో వయసుకు తగ్గ ఎదుగుదల, పౌష్టికాహారలోపం వంటి నాలుగు సూచికల ఆధారంగా ఈ సూచీని రూపొందిస్తారు’ అని గట్టి కౌంటర్ ఇచ్చారు. ‘ ఆకలిని అపహాస్యం చేయొద్దు. మీరు ఎక్కడికి వెళ్లినా తగినంత ఆహారం అందుబాటులో ఉంటుంది’ అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.‘ మంత్రిగారు, అహంకారానికి మరో రూపంగా ఉన్నారు’ అంటూ శివసేన నేత ప్రియాంకా చతుర్వేది మండిపడ్డారు.



# ఈజిప్టు, జోర్డాన్ దేశాల నుంచి తక్షణమే రండి తమ పౌరులకు ఇజ్రాయెల్ పిలుపు

**జెరూసలేం, అక్టోబరు 21:** ఇజ్రాయెల్ సేనలు, పాలస్తీనాలోని హమాస్ ఉగ్రవాదులకు మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో ముస్లిం దేశాలైన ఈజిప్టు, జోర్డాన్‌లలోని ఇజ్రాయెల్‌లోని పౌరులపై దాడులు జరిగే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు నివేదికలు ఇచ్చాయి. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల్లోని తమ పౌరులు సాధ్యమైనంత త్వరగా ఆయా దేశాలను వదిలేసి స్వదేశానికి వచ్చేయాలని ఇజ్రాయెల్ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఇజ్రాయెల్ జాతీయ భద్రతా మండలి లెవల్-4 హెచ్చరికలను జారీ చేసింది.

అదేవిధంగా ఈజిప్టు, జోర్డాన్ దేశాలకు వెళ్లే యోచనలో ఉన్న పౌరులు కూడా తక్షణమే తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని, ఆ రెండు దేశాలకు ప్రయాణాన్ని రద్దు చేసుకోవాలని సూచించింది. ఈ మేరకు ఇజ్రాయెల్ జాతీయ భద్రతా మండలి ఒక ప్రకటన విడుదల చేసింది



# కాశ్మీరీ యువతలో పెరిగిన పరిణతి

## గతేడాది 110 మంది ఉగ్రసంస్థల్లో చేరితే ఈసారి 10 మందే!

## జమ్మూ కాశ్మీర్ డిజిపి డిల్‌బాగ్‌సింగ్

**శ్రీనగర్, అక్టోబరు 21:** ఈ యేడాది కేవలం 10 మంది స్థానికులు ఉగ్రవాద సంస్థలో చేరారని జమ్మూ కాశ్మీర్ పోలీసులు శనివారం తెలిపారు. అయితే వారిలో ఆరుగురు ఇంతకుముందే పోలీసుల కాల్పుల్లో మృతి చెందారని, మరో నలుగురిని పోలీసులకు లొంగిపోవాలని లేదా చావుకు సిద్ధంగా ఉండాలని అవకాశం కల్పించామని వారు అన్నారు. జమ్ము కాశ్మీర్‌లో 1990 నుంచి పాకిస్థాన్ మద్దతుతో ఉగ్రవాద కార్యకలాపాలు చెలరేగుతున్నాయి. ఇన్ని దశాబ్దాల కాలంలో స్థానికులు ఉగ్రవాద సంస్థల్లో ఇంతతక్కువగా చేరడం ఈ యేడాదే జరిగిందని, అయితే గత యేడాడి ఉగ్రవాద గ్రూపుల్లో 110 మంది కాశ్మీరీ యువకులు చేరారని పోలీసులు తెలిపారు. వారిలో చాలా మంది భద్రతా దళాల ఎదురుకాల్పుల్లో మృతి చెందారని వారు తెలిపారు. పొరుగు దేశ జిమ్మిక్కులు, కుట్రలు కాశ్మీర్ యువత అర్థం చేసుకోవడం చాలా సంతోషకరమని, అందుకు నిదర్శనమే గతేడాది 100 మంది ఇక్కడి యువకులు ఉగ్రవాద గ్రూపుల్లో చేరితే ఈసారి కేవలం 10 మందికే పరిమితం కావడం, ఇక్కడి యువతకు పరిణతికి నిదర్శనమి జమ్మూ కాశ్మీర్ డిజిపి దిల్‌బాగ్ సింగ్ తెలిపారు. అయితే ఈ యేడాది 10 మంది యువకులు చేరినా వారిలో ఆరుగురు కాల్పుల్లో మృతి చెందారని ఆయన అన్నారు.

# రాజస్థాన్ బిజెపి రెండో జాబితా

## మళ్లీ ఝుల్రాపటన్ నుంచే వసుంధరాజే పోటీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** ఈసారి రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా పాగా వేయాలని పట్టుదలతో ఉన్న భారతీయ జనతా పార్టీ తమ పార్టీ అభ్యర్థుల రెండో జాబితాను శనివారం విడుదల చేసింది. 83 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. మాజీ ముఖ్యమంత్రి వసుంధరారాజే మళ్లీ ఝుల్రా పటన్ నుంచి పోటీ చేయనున్నారు. అంబర్ నియోజకవర్గం నుంచి సతీష్‌పునియా, తారానగర్ నుంచి



రాజేంద్ర రాథోడ్, నాగపూర్ నుంచి జ్యోతి మీరాద బరిలో ఉన్నారు. అభ్యర్థుల పేర్లు ఖరారు చేసేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి నేతలు బిఎల్ సంతోష్, వసుంధరారాజే, ప్రహ్లాద్‌జోషి, గజేంద్రసింగ్ షెకావత్, కైలాష్ చౌదరి, సతీష్ పునియా, సిపి జోషి, అరుమ్‌సింగ్, కల్దీప్ బిష్ణోయ్ రాజేంద్ర రాథోడ్, కో-ఎలక్షన్ ఇన్‌చార్జి నితిన్‌పటేల్, కో-ఇన్‌చార్జి విజయ్ రహత్కర్‌లు శుక్రవారం సమావేశమై జాబితా సిద్ధం చేశారు.

కాగా, సింధియా రాజకుటుంబానికి చెందిన వసుంధరా రాజే రెండుసార్లు రాజస్థాన్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. తొలిసారి 2003 నుం 2008 వరకూ, రెండోసారి 2013 నుంచి 2018 వరకూ పదవిలో ఉన్నారు. సంప్రదాయసిద్ధంగా ఝులార్‌పాటన్ నుంచి ఆమె పోటీ చేస్తున్నారు. బిజెపిలో చిరకాలంగా వసుంధరా రాజే ప్రభావం ఉన్నప్పటికీ ఇటీవల కాలంలో ఆమె కొద్దిగా వెనుకబడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అశోక్ గెహ్లాట్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. మళ్లీ అధికారం కాంగ్రెస్‌దేనని ఆయన బలంగా చెబుతున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి సైతం ఈసారి తిరిగి అధికారంలోకి రావాలని బిజెపి పట్టుదలగా ఉంది. ఇందుకు అనుగుణంగానే 41 మందితో అభ్యర్థుల తొలి జాబితాను ఈ నెలలోనే విడుదల చేసింది.

# దౌత్యవేత్తల తగ్గింపు వివాదంలో కెనడాకు అమెరికా, బ్రిటన్ వత్తాసు

**వాషింగ్టన్, అక్టోబరు 21:** దౌత్యవేత్త తగ్గింపుపై భారత్, కెనడా మధ్య విభేదాలు కొనసాగుతున్న వేళ.. ఈ పరిణాలపై అమెరికా, బ్రిటన్ స్పందించారు. భారత్ నిర్ణయం ఆమోద యోగ్యంగా లేదంటూ కెనడాకు మద్దతుగా ఈ దేశాలు వ్యాఖ్యలు చేయడం గమనార్హం. భారత్ హెచ్చరికల వల్లే తమ దౌత్య సిబ్బందిని వెనక్కి తీసుకొచ్చినట్లు కెనడా చేసిన ప్రకటనతో ఇరు దేశాల మధ్య విభేదాలు మళ్లీ భగ్గుమన్నాయి. ఈ పరిణామాలపై తాజాగా అమెరికా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. వియన్నా ఒప్పంద సూత్రాల ప్రకారం దౌత్య సంబంధాలపై న్యూఢిల్లీ తన బాధ్యతలను నిర్వర్తించాలని తాము ఆశిస్తున్నట్లు అగ్రరాజ్యం పేర్కొనడం గమనార్హం. అటు ఈ వ్యవహారంపై యుకె కూడా స్పందిస్తూ.. కెనడాకు మద్దతుగా వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరిం చుకుంది.‘ భారత్‌లో కెనడా తమ దౌత్య సిబ్బందిని తగ్గించుకోవాలని ఢిల్లీ డిమాండ్ చేయడం.. దానికి ప్రతిస్పందనగా కెనడా తమ దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించడం వంటి పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. విభేదాల పరిష్కారానికి దౌత్యవేత్తలు విధుల్లో ఉండటం అవసరం. కెనడా తమ దౌత్యవేత్తలను తగ్గించుకోవాలని భారత్ వారిపై ఒత్తిడి చేయొద్దని మే ఇప్పటికే ఢిల్లీని కోరాం. అంతేగాక, కెనడా దర్యాప్తునకు (నిజ్జర్ హత్య అంశంలో) భారత్ సహకరించాలని అభ్యర్థించాం. 1961 నాటి వియన్నా ఒప్పంద సూత్రాల కింద దౌత్యసంబంధాలపై తన బాధ్యతలను భారత్ సమర్థించాలి. కెనడా దౌత్య మిషన్‌లో గుర్తింపు పొందిన సభ్యులకు లభించే అధికారాలు, దౌత్యపరమైన రక్షణ వారికి కల్పించాలి’ అని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ ఓ ప్రకటనలో వెల్లడించారు. అటు బ్రిటన్ విదేశాంగ శాఖ కూడా ఈ వ్యవహారంపై స్పందించింది. ‘ భారత్ నుంచి కెనడా తమ దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించు కునేలా ఢిల్లీ తీసుకున్న నిర్ణయాన్ని మేం అంగీకరించలేం. దౌత్యవేత్తలకు భద్రత కల్పించే దౌత్య రక్షణను ఏకపక్షంగా ఎత్తివేయడం.. వియన్నా ఒప్పందం సూత్రాలకు అనుగుణంగా లేదు’ అని యుకె విదేశాంగ శాఖ కార్యాలయం అధికార ప్రతినిధి వెల్లడించారు. ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య వెనుక భారత్ ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై తొలుత అమెరికా తటస్థంగా వ్యవహరించగా..ఆ తర్వాత కెనడాకు మద్దతుగా పలుమార్లు వ్యాఖ్యలు చేసింది. కెనడా దర్యాప్తునకు భారత్ సహకరించాలని పేర్కొంది. తాజాగా దౌత్యవేత్తల తగ్గింపు వివాదంపైనా అమెరికా.. కెనడాకు మద్దతుగా వ్యవహారించడం చర్చనీయాంశంగా మారింది. భారత్‌లోని తమ దౌత్య సిబ్బందిలో 41 మందిని, వారి కుటుంబ సభ్యుల (42)తో సహా వెనక్కి రప్పించుకున్నట్లు కెనడా శుక్రవారం ప్రకటించిన విషయం విదితమే. అయితే, దౌత్యవేత్తలకు దౌత్యపరమైన రక్షణను ఉపసంహరిస్తామంటూ భారత్ చేసిన హెచ్చరిక అంతర్జాతీయ చట్టాకు విరుద్ధమని కెనడా తమ అక్కసు వెళ్లగక్కింది. దీనికి భారత్ దీటుగా బదులిచ్చింది. తాము నిబంధనలకు అనుగుణంగానే దౌత్యసిబ్బంది సంఖ్యలో సమా నత్వాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకున్నామని బారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.



# రోడ్డు ప్రమాదం..చిన్నారి సహా అయిదుగురు మృత్యువాత

**లక్నో, అక్టోబరు 21:** ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో శనివారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. యమునా ఎక్స్‌ప్రెస్‌వే వద్ద మారుతి వ్యాన్ అదుపు తప్పి గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ చిన్నారి సహా అయిదుగురు దుర్మరణం చెందారు. మరో ముగ్గురు మైనర్లు తీవ్రంగా గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుల



వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. రోడ్డు ప్రమాదం శనివారం తెల్లవారుజామున 1 గంటల సమయంలో జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ప్రమాదం సమయంలో వ్యానులో 8 మంది ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య శనివారం ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. కోయలిబెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోమ్ అటవీ ప్రాంతంలో ఉదయం 8 గంటలకు ఛత్తీస్‌గఢ్ పోలీసు విభాగానికి చెందిన డిస్ట్రిక్స్ రిజర్వ్ గార్డ్స్, నక్సల్ ఏరివేత ఆపరేషన్ చేపట్టినట్లు బస్తర్ రేంజ్ ఐడి సుంద్రరాజ్ పేర్కొన్నారు. ఈ క్రమంలో పోలీసుల కదలికలను గుర్తించిన మావోయిస్టులు ఎదురు కాల్పులకు పాల్పడినట్లు తెలిపారు. పోలీసుల ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించినట్లు చెప్పారు.

# రాజస్థాన్‌లో ఎట్టకేలకు తొలి జాబితా ప్రకటించిన కాంగ్రెస్ సదర్‌పుర నుంచే సిఎం గెహ్లాట్ పోటీ

**జైపూర్, అక్టోబర్ 21:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలై రెండు వారాలు కావస్తున్నా ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు పూర్తి చేయని ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు ఇవాళ అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించింది. తొలి జాబితాలో మొత్తం 33 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఈసారి కూడా సదర్‌పుర అసెంబ్లీ స్థానం నుంచే బరిలో దిగనున్నారు. అదేవిధంగా రాజస్థాన్ మాజీ ఉప



ముఖ్యమంత్రి సచిన్ పైలట్ టోంకు నియోజకవర్గం నుంచి, అసెంబ్లీ స్పీకర్ సిపి జోషి నత్ ద్వారా అసెంబ్లీ స్థానం నుంచి, యువ నాయకురాలు దివ్య మాడెర్నా ఓసియన్ స్థానం నుంచి పిసిసి అధ్యక్షుడు గోవింద్ సింగ్ దొతసారి లఛ్‌మన్‌గఢ్‌అసెంబ్లీ స్థానం నుంచి, డిస్కస్ త్రో క్రీడాకారిణి, అంతర్జాతీయ టోర్నీలో గోల్డ్ మెడలిస్ట్ కృష్ణ పూనియా సాదుల్‌పూర్ నుంచి బరిలో దిగబోతున్నారు.

# బ్యాగులో బాంబు ఉందంటూ ప్రయాణికుడి బెదిరింపు, అత్యవసరంగా దిగిన విమానం

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** 185 మంది ప్రయాణికులతో వెళ్తోన్న ఆకాశ ఎయిర్ విమానం శనివారం అత్యవసరంగా ల్యాండ్ అయింది. బాంబు బెదిరింపు రావడంతో పుణె నుంచి ఢిల్లీకి వెళ్లాల్సిన విమానం ముంబై విమానాశ్రయంలో దిగాల్సి వచ్చింది.‘ నా బ్యాగులో బాంబు ఉంది’ అంటూ ఒక ప్రయాణికుడు బెదిరించడంతో ఢిల్లీకి బయల్దేరిన ఆకాశ ఎయిర్ విమానం ఉదయం ముంబైలో దిగింది. బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్‌కు సిబ్బంది సమాచారం అందించారు. ఈ బెదిరింపులకు దిగిన వ్యక్తిని భద్రతా సిబ్బంది అదుపులో తీసుకొని, బ్యాగును తనిఖీ చేయగా, అనుమానాస్పదంగా ఏమీ లభ్యం కాలేదు.

22-10Pg6exHMNWJQE:Layout 1 10/22/23 12:18 AM Page 1



# వేదపారాయణాలు, ప్రత్యేక పూజలు

## - చంద్రబాబుకు మద్దతుగా టిడిపి శ్రేణుల కార్యక్రమాలు

**అమరావతి, అక్టోబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి శ్రేణుల నిరసనలు 39వ రోజు కొనసాగాయి.. అద్దంకి నియోజకవర్గం సంతమాగలూరు మండలంలో ఎమ్మెల్యేగొట్టిపాటి రవికుమార్ 14వ రోజు సైకిల్ యాత్ర చేపట్టారు.



కొత్తపేటలో తెదేపా ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు కుమారుడు బండారు సంజీవ్, టిడిపి నేతలు, కార్యకర్తలు కొత్తూరు సెంటర్ హనుమాన్ ఆలయం నుంచి చింతలూరు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు.. అనంతరం చింతలూరు వెంకటేశ్వరస్వామి ఆలయం సోపానాలను మోకాళ్లపై ఎక్కి శ్రీనివాసుడిని దర్శించుకునారు.. అనంతపురం అర్బన్‌లోతెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.. రామచంద్రపురంలో తెలుగు మహిళలు బాలా త్రిపురసుందరి సమేత అగస్త్యేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆలయంలో పూజలుచేశారు.. కదిరిలో మరకత మహాలక్ష్మి అమ్మవారికి తెదేపా మహిళా నాయకుల ఆధ్వర్యంలోపూజలు చేశారు. కోనసీమ జిల్లా ఆలమూరు మండల కేంద్రంలో తెలుగు మహిళలు జనార్ధనస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలుచేశారు.. మహిళలు ఎక్కువ సంఖ్యలోపాల్గొని వేదపారాయణం చేసి చంద్రబాబు త్వరగా జైలు నుంచి విడుదల కావాలని జనార్ధనస్వామిని వేడుకున్నారు.. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 55వ డివిజన్‌లో కనకదుర్గమ్మ వారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు జరిపించటం జరిగింది.. చిలకలూరిపేట నియోజకవరనగం గణపవరంలోశ్రీపతి అనే తెలుగుదేశం కార్యకర్తల చంద్రబాబుపై ప్రత్యేక అభిమానం చాటుకుంటూ వినూత్న నిరసన చేపట్టారు.. నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి చంద్రబాబుకు మద్దతుగా ప్లకార్డులు పట్టుకుని సంఘీభావం తెలిపారు.

# అష్టమి సందర్భంగా సందడిగా అమ్మవారి ఆలయాలు



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 21 ప్రభాతవార్త** దుర్గాష్టమి. శనివారం. సాధారణంగానే దుర్గాష్టమి రోజు ఆలయాలకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. శనివారం దుర్గాష్టమి రావటంతో శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు అనుబంధ ఆలయాలు శక్తి ఆలయాలు కిట కిట లాడాయి. ముఖ్యంగా మహిళా భక్తులు విశేషంగా హాజరై అమ్మవార్లకు మొక్కులు తీర్చుకొనుటకు ఆలయాలు కిట కిట లాడాయి. అమ్మవారికి నిర్వహించే అభిషేకాల్లో మహిళ భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా దేవస్థానం కనకాచలంపై వెలసిన దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. కనకాచలంను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి ధర్మకర్తల మండలి ఉండటంతో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముందుగానే ఆలయాన్ని ముస్తాబు చేయించారు. ఈ ఏడాది భక్తుల సౌకర్యార్థం చక్కగా షెడ్డులను ఏర్పాటు చేసారు. అంతేకాక కొండపై వెలసిన దేవేరి దుర్గమ్మను దర్శించుకోలేని వారి కోసం కొండ దిగువ భాగాన కృష్ణారెడ్డి మండపంలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. మహిళా భక్తులకు మొక్కులు తీర్చుకొనుటకు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. ఎప్పటి కప్పుడు శుభ్రం చేయటానికి సదుపాయాలు కల్పించారు. ఇక్కడ మహిళా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం దశలవారి అభివృద్దిని చేపట్టారు. ఒక నాడు కేవలం చిన్న గుడికి పరిమితమైన కనకాచలం నేడుదు దర్శనీయ స్థానాల్లో ఒకటిగా విరాలజిల్లుతుంది. ధార్మిక క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తిలో దేవస్థానంతో పాటు అనుబంధ దేవాలయాలు చాలా ఉన్నాయి అన్ని చోట్ల దసరా పూజలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. దేవస్థానంకు అనుబంధంగా ముత్యాలమ్మ, ఏడుగంగమ్మలు నిలుచస్థలం, కొత్తపేటలోని శీతలాంబఆలయం, జయరామారావు వీధిలోని శీతలాంబ ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. ఇక ఆలయంలో బెజవాడ కనకదుర్గమ్మ ఆలయం, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయం,బొమ్మల కొలువులో ఏర్పాటు చేసిన అలంకారాలు భక్తుల్ని ఎంతో ఆకట్టుకుంటుంది. సోమవారం దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారి ఆలయాలు మహిళా భక్తులతో కిట కిట లాడాయి. ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు' దుర్గమ్మ మాల ధరించి' కనబడ్డారు. ఎర్రటి చీరల్లో వారు దర్శనమిచ్చారు.ఽభవాని మాలకు విశేష ఆదరణ వస్తుంది'.గతంలో కేవలం ఒక్క అయ్యప్ప మాలకేపరిమితమైన భక్తులు నేడు గోవిందమాల అంటూ పసుపు పచ్చ దుస్తులతో భవాని మాల అంటూ ఎర్రటి దుస్తుల్లో, సుబ్రమణ్యం స్వామి మాల అని ఆకుపచ్చ దుస్తుల్లో భక్తి భావం ఉట్టిపడేటట్లు కనబడుతున్నారు. ఆలయాలకు కొత్త కళ ఆపాదిస్తున్నారు.

**విశేష అలంకరణల్లో అమ్మవారు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో వెలసిన దేవేరి ఆలయాల్లో వెలసిన మూల విరాట్టులకు నిర్వాహకులు వివిధ రూపాల అలంకారాలు నిర్వహించారు. ఆలయంలోని బొమ్మల కొలువులో దేవేరిజ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి మహాలక్ష్మీ దేవిగా ముత్యాలమ్మ గుడిలో లలితా దేవి,

కనక దుర్గమ్మను మహాలక్ష్మీదేవిగా తీర్చి దిద్దారు.కాగా మహాగౌరి దేవిగా ముస్తాబు చేసారు. ఆలయంలో కాళరాత్రి దేవి అలంకారం, ఆలయంలో రక్త బీక్షారిదేవి

ముత్యాలమ్మ ఆలయం,ఏడుగంగమ్మల ఆలయంలో వెలసిన అమ్మవారికి మహాగౌరి అలంకారం జరిపారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ కె వి సాగర్‌బాబు ప్రత్యేక సిబ్బందిని నియమించారు.

# విద్య, వైద్యానికి వైఎస్సార్సీ ప్రభుత్వం పెద్ద పీట

## - ప్రైవేట్ ఆసుపత్రులకెళ్లి డబ్బులు ఖర్చు చేసుకోవద్దు - చంద్రబాబు హయాంలో ఆరోగ్యశ్రీ నిర్వీర్యం - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. అందుకే ఈ రెండు రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చినట్లు చెప్పారు. శనివారం నగరంలోని 1వ డివిజన్‌లో వైఎస్‌ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. విద్య, వైద్యం అనేవి పేదలకు చేరువ అయినప్పుడే వారి జీవితాల్లో మార్పు వస్తుందన్నారు. విద్య, వైద్యం కోసం ఎంతో మంది ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి ఉందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అనంతపురం నియోజకవర్గంలో 9 అర్బన్ హెల్త్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ప్రతి కేంద్రంలో ఎంబిబిఎస్ వైద్యులను, నిపుణులైన వైద్య సిబ్బందిని నియమించాలని చెప్పారు. కార్పొరేట్ స్థాయి సదుపాయాలను కల్పించామన్నారు. రోగుల కోసం వెయిటింగ్ రూం, ప్రసూతి గది, లేబోరేటరీ, ఇలా అన్ని వసతులు కల్పించి ఏకంగా 62 రకాల వైద్య పరీక్షలను అర్బన్ హెల్త్ సెంటర్లలోనే చేస్తున్నామన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసుకొస్తే చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 2014 నుంచి 2019 వరకు ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేశారని గుర్తు చేశారు. వైఎస్.జగన్ సీఎం అయిన తర్వాత 3 లక్షలున్న వార్షిక ఆదాయ పరిమితిని రూ.5 లక్షలకు పెంచడమే కాకుండా ప్రస్తుతం 3256 వ్యాధులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందిస్తున్నామన్నారు. గడిచిన 20 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కొనసాగుతోందని, ప్రతి సచివాలయం పరిధిలో వాలెంటీర్లు, సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది సర్వే చేసి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏపిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసమే ఈ మార్పులన్నీ చేశామని తెలియజేశారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర ఉచ చేసుకోవద్దని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నిష్ణాతులైన వైద్యులు, సిబ్బంది ఉన్నారన్నారు. ఆరోగ్యశ్రీ అనుమతి ఉన్న కార్పొరేట్ ఆసుపత్రులకు మాత్రమే వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మేయర్ మహ్మద్ వసీం, డీఎంహెచ్ఓ దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి, నాగమోహన్, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పోరేటర్లు లాలూ, ఇసాక్, శ్రీ నివాసులు, సైఫుల్లా బేగ్ పాల్గొన్నారు.



వైఎస్సార్సీ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

# శ్రీకాళహస్తిని క్రీడల హబ్‌గా తీర్చి దిద్దుతాం

## శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 21 ప్రభాతవార్త** రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి క్రీడలను, క్రీడాకారులను ఆదరించటంలో ప్రోత్సహించటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారని శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి అన్నారు. శనివారం శ్రీకాళహస్తి విద్యాప్రకాశానంద ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానంలో తిరుపతి జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మెన్ సిరాజ్‌బాషా సారథ్యంలో బిఎంఎస్‌ఆర్ సూపర్ 6 క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసారు. ఈ టోర్నమెంట్‌ను శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి ప్రారంభించారు. ఫారూఖ్,బాలాజిల సారథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎంఎల్‌ఏ ఫ్రండ్లీ మ్యాచ్ ఆడారు. ' క్రీడాకారులు, కళాకారుల, సంప్రదాయాలకు నిలయమైన పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తినీ క్రీడల హబ్‌గా తీర్చి దిద్దుతామని ఇక్కడ అద్భుతమైన స్టేడియంను నిర్మిస్తామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు అతిధులను వక్ఫ్‌బోర్డు చైర్మెన్ సిరాజ్‌బాషా స్వాగతం పలికారు. సభకు జిల్లా అధ్యక్షుడు ఫారూఖ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధి దేవనాధన్ యాదవ్ మాట్లాడుతూ తాను పలు క్రీడల పోటీలకు సంబంధించి అధ్యయనం చేసానరి అయితే తల్లిదండ్రులు, క్రీడాకారులు చదువులతో పాటు ఉద్యోగవకాశాల కోసం మాత్రమే కృషి చేస్తున్నారన్నారు. క్రీడాకారుల్లో రాష్ట్ర జాతీయ స్థాయి ఖ్యాతి కోసం పాటు పడాలని పిలుపు నిచ్చారు. ఉద్యోగాల కోసం పోటీలకు స్వస్తి చెప్పాలని పిలుపు నిచ్చారు. అయితే ఇక్కడ పోటీలను తిలకించానని క్రీడాకారుల్లో గెలవాలనే కసి ఉందన్నారు. అయితే గెలుపు ఓటములు తాత్కాలికమన్నారు. నేడు ఓడిన వారు రెపు గెలవవచ్చునన్నారు. బాల్‌బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణకు సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ క్రీడలకు నిలయమైన శ్రీకాళహస్తి మంచి క్రీడా నిలయమని, దివ్యక్షేత్రమని, పుణ్యక్షేత్రమని ఇక్కడ అద్భుతమైన స్టేడియం నిర్మించుటకు ప్రభుత్వం నుంచి నిదులు సాధిస్తామన్నారు. ఇప్పటికే శాప్‌ను ఇక్కడస్టేడియం ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు. టెన్నిస్ పోటీలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఇక్కడ నుంచి ప్రారంభమయ్యాయన్నారు. అలాంటి ఖ్యాతి గాంచిందన్నారు. ఇక్కడి పోటీల్లో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు పాల్గొనటం విశేషం అన్నారు. శ్రీకాళహస్తికి ఇంటర్‌డిస్ట్రిక్ క్రికెట్ పోటీలు నిర్వహించటం క్రీడాకారులకు ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మిక చింతన అలవడుతుందని వివరించారు. పోటీలు అన్నది ప్రతిభకు గీటు రాయి అన్నారు. నేడు గెలిచినంత మాత్రాన శాశ్వతం కాదని ఓడిన వారు వెనుక బడదరని గుర్తించు కోవాలన్నారు. గెలుపు ఓటములు దైవాదీనాలన్నారు. మనం ఇతర రాష్ట్రాల మీద గెలవాలనే దృక్పథం ఉండాలని ఎంఎల్‌ఏ సూచించారు. మన యువ క్రీడాకారులు మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకల్లో కూడా మంచి పేరు సంపాదించారన్నారు. శ్రీకాళహస్తిలోని అన్ని రకాల క్రీడాకారులను ప్రోత్సహించుటకు ఇక్కడ స్టేడియంను ఏర్పాటు చేయటానికి ముఖ్యమంత్రికి విన్నవించామన్నారు. ఆయన సానుకూలంగా స్పందిం చారన్నారు. గతంలో కోట్లు కుమ్మరించి నిర్మించిన స్టేడియం, భవనాలు ఏ తీరులో ఉన్నాయో గమనిస్తున్నామన్నారు. శ్రీకాళ హస్తి క్రీడాకారులను ప్రోత్స హించుటకు వివిధ స్పోర్ట్స్ క్లబ్బులు ముందుకు వచ్చి వివిధ పోటీలు నిర్వహించటం అభినంద నీయం అన్నారు.



క్రికెట్ మ్యాచ్‌ను ఆడుతున్న శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

# పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం – రైల్వే పోలీసు సంస్మరణ దినం

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 21 ప్రభాతవార్త** విదుల నిర్వహణలో రేయింబవళ్లు ప్రజారక్షణే పరమావదిగా, శాంతి భద్రతలను కాపాడటమే ధ్యేయంగా ప్రాణత్యాగంచేసి అసువులు బాసిన పోలీసు అమరవీరుల స్ఫూర్తితో విధులు నిర్వర్తిస్తామని దక్షణ మధ్య రైల్వే రక్షక దళం గుంతకల్లు డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ టి.మురళీకృష్ణ పేర్కొన్నారు. స్థానిక రైల్వే డీజిల్ షెడ్డు ఆర్‌పిఎఫ్ ఔట్‌పోస్టు వద్ద శనివారం పోలీసుల అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం విషాధ భరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్బగా ఆర్‌పిఎఫ్ దళం సిబ్బంది స్తూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి, రెండు నిమాషాలపాటు మౌనం పాటించి నివాలులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం 1959 అక్టోబర్ 21న, భారత్–టిబెట్ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో చైనీయుల కాల్పులకు అసువులు బాసిన పది మంది భారత కేంద్ర పోలీసుల దళం సిఆర్‌పిఎఫ్ స్మృతి చిహ్నాంగా ప్రతియేటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పాటించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో డీజిల్ షెడ్డు సీనియర్ డిఎంఇ మంగాచార్యులు, ఎస్ఎంఎం వెంకటేశ్వరరావు, ఏఎస్‌సి మిశ్రా, అధిక సంఖ్యలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పెనుశిల నరసింహస్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తా

## రాష్ట్ర కమ్యూనిటీ బోర్డ్ డెవలప్‌మెంట్ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

**వెంకటగిరి, అక్టోబర్ 21, ప్రభాతవార్త** రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ చైర్మన్ నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలిపారు. ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ సూచన మేరకు సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కోసం, హిందూ ధర్మాన్ని భక్తులలో మరింతగా వ్యాపించడం కోసం, ఆలయ సంస్కృతిని ప్రజలందరికీ తెలియజేయడం కోసం ధర్మ ప్రచారంలో భాగంగా మాసోత్సవములను వారోత్సవములను నిర్వహించాలని పెనుశిల లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం వారు నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు తెలియజేయుటకు కరపత్రాలు రామ్ కుమార్ రెడ్డి, నాయకులు ఆవిష్కరించారు. ఈ కరపత్రాలను వారి చేతి మీదుగా ఓపెన్ చేసి నాయకులకు, కార్యకర్తలకు కరపత్రాలను అందజేసారు. పెంచల కోన బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. సామాన్య భక్తులకు దర్శన భాగ్యం కల్పించి ఆలయ ఆదాయం కూడా పెంచినట్లు తెలిపారు. వెంకటగిరి గ్రామ శక్తి పోలేరమ్మ జాతరను కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా నిర్వహించి విఐపి దర్శనాలను రద్దు చేసి సామాన్య భక్తులకు సులువుగా దర్శనం కల్పించినట్లు చెప్పారు. వెంకటగిరి నియోజకవర్గంలో పెంచలకోన పోలేరమ్మ ఆలయాల ప్రసిద్ధిగాంచినట్లు తెలిపారు. ఈ ఆలయాలు రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా గుర్తింపు ఉన్నట్లు చెప్పారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి తీసుకెళ్లి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రాంకుమార్ రెడ్డి ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు నాయకులు తెలిపారు. నాయకులు కార్యకర్తలు కూడా రాం కుమార్ రెడ్డి స్నేహపూర్వకంగా ఉంటున్నట్లు వారన్నారు. అందర్ని కలుపుకుని పార్టీ పటిష్టతకు ఆయన ఎనలేని కృషి చేస్తున్నట్లు చెప్పారు. పెనుశిల నరసింహస్వామి వారి దేవస్థానం వారు ధర్మ ప్రచార వారోత్సవాలను వెంకటగిరి నియోజకవర్గంలో ఎక్కడెక్కడ వారి దేవస్థానం గురించి, హింధూ ధర్మం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గంలోని నాయకులు పాల్గొన్నారు.



### తిరుమలలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ నజీర్

**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రగవర్నర్ జస్టీస్ అబ్దుల్‌నజీర్ రెండవసారి ఏడుకొండవాడి దర్శనార్థం శనివారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. కుటుంబంతో కలసి వచ్చిన ఆయనకు పద్మావతి అతిధి గృహం వద్ద టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈఓ ఏవి ధర్మారెడ్డి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. స్వాగతం పలికారు.

# దుర్గమ్మకు శ్రీకాళహస్తి సారె

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి శనివారం దుర్గాష్టమి సందర్భంగా దుర్గామల్లేశ్వరస్వామికి సారె అందించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ కెవి సాగర్‌బాబు వారి సహచరులు ప్రత్యేక వాహనాల్లో వెళ్ళి సమర్పించారు. వారికి అక్కడి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కర్నాటి రాంబాబు,ఇఓ కెయస్ రామారావులు సాదరంగా ఆహ్వానించారు. అమ్మవారికి సారెను బహూకరించిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ కె వి సాగర్‌బాబులకు ఆలయం తరఫున సత్కరించారు. వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున ధర్మకర్తల మండలి సభ్యులు పార్టీకి చెందిన నరసింహారాజు (నంద) వెంకటసుబ్బయ్య, ఎంపి సుబ్బరాయులు,ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, తదితరులు సారెను అందించారు. ఇక ఆలయాధికారులు ఇఓ వికె సాగర్‌బాబు, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఎఇఓ ధనపాల్, సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుదర్శనం నాయుడు. చేజర్ల హరికృష్ణ పాల్గొన్నారు.

# వంగ వీటి రాధాతో పరిటాల కుటుంబం భేటీ

## - వివాహ శుభాకాంక్షలు తెలిపిన పరిటాల సునీత, శ్రీరామ్



**అనంతపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త బ్యూరో** దివంగత నేత వంగవీటి మోహన్ రంగా కుమారుడు వివాహ కార్యక్రమం ఆదివారం జరగనుంది. వివాహ బంధంతో వైవాహిక జీవితంలోకి అడుగిడుతున్న వంగవీటి రాధాకృష్ణని శుక్రవారం తాడేపల్లిలోని వారి నివాసంలో మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ కలిసి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పరిటాల మద్దతుదారులు, వంగవీటి రాధా మద్దతు దారులు పాల్గొన్నారు.

# 'గగన్‌యాన్' టెస్ట్ సక్సెస్

≫ సౌకర్యాలు అమర్చారు. రాకెట్‌ను టెస్ట్ వెహికల్‌గాను, క్రూ మాడ్యూల్‌ను మోసుకెళ్లే విధానాన్ని క్రూ ఎస్కేప్ సిస్టంగాను, ఈ విధానం నుంచి బయటపడే క్రూమాడ్యూల్ రక్షణ పరికరంగాను పేర్కొనాల్సి ఉంది. ఉదయం 10 గంటలకు శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి క్రూ మాడ్యూల్ పరికరంతో టెస్ట్ వెహికల్ రాకెట్ నింగికి ఎగిరింది. సుమారు 35 మీటర్ల పొడవు కలిగిన ఈ టెస్ట్ వెహికల్‌ను కొంత వినూత్నంగా రూపొందించారు. క్రూ ఎస్కేప్ సిస్టం అమర్చాల్సిన కారణంగా టెస్ట్ వెహికల్ మధ్య భాగంలో 4 మీటర్లకు పైగా వెడల్పుతో దీన్ని రూపొందించారు. 44 టన్నుల ద్రవ ఇంధనంతో కూడిన సింగిల్ మోటార్ ఇంజన్‌తో టెస్ట్ వెహికల్ అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. కేవలం ఒక్క నిమిషం వ్యవధిలోనే ఇందులో నుంచి క్రూ ఎస్కేప్ సిస్టం విడిపోయింది. అప్పటికి భూమి నుంచి 11.7 కిలోమీటర్ల దూరం వెళ్లింది. సెకనుకు 363 కిలోమీటర్ల వేగంతో పయనిస్తోంది. ఇది జరిగిన 30 నిమిషాల వ్యవధిలో క్రూఎస్కేప్ సిస్టం నుంచి క్రూ మాడ్యూల్ పరికరం విడిపోయింది. ఇది 4520 కిలోల బరువు కలిగి ఉంది. ఈ క్రూ మాడ్యూల్ విడిపోయే సమయానికి భూమి నుంచి 16.7 కిలోమీటర్ల దూరం ఎగిరింది. అనంతరం కొన్ని సెకన్ల వ్యవధిలోనే అపెక్స్ కవర్ విడిపోయింది. ఇంతలోనే పారాచూట్లు విచ్చుకున్నాయి. తర్వాత ప్రయోగం జరిగిన 296 సెకన్లకు అతి ముఖ్యమైన డ్రోగ్ పారాచూట్ విచ్చుకుంది. ఆ సమయానికి భూమి నుంచి కేవలం 2.4 కిలోమీటర్ల దూరంలో క్రూ మాడ్యూల్ పరికరం ఉంది. వేగం కూడా సెకనుకు 62 మీటర్లు మాత్రమే కలిగి ఉండటం విశేషం. అదే సమయాన మెయిన్ పారాచూట్ కూడా విచ్చుకొని మరింత కిందికి దిగింది. మొత్తం సుమారు 10 నిమిషాలలోపే షార్‌కు 10 కిలోమీటర్ల దూరంలోని సముద్రంలో ఈ క్రూ మాడ్యూల్ పరికరం 10 పారాచూట్లతో సహా క్షేమంగా దిగింది. ఈ దృశ్యాలు తెరలపై కనిపించగానే శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో సహా పలువురు శాస్త్రవేత్తలు ఒకరినొకరు అభినందించుకొని చప్పట్లతో ఆ సెంటర్‌ను మార్మోగించారు. అనంతరం సముద్రంలో ఈ క్రూ మాడ్యూల్‌ను గుర్తించి తమిళనాడులోని పొన్నేరి ఓడరేవుకు తరలించారు.

**రెండు గంటలు ఆలస్యంగా...**


గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగం శనివారం ఉదయం 8 గంటలుగా ఇస్రో నిర్ధారించింది. ఇందుకు సంబంధించి పన్నెండున్నర గంటలకు ముందే కౌంట్ డౌన్ ప్రారంభించి అన్ని కంప్యూటర్, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వంటి వ్యవస్థలను సరిచూసుకున్నారు. రాకెట్ ప్రయోగానికి ముందు వాతావరణం అనుకూలించక పోవడంతో కొంతసేపు వాయిదా వేశారు. అయితే 8.45 గంటలకు ప్రయోగం ఉంటుందని మళ్లీ ప్రకటించారు. ఆ సమయానికి కూడా రాకెట్ నింగికి ఎగరలేదు. ఉన్నట్టుండి పెద్ద శబ్ధం. ఏమైందో కాసేపు అర్థం కాలేదు. అయితే కంప్యూటర్ తెరలపై మాత్రం మంట కనిపించిందని, రాకెట్‌కి ఏదో ప్రమాదం జరిగిందని భయపడ్డారు. అయితే కొన్ని నిమిషాల వ్యవధిలోనే ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మిషన్ కంట్రోల్ సెంటర్‌నుంచి నేరుగా వివరణ ఇచ్చారు. రాకెట్‌కి ఏమీ కాలేదని, భద్రంగా ఉందని, త్వరలోనే ప్రయోగిస్తామని చెప్పారు. దీనితో మీడియా సెంటర్ ఖాళీ అయిపోయింది. తమ తమ వాహనాల్లో తిరిగి వెళ్లడానికి సిద్ధమైన సమయాన ఇస్రో ప్రతినిధులు వచ్చి మళ్లీ మీడియా సెంటర్‌కు ఆహ్వానించారు. అప్పుడు 10 గంటలకు ప్రయోగం ఉంటుందని ప్రకటించారు. మొదటి ప్రయోగ వేదిక వద్దకు వెళ్లి సాంకేతిక వ్యవస్థలను సరిచేసినట్లు కొందరి ద్వారా తెలిసింది. రెండోసారి ఈ ప్రయోగాన్ని చేపట్టినప్పుడు ఒక విభాగంలో ఇంధనం ప్రవహించలేదని సమాచారం. అయితే దీన్ని రాకెట్‌లోనే అమర్చిన ఆటోమేటిక్ లాంచ్ సిస్టం గమనించి ప్రయోగాన్ని నిలిపివేసింది. ఇంత జరిగిన తర్వాత మళ్లీ ఈ ప్రయోగాన్ని విజయవంతంగా జరిపి అన్ని విభాగాలలోనూ శభాష్ అనిపించిన ఇస్రో టీమ్‌ను ఛైర్మన్ సోమనాథ్‌తో పాటు పలువురు అభినందించారు.



### భావోద్వేగానికి గురిచేసిన టిడిపి పాట -వీక్షించిన నాయకులు కన్నీటిపర్యంతం

**అమరావతి, అక్టోబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తుచేస్తూ విజయవాడ తూర్పు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ కార్యాలయం పేరుతో కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ రూపొందించిన పాట ఎంతోమందిని కన్నీరు పెట్టించింది.. ఈపాటను పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆవిష్కరించారు.. సమావేశానికి హాజరైన ప్రతిఒక్కరూ ఆ పాటను వీక్షించి ఒకింత భావోద్వేగానికి లోనై కన్నీటిం పర్యంతమయ్యారు.. పాటను రూపొందించిన గద్దె అనురాధను నారా లోకేష్ వేదికపై పిలిచి మాట్లాడగా అనురాధ ఒక్కసారిగా భావోద్వేగానికిలోనై కన్నీటి పర్యంతమయ్యారు.

### దుర్గమ్మకు శ్రీ కాణిపాకం వరసిద్ది వినాయక దేవస్థానం పట్టువస్త్ర సమర్పణ



**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 21, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. రోజురోజుకు భక్తుల సంఖ్య ఇనుమడిస్తుండడంతో అధికారులు భక్తులకు సులభరీతిలో దర్శనమయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. వారాంతపు శెలవులుతో పాటు దసరా శెలవువులు కూడా కలిసి రావడంతో శనివారం దుర్గమ్మ దర్శనానికి అశేష భక్తజనవాహిని తరలివచ్చింది. ఇదే రీతిలో ఆదివారం కూడా ఇంకా పెద్దఎత్తున భక్తులు వచ్చే అవకాశమున్నట్లు వారికి తగిన రీతిలో దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బెజవాడ దుర్గమ్మకు చిత్తూరు జిల్లా శ్రీ కాణిపాకం వరసిద్ది వినాయక స్వామి పట్టువస్త్రాలను శనివారం సమర్పించారు. దేవస్థానం ఇఓ ఎం వెంకటేష్, చైర్మన్ మోహన్‌రెడ్డిలు దుర్గమ్మకు సారె తీసుకుని శ్రీ దుర్గామల్లేశ ్వర స్వామివార్ల దేవస్థానానికి రాగా అక్కడ దేవస్థాన ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు, పట్టువస్త్రాలకు వేదనాదాలు, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికి దుర్గమ్మ సన్నిధికి తోడ్కొని వెళ్ళారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దుర్గమ్మకుసారె సమర్పించారు.

# టిటిడి నిర్ణయం సరైందే

## ఆర్జితసేవా టిక్కెట్ల భక్తుల ఫిర్యాదుపై హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశం

**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కోవిడ్ 19 సమయంలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆర్జితసేవా టిక్కెట్లు బుక్‌చేసుకున్న భక్తులకు మళ్ళీ అవకాశం ఇవ్వాలని హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు డివిజన్ బెంచ్ శనివారం టిటిడి నిర్ణయానికి అనుకూలంగా ఆదేశాలిచ్చింది. ఆర్జితసేవ టిక్కెట్లు బుక్‌చేసుకున్న మిగిలిన భక్తులకు కల్పించిన సదుపాయాలనే ఉపయోగించుకోవాలని పిటిషనర్లను ఆదేశించింది.

కోవిడ్ 19 వ్యాప్తితతో అప్పట్లో స్వామివారి అన్ని దర్శనాలను రద్దుచేసిన విషయం తెలిసిందే. మేల్‌ఛాట్‌వస్త్రం, అభిషేకం సేవా టిక్కెట్లు కూడా ఇతర ఆర్జిత సేవలు రద్దుచేసింది. అడ్వాన్స్‌బుకింగ్ చేసుకున్న భక్తులు టిక్కెట్ సొమ్ము వెనక్కుతీసుకోవడమో, టిటిడి కల్పించే సదుపాయం వినియోగించుకునే వీలు కల్పించింది.



మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు నిన్న రాత్రి అమ్మవారి జన్మదినం మూలా నక్షత్రం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై వేచియున్న శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకొని చంద్రబాబునాయుడు త్వరగా బయటకు రావాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారి కోరుకొని ఆశీస్సులు పొందడం జరిగిందని తెలియజేశారు.- విశాఖపట్నం, ప్రభాతవార్త

86వ వార్డు డాక్‌యార్డ్ కాలనీలో

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



11లో

ఓ వైపు కోట్లు వెదజల్లి ...

# మరో వైపు ఆందోళనలు

వరుస పిటిషన్లతో న్యాయవ్యవస్థకు తలనొప్పిగా మారిన చంద్రబాబు -విశాఖ నుంచి కూడా సమర్థవంతంగా పరిపాలన : ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి

న్యాయాన్ని ఓడించడానికి ఒక పక్క కోట్లు వెదజల్లుతూ పేరుమోసిన లాయర్లతో పిటిషన్ల మీద పిటషన్లు వేయిస్తూ మరోపక్క న్యాయం గెలవాలని ఆందోళన చేయడం వింతగా ఉందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి వ్యాఖ్యానించారు. సోషల్ మీడియా వేదికగా శనివారం స్పందించారు. వేల కోట్ల స్కాములు పాల్పడిన చంద్రబాబుపై కేసులు పెట్టడం అన్యాయమని గగ్గోలు పెడుతున్న ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరీ దృష్టిలో న్యాయం, ధర్మం, నిజాయితీ మిగతా 11లో

# ముహూర్తం ఖరారు..!?

## డిసెంబర్ 17న సీఎం క్యాంపు కార్యాలయం ప్రారంభం

అయిదు రోజులు ఇక్కడే బస -అధికారుల నివాసాలకు భవనాలు అన్వేషణ -ఇప్పటికే చాలా మంది మంత్రుల మకాంకు ఏర్పాట్లు



విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి విశాఖకు మకాం మారుస్తారని ప్రకటించడంతో సీఎం క్యాంపు కార్యాలయంతో పాటు ఉన్నతాధికార్లు నివాసాలు కోసం భవనాలు గుర్తించడంలో జిల్లా యంత్రాంగం నిమగ్నమైంది. సీనియర్ ఐఎఎస్ అధికార్లతో నియమించిన కమిటీ, నగరంలోనూ, చుట్టూ పక్కప్రాంతాల్లో ఉన్న భవనాలు వివరాలను కొద్ది రోజులుగా సేకరిస్తున్నారు. సీఎం క్యాంపు మిగతా 11లో



12లో

పోలీసు సేవలతో సమాజంలో ప్రశాంతత -పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా మంత్రి విడదల రజని

ప్రజల కోసమే

# ప్రాణ త్యాగం



## దంత వైద్య శిబిరానికి విశేష స్పందన



విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

అనీల్ నీరుకొండ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యంలో మారికవలస కొత్త కాలనీ లైట్ బిల్డింగ్ ప్రాంతంలో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరానికి మంచి స్పందన కనిపించింది. శుక్రవారం ఉదయం నుంచి నిర్వహించిన ఈ క్యాంపులో డా.రీమా డా.ఫర్వీన్, డా.ధీరజ్ డా.ముస్తగా ఖాన్, డా.సీహెచ్ రఘురాం డా.కె.భావన, ప్రిన్సిపాల్ డా.వంశీకృష్ణ ఇతర మిగతా 11లో

శివాజీ పార్క్ ఆధునీకరణ

## పనులు వేగవంతం చేయండి

జీవిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



11లో

విధి నిర్వహణలో అసువులు బాసిన

## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



11లో

## పేదలకు నాణ్యమైన వైద్యం:మంత్రి



9లో

లేళ్ళ కోటేశ్వరరావు, కాకి గోవిందరెడ్డి, లేళ్ళ దిలీప్‌కు వైసిపికి ఎటువంటి సంబంధం లేదు 11లో

## ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి



11లో

శ్రీగజలక్ష్మీ అలంకరణలో

## శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారు



11లో

## సీఎం జగన్ విశాఖ వచ్చినా పర్వాలేదు..

రాజధానిగా ప్రకటించే అధికారం లేదు : ఎంపీ జీవీఎల్



విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి

సీఎం జగన్ విశాఖ వచ్చి కూర్చుంటానంటే ఎవ్వరూ అభ్యంతరం చెప్పరని, రాజధానిగా ప్రకటించే అధికారం ఎవరికీ లేదని రాజ్యసభ సభ్యులు జీవీఎల్.నరసింహారావు వ్యాఖ్యానించారు. శనివారం ఆయన మాట్లాడుతూ మూడు రాజధానులు, అమరావతి అంశం కోర్టు పరిధిలో ఉన్నాయన్నారు. ఉత్తరాంధ్రలో రెండువేల కోట్ల రూపాయల కేంద్రం సహాయంలో రాష్ట్రప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తోందన్నారు. విశాఖ కేంద్రంగా గ్రోత్ హాబ్‌గా కేంద్రం ఎంపిక చేసిందని, ఉత్తరాంధ్ర నుంచి వలస వెళ్లిన 27 కులాలను బీసీల జాబితా నుంచి తెలంగాణాలో తొలగించారన్నారు. ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లామని, త్వరలోనే మంచి ఫలితం వస్తుందన్నారు.

## అనధికార కట్టడంపై కొరడా

వార్త ప్రభావం



11లో

## శారీరక దృఢత్వం అవసరం

జీవీఎంసీ పరిధి 59వ వార్డు ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీ -కోరమండల వారి ఆర్థిక సహాయం



11లో

జగనన్న ఆరోగ్య సురక్షతో

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాకారం

గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



12లో

# కొయ్యూరు కనక దుర్గాలయంలో భారీ అన్నసమారాధన'



కొయ్యూరు, అక్టోబర్21, ప్రభాతవార్త

దసరా దేవీశరన్నవరాత్రి మహోత్స వాల్లో భాగంగా కొయ్యూరు కనకదుర్గ అమ్మవారి ఆలయంలో గ్రామానికి చెందిన క్రీ.శే. అనిశెట్టిసత్యనారాయణ జ్ఞానకార్థం కుమారులు వీరవెంకటస త్యనారాయణ, అనిశెట్టిచిరంజీవి, అనిశెట్టి నాగేశ్వర్రావు, కోడళ్లు అమరావతి, శ్రీలక్ష్మి,దేవి ఆర్థికసాయంతో ఆధ్వర్యంలో భారీఅన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి కొయ్యూరు, శింగవరం,రేవళ్లు, మంప, రాజేంద్రపాలెం, సూరేంద్రపాలెం తదితర గ్రామాలనుండి భారీసంఖ్యలో భక్తులు విచ్చేసి అనప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయధర్మకర్త, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, ఆలయకమిటీసభ్యులు మేడిబోయినచిన్నా, ఉబ్బలరాజేష్, మేడిబోయినసత్తిబాబు తదితరులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు అందించారు. సుమారు2వేలకు పైగా భక్తులు పాల్గొన్న ఈ అన్నసమారాధనలో కొయ్యూరు,మంప ఎస్ఐలు రాజారావు, లోకేష్‌కుమార్, కొయ్యూరుసర్పంచ్ మాకాడబాలరాజు, రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం తదితరప్రముఖులు పాల్గొన్నారు. అలాగే ఈ సంధర్భంగా అమ్మవారిసన్నిధిలో నిర్వహించిన ప్రత్యేకపూజల్లో భక్తులు మమేకమై, అన్నసమారాధన నిర్వహించిన అనిశెట్టిచిరంజీవిని పలువురు అభినందించారు.

# ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి చేకూర్చడమే జగనన్న లక్ష్యం

## మంప 'జగనన్న ఆరోగ్య సురక్ష'లో ఎంపిపి బడుగు రమేష్



కొయ్యూరు, అక్టోబర్21, ప్రభాతవార్త

ప్రభుత్వం చేపట్టే సంక్షేమ,అభివృద్ధిపథ కాలతో ప్రజలకు ప్రత్యక్షలబ్ధి చేకూర్చాలన్నదే సిఎంజగన్ లక్ష్యమని ఎంపిపి బడుగురమేష్ అన్నారు. శనివారం మండలంలోని మంప గ్రామసచివాలయంలో 'జగనన్న ఆరోగ్యసు రక్ష' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న 389మందిపైగా ప్రజలకు వైద్యనిపుణులు, వైద్యసిబ్బంది వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న ఎంపిపి బడుగురమేష్ కార్యక్రమతీరును పర్యవేక్షించి, అటుపై నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇలా అన్నారు. ఎటువంటి రాజకీయ,ప్రాంత,మత,కుల,పార్టీ వివక్షలులేకుండా అర్హులైన ప్రతీఒక్కరికీ సంక్షేమఫలాలు అందించడమే లక్ష్యంగా వైసిపిప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేకశ్రద్ధవహించిన సిఎంజగన్ ఆ ఆరోగ్యసురక్ష కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. దీనిని ప్రజలు సద్వినియోపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలవైసిపి అధ్యక్షులు జల్లిబాబులు, మండలసచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, స్థానికసర్పంచ్ ఇంగువ త్రినాథ్‌మూర్తిపడాల్, వైసిపిసీనియర్‌నేత గాడిసత్యనారాయణ, స్థానిక సచివాలయ కన్వీనర్ పోలోజుసత్తిబాబు, అరిమెలకొండబాబు, పుష్ప, ఆగూరురాంబాబు, గాంధీ తదితరులు పాల్గొన్నారు.



# కొండసంతలో కొండచిలువ

## తీవ్రభయభ్రాంతులకు గురైన గ్రామస్థులు

కొయ్యూరు, అక్టోబర్21, ప్రభాతవార్త

అర్థరాత్రి 15అడుగుల కొండచిలువ గ్రామంలో అకస్మాత్తుగా ప్రత్యక్షమై, గ్రామస్థులను తీవ్రభయాందోళనలకు గురిచేసిన సంఘటన మండలంలోని మూలపేట పంచాయితీ, మారుమూల కొండసంత గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం రాత్రి సుమారు పదిన్నరగంటల సమయంలో గ్రామస్థులంతా నిద్రకు ఉపక్రమిస్తున్న వేళ సుమారు 15అడుగుల పొడవుగల భారీ కొండచిలువ గ్రామంనడిబొడ్డున ప్రత్యక్షమవడంతో ఇది చూసిన గ్రామస్థులు హయాందోళనలతో పరుగులుతీసారు. అటుపై గ్రామస్థులంతా ఏకమై ఆ కొండచిలువను హతంచేసారు. గతంలో ఎప్పుడూ గ్రామంలోనికి ఇంతపెద్ద కొండచిలువ ప్రవేశించిన దాఖలాలు లేకపోవడంతో ఈ సంఘటనపై గ్రామస్థులు దిగ్భ్రాంతి చెందుతున్నారు.

# రాజేంద్రపాలెంలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీ



కొయ్యూరు, అక్టోబర్21, ప్రభాతవార్త

మండలంలోని రాజేంద్రపాలెం పంచా యితీ,సోలాబు,జోగుంపేట, కొత్తవీధి, రాజేంద్ర పాలెం గ్రామాలకు చెందిన 19మంది రైతులకు శనివారం రాజేంద్రపాలెంసర్పంచ్ పీటాసింహాచలం చేతులమీదుగా ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ పీటాసింహాచలం మాట్లాడుతూ-పట్టాలు పొందిన రైతులు వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. అయితే ఈ ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకు కూడా ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలను మంజూరుచేసేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సింహాచలం డిమాండ్ చేసారు. కార్యక్రమంలో విఆర్వో సత్యనారాయణ, వాలంటీర్ రమణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ ఛాంబరు ఇంటర్నేషనల్ ద్వారా ప్రత్యేక తర్ఫీదు



మాకవరపాలెం, అక్టోబరు 21 ప్రభాతవార్త:

చదువుకున్న నిరుద్యోగ యువతీ,యువకులకు ప్రత్యేక నైపుణ్యాలతో శిక్షణ ఇచ్చి వారికి ఉపాది మార్గాలు చూపిం చడంలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ నియోజవర్గ అధ్యక్షులు అల్లాడ సురేష్ తెలిపారు. శనివారం రాచపల్లి కూడలి కామేశ్వరి అమ్మవారి అలయ ప్రాంగణంలో మండల నిరుద్యోగ యువకులతో సమావేశం ఏర్పాటుచేసారు. కార్యక్రమానికి నర్సీపట్నం నియోజవర్గ జె.సి.ఐ అధ్యక్షులు అల్లాడ సురేష్ ముఖ్యఅతిధిగా హాజరయి ఈసందర్భంగా యువకులకు పలు సూచనలు చేసారు.జె.సి.ఐ సంస్థ నియోజవర్గంలోని నాతవరం గొలుగొండ మాకవరపాలెం మండలాలతోపాటు నర్సీపట్నం టౌన్‌లో ఉన్న చదువుకున్న యువతీ యువ కులకు ఉద్యోగ అన్వేణలో సంస్థ తరుపున ప్రత్యేక నైపుణ్యం నేర్పించి వారికి ఉపాధికి దోహదపడుతుం దన్నారు. చదువుకున్న విధ్యార్ధుల్లో వారికి అభిరుచికి తగ్గట్టుగా అవసరమైన నైపుణ్యంలో తర్ఫీదు అందించి వారి జీవితాల్లో వెలుగు నింపడంతో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ప్రత్యేక భాద్యత తీసుకోవడం జరుగుతుందని సురేష్ అన్నారు.18 సంవత్సరాలలోపు వయస్సు ఉంచి చదువు మధ్యలో నిలిపివేపిన అటువంటి వారిని గుర్తించి వ్యాపారం చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాడానికి మార్కెటింగ్ వంటి మెలుకువలు తగిన స్కిల్స్ అందచేసి వారి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పూడి చక్రవర్తి మోపాడ చిరంజీవి బంటుప్రసాద్ పాల్గొన్నారు. మండలంలోని కొంతమంది యువతీ,యువకులకు జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ సంస్థ గుర్తింపు కార్డులు అందజేసారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం



మాకవరపాలెం ,అక్టోబరు 21, ప్రభాతవార్త :

ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యవంతుగా ఉండాల్నదే ప్రభుత్వం ధ్యేయమని ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ అన్నారు. శనివారం గిడుతూరు సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైసిపి సీనియర్ నాయకులు మార్కెట్ కమిటి మాజీ వైస్.చైర్మన్ మూకల బాలకృష్ణ అధ్వర్యంలో జరిగింది. ఈ అరోగ్య సదస్సుకు విశేషమైన స్పందన లభించింది. ముఖ్య అతి ధిగా విచ్చేసిన ఎంపిపి మాట్లడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక అరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషమైన స్పందన వచ్చిందన్నారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ అద్వర్యంలో ఏర్పాటుచేసి ప్రత్యే ఫోషకాహార స్టాల్ ప్రత్యేక అకర్శణగా నిలిచింది. అరోగ్య కార్యక్రమంలో మాకవరపాలెం పిహెచ్‌సి వైద్యులు సీతామహలక్ష్మితోపాటు ప్రత్యేక వైద్యనిఫుణులు ప్రజలు వైద్యపరీక్షలు నిర్వహించారు. గిడుతూరులో జరిగిన అరోగ్యసురక్షలో 573మందికి హాజరై వైద్యపరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందజేసారు. వీరిలో 18 మందిని గుర్తించి వారికి మెరుగైన వైద్యం నిమిత్తం సిఫార్సు చేయడం జరిగిందని వైద్యాధికారి సీతా మహలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం.అరుణశ్రీ ఇఓపిఅర్‌డి సీతామహలక్ష్మి బయ్యవరం సర్పంచ్ లాలం కాశీవిశ్వనాధం(బాబ్జి) గిడుతూరు సర్పంచ్ నీలం గోవింద గిడుతూరు మాజీ ఎంపిటిసి శీరంరెడ్డి అప్పలనాయుడు మండల వైసిపి అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు సెంట్రల్‌భాంక్ మాజీడైరెక్టర్ పెట్లబద్రాచలం వైసిపి జిల్లాకార్యదర్శి చామంతిపురం సర్పంచ్ బొడ్డుగోవిందరావు మండల విధ్యాశాఖఅధికారి మూర్తి అంగనవాడి సీనియర్ కార్యకర్త ధనమ్మ వైసిపి నాయకులు బీమిరెడ్డి గోవింద శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# గ్రాండ్‌కన్వెన్షన్ ఫంక్షన్ హాలులో భవానీ భక్తుల హోమం

పాయకరావుపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త



స్థానిక కనోసా స్కూల్ సమీపంలో గల గాండ్‌కన్వెన్షన్ పంక్షన్ హాలులో భవానీ భక్తులు దేవుశేషగిరిరావు ధన్వంతరి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు చేసి హోమం నిర్వహించారు. అలాగే ఇక్కడ ఏర్పాటుచేసిన అన్నప్రసాదకార్యక్రమంలో భవానీభక్తులకు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నవరాత్రుల ప్రారంభంరోజున మాలాధారణ ఆచరించి 11రోజులు పూర్తయిన అనంతరం బుధవారం విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్ళి దర్శనం చేసుకోవడం జరుగుతుందని భక్తులు చెప్పారు. దేవుశేషగిరిరావు అనే భవానీభక్తుడు సహృదయంతో భవానీ మాల వేసుకుని ఆర్థికస్తోమతులేని భవానీభక్తులను గతకొన్నేళ్ళుగా తన సొంత ఖర్చులతో మాలవేయించడమే కాకుండా మాలావేసిన భవానీభక్తులు అందరినీ విజయవాడ తీసుకువెళ్ళి తీసుకువస్తారు. ఈసంధర్భంగా దేవుశేషగిరిరావు మాట్లాడుతూ తనకు ఆదుర్గమ్మ వారి దయతో ఆర్థికంగా స్థిరపడ్డానని తనకు ఉన్నంతలో ఎంతో కొంత సేవ చేయాలనే ఉద్దేశ్యంతో భవానీ భక్తులకు మాల వేసేందుకు తాను సహక రిస్తున్నానని చెప్పారు. ఈకార్యక్రమంలో హిందుస్థాన్ స్కాట్‌అండ్ గైడ్స్ స్టేట్ కమీషనర్ రావిముత్యాలరాజు, చిక్కాలశ్రీనివాస్, వెలగాఅప్పారావు, పైడికొండదుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



పాయకరావుపేటరూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

పోలీసుఅమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి గౌతమి జంక్షన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. పాయకరావుపేట సిఐ అప్పలరాజు ఆదేశాలమేరకు అమరవీరుల త్యాగాలపట్ల ఎస్సై రమేష్ సిబ్బంది సమక్షంలో స్థానిక ప్రజలకు తెలియచేసారు.

# చంద్రబాబు విడుదల అవ్వాలని పూజలు

పాయకరావుపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జి వంగల పూడిఅనిత ఇచ్చిన ఆదేశాల మేరకు టిడిపి జాతీయ అధ్య క్షులు చంద్రబాబునాయుడు సంపూర్ణఆరోగ్యంగా ఉండా లని అదేవిధంగా తయనను తక్షణమే విడుదలచే యాలని కోరుతూ దుర్గాకోలనీ అమ్మవారి ఆలయంలో నియోజక వర్గమహిళా అధ్యక్షురాలు రమాకుమారి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. రాష్ట్రఅభివృద్ధికోసం ఎంతో కృషిచేసిన చంద్రబాబు నాయుడుపై ప్రభుత్వం కక్షపూరితంగా అరెస్టు చేసిందని కుమారి అన్నారు. ప్రభుత్వం చేసిన తప్పుకు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని వాఖ్యానించారు. కార్యక్రమంలో అనంతలక్ష్మి, మంగ, హైమ తదితర మహిళలు పాల్గొన్నారు.

# కాగితలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు



నక్కపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు మండలం లో కాగితగ్రామంలో కనకదుర్గమ్మ అమ్మవారి ఆల యంలో వైభవంగా జరుగుతున్నాయి. ప్రతిరోజూ అమ్మవారి సన్నిధిలో ఉదయం సాయంత్రం ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు. శనివారం నవరాత్రి ఉత్సవాలు ఆలయ వార్షికోత్స వం సంధర్భంగా 32మంది దంపతులచే చండీహోమం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలతో ప్రత్యేకపూజలు నిర్వహించి దంపతులకు గ్రామంలో ఉన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించి వేదపం డితులు ఆశీర్వదించారు. సాయంత్రం విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ వారిచే ప్రత్యేకభజన కార్యక్రమం ఏర్పాటుచేసారు.

# పోలీసు వీరులకు శతకోటి వందనాలు



మాకవరపాలెం, అక్టోబరు 21 ప్రభాతవార్త :

శాంతి భద్రతల పరిరక్షణకై తన ప్రాణాలను సైతం లెక్కచేయక కనపడని తీరాలకు వెళ్లిన అమ రులకు జోహారులని స్థానిక ఎస్సై పి.రామ కృష్ణారావు అన్నారు. ఈమేరకు శనివారం స్థానిక పోలీస్-స్టేషన్ నుంచి మాకవరపాలెం అర్‌టిసి కాంప్లెక్స్ వరకూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా విధి నిర్వహణలో పోలీసులు ఖాకీ దుస్తులు ధరించి కనడని తీరాలకు వెళ్లిన పోలీసు వీరులకు శతకోటి వందనాలు అంటూ నినాదాలు చేసారు.అమలు త్యాగాలు విధి నిర్వహణలో వారు చూపిన ధైర్యసాహసాలే మావిధి నిర్వహణకు సోపాలని ఎస్సై అన్నారు. త్యాగాలు చేసిన పోలీసు వీరులు అమరులైనప్పటికి మాహృదయాల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారని పోలీసు-అమరువీరుల త్యాగనిరతిని కొనియాడారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు స్థానికులు పాల్గొన్నారు.

# చెరుకుంపాలెం సచివాలయంలో ఉపాధి హామీ గ్రామసభ

రాజవొమ్మంగి, అక్టోబరు 21, ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం సచివాలయంలో శనివారం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అద్యక్షతన ఉపాధిహామీ పనులు గుర్తింపుపై మొదటి విడత గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా జెఇ శ్రీనివాసరావు మాట్లాడుతూ 2024..25సం.లో ఉపాధిహామీ పథకం ద్వారా రైతు వారీ పనులు, రాతి కట్టడాలు, భూమి చదును చేసుకోవడం, జీడిమామిడి తోటలల్లో కందకాలు, పంట కాలువలు, చెరువులు, పుంత రోడ్లు ఇలా 92 రకాలు పనులను చేసుకోవచ్చునని అన్నా రు. రెండో గ్రామసభ నాటికి ముఖ్యమైన పనులను గుర్తించి ప్రతిపాదనలను ఇవ్వాలని సర్పంచ్, పాలకవర్గ సభ్యు లను జెఇ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి నాగూ ర్‌వల్లీ, టిపి వై.సుబ్బారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కోటం రాంబాబు, వార్డుమెంబరు పిప్పల వెంకట రమణ, పంచాయతీ పెద్ధలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఉపాధిహామీ వేతనదారులు, మేట్లు పాల్గొన్నారు.

## లెజెండ్స్ లీగ్ క్రికెట్ పూర్తి షెడ్యూల్ మ్యాచ్‌లు ప్రకటన

జగదాంబ, అక్టోబర్ 21, ప్రభాతవార్త

నవంబర్ 18 నుండి డిసెంబర్ 9, 2023 వరకు భారతదేశంలోని ఐదు నగరాల్లో జరగనున్న 2023 సీజన్‌కోసం లెజెండ్స్ లీగ్‌క్రికెట్ పూర్తిషెడ్యూల్ మరియు మ్యాచ్‌లను శనివారం ప్రకటించింది. ఈ ఉత్తేజకరమైన ఫిక్చర్ ప్రకటనతో పాటు, జెండ్స్ లీగ్ క్రికెట్ పేటిఎం, పేటిఎం ఇన్‌సైడర్‌లను ఎల్ఎల్‌సి 2023 కోసంప్రత్యేకమైన టికెటింగ్ భాగస్వామిగా ప్రకటించింది. టోర్నమెంట్ టిక్కెట్లు త్వరలో పెటిఎం, పేటియం ఇన్‌సైడర్‌లో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటాయి, ఈ ఉత్కంఠభరితమైన సీజన్ క్రికెట్ కోసంఅభమానులు తమ సీట్లను భద్రపరచుకునే అవకాశాని న్ని అందిస్తుంది. ఈ ఏడది లెజెండ్స్ లీగ్ క్రికెట్ ఆరు జట్ల టోర్నమెంట్ భారతదేశంలోని ఐదు నగరాల్లో ఆడబడుతుంది. రాంచీ, డెహ్రాడూన్, జమ్మూ, వైజాగ్, సూరత్‌లో జరగనున్నాయి. ఎల్ఎల్‌సి 2023 ప్రారంభ మ్యాచ్ నవంబర్ 18న రాంచీలో ప్రారంభం కానుంది. ఇక్కడ ఇండియా క్యాపిటల్స్ భిల్వారా కింగ్స్‌తో తలపడతాయి. ఈ గేమ్ 2022 ఫైనల్‌కి రీప్లే అవుతుంది. ఇక్కడ ఇండియా క్యాపిటల్స్ 104 పరుగుల తేడాతో భిల్వారా కింగ్స్‌ను ఓడించి ట్రోఫీని అందుకుందని ఎల్ఎల్‌సి ప్రతినిధి చెప్పారు.

# పోలీసు అమరవీరులకు ఘన నివాళులు



రాజవొమ్మంగి, అక్టోబరు 21, ప్రభాతవార్త

విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు శనివారం ఘన నివాళులను అర్పించారు. అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల రాజవొమ్మంగి, జెడ్డంగి పోలీసుస్టేషన్లలో శనివారం పోలీసు అమరవీరుల దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో అడిసినల్ యస్.ఐ యం.యస్.యన్.రాజు ఆద్వర్యంలో జరిగిన పోలీసు అమరవీరుల దినోత్సవం

## మానవహారం..ర్యాలీలు

కార్యక్రమంలో జెడ్డంగి ఎస్ఐగా విధులను నిర్వహిస్తూ విధి నిర్వహణలో 1999సం.లో అమరుడైన మైనేని సతీష్ చిత్రపటానికి యం.యస్.యన్‌రాజు, ఎపియస్‌పి ఆర్.ఎస్.ఐ వై.గోవింద్, ఓసి దాసు, పోలీసులు పూలమాలలను వేసి నివాళులను అర్పించారు. జెడ్డంగి గ్రామ వీధులు గుండా పోలీసులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు ర్యాలీని నిర్వహించారు. జెడ్డంగి గ్రామ మూడు రోడ్ల కూడలి వద్ద మానవహారాన్ని నిర్వహించి, జోహార్ పోలీసు అమరవీరులకు అంటూ నినాదాలను చేసారు. రాజవొమ్మంగిలో పోలీసు అమరవీరులు దినోత్సవ కొవ్వత్తులతో ర్యాలీని నిర్వహించి నివాళులను పోలీసు అమరవీరులకు అర్పించారు. కార్యక్రమంలో జెడ్డంగి అడిషినల్ యస్ఐ యం.యస్.ఎన్.రాజు, జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ,ఎఎస్ఐ వై.ఎస్.లత హెడ్‌కానిస్టేబుల్‌లు విళ్ళా కిషోర్, కేశవ్, కానిస్టేబుల్‌లు ప్రసాద్‌రెడ్డి, గంగాధర్, రామిరెడ్డి, విజయ, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన విజయదశమి ఉత్సవాలు

## ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, నరసింగరావు ప్రత్యేక పూజలు



పాడేరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు పట్టణం మెయిన్ రోడ్డులో శ్రీ విజయదశమి మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. విజయ దశమి మహోత్సవాల్లో భాగంగా మెయిన్ రోడ్డులో ప్రత్యేకంగా రూపొందించిన షెట్‌లో ఎనిమిది అడుగులు శ్రీ దుర్గమ్మఅమ్మవారి విగ్రహాన్ని ఉత్సవ నిర్వాహాకులు ప్రత్యేక పూజలు నిర్వహించి దుర్గమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించారు.అమ్మవారి విగ్రహం పటిష్ట అనపంతరం శ్రీ దుర్గాదేవికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నరసింగరావు,పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు,ఉత్స కమిటీ అధ్యక్షులు శివరాత్రి నాగేశ్వరరావు,కార్యదర్శి బొజ్జ నాగు తదితరులు దుర్గాదేవి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందుకున్నారు.మెయిన్ రోడ్డులో నిర్వహిస్తున్న విజయదశమి మహోత్సవాలు ఈనెల 25వ తేదీ వరకూ ఐదు రోజులు ఘనంగా నిర్వహించనున్నామని ఉత్సవ కమిటీ అధ్యక్షులు శివరాత్రి నాగేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహాకులు కె.ప్రతాప్‌కుమార్,పచ్చా బుజ్జి,పాడేరు వైస్ ఎంపిపి గంగపూజారి శివకుమార్,పాడేరు ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో పోలీసుల ప్రాణత్యాగాలు వెలకట్టలేనివి

## -అమరులైన పోలీసులకు ఘనంగా నివాళులు

## 'మీరక్షణే-మాధ్యేయం' -జిల్లా కలెక్టర్,ఎస్పీ చేతుల మీదుగా ఆవిష్కరణ

## -అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్



పాడేరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త:

విధి నిర్వహణలో పోలీసులు చేసిన ప్రాణ త్యాగాలను వెలకట్టలేనివని విధి నిర్వాహాణలో అమరులైన వారి త్యాగాలను మరువలేమని అమరులైన పోలీసుల త్యాగాలను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ కొనియాడారు.శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురష్కరించుకుని పాడేరు తలారిసింగి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మైదానంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.కలెక్టర్ ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం అమరులైన పోలీసులకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా ఎస్పీతుహిన్ సిన్హా,ఎఎస్పీ ధీరజ్,చింతపల్లి ఎఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ పోలీసుల అమరవీరుల స్థూపం వద్ద పూల గుచ్ఛాలను ఉంచి ఘనంగా శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజం శాంతి యుతంగా ఉండేందుకు పోలీసులు ఎనలేని సేవలు అందిస్తూ ప్రజల శాంతి భద్రతలే లక్ష్యంగా ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న పోలీసుల సేవలను కలెక్టర్ సుమిత్ కుమార్ కొనియాడారు. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోలీసులు విధులు నిర్వహిస్తారని అటువంటి వారి సేవలు ఎంతో గుర్తింపు ఉంటుందన్నారు.విధి నిర్వాహాణలో అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి విధినిర్వాహాణలో అమరులైన వారి త్యాగాలు మరువరాని వని జిల్లా ఎస్పీ అన్నారు.విధి నిర్వాహాణలో అమలురైన పోలీస్ కుటుంబ సభ్యులను గౌరవిస్తూ ఆయా కుటంబాలకు అన్ని వేళలా అండగా ఉండేందుకు 'మీరక్షణే-మాద్యేయం సెల్ నెం:9346912018 ఏర్పాటు చేసినట్టు అమరులైన పోలీస్ కుటుంబ సభ్యులు పై నెంబర్‌కు ఎప్పుడైనా సంప్రదిస్తే వారి సమస్యలు పరిష్కారానికి అండగా ఉంటామని ఎస్పీ తుహిన్ సిన్హా హామీ ఇచ్చారు.మీరక్షణే ధ్యేయంగా సెల్ నెంబర్‌ను జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ చేతు మీదుగా విడుదల చేసారు.అనంతరం విది నిర్వాహాణలో ఉత్తమ సేవలు అందిస్తున్న సిఐలకు. ఎస్ఐలకు,పోలీస్ సిబ్బందికి ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్,ఎస్పీ తుహిన్ సిన్హా చేతుల మీదుగా అందజేసారు.ఈకార్యక్రమంలో పాడేరు డిఎస్‌పి బి.వేణుగోపాల్,సిఐ బి.సుధాకర్,ఎల్.హిమగిరి,పాడేరు ఎస్ఐలు లక్ష్మణరావు,రంజిత్,అల్లూరి జిల్లా పరిదిలో ఉన్న సిఐలు, ఎస్ఐలు,విధినిర్వాహణలో అశువులు బారిన పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# న్యాయసేవ సదన్, ఉమ్మడి విశాఖ జిల్లాలో ప్రత్యేక లోక్ అదాలత్

## -నష్టపరిహారంగా రూ.3,39,89,800 వసూలు

జగదాంబ, అక్టోబర్ 21, ప్రభాతవార్త

జాతీయ న్యాయసేవాధికార సంస్థ, న్యూఢిల్లీ , రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు ఈనెల 21 న న్యాయసేవ సదన్‌లో మరియు ఉమ్మడి విశాఖ జిల్లాలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించబడింది. ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో మోటార్ ప్రమాదాల సులు జిల్లా వ్యాప్తంగా 79 కేసులు పరిష్కరించబడ్డాయని జిల్లా న్యాయసేవాధికార సంస్థ విశాఖపట్నం కార్యదర్శి ఎం.వెంకటశేషమ్మ తెలిపారు. నష్టపరిహారం కింద రూ.3,39,89,800లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో ఎం.వెంకటరమణ, రెండవ అదనపు జిల్లా జడ్జి ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించి కేసులను పరిష్కరించడమైనది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు న్యాయసేవాధికార సంస్థ ఆలపాటి గిరిధర్, ఎం.వెంకటశేషమ్మ,కార్యదర్శి న్యాయసేవాధికార సంస్థ వారు పర్యవేక్షించారు.వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు, న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన



జగదాంబ, అక్టోబర్ 21, ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ విశాఖ పార్లమెంట్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలియచేసారు. విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు పైలా ముత్యాలనాయుడు, తోటరత్నం, ఆడారి కిషోర్, నక్కా కనకరాజు, సతివాడ శంకరరావు, నడిగట్ల శంకరరావు, మల్లెపూలు నిర్మలకుమారి, జనార్ధన్, షేక్ రహీంతుల్లా, తోటమహేష్ నాయుడు, శ్రీనివాస్‌రెడ్డి, వి.రామకృష్ణచౌదరి, తదితరులు పాల్గొన్నారు.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

విశాఖపట్నం జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి,, అనంతగిరి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 25-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

## ప్రాణత్యాగానికి పోలీస్‌సేవలు నిదర్శనం

**-నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి**



విశాఖపట్నం అక్టోబర్ 21, ప్రభాతవార్త

విధి నిర్వహణలో ప్రాణానికి సైతం లెక్క చేయకుండా ప్రజలకు రక్షణగా నిలిచేవారే పోలీసులని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె బీచ్ రోడ్‌లోని సబ్మెరీ యన్ వద్ద అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణల దినం సందర్భంగా పోలీస్ అమరవీరుల విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అంజలి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున పోలీస్ కమిష నర్ రవిశంకర్ అయ్యర్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ శాసనసభ్యులు నాగిరెడ్డి వెంకట రమణ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణానికి సైతం రక్షణగా పోలీసులే నిలుస్తారని పేర్కొన్నారు. దేశ రక్షణకు వారి త్యాగం ఎనలేని దేశ రక్షణకు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు 365 రోజులు వారు సేవలందిస్తున్నారని కొనియాడారు. విధి నిర్వహణలో ప్రాణాలను కోల్పోయి ప్రజల రక్షణకు పాటు పడిన ప్రతి పోలీసు అమరుడైనని ఆమె కొనియాడారు.

## అన్నసమారాధన ప్రారంభించిన జనసేన నేత విందుల



అగనంపూడి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

అగనంపూడి ఆర్‌హెచ్ కాలనీ పెదమడక శ్రీమాతా దుర్గా భవాని అమ్మవారి ఆలయం వద్ద శనివారం అన్న సమారాధన నిర్వహించారు. దజనసేన పార్టీ గాజువాక నియోజకవర్గ నేత విందుల వెంకటరమణ ఆర్థిక సహాయ అందించారు. విందుల చిరురాజు, బల్ల పైడిరాజు, విందుల నారాయణ రావు అమరాపిన్ని వరాహాల రావు, భాస్కర్ ప్రసాద్, లోవరాజు, మోహన్, ఆలయ కమిటీ సభ్యులు భవాని భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పండగల పేరుతో జంతు హింస సరికాదు

**-బ్రహ్మకుమారీస్ ప్రతినిధి రామేశ్వరి**



విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

దేవీ నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి ఈ నేపధ్యంలో జర్నలిస్టులతో దశరా వేడుకలు జరుపుకోవడం ఆనందంగా వుందని బ్రహ్మ కుమారీస్ ప్రతినిధి రామేశ్వరి పేర్కొన్నారు. డాబాగార్డెన్స్ లోగా విజేఎఫ్ క్లబ్‌లో శనివారం జరిగిన దశరా వేడుకులలో ఆమె మాట్లాడుతూ శరధ్‌ఋతులవులో జరిగే వేడుకలు కాబిట్టి శరన్నవరాత్రులు అంటారు. ఆత్మలో అనేక శక్తులు వుంటాయన్నారు. నిద్రాణంగా వున్న శక్తులను మేల్కొలుపు కోసమే నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయి అన్నారు. మహిషాసుర మర్దినిగా దుర్గాదేవి పేరు గాంచారు. అన్నారు. ప్రనజల ఆశయాలు ఆకాంక్షలు నెరవేరాలని దుర్గాదేవికి పూజలు చేస్తారు. అన్నారు. ఔషధ గుణాలు గల వృక్షాలు భారతదేశంలో మాత్రమే వున్నాయని పేర్కొన్నారు. పతంజలి యోగ గురువు వేద భాస్కర్ మాట్లాడుతూ దుర్గాదేవి అమ్మవారి దశరా వేడుకలు తొమ్మిది రోజులు చేసుకోవడం విశేషం అన్నారు నవగ్రహాలకు ప్రతీకగా ఈ వేడుకలు జరుగుతాయి అన్నారు. పునర్జన్మ లేకుండా గర్భవాసం లేకుండా వుండాలి అని నవరాత్రి ఉత్సవాలు చేస్తారు అని అన్నారు. పాలు పండ్లు తేనె వంటి సాత్విక ఆహారం అన్నారు. అతివేడి చల్లని నిల్వ ఉంచిన మాంసాహారం తీసుకోరాదు అని కోరారు. బ్రహ్మకుమారిస్ సంస్థ యోగా ,ధ్యానం సేవలు అందించడం అభినందనీయమన్నారు. విశాఖ సమాచారం ఎడిటర్ వీరభద్ర రావు మాట్లాడుతూ జర్నలిస్టులు వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని కోరారు. అనంతరం బాలికలు నృత్యాలు ప్రదర్శించారు. స్కూల్ ఆఫ్ ధియేటర ఆర్ట్స్ విద్యార్థులు మాన్య సంఘవి, నిత్య సంతోషి, వైష్టావి డి స్నేహితులను నిర్వాహకులు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం సందర్శించిన జగదీశ్వరరావు



విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

యుపిహెచ్‌సి భీమిలి పరిధిలో గల వెల్లంకిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను డా. పి జగదీశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విశాఖపట్నం సందర్శించి పలు సూచనలు చేశారు. పేషెంట్‌లతో సంబాషించి ఈ జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషలిస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇవి గ్రామీణ ప్రాంతం అయిన భీమిలి ఆరోగ్య కేంద్రం పరిధిలోగల వెల్లంకి పట్టణ ఆరోగ్య కేంద్రములలో గల 22 సచివాలయాలలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంతంలో ఓపి సాయంత్రం 6గంటల నుంచి 6.30 స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి తెలియజేశారు. ఈ వైద్య శిబిరాల్లో డా పి జగదీశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖా ధికారి డా. బి ఉమావతి, జిల్లా నోడల్ ఆధికారి గౌరవ వార్డు సభ్యులు పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు జివిఎంసీ అధికారులు బి నాగభూషణం ఎంపిహెచ్‌ఈవో ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## భారత్ సమాజ్ డెవలప్ పార్టీ గుర్తు వాటర్‌ట్యాంక్

జగదాంబ, అక్టోబర్ 21, ప్రభాతవార్త




తెలంగాణలో రానున్న జనరల్ ఎన్నికల్లో భారత్ సమాజ్ డెవలప్ పార్టీకి వాటర్ టాంక్ గుర్తును కేటాయించినట్టు సెక్రటరియట్ ఆఫ్ ది ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కార్యదర్శి జెదెబ్ లహిరి దీనికి సంబంధించిన ఆదేశాలు జారీ చేసారు. ఈ మేరకు స్థానిక కార్యాలయంలో భారత్ సమాజ్ డెవలప్ పార్టీ వ్యవస్థాపకుడు చింతాడ సూర్యం తెలిపారు.తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో వాటర్‌టాంక్ గుర్తుతో అభ్యర్థులు పోటీలో పాల్గొంటారని చింతాడ సూర్యం తెలిపారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ప్రజా సేవకే అంకితం కావాలని ఆయన అభ్యర్థులకు సూచించారు.

## రాష్ట్రపతి పాలన విధించాలి : బివి రామ్

జగదాంబ, అక్టోబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బివి రామ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా దీనికి సంబంధించిన లేఖను రాష్ట్రపతి కార్యాలయంలో అందచేసినట్టు వివరించారు. రాజధాని పేరుతో విశాఖలో భూ అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలని వినతి అందచేసారు.విశాఖలో పరిపాలన రాజధాని పేరిట పెద్దఎత్తు భూ అక్రమాలు జరిగాయని, అక్రమాలకు కారకులైన వారిపై చర్యలుతీసుకోవాలని, అక్రమాలకు కారకులైన సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి, ఎంపి విజయసాయిరెడ్డిలపై సిబిఐ విచారణ జరిపించాలని ఆదేశించాలని విజ్ఞప్తి చేసారు.

## పేదలకు నాణ్యమైన వైద్యం

**- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి విడదల రజని**




జ్ఞానాపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

కెజిహెచ్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని 16కోట్ల 81 లక్షల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అలాగే జిల్లా కలెక్టర్ మల్లికార్జున 9 అంబులెన్స్ సర్వీసులను ప్రారంభించారు. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు కెజిహెచ్ ఆసుపత్రిలో జరిగిన పలు కార్యక్రమాల్లో మంత్రి విడదల రజని, కలెక్టర్ మల్లికార్జున తదితర ప్రముఖులు పాల్గొని కోట్ల రూపాయలతో ఆధునీకరించిన వాటిని ప్రారంభించారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు వైఎస్సార్ ప్రభుత్వం ఎన్నో పధకాలు తీసుకురావడంతో పాటు పేదల ఇంటివద్దకే వైద్యం అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్ పేదలపాలిట పెన్నిదిగా ఆమె అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు ఏకైక పెద్దాసుపత్రిగా ఉన్న కింగ్ జార్జి ఆసుపత్రిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆమె తెలిపారు. దీనిలో భాగంగానే శనివారం సుమారు 16 కోట్ల 81 లక్షల ప్రభుత్వ, ప్రైవేటు బాగస్వామ్యంతో పేదల వైద్యానికి అవసరమైన యంత్ర సామాగ్రి, ఆపరేష్ యూనిట్లు తదితరాలను సమకూర్చినట్టు మంత్రి తెలిపారు. కెజిఎ ఆసుపత్రిలో రూప. 24 లక్షలతో కార్డియాలజీ విభాగాలను ఆధునీకరించారు. రూ. 11 కోట్ల 25 లక్షలతో టెస్లా స్కాన్ ( సిటీ , ఎంఆర్‌ఐ ఎక్యుమెంట్)లను మంత్రి విడదల రజని ప్రారంబించారు. ఈ నిదులను డాక్టర్ వైఎస్సార్ ఎహెచ్‌సిటి నుంచి సమకూర్చినట్టు మంత్రి రజని తెలిపారు. రూ. 40 లక్షల వ్యయంతో పిక్చర్ ఎచీవింగ్ , కమ్యూనికేషన్ సిస్టమ్ (పిఎసిఎస్) , లోకల్ ఏరియా నెట్‌వర్క్ (లేన్)లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహణతో ఏర్పాటు చేసినట్టు మంత్రి ఈ సంధర్భంగా పేర్కొన్నారు. రూ. కోటి 50లక్షలతో నేషనల్ ఎమర్జన్సీ లైఫ్ సపోర్ట్ (ఎన్ఇఎల్ఎస్) స్కిల్ లాబ్‌ను సిఎస్ఎస్ నిదులతో ఏర్పాటు చేసినట్టు మంత్రి తెలిపారు. రూ. రెండు కోట్ల 60 లక్షల వ్యయంతో సర్జికల్ ఎక్యుప్‌మెంట్‌ను సమకూర్చారు. దీనిలో ఆల్ట్రా సౌండ్ మిషన్, ఆపరేషన్ థియోటర్ డోమ్ దీపాలు, శస్త్రచికిత్సలను అవసరమైన టేబుల్స్, సి-ఆర్మ్ యంత్రము, లేప్రోస్కోపి కెమేరా విత్ ఎల్ఎపి పరికరాలు, వర్క్ స్టేషన్, మైక్రోస్కోప్స్ తదితర వైద్య పరికరాలను సమకూర్చినట్టు మంత్రి తెలిపారు. వీటిని హెచ్‌పిసిఎల్ నిధులతో సమకూర్చినట్టు మంత్రి తెలిపారు. వీటిని హెచ్‌పిసిఎల్ ఇఎస్ఆర్ నిదుల రూపంలో సమకూర్చినట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మల్లిఖార్జున మాట్లాడుతూ హెచ్‌పిసిఎల్ ఇఎస్ఆర్ నిధులతో కొనగోలు చేసిన తొమ్మిది ఆంబులెన్స్‌లను కెజిహెచ్‌కు కలెక్టర్ అందజేశారు. వీటి కొనుగోలు కోసం హెచ్‌పిసిఎల్ రెండు కోట్ల 38 లక్షల 50వేలు వెచ్చించినట్టు కలెక్టర్ తెలిపారు. హెచ్‌పిసిఎల్ సమకూర్చిన సర్జికల్ ఎక్యుప్‌మెంట్‌ల్లో పిడియాట్రిక్ బబుల్ సిపిఎపి యంత్రాలు -3, బిల్‌రుబినో మీటర్-1 , ఇన్‌ఫేంట్ వార్‌మర్‌లు - 5 కొనుగోలు చేసినట్టు కెజిహెచ్ అదికారులు తెలిపారు. వీటితో పాటు డెర్మటాలజీకి పోర్టబుల్, వేన్ వ్యూయింగ్ డివైజ్ ఒకటి కొనుగోలు చేశారు. గ్యాస్ట్రోఎంట్రాలజి విబాగానికి అవసరమైన వీడియో ఎండోస్కోపి యూనిట్‌ను రూ. 45 లక్షల వ్యయంతో సమకూర్చినట్టు సూపరంటెండెంట్ తెలిపారు. మరో సుమారు 15 లక్షల వ్యయంతో గైనికాలజీ విభాగానికి అల్రాసౌండ్ యంత్రాన్ని సమకూర్చారు. ఆర్థోపెడిక్ యూనిట్‌కు అవసరమైన సి-ఆర్మ్ యంత్రాన్ని రూ. 19లక్షల 89వేలతో కొనగోలు చేశారు. అదే విభాగానికి టేబుల్ మౌంట్ సాదారణ టేబుల్‌ను రూ. 9లక్షల 90వేలతో సమకూర్చారు. గైనిక్ ఆపరేషన్ థియోటర్‌కు అవసరమైన అనస్థీషియా వర్క్ స్టేషన్‌ను ఒక్కోటి రూ. 12లక్షల 50వేలతో రెండు సమకూర్చారు. అదే విభాగానికి ఒపి డోమ్ లైట్లు ఒక్కోటి రూ. లక్షా 70వేలతో రెండింటిని సమకూర్చారు. జనరల్ ఆపరేషన్ టేబుల్‌ను రూ. 3లక్షల 89వేల 736తో కొనుగోలు చేసి కెజిహెచ్ రోగులతో నాణ్యమైన వైద్యం అందించేందుకు ఆసుపత్రిలో ఏర్పాటు చేశారు. దక్షిణ నియోజకవర్గం ఎంఎల్‌ఎ గణేష్ కుమార్, ఇతర వైఎస్సార్ నాయకులు, కెజిహెచ్ వైద్య అదికాకారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యెర్నిమాంబకు తులసిమాలలతో అలంకరణ



జ్ఞానాపురం , అక్టోబరు 21, ప్రభాతవార్త

జ్ఞానాపురం శ్రీ యెర్నిమాంబ అమ్మవారిని తులసి మాలలతో దివ్యంగా అలంకరించారు. శ్రీ యెర్నిమాంబ అమ్మవారిని గాజులు, ఫలాలు , తులసిమాలలు ఇలా అనేక రూపాల్లో అలంకరించి అమ్మవారి ప్రతిష్టను పెంచే కార్యక్రమాన్ని ఆలయంలో నిర్వహిస్తున్నారు. 0ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా శనివారం యెర్నిమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ధర్మ ప్రచార వారోత్సవాలతో పాటు దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహించేందుకు అదికారులు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా శ్రీ యెర్నిమాంబ అమ్మవారిని తులసి మాలలతో అలంకరించారు. అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులు శ్రీ యెర్నిమాంబ అమ్మవారి దర్శనంతో పాటు దేవీ శరన్నవరాత్రికి ఏర్పాటు చేసిన దుర్గమ్మను దర్శించుకుంటున్నారు. అమ్మవార్ల దర్శనార్థం వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ అదికారులు ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలలో భాగంగా శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు లలితశాస్త్రనామ పారాయణం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ యెర్నిమాంబ అమ్మవారికి విశేషంగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని వేడుకుంటున్నారు. ఆలయంలో హోమ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దాతలు ఇచ్చే విరాళాలతో మద్యాహ్నం సుమారు వంద మందికి అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయంలో జరిగే పలు కార్యక్రమాలను ఆలయ అదికారి, ఆలయ సంక్షేమ సంఘం, ఇతర భక్తులు పర్యవేక్షిస్తున్నారు.

## శాకాంబరిదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి

జగదాంబ, అక్టోబర్ 21, ప్రభాతవార్త



వన్‌టౌన్ కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల కన్యకాపరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న వాసవి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవరోజు శనివారం అమ్మవారిని శాకాంబరిదేవి అవతారం రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కలిగించినట్లు ఆలయ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఆరిశెట్టి దినకర్, గ్రంధి రామకృష్ణారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయంలో తెల్లవారుజామున అమ్మవారి మూలవిరాట్‌కు పాలు, పెరుగు గంధం తేనె వంటి 108 ద్రవ్యాలు, వివిధ రకాల రసములతో ప్రత్యేక అభిషేకం జరిపించారు. 108 స్వర్ణపుష్పములతో నివేదన గావించి అమ్మవారి మూలవిరాట్‌ను వివిధరకాల కూరగాయలతో సుందరంగా అలంకరించారు. మానవాళి సాఫీగా మనుగడ సాగించడానికి అవసరమైన కూరగాయలను సమృద్ధిగా పంటలు పండించాలని దేశమంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకుంటు ఈ విధమైన అలంకరణ చేసినట్లు తెలిపారు.అనంతరం దేవస్థాన ఆస్థాన మండపంలో సుమారు 200 మంది మహిళలచే సామూహిక విష్ణులక్ష్మి కమల పూజలు దేవస్థాన ప్రధాన అర్చకుడు ఆర్‌బిబి కుమార్ శర్మ నేతృత్వంలో జరిపించారు.భక్తులందరికి మధ్యాహ్న భోజన ప్రసాదం అందచేసినట్టు కోశాధికారి సుగ్గుశివకుమార్ తెలిపారు.సాయంత్రం దేవాలయంలో చండీహోమం జరిగింది.రేపు ఆదివారంనాడు అమ్మవారికి మహాలక్ష్మి రూపంలో సకల స్వర్ణాభరణాలు భారతీయ కరెన్సీ నోట్లతో అలంకరణ ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## హత్య కేసులో నిందితుడి అరెస్టు

**-ఆస్తి తగాదా, చేతబడి అనుమానంతో హత్య! - పోలీసులను అభినందించిన ఎస్పీ**



నక్కపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

ఆస్తి తగాదా, చేతబడి చేస్తున్నాడనే అనుమానంతో స్వంత అన్నయ్యనే హత్య చేసిన సంఘటనలో నిందిదుని నర్సీపట్నం ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా ఆధ్వర్యంలో వనివారం సిఐ అప్పన్న అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు నక్కపల్లి స్టేషన్‌లో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా మాట్లాడుతూ ఈనెల 18న మండలంలోని దోసలపాడు అగ్రహారం గ్రామానికి చెందిన మేకల కాపరి కొల్లి సూరిబాబు (49) హత్యకు గురయినట్లు కుమారుడు శివాజీ ఫిర్యాదు చేశారని, ఆ ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలంలో ఉన్న పరిస్థితులు హత్య జరిగిన తీరును పూర్తి స్థాయిలో క్లూస్‌టీమ్స్ సహాయంతో లోతుగా దర్యాప్తు చేయగా మృతుడు కొల్లి సూరిబాబుకు, నిందితుడు కొల్లి రమణ(38)ల కుటుంబాల మధ్య కొన్ని సంవత్సరాలుగా ఆస్తి తగాదాలు ఉండడం, ఈ మధ్య కాలంలో రోజు తప్పించి రోజు మేకలు, గెదు దూడ చనిపోవడంతో అన్నయ్యనే ఆస్తి తగాదాలను దృష్టిలో ఉంచుకుని చేతబడితో ఈ పనులు చేస్తున్నాడనే అనుమానంతో హత్యకు సిద్ధమైనట్లు చెప్పారు. పదకం ప్రకారం 18వ తేదీ రాత్రి మేకలు మేపేందుకు వెళ్లిన సూరిబాబు మేకలు ఇంటికి వచ్చాయి కాని తండ్రి రాకపోవడంతో శివాజీ వెతకడానికి వెళ్లగా తలపై బలమైన గాయలయ్యి మృతి చెంది ఉండటాన్ని చూసి ఫిర్యాదు చేశారని ఎస్పీ తెలిపారు. శివాజీ ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా మేకలు మేపుకునేందుకు చీడిక రిజర్వాయర్ సమీపానికి తీసుకువెళ్లి బలంగా రాడ్లు, కర్రతో కొట్టి చంపినట్లు విచారణలో వెల్లడయ్యిందని ఆ మేరకు రమణను అరెస్టు చేయడం జరిగిందన్నారు. నిందితుడు కోసం గాలింపు చర్యలు చేపట్టడంతో ఆ గ్రామ విఆర్వో వద్దకు వెళ్లి రమణ లొంగి పోవడంతో విచారణ వేగవంతంగా పూర్తి చేయగలిగామని, అందుకు నక్కపల్లి సిఐ అప్పన్న, ఎస్ఐ శిరీషలను, సిబ్బందిని, అభినందిస్తున్నట్లు ఎస్పీ చెప్పారు. నిందితుడును విశాఖ సెంట్రల్ జైలుకు రిమాండ్‌కు తరలిస్తున్నామని తెలిపారు. మూఢ నమ్మకాలను నమ్మవద్దని, చేతబడి, చిల్లంగి వంటివి ఏమీ లేవని, ప్రజలు అలా ఉన్నాయనే నెపంతో తగాదాలకు పోవద్దని, ఏమైనా ఉంటే పోలీసులకు చెప్పాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని ప్రజలు సహకరించాలని కోరారు. హెచ్‌సి వెంకట్రావ్, సిబ్బంది ఉన్నారు.

## సైకాలజీలో కాగ్నిటివ డిజిటల్ థెరఫీ కేంద్రం ప్రారంభం



విశాఖపట్నం అక్టోబర్ 21, ప్రభాతవార్త

ఆంధ్రవిశ్వవిద్యాలయం సైకాలజీ విభాగంలో అధునాతన కాగ్నిటివ డిజిటల్ ధెరఫీ కేంద్రం ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి ప్రారంభించారు శనివారం ఉదయం విభాగంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు కాగ్నిటివ్ ధెరఫి కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం పనీతీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. కేంద్రం ప్రత్యేకతలను ప్రజలకు విద్యార్థులకు ఉపయుక్తంగా నిలచే విధానాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రస్ట్ రూమ్‌ని విద్యార్దినితో ప్రారంభింపచేశారు. అనంతరం విభాగాలో ప్రయోగశాలను తనిఖీ చేశారు. అవసరమైన మార్పులు చేయాలని సూచించారు. తరగతిగదులు సమావేశ మందిరం ప్రయోగశాలలు ఆధునీకరించిన విధాన్నాన్ని గమనించి పలు సూచనలు చేశారు. విభాగాధిపతి ఆచార్య ఎం వి ఆర్ రాజు మాట్లాడుతూ వ్యక్తిలో మానసిక సమస్యను గుర్తించడం డిప్రెషన్ ఒత్తిడి స్థాయిలు ఏంగ్జయిటీ ఎమోషన్స్ వంటివి కాగ్నిటివ్ డిజిటల్ ధెరఫీ సహాయంతో గుర్తించడం సాధ్యపడుతుందన్నారు. వీటిలో పాటు విభాగంలో ఆల్కహాల్ ఎవర్షన్ ధెరఫీ సహాయంతో గుర్తించడం సాధ్యపడుతుందన్నారు. వీటితో పాటు విభాగంలో ఆల్కహాల్ ఎవర్షన్ ధెరఫి న్యూరో ఫిజిలాజికల్ లాబ్‌కు పనిచేస్తున్న విధానాలను వివరించారు ఈకార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



అక్కయ్యపాలెం 80ఫీట్ రోడ్డు నందు శ్రీ దుర్గాదేవి నవరారాత్రులు ఘనంగా నిర్వహించారు. శనివారం 3వేల మందికి అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిసి నాయకులు నరవ రాంబాబు , 26వ వార్డు , టిడిపి నాయకుడు ముక్క కిషోర్ నరవ విజయకుమార్, కమిటీ సభ్యులు పైడి రాజు, వెకంటేష్ నాయుడు, కిరణ్ , తదితరులు పాల్గొన్నారు.

- విశాఖపట్నం ప్రభాతవార్త


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

చిట్టివలస బ్రాంచ్, (బ్రాంచ్ కోడ్-02704), టాటా ధియేటర్ ఎదురుగా, మెయిన్ రోడ్డు, చిట్టివలస, విశాఖపట్నం జిల్లా-531162, ఫోన్: 08933-225778, ఇ మెయిల్: sbi.02704@sbi.co.in

(Rule 8(1)) **స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిట్టివలస బ్రాంచ్, టాటా ధియేటర్ ఎదురుగా, మెయిన్ రోడ్డు, చిట్టివలస (కోడ్-02704), విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): 1. శ్రీ మోపాడ రాములు నాయుడు, లేటు కోలా సత్యవతి గారి భర్త మరియు బేబి కోలా భవిష్య యొక్క సహజ సంరక్షకుడు**, 1-75, వలందపేట, తాళ్ళవలస, భీమునిపట్నం, తగరపువలస, విశాఖపట్నం. **2. శ్రీమతి జి. దుర్గ, బేబి కోలా భవిష్య యొక్క సంరక్షకురాలు,** ఫ్లాట్ నెం.202, సమీప డి.నెం.8-44-2, ఎస్.నెం.29/11, వార్డు నెం.8, బ్లాక్ నెం.44, రాయల్ అబోడ్స్ అపార్ట్‌మెంట్, తగరపువలస గ్రామం, భీమునిపట్నం, విశాఖపట్నం. **హామీదారు : శ్రీమతి జి. దుర్గ, బేబి కోలా భవిష్య యొక్క సంరక్షకురాలు,** ఫ్లాట్ నెం.202, సమీప డి.నెం.8-44-2, ఎస్.నెం.29/11, వార్డు నెం.8, బ్లాక్ నెం.44, రాయల్ అబోడ్స్ అపార్ట్‌మెంట్, తగరపువలస గ్రామం, భీమునిపట్నం, విశాఖపట్నం. వారు **తేది.02-05-2023** నాటికి **రూ.23,11,880/-** (అక్షరాల ఇరవై మూడు లక్షల పదకొండు వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రమే) + **తేది.03.05.2023** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్ ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.11-08-2023**న రిజిష్టర్డు పోస్ట్ ద్వారా మీకు **డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.18-10-2023**న **నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.02-05-2023** నాటికి **రూ.23,11,880/-** (అక్షరాల ఇరవై మూడు లక్షల పదకొండు వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రమే) + **తేది.03.05.2023** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్ ఛార్జీలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిట్టివలస బ్రాంచ్ (కోడ్-02704), టాటా ధియేటర్ ఎదురుగా, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా మరియు భీమునిపట్నం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, భీమునిపట్నం మున్సిపాలిటీ & మండలం, తగరపువలస గ్రామం, ఎస్.నెం.29/11 లోని 4606 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 3224.2 చ॥గ॥లలో 46.34 చ॥గ॥లు లేదా 38.746 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో గల "రాయల్ అబోడ్స్" మొదటి అంతస్తు నందు 1120 చ॥అ॥ల (కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.202 ఆస్తి లేటు కోలా సత్యవతి గారి పేరున కలదు. (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.794/2017, తేది.22.02.2017 ప్రకారం) **ఆస్తి హద్దులు: తూర్పు:** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** అమ్మకందారు నెం.1 నుండి 7కు చెందిన భూమి, **పడమర :** ఇతరులకు చెందిన భూమి, **ఉత్తరం :** అమ్మకందారు నెం.1 నుండి 7కు చెందిన భూమి. **మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.202 హద్దులు: తూర్పు:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం :** ఖాళీ ప్రదేశం & లిఫ్ట్, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** ఖాళీ ప్రదేశం.

తేది : 18-10-2023 సం/- అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్
ప్రదేశం : చిట్టివలస స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిట్టివలస బ్రాంచ్



**వార్త రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

విశాఖపట్నం జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు

భీమిలి, ఆనందపురం, తగరపువలస, పద్మనాభం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 25-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9052142215


## లైంగిక వేధింపులను ధైర్యంగా ఎదుర్కోవాలి

**-దిశ సిఐ నిర్మల**




జగదాంబ, అక్టోబర్ 21, ప్రభాతవార్త

వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సెకు స్సువల్ హెహేరస్‌మెంట్ ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై ఇంటర్‌నేషనల్ ఎన్‌జిఒ యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పనిచేసే ప్రాంతంలో సెకు స్సువల్ వేధింపులపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం యాక్షన్ ఎయిడ్‌సంస్థ ప్రతినిధి ఇయుడిడిఐ, ఐఎన్‌డియుఏర్పాటు చేసారు. ముఖ్యఅతిధిగా దిశా పోలీస్‌స్టేషన్ సిఐ నిర్మల పోస్ట్ కమిటి కోసం వివరంగా తెలియచేసారు. దీనితోపాటు డిస్ట్రిక్ట్‌పోస్ట్ కమిటి మెంబర్ కోరాడ స్వర్ణ దీనికి కావాల్సిన ఇంటిమేషన్ మహిళలకు అందించారు. దీంతోపాటు యాక్షన్ ఎయిడ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఇర్ఫాన్ స్ట్రీట్ వెండార్స్ మరియు డొమెస్టిక్ వర్కర్స్ సమస్యలు వివరించారు.సౌత్‌జోన్ వెండార్స్ కమిటి మెంబర్ ఎర్రబిల్లి ప్రభాకర్ మహిళలుకోసం ప్రత్యేక కమిటిలు ఉండాలని వివరించారు. ట్రాన్స్‌జెండర్ ప్రతినిధి (నీతోడు) సంస్థ నుండి సిస్టర్ అమిత్ కూడా ఈ చట్టంకోసం అవగాహన కల్పించారు.పది ఏరియాలు నుండి హెచ్‌ఆర్‌డిఎస్ కూడా పాల్గొన్నారు.

## విశాఖపట్నం తరఫానా విజాగ్ టాక్స్ ప్రాక్టీషనర్స్, కన్సల్టెంట్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు



విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

(గ్రాఫిక్స్ ఆయటీ సొల్యూషన్స్), విశాఖపట్నం తరఫానా విజాగ్ టాక్స్ ప్రాక్టీషనర్స్, కన్సల్టెంట్స్ ఒక కార్యక్రమం ఏర్పాటు చేసింది. గ్రాఫిక్స్ ఆయటీ సొల్యూషన్స్, టాలీ వివిధ భాగస్వాములని ఈ కార్యక్రమం తాలీ ఇంక్రిమెంట్స్, క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐయి), ఇతర ఇంటిగ్రేషన్ విశేషంగా మీకు కావాల్సిన లాభాలు, హెంగ్యకలకలు ప్రదర్శించింది. ఈ సహకారం వ్యాపారాలకు టెక్నాలజీని ఉపయోగించే సామర్థ్యాన్ని పెంచే ఉద్దేశించింది, టాలీలో క్లౌడ్, ఎఐయు, ఇతర ప్రతిగతిలను వెల్లడించడానికి ప్రతిబద్ధత నిర్వహించుకుంది. విత్తీయ నిర్వహణ ప్రమాణాల ప్రవృద్ధిని ప్రదర్శించుకోంది.

## ఆరోగ్య సేవలో దేశానికి ఆదర్శం : అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ



అరకులోయ, అక్టోబర్ 21, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గం అనంతగిరి మండలంలోని పెదకోటలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అరకు అసెంబ్లీ నియోజకవర్గం శాసన సభ్యులు చెట్టి పాల్గుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉద్దేశాన్ని తెలియపరుస్తూ, ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలు ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో ఈ గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు గ్రామ వద్దకే ఆరోగ్య సేవలు అందిస్తూ, భారత దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ సిరగం అన్నపూర్ణ దేవి, స్థానిక గ్రామపంచాయతీ ఎంపీటీసీ, సిరగం శ్రావణి, స్థానిక మాజీ ఎంపీటీసీ సభ్యుడు సిరగం నాగరాజు, స్థానిక గ్రామ సచివాలయం వైసిపి కన్వీనర్లు సిరగం గంగు నాయుడు, బోకురు దేముడు, సిరగం ఈశ్వర్రావు, అనంతగిరి మండల ఎంపీపీ వర్సుల శెట్టి నీలవేణి, అనంతగిరి మండల జెడ్పీటీసీ బాదం శకుంతల, అనంతగిరి మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు రేగబోయిన స్వామి, అరకు వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ కొర్ర సూర్యనారాయణ, మండల మాజీ పిపిసిసిఎస్ చైర్మన్ గుజ్జెల మధుసూదన్, గుమ్మ పంచాయతీ నాయకులు కురువబోయిన గంగరాజు, మండల వైసీపీ పార్టీ నాయకుడు కురుకుంది నాయకులు భీమవరపు గంగులు శెట్టి లక్ష్మణ్ రావు, వంతాల లక్ష్మన్న, పొగరు అప్పారావు, బోర బోయిన సూరరాజు, జాతేరు సురేష్, మురా బుజ్జి బాబు, బాదం నాగేశ్వరరావు, అనంతగిరి మండల ఎంపీడీవో అధికారి హర్షిత్, నియోజకవర్గం సోషల్ మీడియా ప్రతినిధి పాంగి సతీష్ కుమార్, మండల అధికారులు గ్రామ సచివాలయం సిబ్బంది గ్రామ వార్డు వాలంటీర్లు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుద్ కొండి గ్రామంలో రెండు రోజుల వ్యవధిలో ముగ్గురు గిరిజన మృతి

అరకులోయ, అక్టోబర్ 21, ప్రభాతవార్త



అరకులోయ మండలం లోతేరు పంచాయతీ పరిధిలోకి వచ్చే మారుమూల గ్రామమైన దుద్ కొండి గ్రామంలో రెండు రోజుల వ్యవధిలో ముగ్గురు గిరిజనులు మృతి చెందారు. ముగ్గురు గిరిజన మృతి కి జీలుగు కల్లు ఒక కారణమని కొంతమంది చెబుతుండగా, వైద్య అధికారులు మాత్రం మృతికి కారణం జీలుగ కల్లు మాత్రం కాదని, కారణం ఇంకా తెలియాల్సి ఉందని స్పష్టంగా చెబుతున్నారు. కాగా మృతి చెందిన దుద్ కొండి గ్రామానికి చెందిన సమర్ది బాబురావు, కొర్రా రమేష్ ఉండగా, వీటితో పాటు సమీప ప్రాంతమైన పాచిపెంట గ్రామానికి చెందిన కోడపల్లి బంగారమ్మ మృతి చెందారు. ఇదిలా ఉండగా 34 మంది జనాభా ఉన్న గ్రామంలో రెండు రోజుల వ్యవధిలో ముగ్గురు మరణంతో గ్రామస్తుల భయాందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం గ్రామంలో గ్రామస్తులకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికి దుద్ కొండి గ్రామంలో ముగ్గురు మరణంతో విషాద ఛాయలు అలముకున్నాయి.

## యండపల్లి వలసలో రైల్వే ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన

అరకులోయ అక్టోబర్ 21, ప్రభాతవార్త



దేవి నవరాత్రులు పరిష్కరించుకొని మండలంలోని ఎండపల్లి వలస రైల్వే స్టేషన్ ఎదురుగా నెలకొల్పిన దుర్గాదేవి అమ్మవారి మండపం వద్ద శనివారం రైల్వే ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. దేవి నవరాత్రులు సందర్భంగా రైల్వే సిబ్బంది, స్థానిక యువత రైల్వే స్టేషన్ ఎదురుగా అమ్మవారి మండపము ఏర్పాటు చేశారు. నవరాత్రులను పరిష్కరించుకొని అమ్మవారికి ప్రతిరోజు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. దీనిలో భాగంగా నిర్వాహకులు భారీ అన్న సమారాధన కార్యక్రమంలో ఏర్పాటు చేశారు. అరకులోయ మండలానికి చెందిన భక్తులతో పాటు, ఇతర మండలానికి చెందిన భక్తులు, అరకు అందాలను తిలకించడానికి విచ్చేసిన పలువురు పర్యాటకులు అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కాగా అరకులోయ దుర్గాదేవి గుడి వద్ద కూడా భక్తులు అన్న సమారాధన కార్యక్రమును ఏర్పాటు చేశారు.

## పెంకుల రాజును అభినందించిన టిడిపి, జనసేన నాయకులు...



నక్కపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీపై ఆకర్షితులై 2024 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును చూడాలని ఆశతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టి టిడిపిలోకి చిలుపూరి రామ సూర్యనారాయణ రాజు (పెంకుల రాజు) రావడం ఎంతో శుభ పరిణామం అని టిడిపి మండల శాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, జనసేన పార్టీ నాయకులు, న్యాయం పూడి ఎంపీటీసి ఆకేటి గోవిందరావులు అన్నారు. టిడిపిలో చేరిన సందర్భంగా పెంకుల రాజు ఇంటికి వెళ్లి ఆయన్ని అభినందించారు. ఆయనతోపాటు మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, మాజీ సర్పంచ్ వెదుళ్ళ పాపారావు, వాణిజ్య విభాగపు నియోజకవర్గపు టిడిపి కార్యదర్శి నున్న కాశీ విశ్వనాథ్, కొప్పిశెట్టి జగదీష్ తదితరులు ఉన్నారు.

## నక్కపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి : టీడిపి జనసేన డిమాండ్



నక్కపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త


నక్కపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, జనసేన పార్టీ నాయకులు న్యాయం పూడి ఎంపీటీసీ ఆకేటి గోవింద రావు, సిహెచ్ఆర్ ఎస్ఎస్ రాజు (పెంకుల రాజు)లు సంయుక్తంగా డిమాండ్ చేశారు. శనివారం నక్కపల్లి మండలంలో పలు గ్రామంలో రైతులు వేసి ఎండిపోయిన వరిపొలాలను పరిశీలించారు. రైతులు వరి పంట వేయడానికి ఎకరానికి ముప్పై వేలు ఐదు వేల రూపాయలు ఖర్చు చేశారని అయినా వర్షాలు లేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. నక్కపల్లి మండలంలో ఖరీఫ్ సీజన్లో 5,125 ఎకరాల్లో వరి సాగు చేయాల్సి ఉండగా కేవలం 1,219 ఎకరాల్లో మాత్రమే వరి సాగు చేశారని, అంతేకాకుండా 49.1 శాతం మాత్రమే వర్షపాతం నమోదైందన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో నక్కపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని తీర్మానం కూడా చేశారని తెలిపారు. అయినా ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించకుండా నిర్లక్ష్యం చేస్తూ రైతులకు అన్యాయం చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులను ఆదుకోవాలని చిత్తశుద్ధి ఉన్నా వెంటనే నక్కపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను, కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు వెదుళ్ళపాలెం మాజీ సర్పంచ్ వెదుళ్ళ పాపారావు, నున్న కాశీవిశ్వనాథ్ పాల్గొన్నారు.

## ఉపమాక వెంకన్న ఆలయంలో శరన్నవరాత్రి శోభ

నక్కపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నక్కపల్లి మండలంలోని ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శరన్నవరాత్రులతో పాటు శనివారం కూడా కలిసి రావడంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయం శోభాయమానంగా కనపడింది. శనివారం తెల్లవారు జామున కొండపై గల మూలావిరాట్కు ఆలయ అర్చకులు సంకర్షణ పల్లి కృష్ణమాచార్యులు ప్రత్యేక అభిషేకములు నివేదనలు తీర్థ గోష్టి నిర్వహించారు. కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి సన్నిధిలోను ఉపాలయములలోనూ దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు అర్చకులు పీసపాటి వెంకట శేషాచార్యులు భాగవతం గోపాల ఆచార్యులు ఆధ్వర్యంలో నిత్య కార్యక్రమములు పూర్తి చేసిన అనంతరం భక్తులందరికీ దర్శన సౌకర్యం కల్పించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సుదూర ప్రాంతాల నుండి వచ్చిన పలువురు భక్తులు, భవానీలతో ఆలయం కిటకిటలాడింది. ఈ సందర్భంగా భక్తులు దాతల సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత అన్నదానంలో భాగంగా సుమారు వెయ్యి మంది భక్తులకు అన్న ప్రసాదములు స్వీకరించారు. సాయంత్రం గోదాదేవి అమ్మవారి సన్నిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లక్ష్మీ సహస్రనామ కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావు సిబ్బంది గురవయ్య మహేష్ బాలమురళీకృష్ణ, సింహాచలం సురేష్ పలు గ్రామానికి చెందిన భక్తులు పాల్గొన్నారు.



మండలంలోని చందనాడ సచివాలయ పరిధిలో ఉన్న గ్రామాల అనుసంధానంతో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సీరం నరసింహమూర్తి నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, వైకాపా నాయకులు పల్ల చిన్నబ్బాయి, సురకాసుల గోవిందులతోపాటు పలువురు పాల్గొన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఉపయోగించుకోండి : వైకాపా రాష్ట్ర నేత వీసం



నక్కపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండలంలోని చందనాడ సచివాలయ పరిధిలో ఉన్న గ్రామంలో ఎండిఓ శ్రీనివాసరావు ఏవో దెందుకూరు, సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్, గ్రామ సర్పంచ్ తల్లా రోహిణి, ఎంపిటిసి గంట తిరుపతిరావుల సారధ్యంలో ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారి వివరాలను డాక్టర్ మురళీ కృష్ణారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామకృష్ణ చేతుల మీదుగా మందులను పంపిణీ చేశారు. సురక్ష కార్యక్రమం ఆవరణలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్ను పరిశీలించారు. వైకాపా నాయకులు తల్లా భార్గవ్, జిల్లా విద్యార్థి విభాగపు కన్వీనర్ కొప్పిశెట్టి హరిబాబు, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, తల్లా అప్పలస్వామి, సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, సచివాలయ, సిబ్బంది, పీహెచ్సి పరిధిలో ఉన్న వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: సీఐ అప్పన్న

ఎస్.రాయవరం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న అన్నారు. అక్టోబర్ 21న జరిగే పోలీసు అమర వీరుల త్యాగాల దినోత్సవం సందర్భంగా మండలంలోని అడ్డురోడ్డు కూడలిలో పోలీసులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరువీరులను స్మరించుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని, డ్యూటీని దైవంగా భావించే పోలీసు సోదరులు తమ ప్రాణాలకు తెగించి,శాంతి భద్రతల పరిరక్షణకు, తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అసువులు బాసారని, ప్రతీ ఒక్కరు అమరవీరుల త్యాగాలను ప్రతీ ఒక్కరు స్మరించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాయవరం ఎస్ఐ ప్రసాదరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగు తమ్ముళ్ల మానవహారం



గాజువాక, అక్టోబర్ 21,ప్రభాతవార్త

స్కిల్ డవలప్ మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ను ఖండిస్తూ పెద గంట్యాడ కూడలి వద్ద శనివారం వార్డ్ తెదేపా శ్రేణులు మానవ హారంగా ఏర్పడి నిరసన తెలియజేసారు. 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీ భాయ్, విశాఖ టిడిపి ఉపాధ్యక్షులు పులి రమణా రెడ్డి, విశాఖ జిల్లా తెలుగు యువత ప్రధానకార్యదర్శి మొల్లి పెంటిరాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ శ్రీ శ్రీ కాశీ అన్నపూర్ణ దేవి సమేత శ్రీ విశ్వేశ్వర దేవాలయంలో దామా దమయంతి సుబ్బారావు దంపతుల చేతులమీదుగా సుదర్శన చండీయాగం

గాజువాక అక్టోబర్ 21,ప్రభాతవార్త



విజయ దుర్గ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా శ్రీశ్రీశ్రీ కాశీ అన్నపూర్ణ దేవి సమేత శ్రీ విశ్వేశ్వర దేవాలయములో వేదంపండితుల పర్యవేక్షణలో విశాఖ జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు దామా సుబ్బారావు దమయంతి దంపతుల చేతుల మీదుగా అత్యంత వైభవంగా చండీ యాగం నిర్వహించారు. జీవీఎంసీ 86వ వార్డ్ కుర్మన్నపాలెం మాతృశ్రీ నగర్ శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జోనల్ కమిషనర్ సింహాచలం, వార్డు అధ్యక్షులు వెలుగుల పరశురాముడు ( బాబు), సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస పట్నాయక్, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మిజోరం గవర్నర్ డా.కంభంపాటి హరిబాబుకు ఘన స్వాగతం



గాజువాక,అక్టోబర్ 21,ప్రభాతవార్త

మిజోరం గవర్నర్ డాక్టర్ కంబంపాటి హరిబాబుకు విశాఖ విమానాశ్రయంలో శనివారం బీజేపి జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి, గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, మండల అధ్యక్షులు గూటూరు శంకర రావు, పాతర్లపల్లి నాగేశ్వరరావు, మహిళా మోర్చా ఉత్తరాంధ్ర ఇంచార్జ్ కట్టా పద్మ తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ గవర్నర్గా అంత పెద్ద హెూదాలో వుంటూ పార్టీ కార్యకర్తలను గుర్తుంచుకొని తనని ఆప్యాయంగా నరసింగరావు బాగున్నారా అని పలకరించారని అన్నారు. తనకు చాలా సంతోషం అనిపించిందని గవర్నర్ డాక్టర్ హరిబాబుకి ధన్యవాదాలు తెలిపారు.

## గాజువాక హైస్కూల్ గ్రౌండ్లో క్రికెట్ పోటీలను ప్రారంభం

గాజువాక, అక్టోబర్ 21,ప్రభాతవార్త



గాజువాక హైస్కూల్ గ్రౌండ్లో జి.హెచ్.ఆర్ యూత్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు విండ్ బాల్ క్రికెట్ పోటీలు జరగనున్నాయి. శనివారం పోటీలను బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు టాస్ వేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. నరసింగరావు మాట్లాడుతూ దసరా సెలవులు సందర్భంగా మూడు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా వున్న ఇరవై ఐదు టీంల మధ్య క్రికెట్ పోటీలు జరుగుతాయని అన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా పది వేల రూపాయలు నగదు ట్రోఫీ రెండవ బహుమతి ఆరు వేల నగదు ట్రోఫీ అందజేయనున్నట్లు తెలిపారు. వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీను వైసీపి మహిళా అధ్యక్షురాలు పల్లా చినతల్లి, బీజేపి మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు, క్రికెట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీప్రసాద్,పల్లా పెంటారావు, నిర్వాహకులు గణేష్, మధు తదితరులు, జగదీష్ పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్న దానం మిన్న : బీజేపీ నేత కరణంరెడ్డి నరసింగరావు



గాజువాక, అక్టోబర్ 21,ప్రభాతవార్త

పెదగంట్యాడ నెల్లిముక్కు శ్రీ పెంటమాంబ యూత్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఐదు వేల మంది భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేసారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని ధానాల కన్నా అన్న దానం మిన్న అని అన్నారు. తనవంతు సహాయంగా ఐదు వేల రూపాయల విరాళం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గూటూరు శంకరరావు, నిర్వాహకులు అచ్చిరెడ్డి, ధర్మారెడ్డి, అరుణ్, సంతోష్ రెడ్డి, మనోహర్, కృష్ణ, వంశీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



ములగాడ, అక్టోబర్ 21,ప్రభాతవార్త

విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల త్యాగాలు ఎన్నటికీ మరువలేమని మల్కాపురం లా అండ్ ఆర్డర్ సిఐ జీడీ బాబు తెలిపారు. శనివారం స్టేషన్లో పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మల్కాపురం ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుంచి కరోమండల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా సిఐ జిడి బాబు మాట్లాడుతూ పోలీసులు ప్రజల ప్రాణ రక్షణకోసం ప్రాణాలు సైతం పణంగా పెడుతున్నారని అన్నారు. ప్రజలు నేర నియంత్రణలో భాగస్వాములు కావాలని,పోలీస్ వ్యవస్థపై ప్రజలు నమ్మకం పెంచుకోవాలని భాదితులకు అండగా నిలిచేది పోలీసులే అని అన్నారు. ఈ ర్యాలీలో ఎస్సై నాగరాజు, రైటర్ శ్రీహరి సిబ్బంది అన్నాజీ, పతివాడా సతీష్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## 86వ వార్డులో జగనన్న సురక్ష

గాజువాక, అక్టోబర్ 21,ప్రభాతవార్త

గాజువాక నియోజవర్గం 86వ వార్డ్, డాక్ యార్డ్ కాలనీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. జోనల్ కమిషనర్ సింహాచలం అధ్యక్షతన శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, విశాఖ జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు, 86వ వార్డు ఇంచార్జ్ దామా సుబ్బారావులు పాల్గొన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని డాక్టర్లను సంప్రదించి తగిన చికిత్స తీసుకుని మాత్రలతో కలిగిన కిట్లను తీసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వెలుగుల పరశురాముడు (బాబు), సచివాలయ కన్వీనర్లు చేగొండి శ్రీనివాసరావు, పత్తిపాటి శ్రీనివాసరావు, రాజ్యలక్ష్మి, శ్రీనివాస్ పట్నాయక్, వర్మ, సాయి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీహెచ్ఎల్ పురం గ్రామంలో అగ్నిగుండం ఏర్పాటు



నక్కపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

మండలంలోని సీహెచ్ఎల్ పురం గ్రామంలో శుక్రవారం రాత్రి భవానీ దీక్షా పీఠం తరపున అగ్నిగుండం ఏర్పాటు చేశారు. దుర్గాదేవి ఆలయం ఎదురుగా అగ్నిగుండాన్ని ఏర్పాటు చేశారు. గురుభవానీ తంగెళ్ల నానాజీ ముందుగా పూజలు చేసి, అగ్ని గుండంపై నడిచి తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. తదుపరి అనేక మంది భవానీ దీక్షా పరులు, భక్తులు అగ్నిగుండంపై నడిచారు. కార్యక్రమంలో గురుభవానీలు సతీశ్, ఆదినారాయణ, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## లలితా దేవిగా దర్శనం ఇచ్చిన వాసవి మాత



మాడుగుల, అక్టోబర్ 21 ప్రభాతవార్త

శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాడుగుల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న నవరాత్రి వేడుకల్లో ఏడవ రోజైన శనివారం అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## వినాయక ఉత్సవాలకు పైలా విరాళం



మాడుగుల అక్టోబర్ 21, ప్రభాతవార్త

చీడికాడ మండలం కేంద్రంలో దుర్గాదేవి సేవాసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో శనివారం మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాద రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.6వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అంతకుముందు దుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నన్నయ్య యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సెలర్ ముర్రు ముత్యాల నాయుడు,కోనాం జలాశయం నీటిసంఘం మాజీ చైర్మన్ గండి ముసిలి నాయుడు,మాజీ ఎంపీపీ పోతల రమణమ్మ, బొడ్డు శ్రీను,దుర్గా దేవి సేవాసంఘం గౌరవ అధ్యక్షులు కామిరెడ్డి ఎరుకునాయుడు, అధ్యక్షులు బొడ్డకాయల కృష్ణ, ఉపాధ్యక్షులు నడుపూరి నాగరాజు, బొడ్డు దుర్గ, ప్రతాప్, మహేష్, ఇమంది ఈశ్వరరావు, ఎమ్ నాగభూషణం, చీడికాడ పైలా యువ సేన అధ్యక్షులు దొగ్గ బలరాం తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న సురక్ష సద్వినియోగపరుచుకోండి

మాడుగుల అక్టోబర్ 21, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమాన్ని వారి సంపూర్ణ ఆరోగ్యాన్ని కాంక్షించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు విజ్ఞప్తి చేశారు. శనివారం అయినా కే కోటపాడు మండలం గొందుపాలెంలో నిర్వహించిన సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన వారి నిర్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నో వ్యయ ప్రయాసలకు గురై సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వాటిని సద్వినియోగం పరుచుకొని ఈ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దేందుకు సహకార అందించాలని కోరారు. ఈ శిబిరంలో ఆయన కూడా ఆరోగ్యపరీక్షలు నిర్వహించుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ను పరిశీలించారు. వైద్యులతో మాట్లాడారు. అవసరమైన వారికి వైద్య సిబ్బంది బిపి షుగర్ పరీక్షలు నేత్రతనిఖీలు ఈసీజీలు వంటివి నిర్వహించారు.

## బొయిలకింతడా దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం

మాడుగుల, అక్టోబర్21, ప్రభాతవార్త



దేవీ నవరాత్రులు సందర్భంగా దేవరపల్లి మండలం బోయిల కింతాడ గ్రామ ప్రజలు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవి విగ్రహం వద్ద రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు, జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్లే అనురాధ, ఉప ముఖ్యమంత్రి తనయుడు బూడి వెంకటేష్, పూజ దంపతులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, మండల వ్యవసాయ శాఖ సలహా సంఘం చైర్మన్ అన్నం రాము నాయుడు, గ్రామ పాలసంఘం అధ్యక్షులు అన్నం సాంబమూర్తి, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం రాము, సనివాడ రాజు, పడిదేడకల శంకర రావు, గొరపల్లి కృష్ణారావు, దాసరి వెంకటరమణ (శ్రీను), గ్రామ యువకులు, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి ఇంటింటిని జల్లెడపడుతున్నాం:విప్ ధర్మశ్రీ

చోడవరం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



అందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు ప్రతి ఇంటిని జల్లెడ పడుతున్నామని ఆ దిశగా ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలని లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. దానిలో భాగమే ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. శనివారం చోడవరం నియోజకవర్గ పరిధిలోగల చోడవరం మండలం అడ్డూరు, బుచ్చయ్యపేట మండలం కందిపూడి, రావికమతం మండలం కోమిర సచివాలయాల పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలలో పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ స్టాల్స్ను సందర్శించి మాట్లాడుతూ ఆరోగ్యం కోట్ల సంపదలకు కూడా సరి తూగదని అదే మహాభాగ్యమని అన్నారు. అందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ ఇంటింటినీ జల్లెడ పడుతూ ఏ ఇంట్లో అనారోగ్య సమస్య ఉన్నా మీ గ్రామంలోనే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేసి పేషెంట్ ఆరోగ్యం పూర్తిగా కుదుటపడే వరకూ తోడుగా నిలబడటం ఈ కార్యక్రమం అంతిమ లక్ష్యం అన్నారు.ప్రజల కోసం మంచి నిర్ణయం తీసుకొని వారి ఆరోగ్య సితగతులు తెలుసుకుంటున్నా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఈ రాష్ట్ర ప్రజలంతా రుణపడి ఉంటారని వారు జీవితాంతం ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్లు హాయిగా ఆనందంగా జీవించాలని ధర్మశ్రీ పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్య రావు, డీసీఎంఎస్ చైర్మన్ పళ్ళ నర్సింగరావు, ఎంపిపి గాడు కసులమ్మ, అడ్డూరు సర్పంచ్ డి అప్పారావు, వైద్యులు డాక్టర్ బి హర్షిని, కేవస్ జి కృపాలక్ కెవస్ మేఘన, బి ప్రదీప్, ఎంపీహెచ్ఎస్ పి రవికుమార్, ఎంపీటీసీలు, మండల వైసీపీ నాయకులు,గ్రామ పంచాయతీ, సచివాలయం సిబ్బంది. వాలంటీర్లు, పాల్గొన్నారు.

## పవన్ని కలిసిన రాయపురెడ్డి



మాడుగుల,అక్టోబర్ 21, ప్రభాతవార్త

మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ని శనివారం మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయపురెడ్డి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న సమస్యల గురించి అలాగే పార్టీఅభివృద్ధి కోసం నియోజకవర్గంలో చేయవలిసిన కార్యక్రమాల కోసం చర్చిచడం జరిగింది. ఇటువలె ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ అధ్యక్షులుగా పంచకర్ల రమేష్బాబుని నియమించడం ద్వారా నియోజకవర్గంలో ఉన్న జన సైనికులందరిలో నూతన ఉత్తేజం వచ్చిందని అదేవిధంగా మాడుగుల నియోజకవర్గంలో అన్ని కమిటీలు వేసి నియోజకవర్గాన్ని మరింతగా ప్రోత్సహించాలని జనసేన అధినేతను కోరడం జరిగిందన్నారు. తాను ప్రారంభించిన అంబులెన్సుల సేవలు గురించి కళ్యాణ్ ప్రశంసించడం జరిగిందన్నారు.నియోజకవర్గంలో అందరూ కష్టపడి పనిచేసి పార్టీని బలోపేతం చేసుకోవాలని తెలియజేసారు. జనసేన టీడీపీ ఉమ్మడి అభ్యర్థి విజయమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు.

## ఎం.కోటపాడు వల్లపురంలో ఆరోగ్య సురక్ష శిబిరం

మాడుగుల అక్టోబర్ 21, ప్రభాతవార్త



మాడుగుల మండలం ఎం కోటపాడు ఎం.కె మల్లాపురం సచివాలయం పరిధిలో శనివారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీపీ రామధర్మజ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని కోరి నిర్వహిస్తున్న సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగపరుచు కోవాలని కోరారు. అలాగే శిబిరాన్ని పరిశీలించి వైద్యులతో మాట్లాడారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పరిశీలించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ కొండలరావు, ఆయా గ్రామాల సర్పంచులు ఎస్ గంగాధర్, కే విజయలక్ష్మి, కర్ణం రాము, ఎంపీటీసీ కె విజయలక్ష్మి, ఎండిఓ మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## లలిత త్రిపుర సుందరి దేవిగా కోల్ పిల్లమ్మ అమ్మవారు



మాడుగుల అక్టోబరు 21, ప్రభాతవార్త

దేవీ నవరాత్రులులో భాగంగా ఏడవ రోజు శనివారం శనివారం మాడుగుల నవర వీధిలో గల శ్రీ దుర్గా పోలిపిల్లమ్మ వారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద సాయంత్రం 6 గంటలకి దీపారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, దీక్ష చేపట్టిన స్వాములు, మాతలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ని కలిసిన రమణాజి



చోడవరం అక్టోబర్ 21, ప్రభాతవార్త

ఇటీవల జనసేన పార్టీలో చేరిన చోడవరంకి చెందిన ఉషోదయ విద్యా సంస్థల చైర్మన్, రాష్ట్ర ప్రైవేటు డిగ్రీ కళాశాల సంఘం ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల రమణాజి శనివారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రైవేట్ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పవన్ కు వివరించారు. అలాగే అనకాపల్లి జిల్లాలో పార్టీ అభివృద్ధికి రానున్న రోజుల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పవన్ రమానాజీకి సూచిం చారు. తనకు ఏ బాధ్యత అప్పగించిన చిత్తశుద్ధితో పనిచేస్తానని పార్టీ విజయానికి కృషి చేస్తానని పవన్కు తెలియజేసినట్టు చెప్పారు. త్వరలో ప్రైవేట్ విద్యా సంస్థల సమస్యలపై చర్చిద్దామని పవన్ చెప్పారన్నారు.

## 86వ వార్డు డాక్‌యార్డ్ కాలనీలో...

విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం 86వ వార్డు డాక్ యార్డ్ కాలనీలో జగనన్న ఆరోగ్య సురక్ష జోనల్ కమిషనర్ సింహాచలం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు, 86వ వార్డు ఇంచార్జి దామా సుబ్బారావు పాల్గొన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని డాక్టర్లను సంప్రదించి తగిన చికిత్స తీసుకుని మాత్రలుతో కలిగిన కిట్లను తీసుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వెలుగుల పశురాముడు (బాబు) సచివాలయం కన్వీనర్లు, చేగొండి శ్రీనివాసరావు, పత్తిపాటి శ్రీనివాసరావు, రాజ్యలక్ష్మి, శ్రీనివాస్ పట్నాయక్ వర్మ, సాయి వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు సచివాలయం హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓ వైపు కోట్లు వెదజల్లి ...

7వ పేజీ తరువాయి..

అంటే అర్థం ఏమిటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. చంద్రబాబు లాయర్లు ట్రయల్ కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు 50కు పైగా పిటిషన్లు వేశారని, వాటిని కొట్టేసినా, వాయిదా వేసినా మరి కొన్ని పిటిషన్లు వేస్తున్నారన్నారు. ఏ కోర్టును ఏం అభ్యర్థిస్తున్నారో వాళ్లకే తెలియనంత గందరగోళ పరిస్థితిలో ఉన్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న కోర్టులకు చంద్రబాబు తల నొప్పిలా మారారన్నారు. న్యాయ వ్యవస్థ ఇదంతా గమినిస్తూనే ఉందన్నారు. సీఎం జగన్, ఆంధ్రప్రదేశ్ మొత్తానికి సీఎంని విపక్షాలు తెలుసుకోవాలన్నారు. ఇదీ కొత్త డిజిటల్ యుగమని, విజయవాడ నుంచి సీఎంఓ ఎలా పనిచేస్తుందో విశాఖ నుంచి కూడా సమర్థవంతంగా పనిచేయవచ్చన్నారు. విశాఖలో సీఎం ఉండడం వల్ల పరిపాలనను మరింత మెరుగుగా ఉంటుందని, రాష్ట్రంలోని అతి పెద్ద, అత్యంత ఆధునిక నగరంపురోగతికి దోహదపడుతుందన్నారు. సీఎం జగన్ కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపారని, ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న 10,117 మంది కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరించారన్నారు. గవర్నర్ ఆమోదంతో ప్రభుత్వ గెజిట్లో ముద్రించిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని సీఎం జగన్ నెరవేరా్చరన్నారు. విజయదశమి వేళ నిరుద్యోగ యువతకు ప్రభుత్వం శుభవార్త అందించిందన్నారు. గ్రూపు 2 పోస్టుల భర్తీలో భాగంగా అదనంగా 212 పోస్టులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఆగస్టులో 508 పోస్టులకు అనుమతి, క్యారీ ఫార్వర్డ్ పోస్టులు కింద మరో 230 భర్తీ చేయనున్నారని, మొత్తంగా 950 పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉందన్నారు.

## ముహూర్తం ఖరారు....

7వ పేజీ తరువాయి..

కార్యాలయం ప్రారంభోత్సవం పై ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వం వాయిదా వేసింది. దసరాకు ఎట్టి పరిస్థితుల్లో సీఎం జగన్ విశాఖకు మకాం మారుస్తారని ఏర్పాట్లు కూడా చేశారు. రుషికొండలో సీఎం క్యాంపు కార్యాలయ భవనాలు పనులు జరుగుతున్న విషయం పాఠకులకు విదితమే. అయితే, క్యాంపు కార్యాలయం పనులు పూర్తి స్థాయిలో జరగకపోవడంతోపాటు మరికొన్ని సాంకేతిక కారణాలతో వాయిదా పడింది. ప్రస్తుతానికైతే డిసెంబర్ 17న సీఎం క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించి, ఇక్కడ అయిదురోజులుపాటు సీఎం జగన్ బసచేస్తారని సమాచారం. ఉన్నతాధికార్లు, అధికార్లు నివాసాలు ఈనేపద్యంలో జిల్లా యంత్రాంగంతోపాటు ప్రభుత్వం నియమించిన ఐఎఎస్ అధికార్లు కమిటీ నివాసాలు కోసం అన్వేషణ చాలా చురుగ్గా జరుగుతోంది. రాష్ట్ర పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ ఇటీవల జిల్లా యంత్రాంగంతో సమావేశమై వివరాలు తీసుకున్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ శాఖల భవనాలు, ఎయు భవనాలతోపాటు ఖాళీగా ఉన్న భవనాలు వివరాలు తీసుకున్నారు. కొత్తగా నిర్మిస్తున్న భవనాల వివరాలు సేకరించారు. వీఎంఆర్‌డిఏ, పోర్టు గెస్టు అతిథిగృహం, ఆంధ్రవైద్యకళాశాలలో నిర్మిస్తున్న భవనాలు, ఎయులో ఇటీవల నిర్మించిన కొత్త భవనాలు వివరాలను కమిటీ తీసుకుంది. వీటితో పాటు సీతమ్మధార, రామకృష్ణ బీచ్, రుషికొండ, ఎండాడ, భీమిలి, విశాలాక్షినగర్, సాగర్‌నగర్ తదితర ప్రాంతాల్లో కొన్ని భవనాలను పరిశీలించారు. ఇదీ ఇలా ఉండగా, సీఎం జగన్ విశాఖలో వారానికి రెండు నుంచి మూడు రోజులు మాత్రమే ఉంటారని, ఆ సమయంలో జరిగే సమీక్షా సమావేశాలకు ఆయా శాఖల విభాగాధిపతులు హాజరవుతారని సమాచారం. సీఎంగా రాష్ట్రంలో ఎక్కడనుంచైనా క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలు చేసుకోవచ్చునని, ప్రస్తుతం మూడు రాజధానులు అంశం సుప్రీంకోర్టులో ఉంది. దీంతో క్యాంపు కార్యాలయం పేరుతో ప్రభుత్వం విశాఖ నుంచి పరిపాలన చేయడానికి ప్రభుత్వం సన్నద్ధమవుతోందని అధికార వర్గాలు అంటున్నాయి. ఇదీ ఇలా ఉండగా, ఇప్పటికే చాలా మంది రాష్ట్ర మంత్రులు నివాసం ఉండడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. ఆయా శాఖల అధికార్లును కూడా విశాఖలో ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా ఆయా శాఖల మంత్రులు ఆదేశాలు ఇచ్చారని సమాచారం.

## దంత వైద్య శిబిరానికి విశేష స్పందన

7వ పేజీ తరువాయి..

సిబ్బంది వైద్య సేవలు అందజేశారు. జేఎన్ఎన్ యూఆర్ఎం కాలనీ పరిసర ప్రాంతాల వారు ఈ దంత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. శిబిరంలో దంత సంరోణపై అవగాహన కల్పించారు. ఆసుపత్రిలో వైద్య సేవలు పొందాల్సిన అవసరం ఉన్నవారికి అనీల్‌నీరుకొండ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్‌సైన్సెస్‌లో వైద్య సేవలు అందజేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి డాటి సుబ్బారామిరెడ్డి కార్యదర్శి ఎస్ కె భాషా, వేసీపీ నాయకులు పోతిన హనుమంతు దల్లి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

అనకాపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం అమరులైన పోలీసుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ రవిపట్టన శెట్టి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు కుటుంబాతలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరుస్తూ పోలీసు కుటుంబాలకు ఎటువంటి సమస్యలు ఉన్నా తక్షణమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అక్టోబర్ 21 1959న చైనాతో మన సరిహద్దును రక్షించే క్రమంలో ప్రాణాలర్పించిన 10మంది సిఆర్పిఎఫ్ జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడుతూ పోలీసు అమరవీరుల స ంస్మరణ దినం స్మృత్యార్థం జరుపుకుంటున్నామన్నారు. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా 188మంది మన రాష్ట్రంలో ఒకరు పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ఓపెన్ హౌస్ వ్యాసరచన పోటీలు, రక్తదాన శిబిరాలు నిర్వహించి పోలీసు అమరుల త్యాగాలను సేవలను తెలయజేస్తామన్నారు. పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి పలు చర్యలు చేపట్టడం జరిగింది అని తెలిపారు. అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని పోలీసు కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా జిల్లా పోలీసు అమరవీరుల స్మృతి స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించి గౌరవ వందనం చేసి పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అక్టోబర్ 21నుంచి 31 వరకు రాష్ట్రీయ ఏక్తా దివాస్ వరకు పోలీసు అమర వీరుల త్యాగాలు గుర్తు చేసుకుంటూ ప్రజల్లోకి వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అమరులైన పోలీసు కుటుంబ సభుయల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సిపిఐ మావోయిస్టులతో అనునిత్యం పోరాడి ప్రజలకోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లాలో వీరమరణం పొందిన 27మంది పోలీసులకు దేశ వ్యాప్తంగా ఈ సంవత్సరంకాలంలో 188 మంది , మన రాష్ట్రంలో ఒకరు అమరులైన పోలీసుల పేర్లు జిల్లా అదనపు ఎస్పీ బి విజయభాస్కర్ చదివగా ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు సిబ్బంది అందరూ శ్రద్ధాంజలి ఘటించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ చేతుల మీదుగా 13మంది అమరవారుల ఒక్కొక్క కుటుంబానికి రూ. 10,000/-నగదు చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో జాయింట కలెక్టర్ ఎం. జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి స్మరణ్‌రాజ్ ప్రిన్సిపల్‌సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ జి గంగరాజు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు , 10వ అడిషనల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ పి ప్రదీప్ 2వ అఢిషనల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, 12వ ఏడి ఎం ఎం కోర్టు బి వి విజయలక్ష్మి, 3వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, 13వ ఏడిఎంఎం కోర్టు ఎం శివకిరణ్, పోలీసు అమరల స్మృతి స్తూపానికి శ్రద్ధాంజలి ఘటించారు. నర్సీపట్నం సబ్ డివిజన్ ఆదనపను ఎస్సీ అదిరాజ్‌సిబగ్ రాణా , డిఎస్పిలు మళ్ళ మహేశ్వరరావు, పి నాగేశ్వరరావు, పరిపాలనా ధికారి బి. శారద ఇన్స్పెక్టర్స్ లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, రవికుమార్, శీను, ఈశ్వరరావు, రామకృష్ణారావు, సతీష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు ఇతర జిల్లా అధికారులు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గజలక్ష్మి అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు

విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవములు 2023 శ్రీ అమ్మవారి దేవస్థానం శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములలో భాగంగా శనివారం శ్రీ దేవి నవరాత్రి మహోత్సవ సంకల్పం మండపారాధన, కలశస్థాపన, సప్తశతి, మహావిద్యా, శ్రీ చక్ర నవావరణార్చన పూజలు మహాలక్ష్మి హోమం జరుపబడింది. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారు శ్రీ గజలక్ష్మి అమ్మవారి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. విశాఖపట్నం వారులుగా కాగా శ్రీ అమ్మవారికి 9రోజులు అలంకరించుటకు పట్టు చీరులు లక్కీ షాపింగ్ మాల్ ,సౌత్ ఇండియా షాపింగ్ మాల్, విశాఖపట్నం సమర్పించారు. నేటి లక్షగాజుల పూజ దాతలు ఆహ్వాన్ కన్‌వెన్షన్ ,అన్నపురెడ్డి రామిరెడ్డి, అనిత , ఆదివారం శ్రీ విజయలక్ష్మి అమ్మవారిగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి శాఖాభారీ పూజ నిర్వహించబడును అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి కె శిరీష ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం ధర్మకర్తలు బి సత్యరూపవాణి, బి వెంకట రత్నం, ఏం ధనలత బి అనురాధ, ఎస్ సతీష్, వి మారుతిప్రసాద్, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ,

## శివాజీ పార్క్ ఆధునికీకరణ పనులు వేగవంతం చేయండి

విశాఖపట్నం అక్టోబర్ 21, ప్రభాతవార్త

విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలోనున్న శివాజీ పార్కు ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు శనివారం ఆయన పర్యవేక్షణ ఇంజనీర్ సత్యనారాయణరాజు 3వ జోనల్ కమిషనర్ విజయలక్ష్మితో కలిసి శివాజీ పార్కును సంర్శించి ఆధునీకరణ పనులను పరిశీలించారు. కమిషనర్ ముందుగా శివాజీ పార్క్ ప్రవేశ ద్వారం ప్లాజా, ఫ్లోరింగ్, పార్కు లోపల సెంట్రల్ రౌండ్ ప్లాజా, ఫౌంటైన్లు చిత్రపతి శివాజీ స్టాట్యూ కలిగిన ఫౌంటైన్ ఓపెన్ ఆంపీ థియేటర్ కొత్త టాయిలెట్ల నిర్మాణం, ఆధునీకరణ పనులను చిల్డ్రన్ ప్లే ఏరియా జిమ్ ఏరియా వాకింగ్ ట్రాక్ ఏరియాలలో జరుగుచున్న మరామత్తు పనులను పరిశీలించారు. అనంతరం పార్కు లోపల అంతా సందర్శించి ప్లే ఏరియాలో ఉన్న అన్ని ఆట పరికరాలకు యోగా ఆవరణకు క్యాంటీన్ ఆవరణలో ఉన్న రూములకు వాటర్ ట్యాంక్ నకు మరామత్తులు చేసి పెయింటింగ్‌లు వేయాలని పార్క్ లోపల అందమైన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని పర్యవేక్షన ఇంజనీర్‌ను కమిషనర్ ఆదేశించారు జివిఎంసీ పరిధిలో 16ఎకరాలతో కూడిన శివాజీ పార్క్ అతి పెద్దదని నిత్యం విశాఖ సందర్శనకు విచ్చేస్తున్న విహార యాత్రికులకు నగర ప్రజలకు ఆహ్లాదంగా ఆకర్షితంగా రంగురంగుల పెయింటింగ్‌లతో చక్కని గ్రాస్‌తో ఆధునిక విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్ది నవంబర్ 15వ తేదీ నాటికి అన్ని పనులను పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్ రత్నాకర్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ జి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## శారీరక దృఢత్వం అవసరం

విశాఖపట్నం అక్టోబర్ 21, ప్రభాతవార్త

జీవీఎంసీ పరధి 59వ వార్డు ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీ అంబేద్కర్ పార్కులో ఐదు లోలతో కోరమండల వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమదైనిందుకు జీవితంలో వ్యాయామాన్ని భాగంగా చేసుకోవాలని అన్నారు. వ్యాయామం చేయడం వలన ఆరోగ్యంగా ఉంటూ ఎన్నో రోగాలను తరిమికొట్టవచ్చునని అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో 59వ వారుడ కార్పొరేటర్ పుర్రె పూర్ణ శ్రీ, వైయస్సార్సీపీ అధ్యక్షులు పుర్రె సురేష్ వార్డు అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ ట్రేడ్ యూనియన్ నాయకులు కలిదిండి బద్రీనాథ్ క్లస్టర్ అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ ట్రేడ్ యూనియన్ నాయకులు కలిదిండి బద్రీనాథ్ క్లస్టర్ అధ్యక్షులు అంగరాంప్రసాద్, సీనియర్ నాయకులు పొట్టి మూర్తి, పెంటారావు, మడగా రమణ, సచివాలయం కన్వీనర్లు అమరావతి , బొబ్బిలి లక్ష్మీ, సరోజ, ఖాన్, భూపి కుంచారావు యూత్ అధ్యక్షులు ప్రసాద్ నాయకులు కాకి గౌరి, జిలాని నరేష్, హరీష్, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఫోటో వుంది 11 అల్లిపురం

## ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

విశాఖపట్నం అక్టోబర్ 21, ప్రభాతవార్త

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వార్డుల్లో ఏర్పాటు చేసిన దేవి విగ్రహాలను శనివారం దర్శించుకుని పూజలు చేశారు. ఈసందర్భంగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ అధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆడారి అన్నారు. 59వ వార్డు గాజువాక డిపో ద్గగర విజయదుర్గ అమ్మవారి ఆలయం ఎక్స్ సర్వీస్ మ్యాన్ కాలనీలో విజయదుర్గ మల్లేశ్వర స్వామి ఆలయం లో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. 61వ వార్డు వెంకన్నపాలెంలో యంగ్ స్టార్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకున్నారు. 60వ వార్డు శ్రీహరిపురంలో దుర్గమాంబ కుంచమాంబ ఆలయాల్లో అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. 63వ వార్డు క్రాంతి నగర్ లో సైనింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. 58వ వార్డులో పిలక వాణిపాలెంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు అదే విధంగా రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. 62వ వార్డు త్రినాధపురంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈకార్యక్రమంలో వివిధ ఆర్డుల కార్పొరేటర్లు కార్యకర్తలు, అధ్యక్షులు, ఇన్చార్జిలు, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనధికార కట్టడంపై కొరడా

-"వార్త ప్రభావం"


గోపాలపట్నం, అక్టోబరు 21, ప్రభాతవార్త:



నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనంపై జివిఎంసి 8వ జోన్ టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝుళిపించారు. 90వ వార్డు బుచ్చిరాజుపాలెం గ్రామం 469 నంబరు సచివాలయం పరిధిలో బిఎ నం. 1086/0520/బి/జెడ్8/బిఇఎం/2023తో నిర్మిస్తున్న భవనంపై శనివారం చర్యలు చేపట్టారు. రహదారిని ఆక్రమిస్తూ నిర్మించిన కట్టడంతో పాటు అదనంగా నిర్మించిన స్లాబును కూల్చివేసారు. "12 అడుగుల రహదారిలో పద్ధతి లేని భవన నిర్మాణం" శీర్షికన 'వార్త'లో వెలువడిన కథనానికి స్పందించిన టౌన్‌ప్లానింగ్ సిబ్బంది దాదాపుగా అదనపు అంతస్తును కూల్చివేసారు. అలాగే రహదారి విస్తరణకు గాను గిఫ్ట్‌డీడ్ ఇచ్చిన స్థలంలో చేపట్టిన కట్టడాన్ని కూడా పాక్షికంగా తొలగించారు. ఈ సంధర్భంగా జోన్ ఎసిపి జయరాం మాట్లాడుతూ జివిఎంసి నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మొత్తం మీద రహదారి విస్తరణకు అడ్డుకట్టగా మారి, అదనపు అంతస్తుతో ట్రాఫిక్ పరంగా మరింత ఇబ్బందులు కలిగించే రీతిన నిర్మితమవుతున్న భవనంపై చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వెలిబుచ్చుతూ ప్రజల పక్షాన నిలిచిన "వార్త"కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## లేళ్ళ కోటేశ్వరరావు, కాకి గోవిందరెడ్డి, లేళ్ళ దిలీప్‌కు వైసిపికి ఎటువంటి సంబంధం లేదు

- పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు వెల్లడి



గాజువాక, అక్టోబర్ 21, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గంకు చెందిన 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు , కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లేళ్ళు దిలీప్ కుమార్‌కు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని జిల్లా వైకాపా అధ్యక్షులు కోలా గురువులు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇక నుంచి వైకాపా పేరు చెప్పుకొని పార్టీ కార్యక్రమాలు నిర్వహించిన, చేపట్టిన వైకాపా తరుపున చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## 24న గింజర్తిలో ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ

రాజవొమ్మంగి, అక్టోబరు 21, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ గింజర్తి గ్రామంలో ఈనెల 24 తేదీన ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని తంటికొండ సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి తెలిపారు. విశ్వహిందూపరిషత్ వారు ఆజంనేయస్వామి విగ్రహాన్ని ఇస్తున్నారని సర్పంచ్ అన్నారు. దసరా రోజున జరిగే విగ్రహ ప్రతిష్ట , పూజాకార్యక్రమాలను గ్రామస్థులు ఐక్యంగా చేసుకుంటున్నామని సర్పంచ్ శుభలక్ష్మి వెల్లడించారు.

## మూడు రోజులు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులే..

రాజవొమ్మంగి, అక్టోబరు 21, ప్రభాతవార్త:

ఈనెల 22 తేదీ ఆదివారం, 23 తేదీ సోమవారం, 24న విజయదశమి సందర్భంగా మూడు రోజులు పాటు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు రావడం విశేషం.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాకారం : గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక,అక్టోబర్ 21,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాకారం అవుతుందని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 87వ వార్డు తిరుమల నగర్ సచివాలయం పరిధిలో 250 మందికి అర్హులకు స్పెషలిస్ట్ డాక్టర్స్ పర్యవేక్షణలో వైద్య సేవలు అందజేశారు. ఉచిత మందులను పంపిణీ చేశారు. అవసరమైన రోగులకు మెరుగైన వైద్యంకోసం పెద్దహాస్పిటల్‌కు సిఫార్సు చేశారు. కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరాన్ని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి విచ్చేసి తన చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష తో పేద ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రతి గడపకు ఉచితంగా వైద్య సేవలు అందజేయడం ద్వారా, ఆరోగ్యాన్ని ప్రజలందరీ హక్కుగ మార్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికు దక్కుతుందని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న ఆలోచనతో రాష్ట్ర ముజ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ శిభిరంలో స్పెషలిస్ట్ డాక్టర్స్ పర్యవేక్షణలో, ఉచితంగా వైద్య సేవలతో పాటు ఉచితంగా మందులు ఇస్తారని అన్నారు. అవసరమైన వారిని పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేసి, ఉచితంగా ప్రభుత్వమే శస్త్ర చికత్సలు చేయిస్తుందని అన్నారు. కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఈ నెల 21 వరకు కొంసాగుతుం దనని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. టోకెన్స్ లేనివారు కూడ నేరుగా శిభిరానికి వచ్చి వైద్య సేవలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ -6 జోనల్ కమీసినర్ పొందూరి సింహాచలం, ఏఎంహెచ్ఓ కిరణ్ కుమార్, 87వ వార్డు ఇంచార్జ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, వై.ఎస్.ఆర్.సి.పీ కోమటి శ్రీనివాస రావు మండల అధ్యక్షులు బొడ్డ గోవింద్, జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, ప్రగడ శ్రీనివాస్, డాక్టర్ శివయ్య, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ద్వాక్రా ఆర్.పీలు, ఏ.ఎన్.ఎంలు, ఆశ వర్కర్స్, వాలంటీర్లు, గృహ సారధులు, తిరుమల్ నగర్ సచివాలయం పరిధిలోని ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురుకి గాయాలు



మాడుగుల అక్టోబర్ 21, ప్రభాతవార్త

రెండు బైకులు ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. మిగిలిన ఇద్దరిని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. మాడుగుల గ్రామానికి చెందిన సులేమాన్ అనే వ్యక్తి ఏం కోడూరు నుంచి మాడుగుల వస్తుండగా, సిహెచ్ కిరణ్, పి జయరాం, కోటేశ్వరరావు అనే యువకులు అదే సమయంలో మరో బైక్‌పై మాడుగుల నుంచి ఎం కోడూరు వైపు వెళ్తున్నారు. సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఈ రెండు బైకులు మాడుగుల ఎం కోడూరు రహదారిలో గల పిరమిడ్ ధ్యాన కేంద్రం సమీపంలో ఢీకొన్నాయి దీంతో నలుగురు కూడా తీవ్రంగా గాయపడటంతో మాడుగుల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యాధికారి డాక్టర్ రామ్ కుమార్ వారికి ప్రథమ చికిత్స నిర్వహించి అత్యవసర చికిత్స విశాఖ అనకాపల్లి ఆసుపత్రులకు తరలించారు.

## పేదలకు వరంగా జగనన్న ఆరోగ్య సురక్ష: ఎంపీపీ గజ్జలకు మణికుమారి

గొలుగొండ, అక్టోబర్ 21, ప్రభాతవార్త



ప్రతి పేదవాడి ఆరోగ్య పరిరక్షణకే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరంగా మారిందని ఎంపీపీ గజ్జలకు మణి కుమారి అన్నారు. పాత మల్లంపేట సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఎంపీపీ గజ్జలకు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మితో కలిసి కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వం చేపట్టిన సంక్షేమంతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా పాటుపడుతుందని ప్రతి పేదవాడికి ఇటువంటి వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిమని అన్నారు. వైద్య బృందం ప్రతి సచివాలయంలో ఒకరోజు మెడికల్ క్యాంపు నిర్వహించి సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాలన్నిటికీ వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందిస్తున్నారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య బృందం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అత్యవసరమైన రోగులకు ఈసీజీ కూడా ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. అలాగే జగనన్న ప్రభుత్వ పథకాలు లోగోను ఏర్పాటు చేసి ప్రదర్శించారు. వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ, ఎంపీడీవో రాజు ఈఓపిఆర్ డి రఘురాం, కార్యదర్శి టీవీ రమణ, సచివాలయ కార్యదర్శి, సహాయ సిబ్బంది ప్రత్యేక వైద్య బృందం సభ్యులు, ఆరోగ్య శాఖ సిబ్బందితోపాటు అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేసి పోషక విలువలు కలిగిన వంటకాలను స్టాల్ ద్వారా ప్రదర్శించారు. అంగన్వాడీ సిబ్బందితోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా చందక గౌరినాయుడు నియామకం

గొలుగొండ, అక్టోబర్ 21, ప్రభాతవార్త



మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా చందక గౌరీ నాయుడు నియమిస్తున్నట్లు జిల్లా పార్టీ అధ్యక్షుడు ద్వారపు రెడ్డి పరమేశ్వర రావు తెలియజేశారు. అల్లూరి పార్కులో ఏర్పాటుచేసిన మండల పార్టీ విస్తృత సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర రావు గౌరీ నాయుడుకి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ ఆశయ సాధనకు ప్రజలు కూడా సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి బిజెపి కార్యకర్తలు సైనికుల పనిచేయాలని, కేడర్ మొత్తం ఎప్పటికప్పుడు ఉత్తేజంగా ముందుకు సాగేలా నడిపించాలని అన్నారు. అనంతరం మండల నూతన అధ్యక్షుడు గౌరీ నాయుడు మాట్లాడుతూ మోదీ పాలన నాకు ఆదర్శం అని, నాకు స్ఫూర్తినింపింది దివంగత నాయకులులో కుల గాంధీ అని అన్నారు. ఆయన చేసిన ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా ఆయన వెంట నడిచి ఆయన చూపిన మార్గాన్నే తాను కూడా అవలంబిస్తున్నట్లు తెలిపారు. నాకు అప్పగించిన బాధ్యతను విధి వంచినా లేకుండా కష్టపడి పార్టీ అభివృద్ధికి పాటుపడతానన్నారు. కార్యకర్తలను, స్థానిక నాయకులను కలుపుకొని పార్టీ ప్రచారాన్ని మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి, నర్సీపట్నం నియోజవర్గ ఇంచార్జ్ బివిఎస్ శర్మ, నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ తమరాన ఎర్రి నాయుడు, అడిగర్ల సంతోష్, బోలెం శివ, మురుకుర్తి అప్పలరాజు, చందర్రావు, అరిమరల రాజు, అల్లూరి జిల్లా పార్టీ కార్యదర్శి స్వప్న కుమారి పాల్గొనగా, గొలుగొండ మండల ప్రధాన కార్యదర్శిగా లోకేష్, శివలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం కేంద్ర కారాగారంలో శంకర్ ఫౌండేషన్ ఉచిత నేత్రవైద్య శిబిరం

పీఎం పాలెం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



సమాజ సేవలో భాగముగా నాయుడుతోటలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, విశాఖపట్నం కేంద్ర కారాగారంలోని ఖైదీలకు ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ వైద్య శిభిరాన్ని కేంద్ర కారాగార సూపరింటెండెంట్ కిశోరె కుమార్ ప్రారంభించారు. శంకర్ ఫౌండేషన్ సమాజానికి చేస్తున్న సేవలను, ప్రజల్లో అంధత్వనివారణకు చేస్తున్న కృషిని కిశోరె కుమార్ కొనియాడారు. శంకర్ ఫౌండేషన్ నుండి డాక్టర్ శక్తీ సర్వరణ్ నేతృత్వములో రత్నంరాజు, లంక శ్రీనివాసు ఉచితనేత్రవైద్య శిభిరాన్ని నిర్వహించారు. 270 మంది ఖైదీలకు కంటి పరీక్షలు నిర్వహించి, 142 మందికి కంటి అద్దాలను ఉచితముగా పంపిణి చేసారు. కేంద్ర కారాగారము తరుపున అసిస్టెంట్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ వెంకటేశ్వరులు, పాల్గొన్నారు.

## వెల్లంకిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

పీఎం పాలెం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



యుపిహెచ్ఐ భీమిలి పరిధిలో గల వెల్లంకిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు సందర్శించి పలు సూచనలు చేశారు. పేషెంట్‌లతో సంబాషించి ఈ జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషలిస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇవి గ్రామీణ ప్రాంతం ఐన భీమిలి ఆరోగ్య కేంద్రం పరిదిలో గల వెల్లంకి మరియు పట్టణ ఆరోగ్య కేంద్రములలో గల 22 సచివాలయాలలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంతంలో ఓపీ సాయంత్రం 06:00 గంటల వరకు 636 మంది, పట్టణ ప్రాంతంలో 5537 మందికి మొత్తం 6173 మందికి వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. పైన చూసిన ఓపీ లో స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు తెలియ చేశారు. ఈ వైద్య శిబిరాల్లో డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, గౌరవ వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, బి.నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పెదబయలు వాలీబాల్ కిట్స్ పంపిణి చేస్తున్న ఎస్ఐ పులి మనోజ్ కుమార్

పెదబయలు అక్టోబర్ 21ప్రభాతవార్త



మండలంలో స్థానిక ఎస్ఐ పులి మనోజ్‌కుమార్ మారుమూల మావోయిస్టు ప్రభావితం ప్రాంతాల్లో నాలుగు రోజులుగా సుడిగాలి పర్యటన చేశారు. మావోయిస్టు ప్రభావితం ప్రాంతలైన గున్న లోవ గుది గుంట, సుజారి, బోరికిపనస గ్రామాలలో సందర్శించి నట్లు శనివారం తెలిపారు. గంజాయి పంట పందించ టం అమ్మడం రవాణా చేయటం చట్టరీత్యా నేరమణి అయాగ్రామాల ప్రజలకు సూచనలు సలహాలు తెలియజేయడం జరిగిందన్నారు. గంజాయి పంటకు బదులుగా వాణిజ్య పంటలు పందించుకొని ఆర్థికంగా లాభపడాలన్నారు. ఆన్లైన్‌లో జరుగుతున్నా మోసలా గూర్చి వివరించడం జరిగిందన్నారు రోడ్డు ప్రమాదాల గురించి మావోయిస్టు ప్రభావితం గ్రామాల్లో అవసరాలు కల్పించడం జరుగుతుం దన్నారు మావోయిస్టులకు ఎవరు సహకరించవద్దని హితావు పలికారు. గ్రామాల్లో పిల్లలు చదువుపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందెల ఉండాలన్నారు. యువతకు క్రీడాలా పట్ల ఆసక్తి కలిగించుటకు వాలిబాల్ కిట్స్ మేడిషన్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు.

## చంద్రబాబునాయుడు అక్రమంగా అరెస్టును ఖండిస్తూ పాదయాత్ర



యలమంచిలి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమంగా అరెస్టును ఖండిస్తూ నిరసనగా, రాష్ట్ర టిడిపిపార్టీ ఆదేశాల మేరకు మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు సూచనలు మేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పిలుపుతో, యలమంచిలి మున్సిపాలిటీ 12వ వార్డ్‌లో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కొలకలూరు విజయబాబు 13 రోజు పాదయాత్ర నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రతినిధి మాజీ జెడ్పి చైర్‌పర్సన్ రాజన నారాయణమ్మ, మహిళచే ఎలమంచిలి మున్సిపాలిటీ 22వ వార్డ్ అగ్రహారం గ్రామంలో శ్రీ దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడు జైల్ నుంచి త్వరగా విడుదల కావాలని ఆయన ఆరోగ్యంగా నిండు నూరేళ్లు ఉండాలని దుర్గా దేవిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, సెక్రెటరీ ఆడారు రమణబాబు, క్లస్టర్ ఇంచార్జ్ ఆడారి ఆదిమూర్తి, బోద్దపు శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ పెయ్యల పద్మ, పండూరి శ్రీను, తప్పెట్ల శ్రీను, బంగారు దేవుడు, మహిళలు గొర్లెనూక రత్నం, మజ్జి మహేశ్వరి, బోదుపు భవాని, పెయ్యల గణేశ్వరి, కొనిశెట్టి రాము, కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు.

## క్రీడలతో యువతకు క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం : ఎం.పి.పి లక్ష్మి

వి.ఆర్.పురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



క్రీడలతో యువతకు జీవితంలో క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం రెండు లభిస్తాయని, వి.ఆర్.పురం ఎం.పి.పి కారం లక్ష్మి పేర్కొన్నారు. దసరా ఉత్సవాలనను పురస్కరించుకొని కొమరం భీమ్ యూత్ ఆధ్వర్యంలో కుంజవారి గూడెం గ్రామంలో రెండు రోజులపాటు వి.ఆర్.పురం, కూనవరం, చింతూరు, ఎటపాక నాలుగు మండలాల స్దాయి వాలీబాల్ పోటీలను శనివారం ఎం.పి.పి కారం లక్ష్మి, ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడారు. దసరా పండుగను పురస్కరించుకొని కొమరం భీమ్ యూత్ ఆధ్వర్యంలో నాలుగు మండలాల స్దాయిలో వాలీబాల్ పోటీలను నిర్వహించటం అభినందనీయమన్నారు. క్రీడల్లో గిరిజన యువతను ప్రోత్సహించటానికి మున్ముందు మరిన్ని క్రీడలను నిర్వహించాలన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.20వేలు, రెండవ బహుమతి రూ.15వేలు, మూడవ బహుమతి రూ.10వేలు చొప్పున నగదు బహుమతి అందివ్వానున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు గ్రామ పెద్దలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## అల్లూరి సమాధులను టూరిజం పార్క్‌గా అభివృద్ధి చేసేందుకు కానరాని చర్యలు

గొలుగొండ, అక్టోబర్ 21, ప్రభాతవార్త



అల్లూరి సమాధులను సందర్శించి టూరిజం పార్క్‌గా అభివృద్ధి చేసేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని ప్రకటించి సంవత్సరాలు గడుస్తున్న దాన్ని ఊసే తేలేదని ఆయన అన్నారు. కనీసం అల్లూరు పార్కులో మొక్కలు సంరక్షించేందుకు నీరు సదుపాయం కూడా లేదని ఆయన విమర్శించారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఆయన తెలిపారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న చింతపల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నేత దుచ్చరి చిట్టిబాబు మాట్లాడుతూ రెండు జిల్లాలకు మధ్యలో ఉన్న అల్లూరి నందనవనం అభివృద్ధిలో ఎక్కడ వేసింది అక్కడే ఉందని అన్నారు. గతంలో చింతకాయల అయ్యన్నపాత్రుడు, మత్స్యరాస మణికుమారి దుంప మేరీ విజయ్ కుమారి హయమములో అల్లూరు పార్కు అభివృద్ధి చేశారే తప్పా ప్రస్తుతం ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆయన అన్నారు. కేంద్ర విశ్వవిద్యాలయానికి గిరిజన బిడ్డలైన గాం గంటం దొర గాం మల్లు దొర పేరును పెట్టాలని ఆ డిమాండ్ చేశారు. ఎటువంటి స్వతంత్ర పోరాటం కోసం పాల్గొనని వారి పేర్లు జిల్లాలకు పెడుతున్నారని అలాంటప్పుడు స్వతంత్రం కోసం పోరాడిన యోధులు పేర్లు పెట్టడానికి ఎందుకు వెనకంజ చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శులు శ్యామల వరలక్ష్మి, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు దొరబాబు జనసేన నాయకులు రేగుబల్ల శివ, అల్లూరి యువజన సంఘం నాయకులు ఆడారి నాగసత్యనారాయణ, శివంగి నాగేశ్వరావు, కోనా సత్యనారాయణ, టీడీపీ నాయకు లోతా భీమరాజు, పోలిశెట్టి జగ్గయ్యదొర, బీజేపీ నాయకులు అరిమెల రాజు, కిరణ్ మష్టారు, లోకులగాంధీ ట్రస్ట్ సభ్యులు, గంటందొర, మల్లు దొర కుటుంబీకుల తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విశ్వవిద్యాలయానికి గాం గంటందొర గాం మల్లు దొర పేర్లు పెట్టకపోతే ఆమరణ నిరాహార దీక్ష

### అల్లూరి సీతారామరాజు యువజన సంఘం జాతీయ అధ్యక్షులు పడాల వీరభద్రరావు

గొలుగొండ, అక్టోబర్ 21, ప్రభాతవార్త

కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయానికి స్వతంత్ర సమరయోధులు అయిన గాం గంటందొర గాం మల్లు దొర పేర్లు పెట్టకపోతే ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమవుతామని అల్లూరి సీతారామరాజు జాతీయ యువజన సంఘం అధ్యక్షులు పడాల వీరభద్రరావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో గల ఏఎల్ పురం అల్లూరి నందనవనములో ఒకరోజు నిరసన దీక్ష చేపట్టారు. కేంద్రం తలపెట్టిన కేంద్ర గిరిజన విశ్వ విద్యాలయానికి గండం దొర, మల్లుదొర పేర్లు పెట్టాలని డిమాండ్తో పార్కులో ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విశ్వవిద్యాలయానికి సమ్మక్క సారక్క పేర్లు పెట్టారని అదేవిధంగా ఇక్కడ కూడా స్వతంత్ర సమరయోధులు పేర్లు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అల్లూరి అనుచరులుగా ఉండి స్వతంత్ర ఉద్యమంలో అల్లూరి వెంట నడిచి వీరోచిత పోరాటాలు చేశారని ఆయన అన్నారు. గాం మల్లు దొర విశాఖపట్నం నుండి మొట్టమొదటిసారిగా పార్లమెంటుకు ఎన్నికయ్యారని ఆయన వాక్చాతుర్యం చూసి అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ అభినందించారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నర్సీపట్నం ఇంచార్జ్ రాజాన సూర్యచంద్ర మాట్లాడుతూ బ్రిటిష్ వారితో పోరాటాలు చేసి అమరులైన వారి పేర్లతో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ముఖ్యంగా గతంలో ఉన్న పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు అల్లూరి జయంతికి వర్ధంతి వచ్చి ఉపన్యాసాలు ఇచ్చి రూ.66 లక్షల నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పి నేటికీ ఒక పైసా కూడా విడుదల చేయలేదన్నారు.

## గిరిజన విద్యార్థులకు బూట్లు పుస్తకాలు పంపిణీ

హుకుంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త



మారుమూల ప్రాంత విద్యార్థులకు నైతిక విలువలతో పాటు స్కిల్ డెవలప్మెంట్ ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించే విధంగా తర్ఫీదు ఇస్తామని వర్క్ ఆఫ్ క్రిస్ట్ మినిస్ట్రీస్ ఫౌండర్ తెలగంజి సాల్మన్ తెలిపారు. శనివారం హుకుంపేట మండలం మత్స్యపురం పంచాయతీ కంబిడిపుట్టు గ్రామంలో మూడు రోజులుగా విబిఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులకు నైతిక విలువలు, విద్యార్థులలో దాగివున్న నైపుణ్య అభివృద్ధి పరచడం అలాగే ఆరోగ్య సూత్రాలు పాటించేటట్టు, విద్యార్థులలో నైపుణ్యవంతమైన క్రీడాకారులుగా తయారు చేయడం కోసం క్రీడలపై వారికి మక్కువ కలిగేటట్టు నేర్పిస్తున్నామన్నారు. అమ్ ఆద్మీ పార్టీ అల్లూరి జిల్లా ఇంఛార్జి మొస్య సుజాత సా స్మన్ ముఖ్య అతిథిగా హాజరై150 మందికి బట్టలు బూట్లు పెన్న పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నుండి తిమోతి దంపతులు సిస్టర్స్ మిల్కీ, మంజుల శ్రీనాథ్, బ్రదర్ సలీం రాజ్ దంపతులు పాస్టర్ అబ్రహం ఇమ్మనుయెల్ సల్మాన్ మహేష్, థామస్ పిల్లల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష పెద్ద భరోసా


హుకుంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త



పేదవాడి ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష పెద్ద భరోసా అని ఎంపీపీ కూడా రాజబాబు, జడ్పిటిసి రేగం మత్స్యలింగం అన్నారు. హుకుంపేట మండలం గూడ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రికి రానటువంటి ఆలోచన మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి రావడం ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. ఆర్థిక బాధలతో అల్లాడుతున్న పేద ప్రజలు చెంత వైద్య సహాయం వెళ్లడం వారికి పెద్ద భరోసాగా మారిందన్నారు. ఈ పథకం ద్వారా ఎంతటి జబ్బుకైనా అయ్యే ఖర్చు ప్రభుత్వం భరించి వారిని పూర్తి ఆరోగ్యవంతులుగా తయారు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న ఈ జగనన్న ఆరోగ్య సురక్ష క్రమానికి పేద ప్రజలు తండోపతండాలుగా వచ్చి వైది సహాయం పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రతి పేదవాడు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు సిబ్బంది ఏర్పాటుచేసిన చిరుధాన్యాల వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఒంటుబుప్రియాంక. జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు ఒంటూబు శ్యా ముల్, వైసిపి మండల అధ్యక్షులు జమ్మలకొండ బాబు, స్థానిక సర్పంచ్ కంబిడి సరోజ, మీడియా కన్వీనర్ కే కోటిబాబు, ప్రాజెక్ట్ అధికారి బాలచంద్రామణి దేవి, మర్రి సీతమ్మ, కే లక్ష్మమ్మ, జ్ఞాన ప్రకాష్ వైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## హరిహరపుత్ర మోటార్ యూనియన్ ఆధ్వర్యంలో అనసంతర్పణ

పెదబయలు, అక్టోబర్ 21, ప్రభాతవార్త



పెదబయలు మండలకేంద్రలో దుర్గగుడి వద్ద హరిహరపుత్ర మోటార్ యూని యన్ ఆధ్వర్యంలో అనసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గాంధీ నగర్ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం



పీఎం పాలెం,అక్టోబర్ 21, ప్రభాతవార్త

యుపిహెచ్‌సి అంబేద్కర్ కోలనీ పరిధిలో గల గాంధీ నగర్ సచివాలయంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు సందర్శించి పలు సూచనలు చేశారు. పేషెంట్లతో సంభాషించి ఈ జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషలిస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇది గ్రామీణ ప్రాంత ఐన సొంట్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కణమాం, రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల అయినాడ, మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో గల 23 సచివాలయాలలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంతం 2 కేంద్రములలో ఓపీ సొంట్యంలో 6గంటల వరకు 953 మంది, పట్టణ ప్రాంతంలో 5540 మందికి మొత్తం 6493 మందికి వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. పైన చూపిన ఓపీలో స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు తెలియచేశారు. ఈ వైద్య శిబిరాల్లో డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, గౌరవ వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, బి.నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు

### అమ్మవారిని దర్శించుకున్న జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి

పీఎం పాలెం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవములు ఏడవ రోజు శోభకృత్ నామ సంవత్సరం ఆశ్వయుజ శుద్ధ సప్తమి అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ముందుగా అమ్మవారి విరాట్‌కు పంచామృత సుగంధ ద్రవ్యాల అభిషేకం, జలాభిషేకములు జరిపించడం జరిగింది. అనంతరం అమ్మవారిని శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా అలంకరించడం జరిగింది. అనంతరం లక్ష కుంకుమార్చనలు నీరాజన మంత్రపుష్పం ప్రసాదాలు వితరణ చేయడం జరిగింది. సూర్య నమస్కారాలు, ఖడ్గ మాలా హోమం, నీరాజన మంత్రపుష్పం, మొదలగు కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరిప్రసాద్ శర్మ, మూర్తి శర్మ తదితరులు నిర్వహించారు. చంద్రంపాలెం వాస్తవ్యులు రామ లక్ష్మణులు లారీ ఓనర్స్ పిల్లా లక్ష్మణ, లక్ష్మి, పిల్లా వెంకటరమణ వరలక్ష్మి మరియు కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో ఆలయంలో ప్రసాదాలు ఏర్పాటు చేసి భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. సాయంత్రం కుంకుమార్చనలు నీరాజన మంత్రపుష్పం, పురాణ ఇతిహాసములు నుండి స్వస్తుల మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. జివిఎంసి జోన్ 2 కమీషనర్ కనక మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, ఆలయ కమిటీ ప్రతినిధులు కమీషనర్‌ని శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటం ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిల్లా చంద్రశేఖర్, కమిటీ ప్రతినిధులు పిల్లా సూరిబాబు, ఎస్.ఎన్.మూర్తి, పి.వి.జి.అప్పారావు, నాగోతి తాతారావు, పిల్లా శ్రీనివాసరావు, దుక్క వరం, పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, గూడేల రాజు, పిల్లా సన్యాసిరావు, దుర్గాసి సోంబాబు, యస్.ఆర్.బాబు, కేశవకుర్తి అప్పారావు, పిల్లా రమణ, పిల్లా రాజు, మరుపిల్లి ఆనంద్, బంక వాసు, నాగోతి అప్పలరాజు, పిల్లా శ్రీను చంద్రంపాలెం గ్రామ పెద్దలు మీస రామారావు, బి.సత్యనారాయణ, జగుపిల్లి నాని, పిల్లా సత్యనారాయణ ఆలయ ముఖ్య సభ్యులు పిల్లా పోతరాజు, జగుపిల్లి అప్పారావు, పిల్లా వెంకటరమణ, పిల్లా అప్పన్న, పోతిన వెంకట రమణ, గరె రామారావు, పిల్లా లక్ష్మణ పాత్రుడు, మరుపిల్లి బుల్లిబాబు, ఎస్.రమేష్, సతీష్, ఎస్.శ్రీను, పిల్లా శ్రీను, కనకరావు, పి.రాంబాబు, అమ్మవారి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## డొంకరాయిలో అమరులైన పోలీసులకు ఘన నివాళులు



మోతుగూడెం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

డొంకరాయి గ్రామంలో ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో విధి నిర్వహణలో అనువులు బాసి అమరులైన పోలీసులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎఫ్/42 సి.ఆర్.పి.ఎఫ్ కంపెనీ పోలీసులు స్టేషన్ సిబ్బంది పోలీసు అమరవీరులకు జోహార్లు అంటూ పోలీస్ స్టేషన్ నుండి మార్కెట్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎస్సై శివ కుమార్ మాట్లాడుతూ పగలు రాత్రి ఎండా వాన లెక్క చేయకుండా విధి నిర్వహణ చేసే వారు ఒక్క పోలీసులు మాత్రమే అని అన్నారు. దేశ భద్రత కోసం ప్రజల శాంతి భద్రతలతో జీవించేలా విధి నిర్వహణ చేస్తున్నారని అలాంటి సమయంలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి త్యాగం చేసిన త్యాగమూర్తులని అలాంటి వారికి ఘన నివాళులు అర్పించటం ప్రతి ఒక్కరు బాధ్యతని అన్నారు. వారి సేవలను గుర్తు చేసుకుని, వారి పథమును స్మరించుకుంటూ విధి నిర్వహణలో ముందుకు పోవాలని సూచించారు. హెడ్ కానిస్టేబుల్ కళ్యాణ్ కానిస్టేబుల్స్ శ్రీను నరేష్ సుధాకర్, పోసియ్య ఎఫ్/42 సి.ఆర్.పి.ఎఫ్ కంపెనీ సిబ్బందితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త



డ్వాక్రా మహిళల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర గణేష్ అన్నారు. శనివారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద స్వయం (గ్రూపు సభ్యులు) ఏర్పాటు చేసిన డ్వాక్రా ఉత్పత్తుల స్టాల్స్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ స్టాల్స్ ఏర్పాటు ద్వారా నెలకు రూ.20వేల ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. మహిళలకు ఆర్థిక చేయూత అందించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ ముందుందని పేర్కొన్నారు. డ్వాక్రా సభ్యుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అసరా, చేయూత పథకాలు ప్రవేశపెట్టి డ్వాక్రా మహిళలకు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో జయరాం, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ కోడేపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మెప్మా పీడీ సరోజిని, కౌన్సిలర్లు వీరమదినేని జగదీశ్వరి, సిరసపల్లి నాని, వైఎస్సార్ సిపి మున్సిపల్ అధ్యక్షులు ఏకా శివ, వైసిపి నాయకులు యాదగిరి శేషు, మల్ల గణేష్, జిల్లా వైసిపి యూత్ కార్యదర్శి కన్నూరు నాయుడు, డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సారా తయారీ కేంద్రాలపై ఆకస్మిక దాడులు.. 20 వేల బెల్లం ఊట ధ్వంసం

పాడేరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ ఆదేశాలు మేరకు, పాడేరు ఆదనపు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ డిపిజి రాజు ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్‌మెంట్ ఇన్స్పెక్టర్, పాడేరు సెబ్ స్టేషన్ సిబ్బంది, జిల్లా టాస్క్ ఫోర్స్ సిబ్బంది, పెదబయలు పోలీసులు, ఏపీ స్పెషల్ సిబ్బంది కొరాపుట్టు జిల్లా పోలీసులు కలిసి కోరాపుట్టు జిల్లా పరిధిలో ఉన్న ఒండ్రుగెడ్డ, సుడుబు గ్రామాల్లో సారా తయారీ కేంద్రాలపై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 20 వేల బెల్లం ఊటను, బెల్లం డిమ్ములు, అమ్మోనియాను ధ్వంసం చేసినట్లు పాడేరు సెబ్ సిఐ సంతోష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎన్ఫోర్స్ సూపరింటెండెంట్ డిపిజి రాజు మాట్లాడుతూ దాడి పండుగ సందర్భంగా అక్రమ సారా నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సారా తయారు చేసినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ ఎన్ఫోర్స్ సూపరింటెండెంట్ డిపిజి రాజు హెచ్చరించారు.

## నేడు భారీ అన్నదానం



మాధవధార, అక్టోబర్ 21, ప్రభాతవార్త

మాధవధార, సీతన్నార్గార్డెన్స్‌లో శ్రీ గాయత్రీదేవి శ్రీ కనకమహాలక్ష్మి శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా 22న ఆదివారం ఎనిమిదవ రోజు మధ్యాహ్నం గం.12ల నుండి అన్నసమారాధన (నారాయణ సేవ) ఈ అన్నదానంలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించాలని టిడిపి సీనియర్ నేత, ఆలయ ధర్మకర్త సనపల కీర్తి తెలిపారు. అమ్మవారికి రోజు అర్చకులు సుబ్రహ్మణ్య శర్మచే పూజలు నిర్వహించబడుతున్నాయి. ఈ పూజల్లో భాగంగా పలువురు భక్తులు అమ్మవారికి జలాభిషేకాలు, కుంకుమార్చనలు జరుగుతున్నాయి. భక్తులకు రోజు తీర్థప్రసాదాలు అందచేస్తున్నట్లుగా ఆలయ ధర్మకర్త సనపల కీర్తి తెలిపారు.

## ఐహెచ్ఆర్ఎఐ రాష్ట్ర కార్యదర్శి సనపల అన్నాజీరావుకు ఘన సన్మానం

మాధవధార, అక్టోబర్ 21, ప్రభాతవార్త



విశాఖపట్నంలోని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఐడీఎల్ ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల (శ్రీశయన) కార్పొరేషన్ చైర్మన్ నియామించబడిన విశ్రాంత తహశీల్దార్, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి డిపి దేవ్ అలాగే అఖిలభారత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమింపబడిన ఐహెచ్ఆర్ఎఐ రాష్ట్ర కార్యదర్శి సనపల అన్నాజీరావుని రాష్ట్ర అధ్యక్షులు పి.రామమోహన రావు ఆధ్వర్యంలో ఘనంగా పౌర సన్మానం జరిగినది. ఈ సందర్భంగా వారి ఇరువురు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘానికి అందించిన సేవలను కొనియాడారు. నూతన హోదాలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మరింత కృషి చేస్తారని మానవ హక్కుల పరిరక్షణకు మరింతగా పాటుపడతారని రామ మోహన్ రావు ఆకాంక్షించారు. ప్రముఖులు డిపి దేవ్, అన్నాజీ రావు సమాజ సేవ విశిష్టతను గురించి కొనియాడారు. అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, మహిళా, యువజన విభాగం నాయకులు, రాష్ట్ర దళిత సేన అధ్యక్షులు, దళితరత్న పి.పెంటారావు, భారత రెవెన్యూ సర్వీసెస్ విశ్రాంత అధికారి కె.రామారావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంతాల శ్రీనివాసరావు, స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీనివాసరావు, ఇతర ప్రముఖులు, మానవ హక్కుల సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## జగన్ పాలనలో వైద్య విప్లవం: పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు,అక్టోబర్21,ప్రభాతవార్త



జగన్ పాలనలో వైద్య విప్లవం వచ్చిందని, పేదలందరికీ పల్లె పల్లెల్లోనూ మెరుగైన వైద్యం అందుతుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్య లక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండలం సింగర్భ సచివాలయం పరిధిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడారు. ఇలాంటి ఒక కార్యక్రమం గతంలో ఎప్పుడూ జరగలేదని భాగ్యలక్ష్మి పునరుద్ఘాటించారు. వారం రోజులు ముందే వాలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది మీ ఇంటికి వచ్చి ఎవరెవరు ఏ వ్యాధులతో బాధపడుతున్నారో వివరాలను సేకరించి ఏ రోజు మీకు వైద్య శిబిరం ఉంటుందని వివరాలను తెలియజేసిన విషయం అవునా? కాదా? అని ఆరా తీశారు. ప్రజలందరూ ఆరోగ్య దృష్ట్యా ప్రభుత్వం ఈ అద్భుత కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని చెప్పారు. వైద్య శిబిరంలో ఏడు రకాల వ్యాధులకు ఉచిత పరీక్షలు, మందులు ఇస్తున్నట్లుగా తెలిపారు. వైద్యులు ఇచ్చే మందులను తప్పనిసరిగా మీ ఆరోగ్య సిబ్బంది సహకారంతో వాడాలని సూచించారు. ఈ వైద్య శిబిరాల్లో పాల్గొన్న వైద్యులు ఇచ్చిన నివేదిక ప్రకారం చాలామంది బిపి అధికంగా ఉన్నవారు గుర్తించడం జరుగుతుందని నివేదిక ఇచ్చినట్లుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నివేదిక ఆధారంగా ప్రతి ఒక్కరూ ఆహారపు నియమాలు మార్చాలని సూచించారు. మనం రోజువారి వ్యవసాయ పనులు చేసుకుంటే తప్ప పూట గడవని పరిస్థితులను అటువంటి యజమాని అనారోగ్యానికి గురైతే కుటుంబ పరిస్థితి ఇబ్బంది కరంగా ఉంటుందని దయచేసి ఆరోగ్య సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలని చెప్పారు. ఆరోగ్య సిబ్బంది అంతా కూడా వారి పరిధిలో ఎవరైతే వైద్య శిబిరానికి హాజరయ్యారో వారికి మందులు ఉపయోగించుకునే విధానంపై అవగాహన పరిచి దాన్ని ఫాలోఅప్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇంత గొప్పటి అవకాశాన్నిచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి గిరిజనులందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. మనకి ఆరోగ్యం బాగాకపోతే హాస్పిటల్ కి వెళ్తే తప్ప వైద్యమందని పరిస్థితి నుంచి ఈరోజు మన ఊరికే మన పంచాయతీకి డాక్టర్లు వచ్చి వైద్యం చేస్తున్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైసీసీ శిబిరంలో 600 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వీరందరికీ కోర్సును వాడేలా ఆరోగ్య సిబ్బంది అవగాహన పరచాల్సి ఉందన్నారు. సింగర్భ సర్పంచ్ మసాడి కొండమ్మ, స్థానిక ఎంపిటిసి పాంగి లక్ష్మి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాంగి రామకృష్ణ, సచివా లయం కన్వీనర్లు సూర్య ప్రకాష్ నాయుడు, పాంగి చిట్టిబాబు, మసాడి గంగరాజు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు సురభంగి రామకృష్ణ, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర, సొలభం ఎంపీటీసీ కూడా చిన్నారావు, గెమ్మిలి సర్పంచ్ సీదరి కొండబాబు, కే కోడపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు మాతే వెంకటరమణ, కోరాపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు మసాడి పెద్ద బాలన్న, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కామేశ్వరరావు, సిప్ప అర్జున్, కొండబాబు, ఉపసర్పంచ్ జల్లి మాధవి, పరదాని విజయ, వార్డు సభ్యులు చెర్రీకి శ్రావణి, జల్లి విజయ, కిమిడి చిన్నబ్బాయి, పాంగి చిట్టచారి, వంతల సుబ్బారావు, వైద్యులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## నవంబరు 15న ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయండి

### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.లోకనాధం

పాడేరు,అక్టోబర్21,ప్రభాతవార్త



నవంబరు 15న ప్రజారక్షణ భేరి బహిరంగ సభ విజయవాడలో జరగనుందని, ఈ సభకు సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతారని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాధం తెలిపారు. ఈ మేరకు ఆయన పాడేరులో సీపీఎం జిల్లా సమావేశంలో అయన మాట్లాడుతూ గిరిజన ప్రాంత సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిందని, కాఫీ రైతుల బకాయిలు, ఉపాధి హామీ, రోడ్డు, రవాణా సౌకర్యాలు లేక ఇప్పటికీ గిరిజనులు డోలిమోతతో ఆసుపత్రికి చేరుతున్నారని అన్నారు. జగన్నన్న సురక్ష పేరుతో ప్రచారం తప్ప గిరిజనులకు వైద్యం అందటం లేదని, గిరిజన అభివృద్ధి కుంటుపడిందని దుయ్యబట్టారు. రాష్ట్రానికి అనేక ద్రోహం చేసిన బీజేపీని టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు వంత పాడటం మానేసి రాష్ట్రం హక్కుల కోసం బీజేపీని నిలదీయాలనీ, లేకపోతే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తిరగబడతారని, వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ప్రజలు ఒడిస్తారని అన్నారు. అక్టోబరు 3వ వారంలో రాష్ట్రంలోని మూడు ప్రాంతాల నుండి మూడు జాతాలు షెడ్యూలు అక్టోబరు 30న గిరిజన ప్రాంతాలను కలుపుతూ బయలుదేరే జాతా సీతంపేటలో ప్రారంభమవుతుందని తెలిపారు. అదే రోజున కర్నూలు జిల్లా ఆదోనిలో మరోజాతా రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, పల్నాడు తదితర వెనుకబడిన ప్రాంతాలను కలుపుతూ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. నవంబరు 2న ఉత్తరాంధ్ర పారిశ్రామిక ప్రాంతాలను కలుపుతూ 3వ జాతా శ్రీకాకుళం జిల్లా మందసలో ప్రారంభమవుతుందని వివరించారు. ఈ మూడు జాతాల ముగింపు సందర్భంగా నవంబరు 15న విజయవాడలో బసవపున్నయ్య స్టేడియంలో భారీ బహిరంగ సభ జరగనుందని వివరించారు. అసమానతలు లేని అభివృద్ధి కోసం జరిగే ప్రజారక్షణ భేరి జాతాలు, బహిరంగ సభకు ప్రజలు పెద్దయెత్తున గిరిజన ప్రజలు తరలి రావాలని కోరారు.

### పోలీసు శాఖలో అవినీతిపై చర్యలు తీసుకోవాలి....

జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స మాట్లాడుతూ పోలీసు శాఖలో 36.53 కోట్ల అవినీతి, అధికారులకు, రాజకీయ నాయకులకు మధ్య అక్రమ అనుబంధాన్ని తెలియజేస్తున్నది. అవినీతిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. ఈ చలానాల పేరుతో ఆటో డ్రైవర్లు, వాహన వినియోగదార్ల ముక్కుపిండి, వేదింపులకు గురి చేసి వసూలు చేసిన మొత్తం అవినీతిపాలు కావడం గర్హనీయం. ప్రభుత్వం ఇప్పటికైనా చలానా వేధింపులు ఆపాలి. గత ప్రభుత్వ హయాంలోనే గరిష్టంగా 2 కోట్లు విలువైన టెండరును ఒక్క రూపాయికే ఆ కంపెనీ టెండరు దాఖలు చేయడం, దానిని పోలీసు శాఖ నమ్మడం, వైసిపి ప్రభుత్వం ఆ కాంట్రాక్టుకు కొనసాగించడం ఆశ్చర్యంగా ఉంది. 2018 నుండి ఇప్పటి వరకు చలానాల ద్వారా వసూలైన సొమ్ము వేరే ఖాతాల్లోకి మళ్ళినా గుర్తించలేకపోవడం, ఆడిట్ నిర్వహణ లోపం ఉందని పోలీసు శాఖ ప్రకటించడం, అవినీతి దృష్టికి వచ్చినా వెంటనే స్పందించకపోవడం బాధ్యతారాహిత్యం. రాష్ట్ర ప్రభుత్వం దోషులపై వెంటనే చర్యలు తీసుకోవాలి. ఆటో డ్రైవర్లు, వాహన వినియోగదారులపై చలానా వేదింపులు ఆపాలని సిపిఐ(ఎం) పార్టీ డిమాండ్ చేస్తున్నారు.సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, నాయకులు బోనంగి చిన్నయ్య పడల్, పోతురాజు, సుందర్ రావు, లక్కు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ మండల కార్యవర్గ సభ్యులు ప్రత్యేక సమావేశం

పెదబయలు,అక్టోబర్ 21, ప్రభాతవార్త



పెదబయలు మండలం వైఎస్సార్సీపీ మండలపార్టీ అధ్యక్షులు వంతాల ఆనందరావు ఆధ్వర్యంలో వైస్సార్సీపీ మండల కార్యవర్గ సభ్యులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి చెట్టి వినయ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి రాష్ట్రలో వైస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత మారుమూల గ్రామాలు సైతం రోడ్లు సౌకరం కల్పించడం జరిగింది. మరీ ముఖ్యం అరకువాలీ శాసనసభ్యులు చెట్టిపాల్గుణ గెలిచిన తరువాత అధికాశాతం అభిరుది జరిగిందన్నారు. రోడ్లు మంచినీటి సౌకర్యలు నాడు-నేడు ద్వారా పాఠశాల భవనాలు ఆసుపత్రి భవనలు ప్రజా ఆరోగ్యం అలానే సంఘ సేమ్మం ఫలాలు అమ్మావోడి రైతు భరోసా ఆసరా చేయూత వంటి అనేక పథకాలు అందిస్తూనే ఒకపక్క అభిరుద్ది జరుగుతుందన్నారు. రాబోయే సర్వత్రిక ఎన్నికల్లో మళ్లీ వైస్సార్సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు. రాష్ట్రంలో మరిన్ని అభిరుద్ది జరగాలంటే మళ్ళీ జగన్ మోహనరెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలి ఇక్కడ మళ్లీ చెట్టి. పాల్గుణ ఎంఎల్ఏ అవ్వాలని అందుకు నాయకులు అంతా ఇప్పటినుండి సంయుక్తం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పీటీసీ కూడ. బొంజుబాబు రాష్ట్రకార్యదర్శి జె. సూర్యనారాయణ మాజీసర్పంచ్ వానెలాభ సన్యాసివైస్ ఎంపీపీ కోరా రాజుబాబు సర్పంచులు నాయకులు మాజీ ఎంపీపీ సలాంగి ఉమమేశ్వరావు రుడాకోట సర్పంచ్ కాతారి సురేష్ కుమార్ సీకారి సర్పంచ్ గులేల్లి కృష్ణారావు గోమంగి మాజీ సర్పంచ్ పాంగి సింహాచలం పెదకొడపల్లి ఎంపీటీసీ పాంగి అప్పారావు వైస్సార్సీపీ మండల కన్వీనర్ కొర్రా కనకరాజు జెసిఎస్ కన్వినర్ గంపరాయి అజయ్ కుమార్ కుంతుర్ల సర్పంచ్ వంతాల చినరావు మాజీ జడ్పీటీసీ సభ్యులు కొంటా సూర్యనారాయణ మార్కెట్ డైరెక్టర్ రసగులేలా ధనలక్ష్మి కొమ్మ బాలరాజు కోఆపరేషన్ చైర్మన్ గంపరాయి వెంకయ్య కూడ అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపు పేరుతో దోపిడి.. పెంచిన చార్జీలు వెంటనే తగ్గించాలి

మాధవధార, అక్టోబర్ 21, ప్రభాతవార్త

గత సంవత్సరం కరెంట్ చార్జీలు స్లాబులు మార్చడం ద్వారా విద్యుత్ చార్జీలు పెంచి రూ.1400 కోట్లు ప్రజల నుండి వసూలు చేసారు. 2014వ సంవత్సరంలో వాడుకున్న కరెంటుకు మళ్లీయూనిట్ కు 20 పైసలు, 2021 మేనెలతో వాడిన యూనిట్‌కు మరో 20 పైసలు, 2023 ఏప్రిల్‌లో వాడిన కరెంటుకు యూనిట్ కు 40 పైసలు కలిపి మొత్తం 80 పైసలు భారం మోపారు. వాడుకున్న కరెంట్ యూనిట్ చార్జీలతోపాటు ట్రు అప్ చార్జీలు, ఇందన సర్దుబాటు చారీలు అదనపు వసూలు చేస్తున్నారు. విద్యుత్ వినియోగదారుల నుండి ప్రతి సంవత్సరం రు.10,405 కోట్లు వసూలు చేస్తున్నారు. డిస్కంలకు అనుమతించిన చార్జీలను వాస్తవంగా చేసిన వ్యయానికి మద్య వ్యత్యాసాన్ని ట్రూట్రిప్ క్రింద డిస్కంలు వసూలు చేస్తాయి. దేశీయ బొగ్గు కొరత వుందనీ 10 శాతం విదేశీ బొగ్గు కొనుగోలు చేస్తున్నందున అదనపు ఇందన చార్జీలు వసూలు చేస్తున్నారు.యూనిట్‌కు 2,3 రూపాయలకు కొనవలసిన విద్యుత్తును బహిరంగ మార్కెట్‌లో రూ.10 నుండి 20కు కొంటున్నారు. ఇప్పుడు ప్రతి ఇంటికి షాపులకు స్మార్ట్ మీటర్లు పెట్టాలని ప్రభుత్వం ఆలోచనంతో వుంది. ప్రతి కనెక్షన్ పైన ఖర్చు రూ.13 వేలు వుంటుంది. ఈ వ్యవస్థను మొత్తం అదానికి కాంట్రాక్టు ఇస్తున్నారు. అందుకు వినియోగదారుని నుండి నెలకు 120 నుండి 150 రూపాయల వరకు 10 సంవత్సరాలు వసూలు చేస్తారు. ముందు సొమ్ము చెల్లించి కరంట్ వినియో గించు కొనే ప్రీ పెయిడ్ పద్దతి ప్రవేశ పెడతారు. మరల ట్రూ అప్ క్రింద 7200 కోట్లు వసూలుకు డిస్కంలు ప్రతిపాదనలు పంపాయి. దీనివలన వినియోగదారునికి యూనిట్‌కు రూ.1.10 పైసలు చొప్పన చార్జి పడుతుంది. బడా పారిశ్రామిక వేత్తలకు తక్కువ ధరకు విద్యుత్తు మరియు రాయితీలు ఇస్తోంది ప్రభుత్వం మరోవైపు మాత్రం ప్రజల పైన భారాన్ని మోపుతోంది ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలపై పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలి. అదాని కంపెనీ కు ఇస్తున్న రాయితీలను ప్రభుత్వం విరమించుకోవాలని ట్రూ ఆఫ్ చార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీలు నిలిపి వేయాలని స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన విరమించుకోవాలని టి.శ్రీరామమూర్తి, రాష్ట్ర కన్వీనర్, భారత నాస్తిక సమాజం (భా.నా.స), ఆంధ్రప్రదేశ్ డిమాండ్ చేశారు.

## మూలవలసలో వైద్య శిబిరం



పాచిపెంట, అక్టోబర్ 21 ప్రభాతవార్త

పద్మాపురం పంచాయతీ సచివాలయ పరిధిలో గల మూల వలస గిరిజన గ్రామంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఆయుస్మాన్ భవ హెల్త్ మేళ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించినట్టు వైద్య సిబ్బంది ఎస్ఎంలు రామలమ్మ, బోడమ్మ, ఎం.ఎల్.హెచ్.పి రత్నకుమారిలు తెలిపారు. వైద్య శిబిరానికి ముందు గ్రామంలో సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బంది గ్రామస్తులు కోరారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ నీటిని మరిగించి చల్లార్చి నీరు తాగాలని తెలిపారు. వైద్య శిబిరంలో 18 మందికి తనిఖీలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశాలు సిహెచ్‌డబ్ల్యులు పాల్గొన్నారు.

## కొత్తవలస స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పరిధిలో దాడులు

కొత్తవలస, అక్టోబర్ 21 ప్రభాతవార్త



కొత్తవలస స్పెషల్ ఎన్ఫోర్సెంట్ బ్యూరో పరిధిలో ఎక్సైజ్ నేరములకై ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.రాజేశ్వరి ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా కొత్తవలస మండలంలో గల మంగళపాలెంల గ్రామంలో కల్ల శ్యామ్‌కుమార్ అనే వ్యక్తి వద్ద ఆరు అక్రమ మద్యం సీసాలు గుర్తించి సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి ఆరు మద్యం సీసాలను సీజ్ చేయడం జరిగింఇ. దాడుల్లో ఇ.ఎస్.ఐ సి.హ పి.నరేంద్రకుమార్, ఇ.సి సి.హెచ్.సంతోషికుమార్, ఇ.సి జి.మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యూజర్ ఛార్జీల వసూళ్లపై కమీషనర్ సీరియస్ వార్నింగ్

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

నగరంలో యూజర్ చార్జీల వసూళ్ళపై నగరపాలకసంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. యూజర్ చార్జీల వసూళ్ళు మందకొడిగా సాగడం పట్ల వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నగరపాలక సంస్థ పరిధిలోని యూజర్ చార్జీల వసూళ్ళపై శానిటేషన్, ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో శుక్రవారం సాయంత్రం గూగుల్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూజర్‌చార్జీల వసూళ్ళపై సెక్రటరీలకు దశ, నిర్దేశం చేశారు. సచివాలయాల వారీగా యూజర్ చార్జీల వసూళ్ళపై సమీక్షించిన ఆయన యూజర్ చార్జీల వసూళ్ళలో నిర్లక్ష్యం వహించిన సెక్రటరీలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పనితీరు మార్చుకోవాలని, నిర్దేశించిన లక్ష్యాలను వసూళ్ళుచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. నగరంలో ప్రతీ నెల యాభై లక్షల రూపాయల మేరకు యూజర్ ఛార్జీలు వసూలు కావాల్సి ఉండగా 22 లక్షల రూపాయలకు మించి వసూలు కావడం లేదు. దీంతో డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఎప్పటికప్పుడు వసూళ్లపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక నగరపాలక సంస్థ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తుంది. అయినప్పటికీ పన్నుల వసూళ్ళలో ఆశించిన మేరకు ప్రగతి కనిపించడం లేదు. రాష్ట్రంలోని మిగతా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో యూజర్ చార్జ్జీల వసూళ్లు ముమ్మరంగా జరుగుతున్నా విజయనగరం నగరపాలక సంస్థలో మందకొడిగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పన్నుల వసూళ్లపై గూగుల్‌మీట్ నిర్వహించిన కమీషనర్ శ్రీరాములునాయుడు ప్రతీ శానిటేషన్ సెక్రటరీ ఖచ్చితంగా నిర్దేశించిన మేరకు యూజర్ చార్జీలను వసూలు చేయాల్సిందేనని ఆదేశించారు.

## అన్న సమారాధన గొప్ప పుణ్య కార్యక్రమం

### జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త



అన్నిదానాల కంటే అన్నదానం గొప్ప కార్యక్రమ మని జనసేననేత గురాన అయ్యలు అన్నారు. ఆది వారం బీసీ కాలనీలో దేవినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గురాన అయ్యలు మాట్లా డుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. ప్రతీ ఒక్కరూ భక్తిభావం అలవర్చుకుని సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు. సనాతన ధరా ్మన్ని, మానవతా విలువలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. యువకులు మంచి మార్గంలో నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ కాలనీ దేవీనవరాత్రుల కమిటీ సభ్యులు, పట్టణ జనసైనికులు ఎల్.రవితేజ, అడబాల వెంకటేష్, నాయుడు, వజ్రపు నవీన్‌కుమార్, ఎం.పవన్‌కుమార్, పృద్వీబార్గవ్, కె.సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు కట్టకపోతే రద్దు చేయండి

### వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్

విజయనగరం, కార్పొరేషన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త



మంజూరైన ఇల్లు కట్టుకోకపోతే రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. అవసరమైతే పట్టాలను రద్దు చేస్తామని చెప్పారు. కొంతమంది లబ్దిదారులు పునాదులు వేసి వదిలేశారని, పని ఆపేస్తే అది ఎస్టేజ్‌లో ఉన్నా రద్దు చేస్తామని స్పష్టం చేశారు. రద్దు చేసిన ఇళ్లను అర్హులకు అందజేయాలని సూచించారు. ఎంపిడిఒలు, ఎంఇఒలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, వార్డు ఎమినిటిస్ సెక్రటరీలతో శనివారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగనన్న ఇళ్ల నిర్మాణం, ప్రాధాన్యత భవనాలు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షించారు. ఆయా మండలాల ప్రగతిపై ప్రశ్నించారు. వారం వారం లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. నవంబర్ నాటికి మంజూరైన ఇళ్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణానికి ముందుకురాని లబ్దిదారుల ఇళ్లను, ఇళ్ల పట్టాలను కూడా రద్దు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమినిటీ సెక్రటరీలు ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షించి ప్రతిరోజూ ప్రగతిని నమోదు చేయాలన్నారు. జగనన్న కాలనీలో విద్యుత్, తాగునీటి సరఫరాపై దృష్టి సారించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈఓ రాజకుమార్, డిపిఒ నిర్మలాదేవి, హౌసింగ్ పి.డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రామభద్రపురం పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

రామభద్రపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రామభద్రపురం మండల పోలీసులు ర్యాలీని నిర్వహించారు. ఇందులో సిఐ తిరుమలరావు ఎస్.ఐ బి.సురేంద్ర నాయుడు సిబ్బంది పాల్గొన్నారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసులకు ఘనంగా నివాళులు అర్పించారు. వారి సేవలను గుర్తు చేసుకున్నారు. పోలీస్ అమరవీరులకు జోహార్లు అని నినాదం చేశారు.

## భవానీ ఆలయం వద్ద ఘనంగా అగ్ని గుండం కార్యక్రమం

శృంగవరపుకోట, అక్టోబర్ 21 ప్రభాతవార్త



దుర్గా నవరాత్రుల వేడుకల్లో భాగంగా మండలంలోని భవానీనగర్ గ్రామంలో భవానీ మాత ఆలయం వద్ద రాత్రి అగ్నిగుండం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అగ్ని గుండం నిప్పులపై పలువురు భవానీ మాలాధరణ ధరించిన స్వాములు నడిచి అమ్మవారి భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు పలు గ్రామాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముందు ఉదయం నుంచి భవానీమాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కార్యక్రమం అనంతరం భవానీ స్వాములకు కైంకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు, ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఒబ్బిన సత్యనారాయణ, లోక్‌సత్తా నాయకులు కాంద్రేగుల ప్రసాద్, మండలంలో ఉన్న పలువురు భవానీ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం



గరుగుబిల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మన టిటిడిఎస్ ట్రస్టు వైస్ మేనేజింగ్ ట్రస్టీ పొట్నూరు గౌరీ శంకరరావు ఆలయ అభివృద్ధికి గతంలో ప్రకటించిన విధంగా కుటుంబ సమేతంగా ఈ రోజు లక్ష రూపాయలు క్యాష్ రూపంలో విరాళం అందించారు. గౌరీ శంకరరావు లావణ్య వారి అబ్బాయి హర్షవర్ధన్‌తో పాటు ఈ కార్యక్రమంలో ఎండోమెంటు చైర్మన్ సత్యనారాయణ, ట్రస్టీ సింహచలం నాయుడు, అక్టిస్ ట్రస్టీ సత్యం మాస్టారు, బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, పకీరునాయుడు, అప్పారావు పాల్గొన్నారు.

## మళ్ళీ ఎమ్మెల్యేగా కడుబండినే స్పష్టం చేసిన వై.వి సుబ్బారెడ్డి



లక్కవరపుకోట, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మళ్ళీ కడుబండి శ్రీనివాసరావుకే అవకాశం ఇస్తున్నట్లు వైసిపి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి మాటలతో స్పష్టమైంది. ఎల్.కోటలో శనివారం జరిగిన ఎస్.కోట నియోజవర్గ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న వై.వి సుబ్బారెడ్డి ప్రభుత్వ పనితీరుపై అనెక విషయాలు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర్గ లీడర్ల అందరూ కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కలిసికట్టుగా పని చేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దీంతో మళ్ళీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కడుబండినే ఉంచుతారనేది స్పష్టమైంది. నియోజకవర్గంలో నిత్యం పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే కడుబండి కొన్ని గ్రూప్ రాజకీయాల కారణంగా వచ్చే ఎన్నికల్లో ఇక్కడ కొత్త అభ్యర్థి వస్తారనే ప్రచారం జోరందుకుంది. ఈ తరుణంలో పార్టీ ముఖ్య నాయకులు వై.ఎస్.జగన్‌కి బంధువు అయిన వైవి సుబ్బారెడ్డి మాటల్లో కడుబండిని సమర్థించేలా జిల్లా నియోజకవర్గ ముఖ్య నాయకుల సమోంలో కొన్ని మాటలు రావడంతో మళ్ళీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కడుబండి ఉంటారని స్పష్టం అవుతుంది. దీంతో వైసిపిలో ఎమ్మెల్యే అభ్యర్థిత్వంపై ఉన్న సందిగ్ధం తొలిగినట్లే దీంతో ఎమ్మెల్యే మద్దతు దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా మృదు స్వభావి కల్మషం లేని వ్యక్తిగా ఎమ్మెల్యేకి ప్రజల్లో గుర్తింపు ఉంది.

## అదనపు కోర్టు, సబ్ కోర్టులు మంజూరు చేయాలి

సాలూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో గత 60 ఏళ్ళుగా కేవలం ఒక జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు అలాగే మొదటి తరగతి, మేజిస్ట్రేట్ కోర్టు మాత్రమే ఉన్నాయని అందువల్ల కేసులు పెండింగ్‌లో ఉండిపోతున్నాయని కాబట్టి అద నపు సబ్ కోర్టులు మంజూరు చేయాలని డిప్యూటీ సీఎం పీడక రాజన్నదొరకు శనివారం బార్ కౌన్సిల్ అద్యక్షుడు తాడ్డి తిరుపతిరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విజ్ఞాపనపత్రం అందజేశారు. అనంతరం తిరుపతిరావు మాట్లాడుతూ అదనపు కోర్టులు లేనందున ఇప్పటికే రెండు వేల 72 కేసులు పెండింగ్‌లో ఉండిపోయాయని అందువల్ల అదనపు కోర్టులు ఉంటే ఈ సమస్య పరిష్కారమవుతుం దన్నారు. హైకోర్టు ప్రదాన న్యాయమూర్తి ఇంకా జస్టిస్ మానవేంద్రనాద్‌రాయ్, జస్టిస్ ఎం.దుర్గా ప్రసాదరావు, పోర్టోలియా జడ్జి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, సస్టిస్ బి.వి.ఎల్.ఎస్.చక్రవర్తి, జస్టిస్ డి.వెంకటరమణ, రిజిస్టార్ అడ్మిని స్ట్రేటివ్ వారిని కలిసి ఈ సమస్య వారి దృష్టికి వెళ్ళి విజ్ఞాపన పత్రాలు అందజేశామని అందరూ సాను కూలంగా స్పందించాలని తెలిపారు. జనరల్ సైఎక్రటరీ బి.శ్రీనివాసరావు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించండి

వేపాడ, అక్టోబర్ 21 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం పశువులకు ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నందున రైతులందరూ వారి పశువులకు సకాలంలో వేయించుకోవాలని చినగుడిపాల గ్రామ సర్పంచ్ బోజంకి రామునాయుడు కోరారు. శనివారం చినగుడిపాలం, బోజంకివానిపాలెం గ్రామాలలో పశు సంవర్ధకశాఖ ద్వారా ఏర్పాటు చేసిన శిబిరాలను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్డాడుతూ పశువైద్య సిబ్బంది సూచనలు సలహాలు పాటించి రైతులంతా వారి పశు సంపదను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. లంపి స్కిన్ వ్యాధి సోకిన పశువులకు పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందని వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే రైతులు ముందుగా రైతు భరోసా కేంద్రం సిబ్బందికి తెలియజేయాలని ఆయన కోరారు. కాగా శనివారం నిర్వహించిన శిబిరాల ద్వారా 200 పశువులకు లంబపిస్కిన్ వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు స్థానిక గోపాలమిత్ర బి.సింహాద్రప్పడు తెలిపారు. ఈ కార్యక్రమంలో బానాది, కుమ్మపల్లి, ఎ.హెచ్‌ఎలు సతీష/, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలి

నెల్లిమర్ల, అక్టోబర్ 21 ప్రభాతవార్త



టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని కోరుకుంటున్నట్లు ఆ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి అన్నారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో ఆయనకు మనోధైర్యం కల్పించాలని కోరుకుంటూ టీడీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వనజాక్షి ఆధ్వర్యంలో నెల్లిమర్లలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అర్చనలు చేశారు. అర్చకులు నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. ఈ సందర్భంగా వనజాక్షి మాట్లాడుతూ జగన్ రాజకీయ కుట్రలకుఉ చంద్రబాబు బలి అయ్యారని విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో తమ సత్తా ఏంటో చూపిస్తామని ఆమె స్పష్టం చేశారు. సీఎం జగన్ తీరుపై రాష్ట్ర ప్రజల పెదవి విరుస్తున్నారని అన్నారు. జగన్ ఓటుతో బుద్ది చెప్పేందుకు ప్రజల సిద్దంగా ఉన్నారన్నారు. చంద్రబాబు అతి త్వరలోనే వుడుదల అవుతారని నిర్ధోషిగా బయటకు వస్తారని ఆమె ఆకాంక్ష వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో వనజాక్షితో పాటు టీడీపీ నగర పంచాయతీ అధ్యక్షురాలు బైరెడ్డి లీలావతి, జిల్లా కార్యదర్శి లెంక హైమావతి, జిల్లా అధికార ప్రతినిధి కింతాడ కళావతి, క్రిస్టియన్ విభాగం రాష్ట్ర కార్యదర్శి చీకటి సుహాసిని, నియోజవర్గ మహిళా విభాగం ప్రదాన కార్యదర్శి కోట్ల సునీత, నెల్లిమర్ల నగర పంచాయతీ కౌన్సిలర్లు మజ్జి అన్నపూర్ణ సర్వ రామలక్ష్మి పార్టీ నాయకులురాలు పొడుగు కృష్ణవేణి, వీపు మీనాక్షి చందక గౌరి తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో పట్టుబడ్డ కోడి పందెం రాయుళ్ళు

గుర్ల, అక్టోబర్ 21 ప్రభాతవార్త



మండలంలో అచ్యుతాపురం సంతలో ఉదయం కోడి పందెం ఆడుతున్న వారిపై ఎస్.ఐ హరిబాబు నాయకుడు తమ సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకున్నారు. ఎస్.ఐ అందించిన వివరాలు మేరకు తమ కున్న సమాచారం మేరకు చుక్క సంత సమీపంలో గుమిగూడి కోళ్ళు పందాలు నిర్వహించకుండా ఎస్.ఐ తన సిబ్బందితో నిర్వహించిన దాడిలో ఆరుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి ఐదు పందెం కోళ్ళు 2350 రూపాయిుల నగదును స్వాదీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ దాడిలో ఎస్.ఐతో పాటు సిబ్బంది కూడా ఉన్నారు.

## సిపిఎస్ రద్దు చేయాలి



బొబ్బిలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

బొబ్బిలి డివిజన్ కేంద్రంలో నరవధిక నిరహారదీక్షను పెన్షనర్లు సంఘం రాష్ట్ర నాయకుఉలర రైతు రామమూర్తి ప్రారంభించారు. ఈ నిరసన కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా మహాధ్య క్షుడు ప్రసన్నకుమార్, యుటిఎఫ్ నాయకులు శశిభూషణ్‌రావు, అజయ్‌కుమార్, బి.శ్రీనివాసరావు, ఎ.శ్రీనివాసరావు, లక్ష్మణరావు, రాదాకృష్ణ, సంతోష్ వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## గార కుటుంబానికి ఎమ్మెల్యే బొత్స పరామర్శ

గజపతినగరం, అక్టోబర్ 21 ప్రభాతవార్త



రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన ముచ్చర్ల మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు గార పెంటయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య శనివారం పరామర్శించారు. ముచ్చర్ల గ్రామంలోని పెంటయ్య స్వగృహానికి వెళ్ళి ఆయన భార్య సూరమ్మ, కుమారుడు శ్రీనులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పెంటయ్య మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. పెంటయ్య కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందన్నారు. ఆయన వెంట జడ్పీటీసీ గార తవుడు, వైకాపా నాయకులు పాల్నూరు రమేష్‌కుమార్ ఉన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## వనకాబడిలో బాబుతో నేను సైతం కార్యక్రమం

గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని మారుమూల పంచాయతీ కేంద్రమైన వనకాబడిలో శనివారం కురుపాం నియోజకవర్గ టీటీపీ ఇన్‌చార్జితో తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో బాబుతో నేను సైతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామంలోని ఇంటింటికి వెళ్ళి ఇన్‌చార్జి జగదీశ్వరి టీడీపీ శ్రేణులు బాబు అక్రమ అరెస్టుపై ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్శనలో ఇన్‌చార్జి జగదీశ్వరికి టీడీపీ నాయకులకు గ్రామస్తులు స్వాగతిస్తూ కుంకుమ తిలకాలు దిద్ది హారుతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ మహిళా ప్రదాన కార్యదర్శి వెంపటాపు భారతి, మండల పార్టీ ప్రదాన కార్యదర్శి పోలూరు శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జి కిల్లక దాసు, యూనిట్ ఇన్‌చార్జి సోమారావు, టీడీపీ నాయకులు అడ్డాకులు సురేష్, తాడంగి రామారావు దర్మారావు, సీతారాం సుందర్‌రావు, అనంత్, త్రినాద్, చిట్టిబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష

దత్తిరాజేరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని రాజుల రామచంద్రపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 462 మందికి ఆరోగ్య తనిఖీలు చేసే ఉచితంగా మందులను అందజేశారు. స్పెషలిస్టు సునీల్‌కుమార్ జనరల్ ఎండి సతీష్‌రెడ్డి మెడికల్ ఆఫీసర్ స్రవంతి సతీష్‌కుమార్ వైద్య సేవలో ప్రజలకు వైద్యం అందించారు. ప్రజలందరూ వాళ్లకున్నటువంటి సమస్యలు డాక్టర్లు చూపించి వైద్యం చేయించుకున్నారు. 8 మందిని మెరుగైన వైద్యం కోసం నెట్‌వర్క్ ఆసుపత్రి పంపించారు. ఆరోగ్యశ్రీ యాప్ ద్వాఆర ఆన్‌లైన్ చేసుకోవాలని తెలిపారు. కంటి సమస్యలు ఉన్నవారికి కంటి వైద్యం చేసి ఉచితంగా కళ్లద్దాఆలను అందించారు. ఈ కార్యక్రమంలో డి.విగిరిబాబు, శ్రీనివాసరావు, సర్పంచ్ బేత శ్రీదేవి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అమరవీరులు సంస్మరణ దినోత్సవం

పార్వతీపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త



సమాజ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటి అన్నారు. శనివారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి జిల్లా ఎస్పీతో పాటు కలెక్టర్ నిశాంత్‌కుమార్ హాజరై నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్ దేశ భద్రకు ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు వీరులను స్మరించుకుంటూ ప్రతి సంవతసరం అక్టోబర్ 21న అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. శత్రుదేశాల నుంచి దేశాన్ని కాపాడే వారు వీర జవానులైతే దేశంలో శాంతి భద్రతలను రక్షించే బాధ్యత పోలీసు బలగాలు తీసుకుని దేశానికి విన ఈథతమైన సేవలందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, అడిషనల్ ఎస్పీ డాక్టర్ ఓ దిలీప్‌కిరణ్, డిఎసీపలు, ఎస్.ఐలు ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎఎంసి మాజ చైర్మన్ వైకాపా నేతల మీసాల

గరివిడి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

పేదల ముంగిటకే మెరుగైన ప్రభుత్వ వైద్యం జగన్మోహన్‌రెడ్డి సర్కార్ అందిస్తుందని వైకాపా నాయకులు, ఎఎంసి మాజీ చైర్మన్ ఎంపిపి ప్రతినిధి మీసాల విశ్వేశ్వరరావు అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం గరివిడి మండలం కొండ దాడి గ్రామంలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పేదల పక్షపాత ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమన్నారు. పేద ప్రజల జీవితాల్లో ఆరోగ్య వెలుగులు అందివ్వడమే వైకాపా ప్రభుత్వ ఆశయమన్నారు. జగనన్న మంచి చేశారు. చేస్తున్నారని ఆయన పేర్కొంటూ ప్రజలంతా జగన్మోహన్‌రెడ్డికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఎలకల అప్పలనాయుడు, జిఆర్సీ జగదీష్, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ వైసీపీ పాలనలో సంతోషంగా ఉన్నారు

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా సమస్యలకు మోక్షం : శాసనసభాపతి తమ్మినేని సీతారాం



ఆమదాలవలస, అక్టోబర్ 21 ప్రభాతవార్త

భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సుస్థిరం గా సుభిక్షంగా ఉంచే శక్తి ఒక్క జగన్మోహన్‌రెడ్డికే మాత్రమే ఉందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం పొందూరు మండలం రాపాక పంచాయతీ పరిధిలోని రాపాక మరియు వావిలపల్లిపేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు అందిన ప్రభుత్వ లబ్ధిని సచివాలయ సిబ్బందితో కలిసి వివరించారు. ఎవరికైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే గ్రామ సచివాలయంను సంప్రదించాలని సూచించారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. పలువురు అపరిష్కారం కాని సమస్యలను స్పీకర్ దృష్టికి తీసుకు వచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కటే వాటిని పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించేందుకు అఖిలాంధ్ర ప్రజానీకం సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న ప్రభుత్వ పథకాల లబ్ధిని కలిగే ప్రయోజనాలను వివరించే బాధ్యత ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్తపై ఉందన్నారు. గత నాలుగు ఏళ్లలో మండలంలో ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధిని ప్రజానీకం ముందు ఉంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందన్నారు. పథకాల అమలులో మరింత సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించడమే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి సకాలంలో ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి నాగేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్‌కుమార్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బాడాన సునీల్, సర్పంచ్ కొంచాడ గిరి, పిఏసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, వైస్ ఎంపీపీ ప్రతినిధి వండన సూరపునాయుడు, ఎంపీటీసీ రమణమ్మ, తదితర వైసీపీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వాడివేడిగా మేజర్ పంచాయతీ సర్వసభ్యసమావేశం

టెక్కలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

టెక్కలి మేజర్ పంచాయతీ సర్వసభ్య సమావేశం శనివారం వాడివేడిగా సాగింది. సమావేశం ప్రారంభం నుంచి పలువురు సభ్యులు మాట్లాడుతూ మేజర్‌పంచాయతీ పరిధిలోని వార్డుల్లో తమయకు కనీస సమాచారం లేకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నారని ఇది ఎంత వరకు సమంజసమని వార్డు మెంబర్ తోట లోకేష్, సువ్వారి రాజేశ్వరరావులతో పాటు పలువురు వార్డు సభ్యులు ప్రశ్నించారు. పంచాయతీలో అధికార వ్యక్తుల పెత్తనం అధికమవుతుందని సభ్యులు ధ్వజమెత్తారు.

22-10Pg 9cheli :Layout 1 10/22/23 12:01 AM Page 1



# సంప్రదాయాల పండుగ సద్దుల బతుకమ్మ

**బతుకమ్మ** అంటేనే ఆడబిడ్డలను గౌరవించుకునేటటువంటి తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేది. ఆచార వ్యవహారాలను కనుమరుగుకాకుండాచేసేంది. ఐక్యతను పెంచేటటువంటి జీవన విధానాన్ని అలవాటుచేసేది. కుటుంబ సంబంధాలను తెలిపే జీవన విధానం నుండి వచ్చిన అచ్చ తెలుగువారి పండుగ బతుకమ్మ. ఇది ప్రకృతి పర్యావరణానికి సంబంధించిన పండుగ. సహజసౌందర్యానికి ప్రతిక బతుకమ్మ అలంకరణ ఎంత కళాత్మకంగా ఉంటుందో అంత శ్రమతో కూడుకుని ఉన్నదే. బతుకమ్మను పేర్చుడానికి పిల్లలు, పెద్దలు, ఆడమ, మగ అందరూ కష్టపడాల్సిందే పూలమీదపూలు పెట్టి వరుస మీద వరుస పెట్టి ఎత్తుయిన బతుకమ్మను తయారుచేస్తారు. ప్రతియేటా బతుకమ్మ పండుగ వస్తోందంటే చాలు ఇప్పుడు బతుకమ్మ చరిత్రను సంబంధించి ఏటేటా పదుసంఖ్యల్లో పాటలు విడుదలవుతున్నాయి. అక్కాచెల్లెలను హుషారెత్తిస్తున్నాయి.

## సద్దుల బతుకమ్మకు నివేదించే నైవేద్యాలు

సద్దుల బతుకమ్మరోజు ఐదు రకాల సద్దులను నైవేద్యంగా పెడతారు. అందుకే ఇది 'సద్దుల బతుకమ్మ'. దద్దోజనం, చింతపండుపులిహోర, నిమ్మకాయ పులిహోర, కొబ్బరన్నం నువ్వులన్నం, పల్లీలు, నువ్వులు, కొబ్బరి పుట్లాను పొడిచేసి అన్నంతో కలుపుతారు. బియ్యప్పిండితోగాని సజ్జపిడితోగాని రొట్టెలుకాలుస్తారు. వేడివేడి రొట్టెలకు పంచదార లేదా బెల్లంకలిపి దంచుతారు. ఈ పొడిని ముద్దలు చేస్తారు. వీటిని 'మలిజముద్దలు' అంటారు. మలిజముద్దలు, పొడుల సద్ది, పెరుగుసద్ది పులిహోరతో కలిపి మొత్తం ఐదు నుంచి తొమ్మిది రకాల సద్దులను నైవేద్యంగా ఇస్తారు.





బతుకమ్మను తొమ్మిది రోజులు తొమ్మిది రకాల నైవేద్యాలు నివేదించి సత్తుపిండి, సలివిడి, మలిద ముద్దలను ప్రసాదంగా పెట్టి ఊరి చెరువుల్లోకి సాగనంపుతారు. ఆడుతూ పాడుతూ సాగే బతుకమ్మను నీళ్లలోకి సాగనంపేముందు గౌరమ్మగా భావిస్తూ పూజచేస్తారు. గంగమ్మ చెంతకు గౌరమ్మను సాగనంపుతారు. ఈ సద్దుల బతుకమ్మ ఆటతో అలిసినవారికి శక్తి, ఆనందం ఇచ్చేందుకు రుచికే కాకుండా బలానికి కూడా ప్రాధాన్యతనిస్తారు. సద్దుల బతుకమ్మను సాగనంపడమంటే ఆడబిడ్డను అత్తారింటికి సాగనంపడమే ఉన్నంతకాలం ప్రేమతో చూసు కొన్న అమ్మాయిని/కూతురిని అత్తగారింటికి పంపించే క్రమంలో తల్లిదండ్రులు ఎన్నో జాగ్రత్తలు తీసుకొని, బుద్ధిమాటలు చెప్పి పంపిస్తారో 9 రోజులు బతుకమ్మ ఆడి సద్దుల బతుకమ్మనాడు అంత ప్రేమతో గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చడమే సద్దుల బతుకమ్మ ఉత్సవం. సద్దుల బతుకమ్మ తెలంగాణకు ఒక 'ఐకాన్' తెలంగాణ ప్రభుత్వం తరపున రాష్ట్రా భాషా సాంస్కృతిక శాఖ బతుకమ్మ సంబురాలు వేడుకను నిర్వహించే బాద్యతను తీసుకుంటుంది. ఎల్.బి.స్టేడియం మహిళలతో నిండిపోతుంది. టాంక్‌బండ్ పట్టచాల నంతగా మారుతుంది. వాగులు, చెరువులు నిండిపోతాయి. గడిచినపోయిన ఎనిమిది రోజుల మాదిరిగా కాకుండా చివరి రోజయిన సద్దుల బతుకమ్మనాడు ప్రతి ఒక్కరూ పోటీపడి పూలను సేకరించి పెద్ద పెద్ద బతుకమ్మలను పేరుస్తారు. నగరాల్లో ఎంతయినా తక్కువేకానీ గ్రామాల్లోఅయితే తంగేడు. గునుగు, అల్లి, తామరలు ఎన్నో రకాల పూలు లభిస్తాయి. ఇవేకాకుండా ఈ మధ్య కాలంలో టేకుపూలతో బతుకమ్మలను పేరుస్తున్నారు. వీటితో పేర్చడంవల్ల బతుకమ్మలు బరువు తక్కువగా ఉంటాయి. చాలా పెద్దగా/ఎత్తుగా కనిపిస్తాయి. నగరాల్లోనయితే సద్దుల బతుకమ్మను పేర్చడంకోసమని వందల రూపాయలు ఖర్చుచేసి పూలుకొంటారు. సదుల బతుకమ్మను తెలుగురాష్ట్రంల్లో (ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం)నే కాకుండా విదేశాల్లో కూడా పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. విదేశాల్లో ఉండేవారంతా దగ్గర దగ్గరగా ఉన్నవారు ఒక్కచోటకుచేరుకుని సద్దుల బతుకమ్మను ఎంతో ఘనంగా నిర్వహిస్తూ తెలుగువారి గొప్పతనాన్ని, భారదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెబుతున్నారు. (ప్రభుత్వం కూడా రాష్ట్ర పండుగలుగా గుర్తించి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నాయి. ఇలాంటి ఆచార వ్యహారాలను మరిచిపోకుండా ఉండాలంటే మనముందు తరాలవారికి సంస్కృతి, సంప్రదాయాల గురించి చక్కగా అర్థమయ్యే విధంగా చెప్పడం ప్రతి ఒక్కరి బాధ్యతగానే భావించాలి. లేకుంటే చరిత్రలో కొంతకాలానికి కనుమరుగైపోతాయి. బతుకమ్మను తొమ్మిది రోజులు కూడా కలిసి ఆడతారు. కానీ చివరి రోజయినటువంటి సద్దుల బతుకమ్మ రోజు మాత్రం అందరూ కలిసి ఒకే దగ్గరకు చేరి ఊరంతా చెర్వు గట్లుకు చేరుకుని బతుకమ్మను ఆటాపాటలతో ఆడుతుంటే అక్కడ ఒక ఉత్సవ వాతావరణం కన్పిస్తుంది. ఎవరికున్నంతలోవారు ఖరీదయిన చీరలు, నగలు వేసుకొని ఆడుతుంటే చూడటానికి కళ్లుచాలవు. స్త్రీలందరూ మైమరచి పోయి ఎంతో ఉత్సామంతో, కోలాలు వేస్తూ పాటలను పాడుతారు. ఇప్పుడు డిజేలు పెట్టి బతుకమ్మలు ఆడుతున్నారు. సద్దుల బతుకమ్మకు సంబంధించి



పాటలే ప్రాణం. సద్దులరోజు అందరి బతుకమ్మలు ఒకదగ్గరపెట్టి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతారు. బతుకమ్మ పాటలన్నీ కూడా ప్రజల జీవనాన్ని గురించి చెప్పేవే. తరువాత నీటిలో బతుకమ్మను వేస్తూ వెళ్లిరా అమ్మా మళ్లి సంవత్సరం రా అంటూ వేస్తారు. తరువాత మహిళాలందరు ఒక్కరికి ఒక్కరు తాము బతుకమ్మతో తెచ్చిన ప్రసాదాలు పంచుకుంటారు. అవి తింటూ వారి వారి ఇంట్లోకి చేరుకుంటారు.

**- సుమశ్రీ**

## నేటి దుర్గమ్మ

# శ్రీ దుర్గాదేవి అలంకారం



" విద్యుద్దామ సమప్రభాం మృగపతి స్కంధస్థితాం భీషణాం
కన్యాభిః కరవాలఖేట విలద్దస్తా భిరాసేవితాం!
హసైశ్చక్రగదాసిఖేట విసిఖాంశ్చావం గుణం తర్జనీం
బిభ్రాణా మనలాత్మికాం శశిధరాం దుర్గాం త్రినేత్రాం భజే "

దసరా నవరాత్రులలో అష్టమి తిధిన దుర్గతులను నివారించే మహాశక్తి స్వరూపంగా అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిస్తుంది. ఈ అవతారంలో అమ్మ దుర్గముడనే రాక్షసుడ్ని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయి. పంచప్రకృతి మహాస్వరూపాల్లో దుర్గా రూపం మొదటిది. భవబంధాలలో చిక్కుకున్న మానవుడిని ఈ మాత అనుగ్రహించి మోక్షాని న్న ప్రసాదిస్తుంది. కోటి సూర్యప్రభలతో వెలిగొందే అమ్మను అర్చిస్తే అర్చిస్తే శత్రుబాధలు నశిస్తాయి. విజయం కలుగుతుంది. దుర్గతుల నుండి రక్షించే తల్లిగా దుర్గమ్మను వేదవిధులు కీర్తిస్తారు. సకల గ్రహ బాధలు దుర్గమ్మ నామాన్ని జపిస్తే తొలగిపోతాయి. ఆరాధకులకు దుర్గదేవి అమ్మవారు శీఘ్ర అనుగ్రహకారిణి.

**అలంకారం :** అమ్మవారిని ఎరుపు వర్ణంతో కూడిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం :** "ఓం దుం దుర్గాయైనమః" అనే మంత్రాన్ని 108 సార్లు పఠించాలి. దుర్గా, లలిత అష్టోత్తరాలు పఠించాలి.

**నివేదన :** అమ్మవారికి పులగాన్నం నివేదన చేయాలి. ఎర్రనిబట్టలు పెట్టి, ఎర్రని అక్షతలు, ఎర్రని పుష్పాలతో దుర్గాసూక్తం పారాయణం చేస్తూ అమ్మవారిని పూజించాలి.

–భట్టిప్రోలు నటరాజకుమార్, **ప్రభాతవార్త, విజయవాడ**

## తంగేడు పూల శిఖరం

తెలంగాణ పువ్వై పూసినావమ్మ
తంగేడు పూలై తారాడవమ్మ
ముద్దబంతులై మురిసిపోవమ్మ
గునుగు పూలై గుబాళించవమ్మ
సీతజడ పూలై సిద్ధించ్చవమ్మ
కట్ల పూలై తళుకించవమ్మ!
రుద్రాక్ష పూలై రంజిల్లవ్వమ్మ
గుమ్మడి పూలతో గౌరమ్మవమ్మ !
బొడ్డెమ్మ ప్రాణమై బతుకునివ్వమ్మ
వర్ణాల పూలతో శిఖరమైనావమ్మ
పడతులు పేర్చే పసిడి బతుకమ్మ
భక్తితో స్తుతించి కొలిచెదమమ్మ !
డప్పు చప్పుళ్ళతో కదలిరావమ్మ
ఊరు వాడల్లో ఉప్పొంగిపోవమ్మ
ఆడబిడ్డలు నీతో ఆడిపాడేరమ్మ
సద్దుల బతుకమ్మవై సాగి సుఖ
సంతోషాలను చేకూర్చవమ్మ !!!

- బోనగిరి పాండురంగ



# నారీ శక్తికి చిహ్నాం !

**ఒడిశాలో అమ్మవారిని శక్తికీ**, పోరాటతత్వానికీ చిహ్నంగా కొలుస్తారు. సాధారణంగా నవరాత్రులు, విజయదశమి కలిపి పదిరోజుల వేడుకలుంటాయి. కానీ కొన్ని చోట్ల మూలాష్టమి పేరుతో నవరాత్రులకు ఏడు రోజుల ముందే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. పదిచేతులున్న అమ్మవారితోపాటు వినాయకుడు, సుబ్రహ్మణ్యేశ్వరుడి విగ్రహాలను కొలువుదీరుస్తారు. షష్ఠి అంటే ఆ రోజు అమ్మాయిలు చేతులకు గోరింటాకు పెడతారు. ఎవరి చేతులకు ఏ డిజైన్ పెట్టుకున్నారు. ఎంత బాగా పండింది అని చూసుకుంటారట. నూరిన గోరింటాకుకే ప్రాధాన్యమిస్తారు. దేవుడి గదిని శుభ్రం చేసి, తలుపులు, ఇల్లంతా సిందూరపు బొట్లు పెడతారు. ఏడు, ఏనిమిది, తొమ్మిది రోజులను మహాసప్తమి, దుర్గాష్టమీ, మహానవమి పేరుతో నిర్వహించుకుంటారు. అష్టమినాడు అమ్మవారి ఆయుధాలకు ప్రత్యేక పూజలు చేస్తారు. నవమినాడు అమ్మవారి విజయానికి గుర్తుగా సంబరాలు జరుపుకొంటారు. దశమినాడు ఇళ్లను రంగుల కాగితాలు, తోరణాలతో అలంకరించి, వాహనాలు, పుస్తకాలు, సంగీత వాద్యాలకు పూజలు నిర్వహిస్తారు. తీయని పెరుగుని అమ్మవారికి సమర్పిస్తారు. పెళ్లైన ఆడవారు ఠాకూర్ బోరోన్, దేవీ భరణ్ పేరుతో కుంకుమ పూజలు చేసి, అమ్మవారిని సాగనంపుతారు. తర్వాత సిందూర్ కేళా, సిందూర్ దాన్ పేరుతో ముత్తయిదువులకు నుదుటిన, చెంపలకు కుంకుమ పూస్తారు. గాజులు స్వీట్లు పంచిపెడతారు. ఇలా చేస్తే ఇంటిల్లిపాదికీ శుభం కలగడంతోపాటు కలకాలం సౌభాగ్యం నిలుస్తుందని వారి నమ్మకమట. అంతేకాదు చుట్టుపక్కల వాళ్లతో సత్సంబంధాలు పెరపడమూ ఈ ఆటలో భాగంగా చెబుతారు. ❑

# రక్తం వృద్ధి కావాలంటే..

గోధుమ సంబంధిత వస్తువుల ద్వారా ఐరన్ తగినంత స్థాయిలో మనం పొందవచ్చును. తాజా ఆకుకూరలయిన తోటకూర, బచ్చలికూర, గోంగూర మొదలైన వాటిలో కూడా ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. రక్తం వృద్ధి కావడానికి ఐరన్ ఉపకరిస్తుంది. కాయగూరల్లో అంటే క్యాబేజీ, కేరట్, బీట్‌రూట్, టమాటాలలో ఐరన్ సమృద్ధిగా ఉంది. ఫలాల విషయానికి వస్తే ద్రాక్ష, యాపిల్‌లలో ఐరన్ బాగా లభిస్తుంది. తరుచూ ద్రాక్ష, యాపిల్ తీసుకుంటే రక్తహీనతతో బాధపడేవారు దాని నుండి ఉపశమనం పొందవచ్చును. రోజువారీ తీసుకునే ఆహారాలైన పాలు, గ్రుడ్లు, వెన్నల ద్వారా ప్రొటీనులను పుష్కలంగా పొందవచ్చును. ఐరన్‌తో పాటు, కాపర్ కూడ హిమోగ్లోబిన్ నిర్మాణంలో పాలు పంచుకుంటుంది. కాబట్టి మన బాడీకి కావలసిన రాగిని కూడా సహజమైన ఆహారాల ద్వారా సమకూర్చు కోవాలి. మంచినీరు త్రాగేందుకు రాగిపాత్రలను వాడటం మంచిది. విటమిన్ బి అనీమియాను తగ్గించేందుకు దోహదపడుతుంది. జంతువుల నుంచి లభించే ప్రొటీన్ యుక్తమైన కిడ్నీలు, లివర్ ద్వారా బి12ను అధికంగా పొందే అవకాశముంది. బీట్‌రూట్‌ను ప్రతిరోజు క్రమం తప్పకుండా తినగలిగితే రక్తం వృద్ధి అవుతుంది. బీట్‌రూట్ తరుచూ తీసుకునే వారిలో ఐరన్‌లోపం ఉండదు. ఎర్ర రక్తకణాలు లెక్కకు మించి ఎక్కువ గా ఉత్పత్తి అవడానికి తద్వారా బాడీలోని అన్ని టిష్యూ లకు



## చెలి చిట్కా

పాలతొరక దళసరిగా కట్టాలనుకుంటే.. చిల్లుల పళ్లెం పాల గిన్నెపై వేస్తే.. సరిపోతుంది. తోడు పెట్టడానికి బాగుంటుంది.



## ఉయ్యాలో, ఉయ్యాలో ..



.కోసలాధీశుడు ఉయ్యాలో - దశరథ నాముండు ఉయ్యాలో
కొండ కోనలు దాటి ఉయ్యాలో - వేటకే బోయెను ఉయ్యాలో
అడవిలో దిరిగెను ఉయ్యాలో-అటు ఇటు జూచెను ఉయ్యాలో
చెట్టు గుబురుల చాటు ఉయ్యాలో-చెరువొకటి కనిపించె ఉయ్యాలో
శబ్దమేదొ వినెను ఉయ్యాలో-వరమును సంధించె ఉయ్యాలో
చెంతకు చేరగా ఉయ్యాలో - చిత్తమే కుంగెను ఉయ్యాలో
కుండలో నీళ్లను ఉయ్యాలో-కొనిపో వచ్చిన ఉయ్యాలో
బాలుని గుండెలో ఉయ్యాలో-బాణమే గ్రుచ్చెను ఉయ్యాలో
ఎవ్వరు నువ్వనె ఉయ్యాలో-ఏడ్పుతో దశరథడు ఉయ్యాలో
శ్రవణుడు నేననె ఉయ్యాలో-చచ్చేటి బాలుడు ఉయ్యాలో
తప్పుజరిగెనంచు ఉయ్యాలో-తపియించెను రాజు ఉయ్యాలో
నా తల్లిదండ్రులు ఉయ్యాలో-దాహంతో ఉండిరి ఉయ్యాలో
ఈ నీళ్ళ గొంపోయి ఉయ్యాలో-ఇచ్చి రమ్మనెను ఉయ్యాలో
ఒకచోట జూచెను ఉయ్యాలో-ఒణికేటి దంపతుల ఉయ్యాలో
కళ్ళైన లేవాయె ఉయ్యాలో - కాళ్ళైన కదలవు ఉయ్యాలో

## చిత్తు చిత్తుల బొమ్మ

చిత్తు చిత్తుల బొమ్మ, శివుడి ముద్దుల గుమ్మ
బంగారు బొమ్మ దొరికెనమ్మ, ఈ వాడలోన..
చిత్తు చిత్తుల బొమ్మ, శివుడి ముద్దల గుమ్మ
బంగారు బొమ్మ దొరికెనమ్మ, ఈ వాడలోన
రాగిబిందె దీస్క, రమణి నీళ్లకు బోతే..
రాములోరు ఎదురాయనమ్మో, ఈ వాడలోన..
ముత్యాల బిందె దీస్క, ముదితా నీళ్లకు బోతే..
ముద్దు కృష్ణుడు ఎదురాయనమ్మో, ఈ వాడలోన..
వెండి బిందె దీస్క, వెలది నీళ్లకు బోతే..
వేంకటేశుడు ఎదురాయనమ్మో, ఈ వాడలోన..
పగిడి బిందె దీస్క, పడతీ నీళ్లకు బోతే..
పరమేశుడు ఎదురాయనమో , వీ వాడలోన..
బంగారు బిందె దీస్క, బామా నీళ్లకు బోతే..
బగవంతుడు ఎదురాయనమ్మో, ఈ వాడలోన
బగవంతుడు ఎదురాయనమో, ఈ వాడలోన
చిత్తు చిత్తుల బొమ్మ, శివుడి ముద్దుల గుమ్మ
బంగారు బొమ్మ దొరికెనమ్మ, ఈ వాడలోన

- కె. లక్ష్మీ



# సంప్రదాయ నృత్యం దాండియా

**దేశవ్యాప్తంగా ఘనంగా దసరా సంబరాలు దాండియా నృత్యాలు** కనువిందు చేస్తున్నాయి. నవరాత్రి సందర్భంగా భారతదేశంలోని అనేక ప్రదేశాలలో దాండియా నైట్స్ నిర్వహిస్తారు. సాంప్రదాయ నృత్యం వివిధరకాల పాటలతో డ్యాన్స్ చేస్తూ పండుగ సంబరాలను అంబరం తాకేలా చేస్తారు. మీరు కూడా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో చాలా చోట్ల దాండియా నైట్స్ నిర్వహిస్తారు. ఈ నగరంలోని ఇతర ప్రదేశాల మాదిరిగానే, గర్బా, దాండియా నైట్స్‌ని నిర్వహించడానికి చాలా రోజుల ముందుగానే సన్నాహాలు చేస్తారు. లేదా దాండియా నైట్‌ని ఆస్వాదించే వారికి వేడుక తర్వాత బహుమతులు కూడా అందిస్తున్నారు. దాండియా లేదా గర్బా అనగానే అందరి మదిలోన ముందుగా గుర్తుకొచ్చేది గుజరాత్. నవరాత్రి ఉత్సవాల్లో గుజరాతీ సంస్కృతిని ఎలా మర్చిపోగలరు. దాండియా పునాదిగా భావించే గుజరాత్‌లోని సూరత్‌లో నవరాత్రులు విభిన్నంగా జరుపుకుంటారు. సూరత్‌ను దాండి లేదా తర్బా నగరం అని కూడా అంటారు. దేశ రాజధాని ఢిల్లీలో నివసించేవారు కూడా దాండియా నైట్స్‌ని ఆస్వాదిస్తారు. అనేక ప్రదేశాల్లో నవరాత్రి వేడుకలను నిర్వహిస్తారు. ఇక్కడ గర్బా లేదా దాండియకా నైట్స్‌ను ఏర్పాటు చేస్తారు. ఢిల్లీలో నవరాత్రి ఉత్సవాలు డిపరెంట్ ఉంటాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబై నగరంలో దాండియా సందడి ఓ రేంజ్‌లో ఉంటుంది. నగరంలో నవరాత్రి వేడుకల కోసం



దాండియా రాత్రులు కూడా నిర్వహిస్తారు. ఈ నగరంలో దాండియా నైట్స్ నిర్వహించబడుతున్నాయి. డోమ్ రాన్ గర్బా కూడా ఇక్కడే జరుగుతుంది. ❑



# పిల్లలకు బాధ్యత తెలిసేలా..

**కొంతమంది అబ్బాయిలు స్కూల్‌లో ప్రతిరోజు** పుస్తకం లేదా పెన్సిల్ వంటివి ఏదో ఒకటి పోగొట్టుకొని ఇంటికొస్తాడు. కొంత మంది అమ్మయిలు తమ పని కూడా తాము చేసుకోలేరు. ఇలా పిల్లలు వారి పనులపై వారికే ఆసక్తి లేకుండా ఉంటే భవిష్యత్తులో బాధ్యత తెలియని వ్యక్తులుగా ఎదిగే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. బాల్యం నుంచే బాధ్యత తెలిసేలా పెంచాలంటున్నారు. పిల్లలు ఏదైనా వస్తువు కనిపించడం లేదనుకున్నారనుకోండి. వాటిని తిరిగి కొనిస్తే, వాటి విలువ, వస్తువును జాగ్రత్తగా ఉంచుకోవాలన్న బాధ్యత వారికి ఎప్పటికీ తెలీదు. పోగొట్టినా అమ్మానాన్న కొనిస్తారనే భరోసాతో ఉంటారు. కాబట్టి, ఇంట్లో హోంవర్క్ చేసిన తర్వాత తమ పుస్తకాలు, రబ్బరు, పెన్సిల్ వంటివి సర్దుకునేలా చూడండి. అవసరమైతే హెచ్చరించాలి. పోగొట్టుకుంటే పదే పదే కొనివ్వనని చెప్పాలి. అప్పుడే వారికి బాధ్యత అలవడుతుంది. స్కూల్ నుంచి వచ్చేటప్పుడూ బ్యాగులో అన్నీ ఉన్నాయా లేదా అని చెక్ చేసుకోవడం అలవాటు చేసుకుంటారు.

**భాగస్వామ్యం..** పచారీ సామాన్లు కొనడానికి వెళ్లినప్పుడు పిల్లలనూ తీసుకెళ్లాలి. కావాల్సిన సామాన్ల వివరాలను కాగితంపై రాసే పని వారికప్పజెప్పాలి. దుకాణానికి వెళ్లాక పట్టికలో ఉన్న సామాన్లన్నీ కొంటున్నామో లేదో చెక్ చేసే పని వారికే ఇవ్వాలి. బిల్ కట్టిన తర్వాత బ్యాగులో అవన్నీ ఉన్నాయా లేదా చూడమనాలి. ఇవన్నీ వారికి బాధ్యత నేర్పుతాయి. మన సామాన్లు అనే భావన వారిలో మరింత బాధ్యతగా చూసుకోవాలనే ఆలోచనను కలిగి స్తుంది. ఈ అలవాట్లు వారిని బాధ్యతాయుతమైన వ్యక్తులుగా ఎదిగేలా చేస్తుంది.

**చదువు సహా..** కందిపోతారనో, అలసిపోతారనో ఆలోచించక ఇంట్లోనూ కొన్ని పనులను అప్పగించాలి. మంచినీటి సీసాలు నింపడం, మొక్కలకు నీళ్లు పోయడం, అందరూ భోజనానికి కూర్చున్నప్పుడు ప్లేట్లు, మంచినీళ్ల గ్లాసులు సర్ధమనడం వంటి చిన్నచిన్న పనులు అలవాటు చేయాలి. వారి దుస్తులను వాళ్లనే అలమరల్లో సర్దుకోమనడం, బొమ్మలను దాయడం, వారానికికొకసారి వారి గదిని వారే శుభ్రపరచాలని చెప్పడం వంటివీ బాధ్యతలను నేర్పిస్తాయి. క్రమేపీ వారి పనులను వారే చేసుకోవడం మొదలుపెడ తారు. మొదట బద్ధకించినప్పుడు మనమై వారికి సాయం చేస్తే చాలు. నెమ్మదిగా నేర్చుకుంటారు. ❑

## దుర్గా శరన్నవరాత్రుల్లో మహా అన్నప్రసాదం



సంతబొమ్మాళి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని మరువాడలో శ్రీ దుర్గ శరన్నవ రాత్రులు మహోత్సవం సందర్భంగా శనివారం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. దేవి నవరాత్రులు సందర్భంగా స్థానిక సామాజిక కార్యకర్త, సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు ఈ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అనేక సేవా కార్యక్రమాలలో ముందుండే దాసురాజు ఈ కార్యక్రమం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దంపతులకు దుర్గాదేవి భక్తులు, గ్రామపెద్దలు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూరాడ కొర్లయ్య, గ్రామపెద్దలు గంట లోకేష్, సూరాడ పున్నయ్య, సూరాడ బాలకృష్ణ, అనుపల్లి ధనరాజ్, సూరాడ అప్పలస్వామి, చొడిపిల్లి నీలయ్య, ఢిల్లీశ్వరి, నాగమణి, సూరాడ ఉత్తరమ్మ, చొక్కార సుభద్ర, మురబంద గారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సాగునీటి కష్టాలు తీర్చిన తెదేపా నాయకుడు

సంతబొమ్మాళి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



గత కొన్ని రోజులుగా సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్న రైతుల కష్టాలు తీర్చేందుకు ముందుకొచ్చి శభాష్ అనిపించుకున్నాడు ఓ రైతు. మండలంలోని పెద్దిన లక్ష్మిపురం గ్రామానికి చెందనే తెదేపా నాయకుడు తంగి రమణమూర్తి 39 ఆర్ వంశధార కాలువలో గుర్రపుడెక్క పేరుకుపోయి దిగువన ఉన్న రైతులకు సాగు అందేది కాదు. పలుమార్లు సంబంధిత శాఖ అధికారులకు రైతులు చెప్పిన ప్రయోజనం లేకపోయింది. దీంతో తన సొంత నిధులు వెచ్చించి పలువురు దాదాపు రెండు కిలోమీటర్లు మేర గుర్రపుడెక్కను తొలగించి రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగించారు. ఇటీవల పలువురు రైతులు తెదేపా పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టిలో పెట్టగా ఆయన ఆదేశాలు మేరకు ఈ గుర్రపుడెక్కను తొలగించేందుకు చర్యలు చేపట్టానని ఆయన అన్నారు.

## అన్ని రంగాల్లోనూ నిర్ణయాత్మక శక్తిగా ఎదిగేందుకు కృషి చేయాలి

### ఎస్సీ సామాజిక భవనం శంకుస్థాపనలో సభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, అక్టోబర్ 21 ప్రభాతవార్త



దళిత సామాజిక వర్గం అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని స్థానిక శాసనసభ్యులు మరియు ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలో సుమారు 23 లక్షల నిధులతో మెట్టెక్కివలసలో ఎస్సీ సామాజిక భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సభాపతి తమ్మినేని మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీలోనే దళిత డిఎన్ఏ ఉందన్నారు. రాజకీయ సాధికారికలో భాగంగా ఒక ప్రణాళికబద్ధంగా సిఎం వైఎస్ జగన్ అడుగులు వేస్తున్నారన్నారు. దళిత సామాజిక వర్గం నిర్ణయాత్మక శక్తిగా ఎదగాల్సిన ఆవశ్యకత గుర్తు ఎరిగిన ప్రభుత్వం వైసీపీదే అన్నారు. ఇటు పార్టీపరంగాను, అటు ప్రభుత్వపరంగాను జగన్మోహన్‌రెడ్డికి దళిత సామాజికవర్గం యావత్తు వెన్నంటిగామంత్రి వర్గ కూర్పు నుంచి అన్నింటిలోనూ జగన్మోహన్‌రెడ్డి ఈ వర్గాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న విషయాన్ని సభాపతి గుర్తు చేశారు. ఈ విషయాన్ని యావత్ ప్రపంచానికి సగర్వంగా చాటి చెప ్పగలమన్నారు. దళితులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్లేందుకు నిబద్ధతతో చేసే ప్రయత్నాలు సఫలీకృతం అవుతున్నాయని అన్నారు. చదువుపరంగా కానీ, ఉపాధిపరంగా కాని ఇంగ్లీష్ మీడియం చదువుల పరంగా కాని అన్ని విధాల దళితుల అభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ విధానం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమగ్ర ప్రణాళికలో భాగంగా ఉందన్నారు. ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా అనేక హక్కులు పూర్తిస్థాయిలో పొందేందుకు ఈ వర్గాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తోడ్పాటు అందిస్తున్నారన్నారు. తాము కోరిన వెంటనే బాధ్యతాయుతంగా చొరవ చూపి ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు మంజూరు చేయించి శంకుస్థాపన చేసిన సభాపతి తమ్మినేని సీతారాంకు దళిత సామాజికవర్గ నేతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, బోర చిన్నమనాయుడు, సాధు కామేశ్వరరావు, దుంపల శ్యామలరావు, దుంపల చిరంజీవి, నున్నపు చిన్నారావు, పొన్నాడ చిన్నారావు, కూన రామకృష్ణ, సబ్ కాంట్రాక్టర్ యు.అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

## పర్ఫెక్ట్ సౌండ్ ఫర్ ఎవ్రీ మూడ్‌ని ఆవిష్కరించిన జెబిఎల్

సరుబుజ్జిలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

భారతదేశ వ్యాప్తంగా (డిజిటల్) 50 రోజుల వినియోగదారుల ప్రచారాన్ని హర్మాన్‌కు చెందిన ప్రముఖ ఐకానిక్ ఆడియో బ్రాండ్ జెబిఎల్ ప్రాంభించింది. తమ రాబోయే భారతదేశవ్యాప్త పండుగ వినియోగదారుల (డిజిటల్) ప్రచారం - పర్ఫెక్ట్ సౌండ్ ఫర్ ఎవ్రీ మూడ్‌ని ప్రారంభిస్తున్నట్లు ఉత్సాహంగా వెల్లడించింది. ఈ 50 రోజుల డిజిటల్ ప్రచారం ప్రతి ఒక్కరికీ తమ జీవితంలోని ప్రతి అవకాశాన్ని తీర్చగలిగే జెబిఎల్ యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్ హెడ్‌ఫోన్ ఎలా ఉండో హైలైట్ చేస్తుంది. ట్రీ ఫ్రెష్ షాపింగ్ యొక్క సందడి నుంచి ఇంటికి చేసే ప్రయాణం మధ్యలో ఉన్న ప్రతి చిన్న అంశం వరకు ప్రతి భాగోద్వేగ స్థితికి జెబిఎల్ ఉంది, దీని అద్భుతమైన శబ్ద నాణ్యత యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్‌తో సంగీతాభిమానులు తమ సొంత ప్రైవేట్ ప్రపంచంలో మునిగిపోవచ్చునని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

## ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి

### మాజీ జెడ్పీ చైర్మన్ పాలవలస రాజశేఖరం

వీరఘట్టం, అక్టోబర్ 21 ప్రభాతవార్త



ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని వైకాపా సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీచైర్మన్ పాలవలస రాజశేఖరం అన్నారు. శనివారం పాలకొండలోని తన నివాస గృహంలోని సిఎం సహాయనిధి నుంచి 3లక్షల రూపాయలు విడుదల అయిన ఆర్థిక సాయం చెక్కును అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వీరఘట్టం మండలంలోని రేగులపాడు గ్రామానికి చెందిన బొడ్డోతు నారాయణరావు, దానమ్మలకు చెందిన కుమారుడు బొడ్డోతు వెంకటరమణ ఇటీవల అనారోగ్యానికి గురైన కారణంగా ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ సిఫార్సు మేరకు వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధి నుంచి వచ్చిన మూడు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఆపదలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం చేదోడు వాదోడుగా నేను ఉన్నానంటూ అక్కున చేర్చుకుంటుందన్నారు. ఈ సందర్భంగా బొడ్డోతు నారాయణరావు వారి కుటుంబ సభ్యులు పాలవలస రాజశేఖరం, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌లకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగులపాడు గ్రామ సర్పంచ్ ప్రతినిధి మెరుగుల చంద్రమౌళీశ్వరరావు, వైకాపా నాయకులు రాజు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## పూర్తిస్థాయిలో తాగునీటిని అందించండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి తిరుపతిరావు డిమాండ్

వీరఘట్టం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

వీరఘట్టం మేజర్ పంచాయతీలో 30శాతం కుటుంబాలకు పూర్తిస్థాయిలో త్రాగునీరు అందడం లేదని, ప్రభుత్వం వెంటనే అదనపు ట్యాంక్ నిర్మించి త్రాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎం.తిరుపతిరావు డిమాండ్ చేశారు. శనివారం విలేకర్లతో మాట్లాడారు. పట్టణ జనాభా పెరుగుతుండ దానికి తగ్గట్టు సదుపాయాలు పెరగడం లేదని అన్నారు. గడపగడప కార్యక్రమంలో ప్రజలు ఈ సమస్య చెప్పినా నాయకులలో స్పందన లేదని విమర్శలు చేశారు. సంవత్సరం కావస్తున్నా మెయిన్‌రోడ్డు రహదారి పనులు పూర్తి కాలేదు. కూరగాయల కేంద్రం అయినా వీరఘట్టంలో రైతు బజారు లేదు. 16 సామాజిక తరగతుల వారు ఉన్నప్పటికీ వారి సమస్యలపై సమావేశం పెట్టి మాట్లాడుకునేందుకు సామాజిక భవనం కూడా లేకుండా పోయిందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే ఈ సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## భవానీ భక్తులచే దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

వీరఘట్టం, అక్టోబర్ 21 ప్రభాతవార్త



మండల కేంద్రంలో స్థానిక కోట దుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా ప్రముఖ యజ్ఞకర్త ఎస్.వి.ఎల్.ఎన్.శర్మాజీ ఆధ్వర్యంలో దసరా వేడుకలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ప్రతిరోజు సాయంత్రం భవానీ భక్తులచే ప్రత్యేక పూజలు, భక్తిగీతాలు నిర్వహించి ఆలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లే విధంగా భక్తులను ఆకట్టుకుంటున్నారు. మండలంలోని భవానీ భక్తులందరూ దుర్గమ్మ సన్నిధికి చేరి పూజలు నిర్వహిస్తుండడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తి భావాలతో నిండిపోయింది. అలాగే ఉదయం, సాయంత్రం మహిళలచే కుంకుమపూజలు నిర్వహిస్తుండడంతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడుతూ కనిపిస్తుంది. కుంకుమపూజలు నిర్వహించేందుకు మహిళలు పెద్దఎత్తున క్యూ కడుతున్నారు. దసరా రోజున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యాజి ఇప్పట నుండే అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

## రాజ్యసభ ఎంపి జివిఎల్ దృష్టికి రైల్వే సమస్యలు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

రాజ్యసభ ఎంపి, భారతీయజనతాపార్టీ అధికార ప్రతినిధి జివిఎల్ నరసింహారావు దృష్టికి రైల్వేసమస్యలను తీసుకు వెళ్లినట్లు ఆ పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి చెప్పారు. జిల్లా కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో నియోజకవర్గ సమస్యలపై చర్చించినట్లు చెప్పారు. పలాస నుంచి విశాఖపట్నం మధ్య నడుస్తున్న పాసింజర్‌ను బరంపురం వరకు పొడిగించాలని చెప్పారు. అలాగే కొత్త ట్రైన్లకు హాల్టులు కల్పించాలని, రైల్వే అండర్ పాసెజ్‌లు నిర్మాణం చేపట్టాలని చెప్పారు. బాహుదానదిపై చెక్‌డ్యాం నిర్మించాలని కోరారు. బెల్లుపడ వరదగట్టును నిర్మాణం చేపట్టాలని కోరినట్లు చెప్పారు.

## 26న ఉత్తరాంధ్ర మంత్రుల సామాజిక సాధికార బస్సుయాత్ర

ఇచ్ఛాపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త



ఈ నెల 26న ఇచ్ఛాపురం నుంచి ఉత్తరాంధ్ర మంత్రుల సామాజిక సాధికార బస్సు యాత్ర ప్రారంభిస్తున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ చెప్పారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పార్టీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. నాలుగు మండలాలు, మున్సిపాలిటీ నుంచి పెద్ద ఎత్తున జనాలను తరలించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నాయక్, సాలిన ఢిల్లీ, ఆశి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## తేలుకుంచిలో శారదాదేవి సప్తరాత్రి పూజా మహోత్సవాలు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండలం తేలుకుంచి గ్రామంలో శారదాదేవి సప్తరాత్రి పూజా మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 20 నుంచి 26 వరకు ఏడు రోజుల పాటు ఈ పూజలు నిర్వహిస్తున్నారు. గత 29 సంవ్సరాలుగా పూజలు నిర్వహిస్తుండడం విశేషం. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జగన్నాథస్వామి ఆలయంలో కొలువుదీరిన మహాలక్ష్మి అమ్మవారు 1008 చామంతులు, 1008 కాగడమల్లి, 108 మందార, 108 గులాబీపువ్వులు, సన్నజాజులు, కనకంబరాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. గ్రామ దేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో కాళరాత్రి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

## ఓపెన్ పదవ తరగతి పరీక్ష కేంద్రం మంజూరు చేయండి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త



ఓపెన్ స్కూల్ పదవ తరగతి పరీక్ష కేంద్రాని మంజూరు చేయాలని స్థానికులు ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్‌లకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడేళ్లుగా ఓపెన్ 10వ తరగతి కేంద్రం నిర్వహిస్తున్నారని, నాలుగేళ్ల నుంచి పరీక్ష కేంద్రం తొలగించడంతో నియోజకవర్గంతో పాటు ఒడిశా, మందస, తదితర ప్రాంత విద్యార్థులు టెక్కలి కేంద్రానికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని స్థానికంగా కేంద్రం మంజూరు చేయాలని బి.రామారావు, పరపటి కోటిరెడ్డి, తదితరులు కోరారు.



## అలరించిన భక్తిరంజని

ఇచ్ఛాపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వేచ్ఛావతి ఆలయ ఆవరణలో నిర్వహించిన భక్తిరంజని కార్యక్రమం అలరించింది. స్థానిక వెంకటేశ్వర అకాడమీ అధ్యక్షులు చిన్నా గురుస్వామి, నీలాపు మనీషాలు అన్నమయ్య సంకీర్తనలు ఆలపించారు. హమంత్‌కుమార్ బాడిత్య కీబోర్డు, నిత్యానంద బాడిత్య తబల వాయిద్య సహకారం అందించారు. రత్తకన్న శ్రీచైతన్య భజన బృందం భక్తిగీతాలాపన ఆకట్టుకుంది. బుగత జగన్ కీబోర్డు, బుగత కోమలిక, డబ్బీరు లక్ష్మి, కొత్త లావణ్య గీతాలను ఆలపించారు. నిరంజన్ బిసాయి వాయిద్య సహకారం అందించారు.

## మాతృభూమి శ్రేయస్సు కోసం పని చేసిన నిస్వార్థ శ్రామికులు పోలీసులే

### ఘనంగా అమర వీరుల సంస్మరణ దినోత్సవం -శాసనసభాపతి తమ్మినేని సీతారాం

శ్రీకాకుళం, అక్టోబర్ 21 ప్రభాతవార్త



ప్రజల కోసం పోరాడుతూ అమర వీరులైన వారిని స్మరించుకోవడం మన అందరి బాధ్యత, మాతృభూమి శ్రేయస్సు కోసం పని చేసిన నిస్వార్థ శ్రామికులు పోలీసులు అని శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పి జిఆర్.రాధిక ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ క్రమంలో శాసనసభాపతి తమ్మినేని సీతారాం, కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ నవీన్, జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా, ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఎస్పీ రాధికతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ ఈరోజు జరుపుకుంటున్న పోలీసు అమరవీరుల దినోత్సవం ద్వారా మనం చాలా తెలుసుకోవల్సింది ఉందని అన్నారు. వివిధ రకాల నేరాలు పెరిగిపోతున్నాయని అన్నారు. నేరాలు నివారణకు స్వీయ నియంత్రణ చాలా అవసరం ఉందని అన్నారు. మనం దేశంలో జరుగుతున్న ప్రకృతి వైపరీత్యాలు తుపాన్, కరోనా కష్టకాలంలో వారు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. పోలీసు లేకపోతే సంఘం లేదు, పోలీసుల విధి నిర్వహణ వలన సమాజ మనుగడ సులభతరం అవుతుందని అన్నారు. సమాజ రక్షణ, భద్రత కోసం పోలీసు సిబ్బంది అహర్నిశలు విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. అమరవీరుల కుటుంబాలకు శాసనసభాపతిగా ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడూ ప్రజల కోసం నిరంతర పోరాటం చేస్తున్న పోలీసుల సేవలు అభినందనీయమన్నారు. ఆపద సమయంలో వెనుకడుగు వేయకుండా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నవారు ఒక్క సైనికులు, పోలీసులే అన్నారు. అమరవీరుల దినోత్సవం సందర్భంగా దేశం కోసం, రాష్ట్రం కోసం ప్రజల కోసం ప్రాణాలర్పించిన వారికి నివాళులు అర్పించారు. ఎస్పీ రాధిక మాట్లాడుతూ విధి నిర్వహనే పరమావధిగా భావిస్తాం మేము అని అనా్రు. 1958 అక్టోబర్ 21న భారత్ చైనా సరిహద్దుల్లో దేశం కోసం తమ ప్రాణాలర్పించి ఆశువులు బాసిన అమర వీరులకు నివాళులు అర్పిస్తూ పోలీసుల అమరవీరుల దినోత్సవంగా ప్రతిసంవత్సరం ఈ రోజు జరుపుకోవడం జరుగుతుందన్నారు. మన జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన ఎస్.బంగారునాయుడు, ఎ.పాపారావు, ఎం.నరేంద్రదాస్, ఎం.వెంకటరమణ, పి.కృష్ణమూర్తిలను పోలీసు ఉద్యోగుల త్యాగాలు ప్రతిఫలం గుర్తుగా వారి కుటుంబాలకు ఘనంగా సన్మానించి జ్ఞాపకాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా, జాయింట్ కలెక్టర్ నవీన్, ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సెబ్ ఎస్పి ఎన్.వి.మణికంఠ, అదనపు ఎస్పీ టిపి విఠలేశ్వరరావు, డిఎస్పీ వై.శృతి, డి.బాలచంద్రారెడ్డి, జి.నాగేశ్వరరెడ్డి, బాలరాజు, అమరవీరుల కుటుంబాల సభ్యులు, సీఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాని పరామర్శించిన సీనియర్ నేత సిరిపురం



కొత్తూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

కొత్తూరు మండలం పరిధిలోని కడుము గ్రామానికి చెందిన బూరాడ వరహాలరావు ఇటీవల అనారోగ్యం కారణం చేత మరణించిన సంగతి తెల్సిందే. విషయాన్ని తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గం సీనియర్ నేత సిరిపురం తేజేశ్వరరావు శనివారం తన అనుచర బృందంతో కలిసి మృతుడు బూరాడ వరహాలరావు స్వగ్రామమైన కడుమును సందర్శించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో సిరిపురం తేజేశ్వరరావుతో సహా బూరాడ రామారావు, మాజీ సర్పంచ్ ఒలురౌతు ధర్మారావు, బూరాడ తవిటినాయుడు, బూరాడ అప్పలస్వామి, బూరాడ సంజీవ్, బూరాడ ప్రకాష్ మరియు సిరిపురం మిత్రబృందం సభ్యులు హాజరయ్యారు.

## శ్రీఅభయాంజనేయస్వామి వార్షికోత్సవం విజయవంతం చేయాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండలం చలమయ్యపేట గ్రామంలో వెలసియున్న శ్రీఅభయాంజనేయస్వామి వారి దేవస్థానం వార్షికోత్సవం విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్త గేదెల వీరన్నస్వామి కోరారు. ప్రతి సంవత ్సరం నవంబర్ 1న వార్షికోత్సవం ఘనంగా జరుపుకుంటున్నామని, ఈ సంవత్సరం కూడా గ్రామప్రజలు, యువకులు, పెద్దలు సహకారంతో జరుపుకొనుటకు గ్రామపెద్దలు నిశ్చయించాయన్నారు. నవంబర్ 1 ఉదయం 6 గంటల నుంచి పూజా కార్యక్రమాలు, స్వామివారి దర్శనం, అభిషేకం, భజన కార్యక్రమం నిర్వహించబడునన్నారు. 2వ తేదీన మహాఅన్నసంతర్పణ కార్యక్రమం జరుపబడునన్నారు. ఈ కార్యక్రమంకు గ్రామస్తులు, యువకులు సహాయ సహకారాలు అందించి కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

శ్రీకాకుళం వార్త



## ఉమేష్ చంద్ర అందించిన సేవలు మరువలేనివి

రేగిడి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



మండలం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్ఐ మన్మథరావు ఆధ్వర్యంలో పోలీసుల అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమేష్‌చంద్ర చిత్రపటానికి పోలీసులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎఎస్ఐ మన్మథరావు మాట్లాడుతూ ఉమేష్‌చంద్ర అందించిన సేవలు మరువురానివని ఎప్పటికీ మరువలేనివని అన్నారు. ఉమేష్ చంద్రో పాటు ఎందరో అమరవీరుల అడుగుజాడల్లో నడుస్తూ తమ సేవలు నిర్వహిస్తున్నామని వారిని స్ఫూర్తిగా తీసుకుని వారి అడుగుజాడల్లోనే నడుస్తూ తమ విధులు కొనసాగిస్తూ ఉంటామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సిలు శ్రీను, సూర్యారావు, కానిస్టేబుల్ శివ, సునీత, వరలక్ష్మి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలలిత త్రిపుర సుందరీదేవి అవతారంలో అమ్మవారు



పాతపట్నం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారు దసరా నవరాత్రి సందర్భంగా 7వ రోజు శనివారం శ్రీలలిత త్రిపుర సుందరీదేవి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, పంచాయతన దేవతా సహిత శ్రీ లలిత అష్టోత్తర శతనామ హోమాలు జరిగాయి. సాయంత్రం సంధ్యా కాలార్చన, సహస్ర నామ కుంకుమార్చనలు, నీరాజన మంత్ర పుష్పములు, వేద స్వస్తి జరుగును. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బాబుతో మేము సైతం.. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

పాతపట్నం, అక్టోబర్ 21 ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, యువనాయకులు కలమట సాగర్‌బాబు ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ నిరసనగా రంకిని పంచాయతీ రంకిని, భగంత్ర, బురిపేట గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో సాగర్‌బాబు మాట్లాడుతూ 2019 వైసీపీ ప్రభుత్వంకు ముందు, వైసీపీ అధికారానికి వచ్చిన తర్వాత గ్రామాలు ఏ రకంగా సంక్షేమం, అభివృద్ధి జరిగిందో బేరీజు వేస్తూ గ్రామ ప్రలజు ఆత్మసాక్షిగా మంచి భవిష్యత్తు కోసం మళ్లీ తెలుగుదేశం పార్టీని అధికారానికి తెచ్చి రాష్ట్ర బాగు కోసం ఉపక్రమించాలని ప్రజల నుద్దేశించి ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సింహాచలం, మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో రహదారులకే అధిక ప్రాధాన్యత



కోటబొమ్మాళి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రహదారులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మండలంలోని చిట్టివలస పంచాయతీ సర్పంచ్ సంపతిరావు వెంకటరమణమూర్తి అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత ప్రభుత్వంలో చిట్టివలస పంచాయతీలో గణనీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. ముఖ్యంగా టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి సహాయ సహకారాలతో పలు రోట్లు నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఒక కోటి 29లక్షల రూపాయల వ్యయంతో జాతీయ రహదారి సుబ్బారావుపేట నుంచి చవితిపేట సిసిరోడ్డు మరియు తారురోడ్డు నిర్మాణం జరిగిందన్నారు. అలాగే చవితిపేట జంక్షన్ నుంచి భగీరథపురం మీదుగా ఒక కోటి 20లక్షల వ్యయంతో గణపతి మిల్లు వరకు తారురోడ్డు నిర్మాణం, అలాగే తులసిపేట నుంచి చిట్టివలస వరకు సుమారు 80లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణం పనులు జరిగాయన్నారు. ఈ అభివృద్ధి పనులు పట్ల పంచాయతీ ప్రజలు సంతోషం వ్యక్తం చేసి సర్పంచ్ సమక్షంలో దువ్వాడ వాణిని ఘనంగా సన్మానించారు.

## కుట్రలో భాగంగానే చంద్రబాబు అరెస్ట్

కోటబొమ్మాళి, అక్టోబర్ 21 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ కుట్రలో భాగమేనని సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణలు అన్నారు. బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా మండలం తర్లిపేట గ్రామంలో నిర్వహించారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూ చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ గూర్చి వివరించారు. చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వచ్చినంత వరకు పోరాటం ఆగదన్నారు. దేశ విదేశాల్లోని తెలుగు ప్రజలు బాబు అరెస్ట్‌ను ఖండిస్తున్నారు. దేశంలోని ఎందరో ప్రముఖులు ఆయన అరెస్ట్‌ను ఖండిస్తూ ఆయన హయాంలో జరిగిన అభివృద్ధి గురించి తెలియజేస్తున్నారు. బాబు అరెస్ట్ అయి 43 రోజులు అయ్యిందని, సైకో ప్రభుత్వం చేస్తున్న తప్పులు ప్రజలకు తెలియజేస్తూ బాబుకు మద్ధతుగా నిలవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ సర్పంచ్ వాడ్రేవు శ్రీనివాసరావు, రెడ్డి అప్పన్న, సిమ్మ సింహాచలం, పైల తవిటయ్య, గుండ లక్ష్మణరావు, పల్లి రాంబాబు, నౌపడ రామారావు, దుబ్బ బాబూరావు, కర్రి అప్పారావు, టెక్కలి మండల పార్టీ అధ్యక్షుడు బగాది శేషు, వాన లక్ష్మి, సిమ్మ నారాయణరావు, మహిళా నాయకులు, నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు ఉన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్న రోగులు

సారవకోట, అక్టోబర్ 21 ప్రభాతవార్త

కిడిమి, జమచక్రం పంచాయతీ గ్రామ ప్రజలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సిఎం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో శనివారం నిర్వహించిన మెడికల్ క్యాంపులో భారీగా రోగులు పాల్గొని సద్వినియోగం చేసుకున్నారు. స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ జె.వెంకటేష్, జనరల్ మెడిసిన్ వైద్యులు సౌమ్య, సుశ్మిత పాల్గొన్నారు. ఉచింతంగా మందులు పంపిణీ చేశారు. టీం లీడర్, తహశీల్దార్ హనుమంతురావు, సర్పంచ్‌లు ఆర్.దాసు, వైకుంఠరావు, ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతోనే ప్రజల ఆరోగ్య రక్షణ సాధ్యం

కొత్తూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్షతోనే రాష్ట్ర ప్రజల ఆరోగ్య రక్షణ సాధ్యమని పారాపురం సర్పంచ్ మరియు కొత్తూరు వైకాపా నేతలు అన్నారు. ఈ సందర్భంగా వీరంతా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకుని ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అలాగే శిబిరానికి హాజరైన ప్రతి ఒక్కరికీ ఆరోగ్య తనిఖీలుల జాగ్రత్తగా నిర్వహించాలని వైద్యాధికారులకు సూచించారు. దేశంలోనే పేదల ఆరోగ్యం కోసం ఇంటింటికి డాక్టర్లను పంపించే ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని అటువంటి జగనన్నకి తోడుగా ఉంటూ రానున్న ఎన్నికల్లో సంపూర్ణ మద్ధతు తెలపాలని కోరారు. అలాగే పేదల కోసం ఆరోగ్యశ్రీ, గ్రామస్థాయిలో విలేజ్ క్లినిక్‌లు, పిహెచ్‌సిలు, మెడికల్ కాలేజీలు ఇలా ఎన్నో రకాలుగా పేదల ఆరోగ్యం కోసం నిత్యం ఆలోచించే ముఖ్యమంత్రి మన జగనన్నే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, హౌసింగ్ ఏఈ గణేష్, గ్రామసర్వేయర్ అల్లు తిరుపతిరావు, వైద్యాధికారులు ఆప్తాలమిక్ ఆఫీసర్ ఇప్పిలి జానకిరామయ్య, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబా పల్లకి ఊరేగింపు

బూర్జ, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని చిన్నకురుంపేట గ్రామంలో భగవాన్ శ్రీసత్యసాయిబాబా భక్తులు బాబా అవతార ప్రకటన సందర్భంగా శనివారం పల్లకిలో సాయి చిత్రపటాలను ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులతోపాటు సేవకులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొని భజనలు చేస్తూ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

ఆట





# ప్రపంచకప్‌లో శ్రీలంక బోణీ

## నెదర్లాండ్స్‌పై 5వికెట్ల తేడాతో విజయం

**లక్నో:** వన్డే ప్రపంచకప్‌లో శ్రీలంక బోణీకొట్టింది. లక్నోవేదికగా శనివారం నెదర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 5వికెట్ల తేడాతో విజయం సాధించింది. 263 పరుగుల లక్ష్యాన్ని కేవలం 5వికెట్లు కోల్పోయి 48.2 ఓవర్లలో ఛేదించింది. సమర విక్రమ ( 107 బంతుల్లో 91) పరుగులతో కీలక ఇన్నింగ్ ఆడాడు. ఓపెనర్ నిశాంక (54) ఆఫ్‌సెంచరీతో ఆకట్టుకున్నాడు. అసలంక (44), డిసిల్వా (30) పరుగులు చేశారు. నెదర్లాండ్ బౌలర్లలో అర్యన్‌దత్ 3వికెట్లు పడగొట్టగా ..పాల్, అకెరన్ తలోవవికెట్ తీశారు. లక్ష్య చేధనలో దిగిన శ్రీలంక ప్రారంభ దశలో సతమతమైంది. పదిఓవర్లలోనే రెండువికెట్లు సమర్పించుకుంది. ఓపెనర్ పెరీరా (5), తొలిడౌన్‌లో వచ్చిన కుశాల్ మెండిస్ (11) స్వల్ప స్కోర్లకే పెవిలియన్‌కు చేరారు. దీంతో ఒక్కసారిగా లంకేయుల్లో ఆందోళణ మొదలైంది. ఆతర్వాత క్రీజ్‌లోకి వచ్చిన సమరవిక్రమ వీరోచిత ఇన్నింగ్స్ ఆడాడు. క్రీజులో నిలదొక్కుకుంటూ వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాది అసలంకతో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. చివర్లో డిసిల్వా కూడా బాధ్యతాయుతంగా ఆడటంతో శ్రీలంక సులువుగానే విజయం సాధించింది.

అంతకుముందు టాస్‌గెలిచి బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ 49.4ఓవర్లలో 262 పరుగులకు ఆలౌటైంది. ఒక దశలో నెదర్లాండ్స్‌ను 91/6కు కట్టడి చేసిన శ్రీలంక బౌలర్లు తర్వాత పట్టువిడిచి భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ఆరువికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన నెదర్లాండ్స్ జట్టును ..సిబ్రాండ్ ఎంగెల్‌బ్రేచ్ట్ (70) వాన్‌బీక్ (59) అద్భుత పోరాటంతో మంచి స్కోర్ సాధించింది. నెదర్లాండ్స్ బ్యాటర్లలో వీరిద్దరు తప్పా మిగతా ఆటగాళ్లు పెద్దస్కోర్ చేయలేకపోయారు. కాగా శ్రీలంక బౌలర్లలో దిల్షాన్ మధుశంక 4, కాసున్ రజిత్ 4, మహీశ్ తీక్షణ ఒక వికెట్ పడగొట్టారు.

# దక్షిణాఫ్రికా చేతిలో ఇంగ్లాండ్ చిత్తు

## లక్ష్య ఛేదనలో 170 పరుగులకే ఆలౌట్



**ముంబై:** వన్డే ప్రపంచకప్‌లో భాగంగా ముంబయి వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. ప్రత్యర్థి ఇంగ్లాండ్ జట్టును 170పరుగులకే ఆలౌట్ చేసి 229 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ముచ్చటగా మూడోసారి విజయాన్ని తనఖాతాలో వేసుకుంది. 400పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్.. సఫారీలకు ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. 22ఓవర్లు ఆడిన ఇంగ్లాండ్ జట్టు 170 పరుగులకే ఆలౌటైంది. టాప్ అర్డర్, మిడిలార్డర్ పూర్తిగా విఫలమైనా టెయిలెండర్లు అట్కిన్సన్ (35), మార్క్ వుడ్ (43) మెరుపులు మెరిపించడంతో ఆమాత్రం స్కోరైనా చేయగలిగింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో గెరాల్డ్ 3వికెట్లు పడగొట్టగా ..నింగిడి, జాన్సేన్ తలో రెండు వికెట్లు, రబాడా ,కేశవ్ మహారాజ్ చెరో వికెట్ తీశారు. అంతకుముందు టాస్‌ఓడి బ్యాటింగ్‌కు దిగిన సఫారీ జట్టు నిర్ణీత 50ఓవర్లలో 7వవికెట్ల నష్టానికి 399 పరుగులు చేసింది. క్లాసేన్ (109) శతకంతో చెలరేగాడు. హెన్రిక్స్ (85) హాఫ్‌సెంచరీ సాధించారు. జాన్సేన్ (42 బంతుల్లో 75పరుగులు )మెరుపు ఇన్నింగ్ ఆడాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో టాప్లే 3వికెట్లు పడగొట్టగా ..అదిల్ రషీద్ ..అట్కిన్సన్ చెరో రెండువికెట్లు పడగొట్టారు.



# కివీస్‌తో మ్యాచ్‌కు హార్దిక్ పాండ్య దూరం



**ఢిల్లీ:** భారత ఆల్‌రౌండర్ హార్థిక్‌పాండ్యా ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ మ్యాచ్‌కు దూరమయ్యాడు. గురువారం బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్తిక్‌కు గాయమైంది. పునేలో స్కానింగ్ తీయించుకున్న హార్థిక్ గాయం నుంచి కోలుకోవడానికి బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సిఏ)కు వెళ్లారు.

ఆదివారం ధర్మశాలలో కివీస్‌తో భారత జట్టు తపడనున్న నేపథ్యంలో ధర్మశాలకు వచ్చిన భారతటీంలో పాండ్యా రాలేదు. ఈనెల 29న ఇంగ్లాడ్‌తో జరిగే మ్యాచ్‌కు హార్థిక్ నేరుగా లఖ్‌నౌ చేరుకుంటాడు. కాగా కివీస్ మ్యాచ్‌కు కేఎల్‌రాహుల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.


# వాణిజ్యం

# కోటాక్ మహీంద్రా లాభం రూ.13,507.40 కోట్లు



**ముంబై, అక్టోబరు 21:** ప్రస్తుతం దేశంలోని కార్పొరేట్ కంపెనీలు తమ సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాలను విడుదల చేస్తున్నాయి. ఈ క్రమంలో అనేక బ్యాంకింగ్ సంస్థలు మెరుగైన పని తీరును కనబరుస్తున్నాయి. తాజాగా రెండవ త్రైమాసికంలో కోటాక్ మహీంద్రా బ్యాంకు రూ.13,507.40 కోట్ల వ్యాపార ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.12,868.93 కోట్ల కంటే 36 శాతం అధికం. అలాగే పన్నుల తర్వాత నికర లాభం కూడా 24 శాతం పెరిగి రూ.3,191 కోట్లకు చేరుకుంది. సెప్టెంబర్ త్రైమాసికంలో బ్యాంకు నికర వడ్డీ మార్జిన్ 5.22 శాతంగా ఉంది. అలాగే నికర వడ్డీ ఆదాయం యేడాదికి 23.5 శాతం పెరిగి రూ.6,297 కోట్లకు చేరుకుంది. ఇక స్థూల నిరర్ధక ఆస్తుల నిష్పత్తి సెప్టెంబర్ చివరి నాటికి 1.72 శాతంగా నమోదైంది. త్రైమాసికంలో వార్షిక ఆస్తులపై రాబడి 2.68 శాతంగా ఉంది. ఇది యేడాది క్రితం 2.61 శాతంగా ఉంది. ఈ త్రైమాసికంలో ఈక్విటీపై రాబడి 14.99శాతంగా నమోదైంది. అలాగే సెప్టెంబర్ చివరి నాటికి గ్రూప్ నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తుల విలువ రూ.4.98 లక్షల కోట్లుగా ఉంది. అలాగే సెప్టెంబర్ చివరి నాటికి కరెంట్ ఖాతా పొదుపు ఖాతా నిష్పత్తి 48.3శాతంగా ఉంది. త్రైమాసికంలో సగటు కరెంట్ డిపాజిట్లు రూ.58,351 కోట్లకు పెరిగాయి. సెప్టెంబరు 30 నాటికి కోటాక్ మహీంద్రా బ్యాంకు సగటు పొదుపు డిపాజిట్లు రూ.1.22 లక్షల కోట్లుగా ఉన్నాయి. సగటు టర్మ్‌డిపాజిట్ యేడాదికి 47శాతం పెరిగి రూ.1.39లక్షల కోట్లకు చేరుకుంది. ఫలితాలు అంచనాలకు అనుగుణంగా ఉన్నాయి. స్టాక్‌బాక్స్ బ్రోకరేజ్‌లోని విశ్లేషకులు కోటాక్ మహీంద్రా బ్యాంకు లాభం 24.2 శాతం పెరిగి రూ.3,205 కోట్లకు చేరుకుంటుందని, ఎన్‌ఐఐలో 24.7శాతంపెరిగి రూ.6,358 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేసింది.

# రిటర్న్ టూ ఆఫీస్ పాలసీని అతిక్రమిస్తే కఠిన చర్యలు!



**ముంబై, అక్టోబరు 21:** ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఉద్యోగులకు హెచ్చరికలు జారీచేసింది. రిటర్న్ టూ ఆఫీస్ పాలసీని అతిక్రమించిన ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపింది. సమస్య తీవ్రతను బట్టి లేఆఫ్స్ ప్రకటిస్తామని చెప్పినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. అమెజాన్ ఇటీవల సంస్థలో రిటర్న్ టూ ఆఫీస్ పాలసీని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఉద్యోగులు వారానికి మూడు సార్లు ఆఫీస్ రావాల్సిందేనని పట్టుబట్టింది. అయితే సుదీర్ఘ కాలంలో ఇంటి వద్ద నుంచే పనిచేసిన సిబ్బంది ఆఫీస్‌కు వచ్చేందుకు ఒప్పుకోవడం లేదు. దీంతో ఆగ్రహం వ్యక్తంచేసిన యాజమాన్యం, వారానికి మూడు రోజులు కూడా ఆఫీస్‌కి రాకపోతే ఎలా అని ప్రశ్నించింది. పైగా ఆఫీస్‌కి వచ్చేందుకు ఇష్టపడని ఉద్యోగుల్ని తొలగించే వెసులుబాటును మేనేజర్లకు కల్పించింది. తొలగింపులపై ఇంటర్నల్‌గా వర్క్ ఫోర్స్‌కి సమాచారం అందించే పోర్టల్ నోటీసుల్లో పేర్కొన్నట్లు పలు నివేదికలు హైలెట్ చేశాయి. ఆ నోటీసుల్లో రిటర్న్ టూ ఆఫీస్, ఆఫీస్ అవసరాలకు అనుగుణంగా లేని ఉద్యోగులతో మూడు దశల్లో వ్యవహరించాల్సిన తీరును పొందుపరిచింది. మొదటి దశలో మేనేజర్లు వారానికి మూడు సార్లు ఆఫీస్‌కు వచ్చే అవసరాన్ని పాటించని ఉద్యోగులతో వ్యక్తిగతంగా మాట్లాడి భవిష్యత్ కార్యాచరణను రూపొందించాలి. మొదటి దశలో సిబ్బంది ఎదుర్కొంటున్న పరిస్థితుల్ని బట్టి ఒకటి నుంచి 2 వారాల పాటు ఆఫీస్‌కి వచ్చేలా చూడాలి. అప్పటికి నిరాకరిస్తే, మేనేజర్ మరో సమావేశాన్ని నిర్వహించాలి. ఆపై సదరు వాళ్లనే వారానికి మూడు లేదా అంతకంటే ఎక్కువ రోజులు తిరిగి ఆఫీస్‌కి వచ్చేలా ప్లాన్ చేయడంతప్పనిసరి. రెండోదశలో సరైన కారణంగా లేకుండా వర్క్ ఫ్రం హోమ్ నుంచి విధులు నిర్వహిస్తూ వర్క్ కొనసాగడం క్రమశిక్షణా చర్యలకు దారి తీస్తుందని వార్నింగ్ ఇవ్వాలి. చివరిగా కొత్త మార్గదర్శకాల ప్రకారంఉద్యోగికి రాతపూర్వక హెచ్చరిక లేదా ఫైర్ చేస్తూ హెచ్‌ఆర్ విభాగానికి తోడ్పాటునందించేలా చూడాలని మేనేజర్లకు సూచించింది.

# 47% పెరిగిన ఎస్ బ్యాంకు లాభం



**ముంబై, అక్టోబరు 21:** ఎస్ బ్యాంకు లిమిటెడ్ సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో నికర లాభం యేడాది ప్రాతిపదికన 47.4శాతం పెరిగి రూ.225 కోట్లకు చేరుకుందని శనివారం పేర్కొంది. కేటాయింపులు తగ్గడం, ఇతర ఆదాయాలు పెరగడం ద్వారా రెండో త్రైమాసికంలో లాభం పెరిగింది. కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం యేడాదికి 25 శాతం పెరిగి రూ.7,921 కోట్లకు చేరుకుంది. సమీక్షకాలంలో కేటాయింపులు రూ.500 కోట్లు కాగా, యేడాది క్రితం ఇది రూ.583 కోట్లుగా ఉందఇ. బ్యాంకు నికర వడ్డీ ఆదాయం యేడాది ప్రాతిపదికన 3శాతం తగ్గి రూ.1,925 కోట్లకు చేరుకుంది. అలాగే వడ్డీయేతర ఆదాయం 38శాతం పెరిగి రూ.1,209 కోట్లుగా నమోదైంది. ఈ త్రైమాసికంలో నిర్వహణ ఖర్చులు రూ.2,334 కోట్లకు పెరిగాయి. ఆస్తి నాణ్యత మెరుగుపడింది. సెప్టెంబర్ 30నాటికి బ్యాంకు స్థూల నిరర్ధకఆస్తుల నిష్పత్తి 2.0శాతంగా ఉంది.

# 'బిఒబి' 60 మంది ఉద్యోగుల సస్పెన్షన్..



**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దేశీయ ప్రభుత్వ యాజమాన్యంలో అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటిగా బ్యాంకు ఆఫ్ బరోడా కొనసాగుతోంది. తాజాగా ఈ సంస్థలో డబ్బుల గోల్ మాల్ వ్యవహారం బయటకు రావడంతో రిజర్వ్ బ్యాంకు రంగంలోకి దిగిన విషయం విదితమే. తాజాగా బిఒబి వర్ల్డ్ యాప్ అక్రమాల వ్యవహారంలో బ్యాంకు ఆఫ్ బరోడా 60 మందికిపైగా ఉద్యోగులను సస్పెండ్ చేసింది. సెస్పెండ్ అయిన వారిలో 11 మంది అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు ఉన్నారు. బిఒబి వరల్డ్ యాప్ కేసు సంచలనంగా మారిన వేళ షేర్లు బుధవారం దాదాపు ఒక శాతం క్షీణతతో రూ.205.35 వద్ద ట్రేడవుతున్నాయి. దీనికి ముందు రిజర్వ్ బ్యాంకు ఇండియా బ్యాంకు ఆఫ్ బరోడాను బిఒబి వరల్డ్ యాప్ ద్వారా కొత్త కస్టమర్‌లను ఆన్‌బోర్డ్ చేయడాన్ని నిలిపివేయాలని ఆదేశించింది. ఈ వ్యవహారంపై బ్యాంకు ఆఫ్ బరోడా ఉద్యోగి మాట్లాడుతూ, ఎజిఎం స్థాయి అధికారులు సాధారణంగా ఏరియా మేనే జర్లు, జోనల్ హెడ్‌ల పదవులను కలిగి ఉన్న స్కేల్ 5 అధికారులని తెలిపారు. 25కిపైగా శాఖల అధిపతుల పనిపై ఆయన నిఘా ఉంచినట్లు వెల్లడించారు. అంతర్గత ఆడిట్ ఆధారంగా తాజా చర్యలు వచ్చాయని ఆయన అన్నారు. కస్టమర్ల సమ్మతి లేకుండా వారి అకౌంట్ వివరాలు ఫీడ్ చేసి కొందరు ఉద్యోగులు బిఒబి వరల్డ్ అప్లికేషన్‌ను రిజిస్టర్ చేసి డీరిజిస్టర్ చేశారు. దీంతో కొందరు ఖాతా దారులకు ఆర్థిక నష్టం వాటి ల్లిందని తేలింది. సస్పెండ్ అయిన వారిలో ఎక్కువ మంది గుజరాత్ వడోదల ప్రాంతానికి చెందిన వారేనని సమాచారం. ఈ వ్యవహారానికి సంబంధించి త్వరలోనే లక్నో, భోపాల్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో చర్యలు ఉండే అవకాశం ఉన్నట్లు వెల్లడైంది. ఈ క్రమంలో తప్పుచేసినట్లు గుర్తించిన ఉద్యోగులను పూర్తిగా తొలగించడం లేదా ఇతర శిక్షలు వేయొచ్చని తెలుస్తోంది. అలాగే నిర్దోషి అని తేలితే సస్పెన్షన్ కాలంలో నిలిపివేసిన జీతం తిరిగి చెల్లిస్తారని ఒక ఉద్యోగి వెల్లడించారు.

# అధిక ఉత్పత్తి దిశగా సిమెంట్ సంస్థల ప్రణాళికలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దేశవ్యాప్తంగా సిమెంట్ తయారీ కంపెనీలు రాబోయే సంవత్సరాల్లో 200 మిలియన్ టన్నులకుపైగా సామర్థ్యాన్ని పెంచుకోవాలని భావిస్తున్నాయి. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తిని అందించడానికి ఖర్చు తగ్గింపు చర్యలను కూడా ముమ్మరం చేశాయి. దేశీయ దిగ్గజసిమెంట్ తయారీ కంపెనీలు శ్రీసిమెంట్, అదానీ, దాల్మియా, జెఎస్‌డబ్ల్యూ సిమెంట్ వంటి కంపెనీలు ముడిసరుకును ఎక్కువగా సమకూర్చుకుని తక్కువ ఇంధన వినియోగంతో సరఫరా గొలుసులను మెరుగుపరుచుకుంటున్నాయి. దాదాపు అన్ని కంపెనీలు కూడా రాబోయే సంవత్సరాలకు సంబంధించి నిర్దిష్ట ప్రణాళికలను రూపొందించాయి. దాల్మియా సిమెంట్ సంవత్సరానికి 43.7 మిలియన్ టన్నుల సామర్థ్యాన్ని 2031 నాటికి 110-130 మిలియన్ టన్నులకు తీసుకువెళ్లాలని చూస్తోంది. అదానీ సిమెంట్ కూడా తన సామర్థ్యాన్ని 140 మిలియన్ టన్నులకు రెట్టింపు చేయాలని చూస్తున్నట్లు గతంలో కంపెనీ అధికారి తెలిపారు. అంబుజా సిమెంట్, ఎసిసిలు తమ గిడ్డంగుల స్థలాన్ని తగ్గించాయి. 20శాతం గిడ్డంగులను ఆప్టిమైజ్ చేయడంతో ఖర్చులు తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఇంధన ఖర్చులు ఎక్కువగా ఉన్నాయి. అందువల్ల వేస్ట్ హీట్ రికవరీ సిస్టమ్ ద్వారా ప్రత్యామ్నాయ ఇంధనాలు, గ్రీన్ ఎనర్జీని ఉపయోగించడం వంటివి కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతో పాటు ఖర్చులను కూడా చాలా వరకు తగ్గిస్తాయి.

# ఇపిఎఫ్ఒ కొత్త సభ్యులు 16.99 లక్షల మంది

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) నిర్వహించే సామాజిక భద్రత పథకం కిందకు ఆగస్టు నెలలో 16.99 లక్షల మంది కొత్త సభ్యులు నికరంగా వచ్చి చేరారు. కేంద్ర కార్మిక శాఖ ఆగస్టు నెల ఇపిఎఫ్ఒ పేరోల్ గణాంకాలను విడుదల చేసింది. ఆగస్టులో 3,210 సంస్థలు మొదటి సారి ఇపిఎఫ్ఒలో రిజిస్టర్ చేసుకున్నాయి. సుమారు 11.88 లక్షల మంది సభ్యులు ఒక సంస్థలో మానేసి, మరో సంస్థలో చేరడం ద్వారా ఇపిఎఫ్ఒ కిందకు మళ్లీ వచ్చి చేరారు. కొత్త సభ్యుల్లో 18-25 యేళ్ల వయసు వారు 58.36 శాతంగా ఉన్నారు. మొదటి సారి ఉద్యోగంలో చేరిన వారే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. మొదటి సారి చేరిన మహిళలు 2.44 లక్షల మంది ఉన్నారు. నికరంగా చేరిన మహిళా సభ్యుల సంఖ్య 3.43 లక్షలుగా ఉంది. ఈ రాష్ట్రాల నుంచి 9.96 లక్షల మంది ఆగస్టులో ఇపిఎఫ్ఒ కిందకు వచ్చారు. వ్యాపార దుకాణాలు, భవన నిర్మాణం, ఇంజినీరింగ్ కాంట్రాక్టు సేవలు, టెక్స్‌టైల్స్‌లో ఎక్కువ మందికి ఉపాధి లభించింది. 39.87 మంది సభ్యులు నైపుణ్య సేవలకు సంబంధించి ఉన్నారు.

# ఐపిఒకు బ్లూజెట్ హెల్త్‌కేర్

**ముంబై, అక్టోబరు 21:** ఫార్మా రంగానికి అనుబంధంగా ఉన్న బ్లూజెట్ హెల్త్‌కేర్ తన ఐపిఒను ప్రారంభించేందుకు సిద్ధమైంది. అక్టోబరు 25న తన ఐపిఒను పారంభిస్తోంది. మెయిన్ బోర్డు విభాగంలో ఈ నెలలో వస్తున్న రెండవ ఐపిఒగా ఇది నిలుస్తోంది. బ్లూజెట్ హెల్త్‌కేర్ ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం అక్టోబరు 25న ప్రారంభమై 27వరకు తెరచి ఉంటుంది. కంపెనీ తన ఐపిఒ ప్రైస్ బ్యాండ్ రూ.329 నుంచి రూ.346గా నిర్ణయించింది. అలాగే బ్లూ జెట్ హెల్త్‌కేర్ అక్టోబరు 23, 2023న యాంకర్ ఇన్వెస్టర్ల కోసం తెరవబడుతుంది. తాజా ఐపిఒలో ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్లు 2.4 కోట్ల షేర్లను విక్రయిస్తున్నారు. అయితే ఎలాంటి ఫ్రెష్ ఇషూనయ ఉండబోదని కంపెనీ ప్రకటించింది. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సేకరిస్తున్న మొత్తాన్ని తన వ్యాపార అవసరాలకు వినియోగించుకోవడం లేదు. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సేకరిస్తున్న మొత్తాన్ని తన వ్యాపారఅవసరాలకు వినియోగించుకోవడం లేదు. ఈ డబ్బు మొత్తంగా ప్రమోటర్లు పొందనున్నారు. ఎందుకంటే బ్లూజెట్ హెల్త్‌కేర్‌లో అరోరో కుటుంబం తన వాటాను తగ్గించుకుంటోంది. ఈ క్రమంలో లాట్ పరిమాణం 43 షేర్లుగా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఇందులో ఇన్వెస్ట్ చేసేందుకు కనీసం రూ.14,878 వెచ్చించాల్సి ఉంటుంది. ఐపిఒ ద్వారా బ్లూ జెట్ హెల్త్‌కేర్ మార్కెట్ల నుంచి మొత్తం రూ.840.27 కోట్లను సమీకరిస్తోంది. కంపెనీ ఆర్థిక పనితీరును పరిశీలిస్తే 2023ఆర్థిక సంవత్సరంలో రూ.721కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ఈకాలంలో పన్నులతర్వాతలాభం రూ.160 కోట్లుగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బ్లూ జెట్ హెల్త్‌కేర్ లాభం రూ.44.10 కోట్లుగా నమోదైంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.